రైతుల హక్కులను ఉల్లంఘిస్తున్నాయి

కేంద్రం, 4 రాష్ట్రాలపై సుప్రీంకోర్టులో పిటిషన్

వివరాలు 13లో..



సుప్రీం తీర్పు అమలు జరిగేనా?

ఎన్నికల బాండ్ల పథకంపై

కేంద్ర సమాచార మాజీ కమిషనర్ శైలేష్ గాంధీ

వివరాలు 3లో..

అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

ఆదివారం 25-2-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 55

Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar

14 పేజీలు + సోపతి (వెబ్‌లో) వెల : 8.00



వనంలోకి తల్లులు.. 14లో..

ధరణి దరఖాస్తులకు మోక్షం...

పెండింగ్ సమస్యలను పరిష్కరించండి



- మార్చి మొదటి వారం డెడ్‌లైన్ 3లో..
- పోర్టల్ ఏజెన్సీపై విచారణ
- రెవెన్యూ శాఖకు ముఖ్యమంత్రి ఆదేశం
- 2020 ఆర్వోఆర్ చట్టంలో లోపాలు
- సమగ్ర భూసర్వేతో కొత్త చిక్కులు
- రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల మధ్య లోపించిన సమన్వయం
- ఫలితంగా నిషేధిత భూములు సైతం పట్టాలుగా మారుతున్నాయి
- చట్టసవరణ లేదా కొత్త ఆర్వోఆర్ చట్టం చేయాల్సిందే
- సీఎంకు ధరణి కమిటీ మధ్యంతర నివేదిక



కంచుకోట ఇండియా

- ఎస్పీ, ఆప్‌తో కాంగ్రెస్ సయోధ్య
- బీహార్‌లో పుంజుకుంటున్న ఆర్జేడీ, కాంగ్రెస్, లెఫ్ట్ కూటమి
- యూపీలో తగ్గుతున్న బీజేపీ హవా
- ఇతర హిందీ రాష్ట్రాల్లోనూ అదే పరిస్థితి

దక్షిణాదిన ఎన్డీయే బలం నామమాత్రమే

సార్వత్రిక ఎన్నికలకు ముందే ప్రతిపక్ష ఇండియా కూటమి చేతులెత్తేసిందని, అది ఇప్పటికే చీలికలు పేలికలైపోయిందని ప్రభుత్వ అనుకూల మీడియా విష ప్రచారం సాగిస్తోంది. కానీ రాష్ట్రాల వారీగా వాస్తవాలను లోతుగా పరిశీలిస్తే ఈ కథనాల్లో ఏ మాత్రం పస లేదని తేలిపోయింది. పశ్చిమ బెంగాల్‌లో కాషాయ పార్టీకి అధికార తృణమూల్ కాంగ్రెస్ ప్రధాన ప్రత్యర్థి. కాంగ్రెస్‌తో ముగిసాయి అనుకున్న చర్చలు తిరిగి మొదలయ్యాయి. కాంగ్రెస్‌తో పొత్తుకు తృణమూల్ స్వస్తి చెప్పినప్పటికీ అక్కడ ప్రతిపక్ష శిబిరానికి వచ్చిన ఇబ్బందేమీ లేదు. ఇక పొరుగున ఉన్న బీహార్ విషయానికి వస్తే నితీష్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ ఎన్డీఏతో జట్టు కట్టినా లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన కుమారుడు తేజస్వి యదవ్‌ల నాయకత్వంలోని ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్ష కూటమి దానికి ముచ్చెమటలు పట్టిస్తోంది.

న్యూఢిల్లీ : బీహార్‌లో జేడీయూ, ఆర్జేడీ సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వేలాది మంది నిరుద్యోగులు ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. తేజస్వి యాదవ్ చొరవ కారణంగానే తామంతా ఉద్యోగులమయ్యామని వారు బలంగా నమ్ముతున్నారు. వారి కుటుంబాలన్నీ ఇప్పుడు ఆర్జేడీకి బాసటగా నిలుస్తున్నాయి. వచ్చే నెల 3న మహాకూటమి ఆధ్వర్యంలో ఓ భారీ ర్యాలీ జరగబోతోంది. దీనికి లాలూ ప్రసాద్ యాదవ్, తేజస్వి యాదవ్, సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, ఇతర వామపక్ష నేతలతో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా హాజరవుతారు. నితీష్ చేరికతో



బీహార్‌లో ఎన్డీఏ బలం పెరగడం మాట అటుంచి తగ్గిపోయే అవకాశాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి.

యూపీలో పట్టు కోల్పోతున్న బీజేపీ

ఉత్తరప్రదేశ్ నుండి వస్తున్న వార్తలు ఇండియా కూటమిలో ఆనందాన్ని నింపుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆ రాష్ట్రంలోని మైనారిటీ ముస్లిం ఓట్లన్నీ ఈసారి గంపగుత్తగా సమాజ్‌వాదీ పార్టీ-కాంగ్రెస్ కూటమి ఖాతాలోనే పడబోతున్నాయి. రాష్ట్రంలోని ముస్లిం వర్గాలకు చేరువ అయ్యేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాలన్నీ బెడిసికొడుతు న్నాయి. కాంగ్రెస్ హయాంలో ముస్లింలకు పెద్దగా ఒరిగిందేమీ లేకపోయినా ఇప్పుడున్నంత ఘోరమైన పరిస్థితులు అప్పుడు లేవు. బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే తమ వర్గానికే చెందిన ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పదవికి ఎసరు ...13లో

ఆప్-కాంగ్రెస్ పొత్తుతో...

ఆప్, కాంగ్రెస్ మధ్య సంబంధాలు బెడిసికొట్టాయంటూ మోడీ అనుకూల మీడియాలో వస్తున్న కథనాలకు తాజాగా బ్రేక్ పడింది. రాబోయే లోక్‌సభ ఎన్నికల కోసం ఈ రెండు పార్టీల మధ్య ఢిల్లీ, హర్యానా, గుజరాత్, గోవా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు సంబంధించి అవగాహన కుదిరింది. పంజాబ్‌లో మాత్రం విడివిడిగానే బరిలోకి దిగాలని రెండు పార్టీలు నిర్ణయించాయి. ఇక హర్యానా నుండి అందుతున్న వార్తలు ఎన్డీఏలో కలవరం రేపుతున్నాయి. గతంలో మాదిరిగా ఈసారి క్లీన్‌స్వీప్ చేసే అవకాశాలు ఆ కూటమికి ఏ కోశానా కన్పించడం లేదు.

దక్షిణాదిన ఎన్డీఏ పరిస్థితి దయనీయం

ఇక కర్నాటకలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. గత లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఈ రాష్ట్రంలో భారీ ఆధిక్యత కనబరిచింది. రాష్ట్రంలో మొత్తం 28 లోక్‌సభ స్థానాలు ఉండగా బీజేపీకి ఏకంగా 25 సీట్లు లభించాయి. కాంగ్రెస్‌కు ఒకటి, జేడీఎస్‌కు ఒకటి, స్వతంత్రులకు ఒకటి దక్కాయి. ఇప్పుడు ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి బాగా మెరుగుపడింది. మెజారిటీ స్థానాలు కైవసం చేసుకోవాలని ఆ పార్టీ తహతహలాడుతోంది. కమలదళానికి ఈసారి భంగపాటు తప్పేలా లేదు. ఇక ఇతర దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీ బలం అందరికీ తెలిసిందే. కేవలం తెలంగాణలో మాత్రమే ఆ పార్టీకి కొద్దిగా బలం ఉంది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో ఆ పార్టీ బలం నామమాత్రమే.

317 జీవోపై మంత్రివర్గ ఉపసంఘం

చైర్మెన్‌గా దామోదర రాజనర్సింహ సభ్యులుగా శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్

- ఉత్తర్వులు విడుదల
- ఉపాధ్యాయ సంఘాల హర్షం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 317, 46 జీవోలను అధ్యయనం చేసేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ప్రభుత్వం నియమించింది. చైర్మెన్‌గా మంత్రి దామోదర రాజనర్సింహ, సభ్యులుగా మంత్రులు డి శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ ఉన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం ఉత్తర్వులు విడుదల చేశారు. సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా ఉంటారని ప్రకటించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల విభజన కోసం 2021, డిసెంబర్ ఆరున గత ప్రభుత్వం జీవోనెంబర్ 317ను విడుదల చేసిన విషయం తెలిసిందే. 2022, ఏప్రిల్ నాలుగున జీవో నెంబర్ 46ను జారీ చేసింది. ఈ రెండు జీవోలను అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. అందుకు సంబంధించిన సమస్యలను అధ్యయనం చేసి సిఫారసులను నివేదిక రూపంలో సమర్పించాలని కోరింది. మంత్రివర్గ ఉపసంఘం నిర్వహించే సమావేశాలకు సంబంధిత శాఖకు చెందిన స్పెషల్ సీఎస్‌లు/ ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులు హాజరుకావాలని ఆదేశించారు. రాష్ట్రపతి ఉత్తర్వులు-2018 అమల్లో భాగంగా స్థానికతను పరిగణనలోకి తీసుకోకుండా కేవలం సీనియార్టీ ప్రాతిపదికన ఉద్యోగులు, ఉపాధ్యాయుల విభజన కోసం గత ప్రభుత్వం 317 జీవోను తెచ్చింది. అందుకనుగుణంగా కొత్త జిల్లాల వారీగా ఉద్యోగులను విభజించింది. దీంతో స్థానికతను వదిలి ఇతర జిల్లాలకు వారు శాశ్వతంగా కేటాయించబడ్డారు. సొంత జిల్లాను వదిలి వెళ్లడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. భర్త ఒక జిల్లా, భార్య ఇంకో జిల్లాకు కేటాయించబడ్డారు. భార్యభర్తలను కలపాలనీ, స్థానికత ఆధారంగా కేటాయించాలంటూ అనేక ఉద్యమాలను ఉపాధ్యాయులు నిర్వహించారు. అయినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. భార్యాభర్తలను ఒకే జిల్లాకు తీసుకొస్తామని హామీ ఇచ్చినా పూర్తిగా అమలు చేయలేదు. 19 జిల్లాల్లో స్పౌజ్ బదిలీలు చేపట్టి 13 జిల్లాల్లో ...5లో



రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా చిన్నారెడ్డి 6లో..

పొత్తు కుదిరింది

ఐదు రాష్ట్రాల్లో కాంగ్రెస్, ఆప్ మధ్య సీట్ల సర్దుబాటు

- ఢిల్లీలో ఆప్ నాలుగు, కాంగ్రెస్ మూడు
- గుజరాత్‌లో కాంగ్రెస్ 24, ఆప్ రెండు
- హర్యానాలో కాంగ్రెస్ 9, ఆప్ ఒకటి
- గోవా, చండీగఢ్‌లో కాంగ్రెస్ పోటీ



13లో..

అభివృద్ధే లక్ష్యం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డిలతో కలిసి నక్కగూడెంలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి శంకుస్థాపన



నవతెలంగాణ-చింతలపాలెం

ప్రజల అభివృద్ధే తమ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలంలోని నక్కగూడెం గ్రామంలో రూ.37.7కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ పథకం, రూ.400 కోట్లతో ఇన్నోవేరా లైఫ్‌సైన్స్ ...13లో



జులై 1 నుంచి అమల్లోకి

కొత్త క్రిమినల్ చట్టాలపై కేంద్రం నోటిఫై

వెనక్కి తీసుకోవాలి : ఏఐఆర్టీడబ్ల్యూఎఫ్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మూడు కొత్త క్రిమినల్ చట్టాలు జులై 1 నుంచి అమల్లోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం శనివారం నోటిఫై చేసింది. భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్)-2023, భారతీయ సాక్ష్య బిల్లు(బీఎస్)-2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత(బీఎన్ఎస్ఎస్)-2023లు 1860 నాటి భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ), క్రిమినల్ ప్రొసీజర్ (సీఆర్పీసీ) కోడ్ -1973, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్(ఐఈఏ)-1872 స్థానాలను భర్తీ చేయనున్నాయి. వీటికి పార్లమెంట్ ఆమోదం ...13లో

ముస్లిం వివాహాలు విడాకుల చట్టం రద్దు

అసోం బీజేపీ ప్రభుత్వ ఆమోదం

- యూసీసీ అమలులో ముందడుగు : సీఎం
- బాల్య వివాహాలను అడ్డుకుంటుందంటూ సమర్థన
- ఇది ముస్లింలే లక్ష్యంగా తీసుకున్న నిర్ణయమన్న విమర్శకులు



దిస్‌పూర్ : 1935వ సంవత్సరపు అస్సాం ముస్లిం వివాహాలు, విడాకుల నమోదు చట్టం రద్దుకు బీజేపీ నేతృత్వంలోని అసోం ప్రభుత్వం శుక్రవారం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) అమలులో ఇది ముందడుగు అని ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ వ్యాఖ్యానించారు. బాల్య వివాహాలను అడ్డుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఈ నిర్ణయం ఉపకరిస్తుందని అసోం మంత్రి జయంత మల్లా బారువా చెప్పారు. ఇది వలస పాలకుల కాలం నాటి చట్టమని ఆయన అన్నారు.

'ఇది ఒక ముఖ్యమైన నిర్ణయం. వధువుకు 18 సంవత్సరాలు, వరుడికి 21 సంవత్సరాల వయసు రాకపోయినప్పటికీ ఈ చట్టం వివాహ నమోదును అనుమతిస్తోంది. ఇప్పుడు దానిని రద్దు చేశాం. అసోంలో బాల్య వివాహాలను అడ్డుకోవడంలో ఈ చర్య దోహదపడుతుంది' అని హిమంత బిశ్వ శర్మ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో తెలిపారు. బాల్య వివాహాలను అడ్డుకోవడమే ఈ చట్టం రద్దు యొక్క ప్రధాన ఉద్దేశమని ముఖ్యమంత్రి చెబుతున్నప్పటికీ రాష్ట్రంలోని ముస్లిం కుటుంబాలను లక్ష్యంగా చేసుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని విమర్శకులు అంటున్నారు. వివాహాలు, విడాకులను తప్పనిసరిగా నమోదు చేయాల్సిన ...13లో

ప్రశ్న మానవ ప్రగతికి మూలం

- సైంటిఫిక్ టెంపర్ అజ్ఞానాన్ని పాతరేస్తుంది
- తెలంగాణ బాలోత్సవం వారి 'నేషనల్ సైన్స్ ఫెస్టివల్-2024'లో వక్తలు 5లో..



చెరువులో ట్రాక్టర్ పడి 22 మంది మృతి

మరో 20 మందికి గాయాలు యూపీలో ఘోర ప్రమాదం



లక్నో : ఉత్తరప్రదేశ్‌లోని కాశ్‌గంజ్ జిల్లాలో శనివారం ఘోర ప్రమాదం సంభవించింది. కాదంజ్‌గంజ్ వద్ద గంగా నదిలో స్నానాలు చేసేందుకు యాత్రికులు వెళ్తున్న ఒక ట్రాక్టర్ ట్రాలీ రోడ్డు పక్కన ఉన్న చెరువులో పడిపోవడంతో 22 మంది చనిపోయారు. ఈ ఘటనలో మరో 20 మంది పైగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. బాధితుల్లో అత్యధికులు మహిళలు, పిల్లలే ఉన్నట్టు సమాచారం.

ఇటా జిల్లాలోని జైతారా గ్రామానికి చెందిన వీరంతా పాటియాలి - దరియావ్‌గంజ్ రోడ్డు మీదుగా కాదర్‌గంజ్ వెళ్లేందుకు ట్రాక్టర్ ట్రాలీలో బయల్దేరారు. అయితే మార్గమధ్యలో గదాహి గ్రామ సమీపాన రోడ్డు పక్కన ఉన్న చెరువులోకి ట్రాక్టరు బోల్తా కొట్టింది. అతివేగం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ట్రాలీ మొత్తం నీటలో మునిగిపోవడంతో ఊపిరి అందక యాత్రికుల్లో 22 మంది చనిపోయారని పోలీసులు తెలిపారు. మిగిలిన వారిలో 20 మంది పైగా గాయపడ్డారని, వీరిని సమీప ఆసుపత్రిలో చేర్పించామని తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో ట్రాక్టరులో 45 మంది యాత్రికులు ఉన్నట్టు ...13లో

కాంగ్రెస్ గెలుపులో గీతక్క కృషి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రవీంద్రభారతిలో ఈశ్వరీబాయి వర్ధంతి సభ



నవతెలంగాణ-కల్చరల్

పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షురాలిగా గీతారెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం కోసం విశేష కృషి చేశారని ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలోనే అత్యధిక సంఖ్యలో నల్లగొండ జిల్లా నుంచి డిజిటల్ ద్వారా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు జరిగిందని, ఆ జిల్లా బాధ్యత వహించిన గీతారెడ్డిదే ఈ ఘనత అని చెప్పారు. మహిళా, బడుగు బలహీన వర్గాల హక్కుల ఉద్యమకారిణి జె.ఈశ్వరీబాయి 33వ వర్ధంతి సభ హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ప్రధాన వేదికపై ఈశ్వరీబాయి ట్రస్ట్, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త నిర్వహణలో జరిగింది. ఈశ్వరీబాయి చిత్రపటానికి పూలమాలలేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ రోజుల్లో కూడా మహిళలు రాజకీయాల్లో రాణించటం సులువుకాని పరిస్థితి ఉంటే.. నాలుగున్నర దశాబ్దాల కిందటే స్వాతంత్ర అభ్యర్థిగా గెలిచి శాసన సభలో అడుగు పెట్టి బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం గళమెత్తిన గొప్ప పోరాట యోధురాలు ఈశ్వరీబాయి అని కొనియాడారు. తొలి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అంకిత భావంతో పాల్గొన్న ఆమె జీవితాంతం తెలంగాణ ప్రాంత అభివృద్ధికి కృషి చేశారన్నారు. గీతక్క ఆరోగ్య రీత్యా పోటీ చేయకపోవటం వల్ల మంత్రివర్గంలో లేకపోవటం బాధాకరమే అయినా.. ఆమెకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఆమె సేవలను విస్మరించబోమని చెప్పారు.

స్వాగతం పలికిన ట్రస్ట్ చైర్మెన్ డాక్టర్ జె.గీతారెడ్డి మాట్లాడుతూ.. ఈశ్వరీబాయి అగ్ని శిఖ వంటి వారని, ఆమె కుమార్తెగా పుట్టటం నా అదృష్టం అని చెప్పారు. ఈశ్వరీబాయి స్ఫూర్తితో తాను ముందుకెళ్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఈశ్వరీబాయిపై లఘు చిత్రం ప్రదర్శించారు. సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షత వహించిన సభలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శాసన సభ్యులు సత్యనారాయణ, సాంస్కృతిక శాఖ ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్యర్, ట్రస్ట్ నిర్వాహకుడు రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలిసి పనిచేద్దాం

- ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ట్వీట్‌కు సీఎం సమాధానం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా తెలంగాణ పునర్నిర్మాణానికై ఎవరు కలిసి వచ్చినా వారి విలువైన సూచనలు, సహకారం తీసుకుంటూ, కలిసి పనిచేయడానికి ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చేసిన ట్వీట్‌కు ఆయన సమాధానం ఇచ్చారు. తెలంగాణ యువతకు సంబంధించిన సమస్యని ప్రజా ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలనే ఆయన ప్రయత్నానికి ధన్యవాదాలు తెలిపారు. "గడిచిన పదేండ్లలో తెలంగాణ యువత ఎంత దగాపడిందో, వారి భవిష్యత్తు మీద గత ప్రభుత్వం ఏ విధంగా కోలుకోలేని దెబ్బ తీసిందో మనందరం చూసాం.

ఆ దశాబ్ద కాల విషాదాన్ని సాధ్యమైనంత త్వరగా అధిగమించాలనీ, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా, యువత భవితను పునర్నిర్మించాలనే సంకల్పంతో మా ప్రభుత్వం నిర్విరామంగా పని చేస్తుంది" అని తెలిపారు. గురుకుల టీచర్ల రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ లేవనెత్తిన విషయాలు, ఇచ్చిన సూచనలను నిశితంగా పరిశీలించి, సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తామని తెలిపారు.'మా ప్రయత్నం.. మా తాపత్రయం అంతా.. తెలంగాణ ప్రజల మంచి కోసమే తప్ప, గుర్తింపు కోసం కాదని మీకు సవినయంగా మనవి చేస్తూ, మీరు మున్ముందు కూడా ప్రజా సమస్యలేమైనా సరే మా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరుకుంటున్నా" అని పేర్కొన్నారు.

ధన్యవాదాలు...

- మేడారం జాతర ముగింపు సందర్భంగా మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరను విజయవంతం చేయడంలో సహకరించిన ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసులు, దేవాదాయ శాఖ, శానిటేషన్ సిబ్బంది, ఇతర శాఖలకు చెందిన ప్రతి ఉద్యోగి, సిబ్బందికి మంత్రి కొండా సురేఖ కృతజ్ఞతలు తెలిపారు. జాతర ఏర్పాట్లు, నిర్వహణలో అన్ని శాఖలు పరస్పర సహకారంతో, సమన్వయంతో వ్యవహరించి గొప్పగా విధులు నిర్వహించాయని కొనియాడారు. యాత్రీకులకు ఏవైనా ఇబ్బందులు తలెత్తితే పెద్ద మనసుతో క్షమించాలని విజ్ఞప్తి చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిగా మొదటిసారి మేడారం జాతర నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యతను పూర్తి నిష్టతో చేపట్టినట్టు ఆమె తెలిపారు.

ముగిసిన జేఎన్ఎస్ నామినేషన్ల ప్రక్రియ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

జేఎన్ఎస్ సొసైటీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ శనివారం ముగిసింది. మొత్తం 18 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల పరిశీలన ఆదివారం ఉదయం జరుగుతుంది. ఉదయం 11 నుంచి 2 గంటల వరకు ఉపసంహారణ ఉంటుంది. నామినేషన్ ఉపసంహారణకు అభ్యర్థులు స్వయంగా రావాలి. అనంతరం అభ్యర్థుల తుది జాబితా గుర్తులతో సహా విడుదల చేస్తారని ఎన్నికల అధికారి చోళ ఓం ప్రకాశ్ తెలిపారు. మార్చి 3న జరిగే ఎన్నికపై అవగాహన కోసం అభ్యర్థులతో ఎన్నికల అధికారి భేటీ ఉంటుంది. దీనికి పోటీలో ఉండే అభ్యర్థులు హాజరు కావాలని తెలిపారు.

హక్కుల కోసం పాదయాత్ర

- పంజాబ్‌లో కదం తొక్కిన దళిత కూలీలు
- గ్రామగ్రామానికీ మార్చ్

చండీగఢ్ : పంజాబ్‌లోని రైతులు 'ఢిల్లీ చలో' మార్చ్‌లో ఉన్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలో భూమి లేని దళిత కూలీలు తమ హక్కుల కోసం కదం తొక్కారు. రాష్ట్రంలోని భూనిర్వాసిత కార్మికులు 'మజ్దూర్ పైదల్ జోడో యాత్ర' నిరసనను ప్రారంభించారు. డిమాండ్ల సాధనకు మద్దతు కూడగట్టడానికి కాలినడకన, సైకిళ్లతో ఒక గ్రామం నుంచి మరొక గ్రామానికి వెళ్తూ మద్దతు కూడగట్టారు. మహిళలు, భూమిలేని రైతులు, రోజువారీ కూలీలు ఈ యాత్రకు నాయకత్వం వహిస్తున్నారు. వీరిలో ఎక్కువగా దళిత సమాజానికి చెందినవారు ఉన్నారు. భూమి యాజమాన్య హక్కులు, రుణమాఫీ, గౌరవప్రదమైన వేతనాలు, కుల ఆధారిత వివక్షను అంతం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పెండు మజ్దూర్ యూనియన్, పంజాబ్, జమీన్ ప్రాప్తి సంఘర్ష్ కమిటీ మొదలైన సంఘాలు ఇందులో ఉన్నాయి. ఈ యాత్ర ప్రస్తుతం జలంధర్, హెూషియార్‌పూర్, మోగా వంటి జిల్లాల్లో కొనసాగుతున్నది. మరోవైపు మార్చి 11న రాష్ట్రవ్యాప్తంగా 'రైల్ రోకో' నిర్వహించనున్నట్టు కార్మిక సంఘాలు ప్రకటించాయి.

ఎన్నికల షెడ్యూల్‌కు ముందే డీఏలు ప్రకటించాలి

- పీఆర్టీయూ తెలంగాణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం (డీఏ), ఇతర బిల్లులను మంజూరు చేయాలని పీఆర్టీయూ తెలంగాణ అధ్యక్షులు ఎం చెన్నయ్య ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వచ్చేనెలలో ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ విడుదల చేసే అవకాశముందని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోపే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన నాలుగు డీఏలు, ఏండ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి కోర్టు కేసులు పరిష్కారమయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

సీఎంను కలిసిన గెజిటెడ్ అధికారులు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ప్రతినిధులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. టిజిఓ ప్రెసిడెంట్ ఏలూరి శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రావు, జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, కోశాధికారి మందడి ఉపేందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఎ.పరమేశ్వర్ రెడ్డి, మహిళా ప్రతినిధి జి. దీపా రెడ్డి, ఇసి మెంబర్ పంతంగి యాదగిరి తదితరులు సిఎంను కలిసిన వారిలో ఉన్నారు. అంతకుముందు వారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని కూడా మర్యాద పూర్వకంగా కలిశారు.

పాలిటెక్నిక్ లెక్చరర్ల పరీక్ష తుది కీ విడుదల

- టీఎస్‌పీఎస్సీ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని సాంకేతిక విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో లెక్చరర్ పోస్టుల భర్తీకి నిర్వహించిన రాతపరీక్షల తుది కీని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) విడుదల చేసింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ డిప్యూటీ సెక్రెటరీ పి యశోద శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పాలిటెక్నిక్ కాలేజీల్లో 247 లెక్చరర్ పోస్టుల భర్తీకి 2022, డిసెంబర్ ఏడో తేదీన టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష (సీబీఆర్టీ) విధానంలో గతేడాది సెప్టెంబర్ నాలుగు నుంచి ఆరో తేదీ వరకు, ఎనిమిదో తేదీన నిర్వహించామని తెలిపారు. అదేనెల 14న ప్రాథమిక కీని విడుదల చేశామని పేర్కొన్నారు. 15 నుంచి 17 వరకు అభ్యంతరాలను స్వీకరించామని వివరించారు. నిపుణులతో పరిశీలించిన తర్వాత తుది కీని విడుదల చేశామని తెలిపారు. ఇతర వివరాలకు ఞఞఞ.ంజూంఎ.స్రశీఙ.ఱఅ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

కెమేరాలు వర్థిల్లుగాక!

ఆరెస్బీ

గిరీశం ఒక కంట బుచ్చెమ్మకు లైనేస్తూనే శిష్యుడు వెంకటేశానికి జామచెట్టుపై నుండి ఏ కాయలు తెంపుకు రావాలో సూచనలిస్తున్నాడు. ఇంద్రుడిలా సహస్రాక్షుడు కాకపోయినా తలకి అన్ని వైపులా కళ్ళున్న వాడు కావడం వల్ల అగ్ని హెూత్రావధాన్లు రాకని సకాలంలో పసిగట్టాడు. కాస్త గుబురు కొమ్మల వైపు పాకమని శిష్యునికి ఇన్స్ట్రక్షనిచ్చి చేద బావిలో వేశాడు.

అగ్నిహోత్రావధాన్లు : ఇంగిలీషు వచ్చిన వారు మీరెందుకండీ నీళ్ళ తోడటం? మా అసిరిగాడు ఎక్కడ చచ్చాడూ? అంటూ దీర్ఘాలు తీశాడు.

గిరీశం : పని వంటి వస్తువ ఈ లోకంలో మరేదీ లేదండీ. ఊరికే కూచుంటే నాకు వూసుపోదు. అటు మీ మొక్కలకూ మంచిది. ఇటు నాకూ కసరత్తు చేసినట్టుంటుంది. "ఉట్టినే తిని తొంగుంటే మడిసికీ గొడ్డుకీ తేడా ఏటుంటాదన్నాడు" ఒక మోడ్రన్ కవి. ఏ కసరత్తూ లేకుంటే ఈ 56 ఇన్చీల ఛాతి ఎలా వస్తుంది చెప్పండి. మన తెల్ల దొరలకి సోమరితనం అసలు గిట్టదండీ? క్లింటనైనా, బుష్షయినా, చివరికి బైడెన్ అయినా వాళ్ళ వాళ్ళ పెళ్ళాల గౌన్లూ, నైటీలు వాళ్ళే ఉతుక్కుంటారటండీ. వాళ్ళలో పెద్ద కవీశ్వరుడు షేక్స్పియర్ "డిగ్నిటీ ఆఫ్ లేబర్" అన్నాడండీ, అంటే కలెక్టర్ గొప్పకాదు, గవర్నర్ గొప్ప కాదు, కాయక్లేశపడి కష్టపడే వాడే గొప్పవాడు. అంచేత, నేను రోజూ వ్యాయామం చేయడమే కాదు. ఆ మధ్య మహాబలిపురం బీచ్లో జనం పడేసిన ప్లాస్టిక్ గ్లాసులు, వాటర్ బాటిళ్ళూ వంగి, లేచి, వంగి, లేచి, వంగి, లేచి డస్ట్బిన్స్లో వేసిన సందర్భం చూశారూ! ఆ ఫొటోలివే!

అగ్నిహోత్రావధాన్లు : అన్నేస్సార్లు వంగి లేస్తే మీ నడుం పట్టేయదా?

గిరీశం : ఇంత వేదం చదివిన వారు, మీరా ప్రశ్న అడగడం ఏమైనా బాగుందా? రోజూ సూర్య నమస్కారాలు చేస్తాం కదా! నడుం పట్టుకుంటూందా? దాన్ని చూసే కదా "వరల్డ్ యోగాడే" పెట్టింది. దాన్లో వాడే చాపలు ముందు ఒరిస్సాలోని 'ట్రైబల్ ఫెడరేషన్" వని గప్పాలు కొడితే కొన్ని కెమెరాల్లో అవీ 'మేడిన్ చైనా' అని దెప్పి పొడవడంతో మీడియా తోకలు కోస్తున్నదీ, కొందరు ఫొటో గ్రాఫర్లను కార్లతో తొక్కించి చంపింది అందుకేగా? వంగడం లేవడం మన బాడీకి ఎక్సర్సైజ్ అనుకోవాలేగాని నడుం పట్టుకుంటుందనుకుంటే ఎలా? పైగా నా ప్రతి భంగిమా ఫొటోలు తీసి పేపర్లలో వేస్తూంటారు. మీరెప్పుడూ చూసినట్టు లేరు.

అగ్నిహోత్రావధాన్లు : ఏంటో మీరు చెప్తుంటే అన్నీ నిజమేననిపిస్తూ ఉంది.


గిరీశం : నిజమైతేనే నేను చెప్తానండి అవధాన్లుగారూ!

అగ్ని : ఇంతకీ మా గాడిదేడండీ?!

గిరీశం : ఈ రోజు మాఘ ఆదివారం కదా. ఉపవాసం ఉంటాను. నాలుగు జామకాయలు తెంపుకు రమ్మన్నాను. అదిగో జామ చెట్టుపైనున్నాడు! ఆంజనేయస్వామి అవతారంలో!

అగ్ని: ఓడి వెధవాయా! అయినా మాఘాదివారం నోములు ఆడవాళ్లు కదా నోచుకునేది?

గిరీశం: నాన్సెన్స్ ! మా ఇంగ్లీషు వాళ్లకి ఆడమగా తేడాల్లేవు! అయినా 'లంఖణం పరమౌషధం' అన్నారు కదండీ మన వాళ్లు! అయినా మీ పిల్లవాణ్ణి తిట్టకూడదు. ఈ విషయంలో దొర్ల చదువు చదువాలంటే దొర్ల తరిఫీదులివ్వద్దూ. లేకుంటే మీలాగే దర్భలేరుకుంటూ, తద్దినాలు పెట్టుకుంటూ ఉంచేస్తారా వాణ్ణి?



అగ్ని : ఏదో పుత్రేవాత్సల్యంతో చెట్టుమీంచి పడ్తాడని అలా అన్నాను గాని, మీ తరిఫీదు మీరు కానీండి. తప్పయింది.. తప్పయింది!

గిరీశం : మీరేదో జటాయువని చెప్పుకుంటారు కదా!

అగ్ని : జటాయువేంటి? " జటాంతస్వాధ్యాయి"

గిరీశం : ఏదో ఒకటి లెండి! వేదాలు గట్రా బాగా చదివుండాలి కదా మీరు. మన శాస్త్రాల్లో ఉన్న వాటిని తెల్లోడు దొంగతనంగా పట్టుకుపోయి రైళ్ళు, రాకెట్లు తిప్పుకుంటున్నాడు. మన పుస్తకాల్ని మనం బూజెక్కించేసి, ఇదిగో ఇలా ఎడ్లబండిలో తిరుగుతున్నాం అంటూ వెంకటేశంతో సహా తాను ఎద్దుబండిలోంచి దిగుతున్న ఫొటో చూపించాడు గిరీశం.

అగ్ని : అవునండోయ్. మీకు చాలా విషయాలు తెలుసును. ఇవన్నీ మన వేదాల్లోనే ఉన్నాయష!

గిరీశం : అద్గదీ. ఇపుడు దార్లోకొస్తున్నారు. కనుకనే వేద గణితాన్ని యూనివర్సిటీల్లో చెప్పిస్తున్నాం కదా!. అక్కడితో ఆగలేదు మావగారూ! వాస్తు శాస్త్రాన్ని భూత వైద్యాన్ని కూడా ప్రవేశపెట్టాం. ఇంతకాలం మన ప్రభ సరిగా వెలక్కపోవడానికి కారణం పార్లమెంటు భవనానికి వాస్తు లేక పోవడమే ఒక ప్రధాన కారణం అని అర్థం చేసుకుని మయా సురుడ్ని పిలిపించి కొత్త పార్లమెంటు భవనం కట్టాం చూశారా? లుబ్ధావధాన్లు పడుచు పెళ్లాం చచ్చి దయ్యమైందని నాడు గౌరయ్య చెప్తే నమ్మని ఎంతో మంది వెధవలు నేడు భూతవైద్యంలో డిగ్రీలు పుచ్చుకున్న తర్వాత నమ్ముతున్నారు చూశారా?

అగ్ని : అవునండోయ్! చదువు ప్రశ్నలను నేర్పకూడదు. గురువు చూపే దార్లో గుడ్డిగా నడవాలన్నదే మేం నేర్చు కున్నది. భూత వైద్యం, వాస్తు గట్రా నేర్వక బ్రాహ్మణ్యం మంట గలుస్తోందని ఇంతకాలం మొత్తుకున్నా ఎవరూ పట్టించుకోలేదు. ఇన్నాళ్లకి మీరు వచ్చారు! చాలు " అనుకుంటూ లేచాడు అవధాన్లు గారు.

గృహాల బోర్లకు నీటి మీటర్ల ప్రతిపాదన విరమించుకోవాలి

సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ డిమాండ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలో నివాస గృహాల బోర్వెల్స్కు నీటి మీటర్ల ఏర్పాటు ప్రతిపాదనను విరమించుకోవాలని సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కంటోన్మెంట్ బోర్డు సీఈవోకు మెమోరాండం సమర్పించారు. నీటి మీటర్ల ఏర్పాటు తప్పనిసరి చేయడంతోపాటు బోర్వెల్ ద్వారా వాడిన ప్రతి కిలో లీటరుకు రోజుకు మూడు రూపాయల చొప్పున వసూలు చేయాలనుకోవడం దారుణమన్నారు. ఫిక్స్ చేసిన నీటి మీటర్ పనిచేయకపోతే 5000 రూపాయల జరిమానా వేస్తామనే ప్రతిపాదన అర్థరహితమన్నారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలో తాగునీటిని సక్రమంగా సరఫరా చేయలేని అధికారులు సొంత ఖర్చులతో బోర్ వెల్ వేసుకొని తమ అవసరాలు తీర్చుకుంటున్న ప్రజలపై భారం వేయడం తగదన్నారు. భూగర్భ జలాలను కాపాడాలనే పేరుతో మురికివాడల ప్రజలు, సామాన్యులను ఇబ్బందులకు గురిచెయ్యడం మంచిది కాదన్నారు. బోర్ వెల్స్కు నీటి మీటర్ల ఏర్పాటుకు జారీ చేసిన మార్గదర్శకాలను, ప్రజలపై భారం వేసే ప్రతిపాదనలను వెంటనే రద్దు చేయాలని, అభ్యంతరాలు తెలుపడానికి గడువును పొడిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు కెఎస్.రాజన్న, ఎస్సీబీ కమిటీ మెంబర్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ కమ్యూనిస్టుల లక్ష్యం

రాముడి పేరుతో మోడీ రాజకీయం

- ఆదర్శనేత, మంచి కమ్యూనిస్టు బొజ్జ గాంధీ : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-ముదిగొండ

"దేశాన్ని ఫాసిస్ట్ హిందూత్వదేశంగా మార్చేందుకు సంఘ్ పరివార్, బీజేపీ ప్రయత్నిస్తున్నాయి.. ఆ కుయుక్తులను కమ్యూనిస్టులు అడ్డుకుంటారు.. లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ కమ్యూనిస్టుల లక్ష్యం.. కమ్యూనిస్టులు లేనిదే దేశానికి భవిష్యత్ లేదు.." అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండల పరిధిలో కమలాపురం పంచాయతీ శివారి అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నేత బొజ్జ గాంధీ సంస్మరణ సభ గ్రామశాఖ కార్యదర్శి కె.కుటుంబరావు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ.. దేశంలో



లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ నిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష్యమన్నారు. ప్రధాని మోడీ ప్రజా సమస్యలను పక్కనపెట్టి రాముడి పేరుతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.

దేశ సమస్యల గురించి అడిగిన వారిపై నిర్బంధం, అరెస్టులు, కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. సామాన్య ప్రజలు, మహిళలు, రైతులు, కార్మికులు, కూలీల సమస్యలు పరిష్కరించి ఓట్లు అడగాల్సిన మోడీ రామజపం చేస్తున్నారని విమర్శించారు. అయోధ్యలో నిర్మాణం చేసిన బాల రాముని పేరుతో రాబోయే ఎన్నికల్లో రాజకీయంగా లబ్ధి పొంది మూడోసారి గద్దెనెక్కాలని బీజేపీ యోచిస్తోందన్నారు.

రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ఇండియా కూటమిలో సీపీఐ(ఎం) భాగస్వామి ఉండి కృషి చేస్తుందని స్పష్టం చేశారు. బొజ్జ గాంధీ ఆదర్శవంతమైన ఆలోచనతో, మంచి కమ్యూనిస్టుగా జీవించారన్నారు. బొజ్జ గాంధీ మరణం కుటుంబానికి, పార్టీకి తీరని లోటని అన్నారు. అనంతరం బొజ్జ గాంధీ స్థూపాన్ని పార్టీ శ్రేణులతో కలిసి తమ్మినేని ఆవిష్కరించారు. పుష్పగుచ్ఛాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ.. తను నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు నడిచిన ఆదర్శమైన కమ్యూనిస్టు నేత బొజ్జ గాంధీ అన్నారు.

పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. బొజ్జ గాంధీ ఆశయాలను మోసుకెళ్లతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, బుగ్గవీటి సరళ, జిల్లా నాయకులు బండి పద్మ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బత్తుల వీరారెడ్డి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, వైస్ ఎంపీపీ మంకెన దామోదర్, నాయకులు మందరపు వెంకన్న, కందిమల్ల తిరుపతి, టీఎస్ కళ్యాణ్, వేల్పుల భద్రయ్య, యండ్రపల్లి రవికుమార్, కోలేటి ఉపేందర్, కందుల భాస్కరరావు పాల్గొన్నారు.

సుప్రీం తీర్పు అమలు జరిగేనా?

గతంలో ఇచ్చిన ఆదేశాలకే అతీగతీ లేదు

- జాప్యం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించొచ్చు
- కోర్టులో సవాలు చేయొచ్చు
- ఎన్నికల బాండ్ల పథకంపై కేంద్ర సమాచార మాజీ కమిషనర్ శైలేష్ గాంధీ



న్యూఢిల్లీ : ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీంకోర్టు ఈ నెల 15న ఇచ్చిన తీర్పు సమాచారాన్ని తెలుసుకునేందుకు ప్రజలకు ఉన్న హక్కును చాటిచెప్పింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారాన్ని తెలుసుకునే హక్కు పౌరులకు ఉంటుందని ఈ తీర్పు స్పష్టం చేసింది. ఎన్నికల బాండ్ల కొనుగోలుకు సంబంధించిన వివరాలన్నింటినీ మార్చి 13 నాటికి బయటపెట్టాలని న్యాయస్థానం ఎన్నికల కమిషన్ను ఆదేశించింది. ఈ ఆదేశాలు అమలైనప్పుడే తీర్పుకు సార్థకత చేకూరుతుంది. అయితే తీర్పు అమలుపై పరిశీలకులు కొన్ని సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

సుప్రీం ఆదేశాల అమలు నుండి తప్పించుకునేందుకు ప్రభుత్వం మార్గాలను అన్వేషించే అవకాశం ఉంది. ముఖ్యంగా మే 15 వరకూ సమాచారాన్ని బహిర్గతం చేయకుండా తాత్సారం చేయవచ్చు. అప్పటికి లోక్సభ ఎన్నికల ఫలితాలు వెలువడతాయి. కొత్త ప్రభుత్వం కూడా కొలువు తీరుతుంది. అయితే సుప్రీం తీర్పు అమలును వాయిదా వేయవచ్చా అనేదే ఇక్కడ ప్రశ్న. గతంలో ఇలాంటి ఉదంతాలు చోటుచేసుకున్నాయన్న విషయాన్ని గమనించాల్సి ఉందని కేంద్ర సమాచార మాజీ కమిషనర్ శైలేష్ గాంధీ తెలిపారు.

తీర్పు ఇచ్చినా...

2011లో సమాచార హక్కు పిటిషన్లకు సంబంధించిన అప్పీళ్లపై శైలేష్ నిర్ణయం తీసుకుంటూ ఆర్బీఐకి ఆదేశాలు జారీ చేశారు. పన్ను ఎగవేతదారుల జాబితా, బ్యాంకుల ఆడిట్ నివేదికలు, తనిఖీ రిపోర్టులకు సంబంధించిన సమాచారాన్ని పౌరులకు అందజేయాలంటూ ఆయన ఆదేశాలు జారీ చేశారు. అయితే దీనిపై ఆర్బీఐ స్టే ఉత్తర్వులు పొందింది. 2015 డిసెంబర్లో శైలేష్ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. సమాచార కమిషనర్ జారీ చేసిన ఆదేశాలలో జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసింది. అయితే ఇప్పటి వరకూ సుప్రీంకోర్టు ఆదేశించిన విధంగా సమాచారాన్ని ఆర్బీఐ అందజేయలేదు. చట్టపరంగా సవాళ్లు చేశారు. సుప్రీంకోర్టు బెంచ్ ఎదుట కథ కొనసాగుతూనే ఉంది. తీర్పును అమలు చేయడం లేదంటూ సుప్రీంలో కోర్టు ధిక్కరణ పిటిషన్ కూడా దాఖలైంది. దీనిపై 2019లో విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం సమాచారాన్ని ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పింది. కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తే తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించింది కూడా. అయితే ఇప్పటికీ ఈ వ్యవహారం కోర్టులో నలుగుతునే ఉంది.

గోప్యత హక్కుకు భంగమా?

సుప్రీంకోర్టు తీర్పులో మరో కోణం కూడా ఉంది. సమాచార గోప్యతకు సంబంధించిన వ్యక్తిగత హక్కును హరించేలా సుప్రీం తీర్పు ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. వ్యక్తిగత సమాచారాన్ని నిరాకరించవచ్చునని గతంలో సుప్రీంకోర్టు తీర్పులు స్పష్టం చేస్తున్నాయి. 'గోప్యత' ప్రాతిపదికన తీర్పును ప్రభుత్వం సవాలు చేసే అవకాశం ఉంది.

సమాచార హక్కు చట్టం పౌరుల వ్యక్తిగత సమాచారాన్ని గుర్తిస్తోంది. సెక్షన్ 8 (1)లో పొందుపరచిన మినహాయింపుల కిందికి వచ్చే సమాచారాన్ని మాత్రమే నిరాకరించవచ్చు. సమాచారం వ్యక్తిగతమైనది అయితే...అది ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించింది కాకపోతే....గోప్యత హక్కుకు భంగం కలిగించక పోతే దానిని పౌరులకు అందజేయవచ్చునని సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 8 (1) (జే) చెబుతోంది. అయితే గోప్యత అంటే ఏమిటో నిర్ధారించడం కష్టం. పార్లమెంటుకు ఇచ్చేందుకు నిరాకరించకూడని సమాచారాన్ని వ్యక్తులకు ఇచ్చేందుకు కూడా నిరాకరించకూడదు. ఇది చట్టంలో చాలా కీలకమైన నిబంధన. దీని కింద మినహాయింపు కోరుకోవాలని భావించే అధికారి పార్లమెంటుకు లేదా రాష్ట్ర శాసనసభకు సమాచారాన్ని ఇవ్వబోమని ప్రకటించాల్సి ఉంటుంది.

వ్యక్తిగత సమాచారమంతటికీ చట్టంలోని షరతులకు లోబడి మినహాయింపు కోరవచ్చునని అనేక సుప్రీంకోర్టు తీర్పులు చెబుతున్నాయి. ఆరు నెలల లోపే కేసుల్ని పరిష్కరిస్తే ఇలాంటి చిక్కుముడులు తలెత్తవు. అయితే న్యాయస్థానాల్లో ఖాళీల భర్తీ జరగనంత వరకూ ఇది సాధ్యం కాదని శైలేష్ గాంధీ అభిప్రాయపడ్డారు.

చట్టం ద్వారా పథకాన్ని తీసుకొస్తే...

ఎన్నికల బాండ్ల కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో ఓ ముఖ్యమైన కోణం ఉంది. గత ఏడు సంవత్సరాల సమాచారాన్ని బహిర్గతం చేయాలని సుప్రీం ఆదేశించింది. కానీ ఇక్కడ గమనించాల్సిన విషయ మేమంటే ఎన్నికల బాండ్ల పథకాన్ని పార్లమెంట్ చట్టం ద్వారా తీసుకొచ్చారు. రాజకీయ పార్టీకి విరాళమిచ్చే వ్యక్తుల పేర్లను బయటపెట్టబోమని అందులో స్పష్టంగా చెప్పారు. ఏడు సంవత్సరాల తర్వాత ఈ హామీని ఉల్లంఘించవచ్చా ? ఏడు సంవత్సరాల తర్వాత అలాంటి నిర్ణయం తీసుకోవచ్చా ? తమ గుర్తింపును బహిర్గతం చేయబోమన్న హామీతోనే వ్యక్తులు లేదా సంస్థలు రాజకీయ పార్టీలకు విరాళాలు అందించాయి. పార్లమెంట్ ఆమోదించిన చట్టం పైనే దేశానికి విశ్వాసం, నమ్మకం లేకపోతే ఎలా అనే ప్రశ్న తలెత్తవచ్చు.

ధరణి దరఖాస్తులకు మోక్షం

- చట్టసవరణ లేదా,
- కొత్త ఆర్వోఆర్ చట్టం చేయాల్సిందే
- సీఎంకు ధరణి కమిటీ మధ్యంతర నివేదిక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



రాష్ట్రవ్యాప్తంగా ధరణిలో పెండింగ్లో ఉన్న 2.45 లక్షల దరఖాస్తులను మార్చి మొదటి వారంలోగా పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్లోని సచివాలయంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి ధరణి కమిటీతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పలు సూచనలతో సీఎంకు మధ్యంతర నివేదికను అందజేశారు. సమస్యలను మరింత లోతుగా అధ్యయనం చేయాలనీ, ఎలాంటి భూవివాదాలు, కొత్త చిక్కులు లేకుండా భూ రికార్డుల ప్రక్షాళన చేపట్టాల్సిన అవసరముందని సీఎం అన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలతో ఇప్పుడున్న లోపాలకు చెక్ పెట్టడంతో పాటు కొత్త సమస్యలు రాకుండా అధికారులను అప్రమత్తం చేశారు. కమిటీ ఇచ్చే తుది నివేదిక ఆధారంగా శాశ్వత పరిష్కారానికి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అప్పటివరకు తక్షణం పరిష్కరించాల్సిన సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని మండల రెవెన్యూ కార్యాలయాల్లో స్థానికంగా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ధరణి కమిటీ చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకొని చేయాల్సిన మార్పులపై విధి విధానాలను రూపొందించాలని రెవిన్యూ శాఖను ఆదేశించారు. ధరణి పోర్టల్ నిర్వహిస్తున్న కంపెనీపై సీఎం ఈ సందర్భంగా విచారణకు ఆదేశించారు. ఆ పోర్టల్ను విదేశీ కంపెనీకి ఎందుకప్పగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోప్యంగా ఉండాల్సిన లక్షలాది రైతుల ఆధార్ కార్డులు, బ్యాంకు ఖాతా వివరాలు, భూ రికార్డులను విదేశీ కంపెనీలకు కట్టబెట్టడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమాచారం భద్రంగా ఉందా? రికార్డులను విదేశీ కంపెనీలకు ఇచ్చే నిబంధనలున్నాయా? అని అధికారులను ప్రశ్నించారు. బిడ్ దక్కించుకున్న కంపెనీ మారితే ప్రభుత్వం ఎలా అంగీకరించిందని ప్రశ్నించారు. 2018లో టెక్నికల్, ఫైనాన్సియల్ బిడ్డింగ్, అర్హతల ఆధారంగా ఐఎల్ఎఫ్ఎస్ అనే కంపెనీకి అప్పటి ప్రభుత్వం ధరణి పోర్టల్ డిజైన్ డెవలప్మెంట్ ను అప్పగించిందని అధికారులు బదులిచ్చారు. ఆ కంపెనీ దివాళా తీసిందనీ, తర్వాత టెర్రాసిస్గా అనంతరం, ఫాల్కాన్ ఇన్వెస్ట్మెంట్ కంపెనీగా మారిందని అధికారులు తెలిపారు. బిడ్ దక్కించుకున్న కంపెనీ తమ ఇష్టానుసారంగా పేర్లు మార్చుకొని, ఏకంగా కంపెనీలనే మార్చితే ప్రభుత్వం ఎలా అంగీకరించిందని సీఎం ఆరా తీశారు. భూ రికార్డుల డేటాను విదేశీ కంపెనీలకు అప్పగించే నిబంధనలున్నాయా? అని అధికారులను అడిగారు. 2018లో రూ.116 కోట్లకు ధరణి టెండర్ దక్కించుకున్న కంపెనీ తమ వాటాలను దాదాపు పన్నెండు వందల కోట్లకు అమ్ముకోవటం విస్మయం కలిగించిందని సీఎం అన్నారు. మన రికార్డులన్నీ వాళ్ల దగ్గరే ఉన్నందున. విలువైన భూములను పేర్లు మార్చుకోలేదని గ్యారంటీ ఏముందని ప్రశ్నించారు. కొన్ని సందర్భాల్లో అర్ధరాత్రి కూడా భూముల రిజిస్ట్రేషన్లు జరిగినట్లు ఫిర్యాదులు వచ్చాయనీ, ధరణి పోర్టల్ నిర్వహణపై నియంత్రణ, అజమాయిషీ లేదా? అని సీఎం రెవెన్యూ అధికారులను నిలదీశారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల రాష్ట్రంలో రైతులు తీవ్రంగా నష్ట పోయారని సీఎం అన్నారు.

కమిటీ సూచించిన మేరకు పోర్టల్ నిర్వహణను ప్రయివేట్ సంస్థ నుంచి ప్రభుత్వ ఆధీనంలోని నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ కి అప్పగించాలని సీఎం నిర్ణయించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శేషాద్రి, ధరణి కమిటీ సభ్యులు ఎం. కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రేమండ్ పీటర్, సీసీఎల్ఏ అధికారి లచ్చిరెడ్డి, అడ్వకేట్ సునీల్, రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ కలెక్టర్ బి.మధుసూదన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ధరణి కమిటీ సిఫారసులు

నెలన్నర రోజుల్లో ఏడు సార్లు సమావేశమైన కమిటీ వివిధ ప్రభుత్వ శాఖలు, రెవెన్యూ వర్గాలు, పోర్టల్ నిర్వహణ కంపెనీలు, భూ నిపుణు లతో చర్చలు జరిపింది. క్షేత్రస్థాయి నుంచి మొదలుకొని రాష్ట్రస్థాయి వరకు రెవెన్యూశాఖలో నెలకొన్న అనేక సమస్యలకు పరిష్కార మార్గా లను సూచించింది. ధరణిలో ఉన్న సమస్యలను రెండు కేటగిరిలుగా విభజించిన కమిటీ మధ్యంతర నివేదికలో సత్వరమే పరిష్కారమయ్యే సమస్యలను ప్రస్తావించింది. 2020లో అమల్లోకి వచ్చిన ఆర్వోఆర్ చట్టంలోనే లోపాలున్నాయని నివేదించింది. కేవలం మూడు నెలల్లో హడావుడిగా చేపట్టిన సమగ్ర భూ సర్వేతోనే కొత్త చిక్కులు వచ్చాయని కమిటీ సభ్యులు సీఎంకు తెలిపారు. ఆ రికార్డులనే ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకోవటంతో భూముల సమస్యలు, భూముల రికార్డుల వివాదాలు ఎక్కువయ్యాయని పేర్కొంది.. 35 మాడ్యుల్స్ ద్వారా ధరణి డేటాలో ఉన్న తప్పులను సవరించుకునేందుకు రెవెన్యూ శాఖ అవకాశం ఇచ్చిందనీ, కానీ ఏ మాడ్యుల్లో దేనికి దరఖాస్తు చేసుకోవాలనే అవగాహన లేకపోవటంతో రైతులు ఇబ్బంది పడుతు న్నారనే విషయాన్ని కమిటీ సీఎం దృష్టికి తీసుకెళ్లింది. సర్వే నెంబరు మిస్సింగ్, ఎక్స్టెన్షన్ కరెక్షన్ చేయాలంటే ఆ ఫైలు సీసీఎల్ఏ వరకు వెళ్లాల్సి వస్తోందనీ, డిజిటల్ పాస్బుక్ మొదటి పేజీలో తప్పులు సరిచేయించుకోవాలంటే కలెక్టర్ను ఆశ్రయించాలనీ, ఇలాంటి చిన్న చిన్న పొరపాట్లను సరిదిద్దేందుకు రైతులు నెలల తరబడి అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తోందని కమిటీ అభిప్రాయపడింది. వీటిని కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్లకు ప్రాధాన్యత క్రమంలో బదలాయించాలని సూచించింది. లక్షలాది దరఖాస్తులు ఇప్పటికే తిరస్కరణకు గురయ్యాయనీ, ఒక్కో తప్పును సవరించుకోవాలంటే వెయ్యి రూపాయలు ఫీజు చెల్లించాల్సి ఉండటం రైతులకు భారంగా మారిందని తెలిపింది. రిజిస్ట్రేషన్ల శాఖ, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయ లోపంతో నిషేధిత జాబితాలో ఉన్న భూముల క్రయ విక్రయాలు కూడా జరుగుతున్నాయని తేల్చింది. ధరణి డేటాను వ్యవసాయ శాఖ ప్రామాణికంగా తీసుకుని రైతు బంధు ఖాతాలో జమ చేయటంతో ఇప్పటికే కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగమైందని వివరించింది. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సివిల్ కోర్టులతో పాటు గ్రామ స్థాయి న్యాయ స్థానాలు ఏర్పాటు చేయాలనీ, ప్రతి రెండు నెలలకోసారి రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. ఇప్పుడున్న ధరణి లోపాలను సవరిం చాలంటే చట్ట సవరణ చేయటం లేదా కొత్త ఆర్వోఆర్ చట్టం చేయటం తప్ప గత్యంతరం లేదని కమిటీ సభ్యులు నివేదించారు. ప్రాథమిక నివేదికలో దాదాపు 10కి పైగా సవరణలు చేయాలని కమిటీ వివరించింది.

మొదటి నెల జీతం పెన్షనర్స్ సంఘానికి..

రూ.1.5లక్షలు అందజేసిన షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్

నవతెలంగాణ-షాద్నగర్

రంగారెడ్డి జిల్లా షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన మొదటి నెల వేతనాన్ని షాద్నగర్ తాలూకా రిటైర్డ్ ఉద్యోగుల పెన్షనర్స్ సంఘానికి విరాళంగా అందజేశారు. ఇటీవల రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు తమ సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. అయితే, ఎమ్మెల్యే శంకర్ తన మొదటి నెల వేతనాన్ని సంఘానికి ఇస్తానని హామీ ఇచ్చారు. శనివారం ఉదయం సంఘం నాయకులు సరాపు జగదీశ్వర్, రామారావు, జనార్ధన్కు రూ.1.5లక్షల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సంక్షేమ సంఘానికి తన వంతుగా ఆర్థిక సహాయం అందజేసినట్టు తెలిపారు. ఎమ్మెల్యే శంకర్ను ఉద్యోగులు అభినందించి సన్మానించారు.

వెబ్సైట్లో ఇంటర్ హాల్టికెట్లు

28 నుంచి వార్షిక పరీక్షలు ప్రారంభం


నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఈనెల 28 నుంచి వచ్చేనెల 19 వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

ఈ పరీక్షలు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహిస్తామని తెలిపారు. హాల్టికెట్లు ఇంటర్ బోర్డు అధికారిక వెబ్సైట్ **sbie.cgg.gov.in** లో పొందుపరిచామనీ, విద్యార్థులు డౌన్లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు. కాలేజీల ప్రిన్సిపాళ్లు కూడా వారి లాగిన్ ద్వారా హాల్టికెట్లను డౌన్లోడ్ చేసుకుని విద్యార్థులకు ఇవ్వాలని సూచించారు. వాటిలో ఫొటో, సంతకం, పేరు, మాధ్యమం, సబ్జెక్టులు వంటి వివరాలను పరిశీలించాలని కోరారు. ఏమైనా అభ్యంతరాలుంటే కాలేజీల ప్రిన్సిపాళ్ల ద్వారా డీఐఈవోలకు పంపించాలనీ, వెంటనే సరిదిద్దుకోవాలని తెలిపారు. వెబ్సైట్ ద్వారా తీసుకున్న హాల్టికెట్లలో ప్రిన్సిపాల్ సంతకం లేకపోయినా ఇంటర్ వార్షిక పరీక్షలకు అనుమతించాలని చీఫ్ సూపరింటెండెంట్లను ఆదేశించారు.

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి సుమారు 9,80,000 మంది విద్యార్థులు హాజరవుతున్న విషయం తెలిసిందే. వారి కోసం 1,521 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ఇంతకీ ఈ కుచేలోపాఖ్యానం మన ప్రధాని గారికి ఎందుకు గుర్తుకొచ్చిందంటే, ఎందుకు జపిస్తున్నారంటే, మొన్న ఎలక్టోరల్ బాండ్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కారణం. రాజకీయ పార్టీలు బాండ్ల రూపంలో విరాళాలు తీసుకోవడం రాజ్యాంగ విరుద్ధమని రద్దు చేసింది. ఎందుకంటే ఎవరు, ఎక్కడి నుంచి వచ్చిన డబ్బును ఇస్తున్నారనే విషయాలు కప్పిపెట్టి పార్టీలకివ్వటం అవినీతికి తావిస్తుందని, క్విడ్ ప్రోకోకు దారితీస్తుందని విశ్లేషణ చేసింది. గత పదేండ్లుగా అదే జరుగుతోంది. దేశంలో అందరికంటే అధికంగా ఆరువేల కోట్ల రూపాయల బాండ్లను అధికార బీజేపీ అందుకుందని తెలిసింది. నువ్వు నాకు ఇది ఇస్తే, నేను నీకు ఇది చేస్తా అనే ఒప్పందం రహస్యంగానే జరిగిపోతుంది.




కుచేలోపాఖ్యానం

*'కనిడాయం జను నంతగృష్టుడు దళత్కంజాక్షు డప్పేద వి
పునిశ్రాంత దరిద్ర పీడితుం గృశీభూతాంగు జీర్ణాంబరున్
ఘన తృష్ణాతుర చిత్తు హాస్యనిలయున్ ఖండోత్తరీయుం గుచే
లుని నల్లంతనే చూచి సంభ్రమ విలోలుండె దిగెం దల్పమున్'*

చిక్కి శల్యముగానున్న, చిరిగిన వస్త్రములతోనున్న కుచేలుని చూడగానే ఆశ్చర్యంతో అతని దగ్గరకు గబగబా వెళ్లేందుకు తాను కూర్చున్న పాన్పు దిగాడు కృష్ణుడు అని పోతనామాత్యులు వర్ణిస్తున్న పద్యం అది. శ్రీమద్భాగవతములోని కుచేలోపాఖ్యానము అత్యంత ప్రసిద్ధమయిన కథ. కుచేలుడి అసలు పేరు సుధాముడు. నిత్య దారిద్ర్యంలో చినిగిన వస్త్రాలను ధరిస్తాడు కనుక కుచేలుడయ్యాడు. అతని పేరు వినగానే మనకు ఆకలితో అలమటిస్తూ, ఒక పేద బ్రాహ్మణ రూపం గుర్తుకొస్తుంది. కృష్ణుడేమో రాజు, ఐశ్వర్యవంతుడు, ఇద్దరూ చిన్ననాటి స్నేహితులు. బిడ్డలు ఆకలితో అల్లాడిపోతుంటే, మీ స్నేహితుడిని కలిస్తే ఏమైనా ప్రయోజనం ఉంటుందని కుచేలుని భార్య చెబితే, కృష్ణుడి వద్దకు వస్తాడు. ఆదరించి ఐశ్వర్యాన్ని కలుగజేస్తాడు కృష్ణుడు. ఇదంతా పురాణ కథ. ఇపుడు ఆ కథను పోల్చుకుంటున్న మోడీ గారి కథను వింటే మరీ మనం అబ్బురపడతాం. కృష్ణుడు, పాపం పేద స్నేహితుడిని ఆదరించి, ఆకలి తీర్చిన సంఘటనను, క్విడ్ ప్రోకో విషయానికి పోల్చుకోవటం కృష్ణ భక్తులకు మింగుడుపడని విషయం.

స్నేహితుడి దగ్గరకు వెళ్ళేపుడు ప్రేమగా, కృష్ణుడికి ఇష్టమైన రెండు పిడికిళ్ల అటుకులు మూటకట్టుకుని కుచేలుడు వెళతాడు. కృష్ణుడు పేద స్నేహితుడిని ఆదరించడాన్ని, తనకూ, కార్పోరేట్ శక్తులకూ మధ్య జరిగే ఫండ్సు, బాండ్ల వ్యవహారంగా పోల్చి ప్రధాని మోడి మాట్లాడటం అత్యంత దారుణమయిన విషయం. ఇది కృష్ణుని అవమానించడం కాదా! కృష్ణుడు సాక్షాత్తూ విష్ణుమూర్తి అవతారంగా భక్తులు భావిస్తారు కదా! అట్లాంటి పాత్రను తనకా పాదించుకోవటం, పారిశ్రామిక కార్పోరేటు శక్తులను కుచేలునితో పోల్చడం అభ్యంతరకరమూ, హాస్యాస్పదమూ కూడా. అయితే మోడీ గారు ఒక విషయం మాత్రం చెప్పకనే చెప్పాడు. అదేమంటే, కార్పోరేట్ సంస్థాధిపతులు నాకు అత్యంత ప్రేమ గల స్నేహితులని, వారివ్వటం, వారికి నేనివ్వడం జరుగుతూనే వుంటుందని అంగీకరించారు.

సంపాదకీయం

ఇంతకీ ఈ కుచేలోపాఖ్యానం మన ప్రధాని గారికి ఎందుకు గుర్తుకొచ్చిందంటే, ఎందుకు జపిస్తున్నారంటే, మొన్న ఎలక్టోరల్ బాండ్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కారణం. రాజకీయ పార్టీలు బాండ్ల రూపంలో విరాళాలు తీసుకోవడం రాజ్యాంగ విరుద్ధమని రద్దు చేసింది. ఎందుకంటే ఎవరు, ఎక్కడి నుంచి వచ్చిన డబ్బును ఇస్తున్నారనే విషయాలు కప్పిపెట్టి పార్టీలకివ్వటం అవినీతికి తావిస్తుందని, క్విడ్ ప్రోకోకు దారితీస్తుందని విశ్లేషణచేసింది. గత పదేండ్లుగా అదే జరుగుతోంది. దేశంలో అందరికంటే అధికంగా ఆరు వేల కోట్ల రూపాయల బాండ్లను అధికార బీజేపీ అందుకుందని తెలిసింది. నువ్వు నాకు ఇది ఇస్తే, నేను నీకు ఇది చేస్తా అనే ఒప్పందం రహస్యంగానే జరిగిపోతుంది. అందుకు ఎన్నో ఉదాహరణలు ఇవ్వవచ్చు. 2018 నుండి ఈ అవినీతికర వ్యవహారం బాండ్ల రూపంలో సాగుతునే ఉంది. మోదీగారి స్నేహితులు ఆదానీ, అంబానీలకు ప్రభుత్వ రంగ సంస్థలను, వాటి వాటాలను నిరాఘాటంగా అందిస్తూనే వున్నారు. కార్పోరేటు పన్నురేటును 30 శాతం నుంచి 22 శాతానికి తగ్గించారు. కొత్తగా ఏర్పాటు చేసే కంపెనీలకు పన్నురేటును 25 శాతం నుండి 15 శాతానికి తగ్గించారు. దీనివల్ల ప్రభుత్వానికి రూ.1,45,000 వేల కోట్ల ఆదాయం నష్టం వచ్చింది. కార్పోరేట్లకు రూ.ఆరు లక్షల కోట్ల ఆదాయం పెరిగింది. దీనికి బదులుగా కార్పోరేట్లు భారీ విరాళాలు వీరికి అందించారనేది బహిరంగ రహస్యం.

ఇది అసలు కథ. అవినీతి కథ. ప్రతి పక్షాలు ఈ క్విడ్ ప్రోకోను బయట పెట్టి విమర్శిస్తూ వుంటే, కుచేలు డిచ్చిన అటుకులను కూడా ప్రతిపక్షాలు అవినీతిగానే పేర్కొంటారని పోల్చిచెప్పటం, తననుతాను కృష్ణుడిగా పోల్చుకోవటం విడ్డూరమైన విషయం. కుచేలుడిచ్చిన పిడికెడు అటుకుల్లాంటివా వేలకోట్ల రూపాయల బాండ్లు? ఇది పురాణపాత్రలనూ అవమానపర్చటం కాదా! ప్రభుత్వం అంత ఉదార స్వభావంతో, ప్రేమతో, కృష్ణుడిలా ప్రతి సహాయం చేస్తున్నదా! ఏమి నటన! ఎంతటిదయ! భళే, భళే. ఈ రకమైన దయ, ప్రేమ, దేశానికి వెన్నెముక లాంటి రైతుపైన ఎందుకు చూపలేక పోతున్నారు. ప్రభుత్వమిచ్చిన హామీలనే నెరవేర్చమంటూ రైతులు ఢిల్లీకి చేరి ఆందోళన చేస్తుంటే ఏ మాత్రం పట్టించుకోకుండా తీవ్ర నిర్బంధానికి పాల్పడుతున్నాడు మోడీ. వాళ్లు దేశ ప్రజలకు అన్నం పెడుతున్నారు. వాళ్ల పంటకి మద్దతు ధర ఇమ్మంటున్నారు. అంతేకదా! వీళ్లకీయటానికి చేతులు రాకపోగా, తూటాలు పేల్చి ప్రాణాలు తీయటం ఏ పురాణ పురుషుడి అనుకరణ! సాక్షాత్తు సుప్రీంకోర్టు తప్పు పట్టి అవినీతి జరిగే ఎలక్టోరల్ బాండ్లను రద్దు చేస్తే, ఏమి చేయాలో అర్థంకాక సుప్రీం తీర్పునే ఎగతాళి చేస్తూ, కుచేలుడి అటుకులు తిని, ఆదరించిన కృష్ణుడినే అవినీతి పరుడని తప్పు పడతారా అని పోల్చుకొని మాట్లాడటం సిగ్గుచేటయిన విషయం.

ఇటు లౌకిక వేదికలు... అటు బీజేపీ పాచికలు


తెలకపల్లి రవి

దేశ వ్యాపితంగా ఎన్నికలవేడి పెరుగుతున్నకొద్దీ తెలుగు రాష్ట్రాల్లోనూ ఆ ప్రభావం పెరగడం కనిపిస్తున్నది. ఆయా పాలకవర్గాల ప్రయోజనాలకు అనుకూలంగా మీడియా కావాలని ఇచ్చిన కథనాలు హైప్‌లు వెనక్కుపోయి వాస్తవాలు, వారి వారి నిజరూపాలు వెల్లడవుతున్న దశ. ఇండియా వేదిక చెల్లా చెదురైపోతుంటే మోడీ 400 స్థానాల వైపు దూసుకుపోతున్నట్టు ఏకపక్షంగా ప్రచారంలో పెట్టిన దృశ్యం ఇప్పుడిప్పుడే చెదిరిపోయి భిన్నశక్తుల సమీకరణాలు, సమిష్టి ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తున్నాయి. ఏపీలో సిద్ధం అంటున్న వైసీపీ ఆర్భాట సభల ఆర్భాటం, బీజేపీ చుట్టూ ప్రదక్షణలు చేస్తూ పరువుతగ్గించుకున్న టీడీపీ, జనసేన ఒక జాబితా ప్రకటించినప్పటికీ ఈ అయోమయం మాత్రం మరింత పెరుగుతున్నదే గానీ తగ్గడం లేదని తేలిపోయింది. ఈ అవకాశవాద విన్యాసాలు పదవీ కాంక్షల పల్టీలు, మేకపోతు గాంభీర్యాలు, గోడ దూకుళ్ల రంగు మార్పిళ్ల ప్రజల ప్రయోజనాలు ప్రజాస్వామ్య లౌకిక విలువల పరిరక్షణ ఎలాగన్నదే ఎప్పుడూ కీలక ప్రశ్న. ఆ దిశలో లభిస్తున్న పరిణామాలు సమాచారాలు ఎలా వున్నయన్నది ఒకసారి తేరిపారచూడాల్సి వుంటుంది.

ఏపీలో చర్చలు, దేశంలోనూ మార్పులు

ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్‌షర్మిల ఆహ్వానంపై ఉభయ కమ్యూనిస్టుపార్టీల ప్రతినిధులు విడివిడిగా సమావేశమై సమిష్టిగానూ చర్చించి కలసి పని చేయాలని నిర్ణయించుకున్నాయి. అదేవిధంగా ఎన్నికల లోనూ బీజేపీకి దాని అనుకూల పార్టీలకూ వ్యతిరేకంగా పోరాడాలని ప్రాథమికంగా అంగీకరించాయి. త్వరలోనే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఏపీకి వస్తుండటం ఈ క్రమంలో భాగమే. షర్మిల కాంగ్రెస్ ప్రవేశం నాటి నుంచి కేవలం అన్నా చెల్లెళ్ల తగాదాగా చూపించడమే టీడీపీ అనుకూల మీడియాలో ప్రధానంగా జరిగింది. మరో వైపున వైసీపీ అనుకూల మీడియా కూడా ఆమెను చంద్ర బాబు పథకం మేరకు పనిచేసే నేతగానే చిత్రించింది. అయితే కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఆమె టీడీపీతో కలసి వెళ్లడం కుదిరేపని కాదని అందరికీ తెలుసు. జాతీయ స్థాయిలో 'ఇండియా' వేదికలో పాలుపంచుకుంటూ బీజేపీపై పోరాటంలో ముఖ్యపాత్ర వహించవలసిన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆ పని చేయడం సాధ్యం కాదనీ తెలుసు. నాటకీయమైన సంచలనాల కోసం మొదట్లో మీడియా అలాటి అంశాలపై కేంద్రీకరించినా నెల గడిచేసరికి కాంగ్రెస్ నేతలు వామపక్షాలతో కలసి మతతత్వ నిరంకుశ రాజకీయాలపై పోరాటంలో కలసిరాక తప్పలేదు. 20వ తేదీన విజయవాడలో జరిగిన సదస్సులో పీసీసీ మాజీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు పాల్గొనడం, ఆ తర్వాత కమ్యూనిస్టు నాయకులు కాంగ్రెస్ కార్యాలయానికి వెళ్లి చర్చలు జరిపి భవిష్యత్ ప్రణాళిక పంచుకోవడం సంభవించింది. ఈ విధంగా ఏపీలో ఒక కొత్త రాజకీయ కూటమికి రంగం సిద్ధమైంది. ఇదే సమయంలో దేశవ్యాపితంగానూ ఇండియా భాగస్వాముల సీట్ల సర్దుబాట్లు ఒక కొలిక్కి వస్తుండడం గమనించదగ్గది. కావాలని ఈ కూటమి పాత్రను తక్కువ చేసేందుకు చాలా ప్రయత్నాలే జరిగాయి. బీహార్‌లో అవకాశవాద యూటర్న్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ ఇండియా నుంచి వైదొలగడం పెద్ద పరిణామంగా ప్రచారమైంది. అదే సమయంలో జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్‌ను ఈడి అరెస్టు చేసి సంక్షోభం సృష్టించింది. ఆ ప్రభుత్వం కూలిపోతుందని బీహార్‌లోనూ ఎన్‌డిఎ పెరిగిపోతుందని అంచనా వేశారు. అయితే జరిగింది వేరు. బీహార్‌లో నితీశ్ ఒంటరిపాటై బీజేపీ చక్రబంధంలో చిక్కు కుపోగా ఆర్జేడి నేత తేజస్వి యాదవ్ నిలదొక్కుకున్నారు. ఇండియా కూటమి బలంగా కొనసాగింది. ఇక జార్ఖండ్‌లో కొత్త ముఖ్యమంత్రి బలనిరూపణ చేసుకున్నారు. ఇవి బీజేపీ ఆశించిన దానికి భిన్నం. బీహార్ పరిణామాల తర్వాత ఇండియాకు ఊపుతగ్గిపోతుందనుకున్నారు. ఇండియా టుడేలో రాజ్‌దీప్ సర్దేశాయి, ఎన్‌డిటివిలో రాహుల్ కునాల్ వంటివారు అదే చిత్రణ ఇచ్చారు. కానీ ఆప్, కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీ వంటివి వాస్తవాలు గ్రహించి సర్దుబాటు దిశలో అడుగులు వేశారు. ఇప్పుడు చూస్తే ఢిల్లీలోని ఏడు లోక్‌సభ స్థానాలలోనూ ఆప్ 4, కాంగ్రెస్ 3 పోటీ చేయాలని అవగాహనకు వచ్చారు. ఆప్ బలం పెంచుకున్న గుజరాత్‌లోనూ ఇరు పార్టీలు కలసి వ్యవహరించాలని అంగీకారానికి వచ్చాయి. ఇక యూపీలో ఎస్‌పీ నేతలు కాంగ్రెస్‌ల మధ్య చెడిపోయినట్టేనని ఊదరగొట్టిన కథనాలు వెనక్కుపోయి 17 స్థానాలు కాంగ్రెస్‌కు కేటాయిస్తూ అవగాహన కుదిరింది. రాహుల్‌గాంధీ న్యాయ యాత్రకు కూడా అఖిలేశ్ యాదవ్ హాజరయ్యారు. అదే సమయంలో మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ ఎస్‌పీకి ఒక సీటు ఇస్తున్నది. ఇది మొన్నటి అసెంబ్లీ ఎన్నికల నాటి పరిస్థితికి పూర్తిభిన్నం. కాకపోగా బెంగాల్‌లో మాత్రం మమతా బెనర్జీ తృణమూల్ కాంగ్రెస్‌తోనూ కాంగ్రెస్‌కు అవగాహన పెరిగిందని చెబతున్నా మళ్లీ తామే మొత్తం 42 పోటీ చేస్తామని వారి నాయకుడు వివేక్ డేబ్రియన్ చెబుతు న్నారు. సీపీఐ(ఎం) వరకూ తృణమూల్‌తో పొత్తు వద్దని పోరాటమే జరగాలని చెబుతున్నందున ఈ ప్రభావం పెద్ద లెక్కలోది కాదు. మరో పెద్ద రాష్ట్రమైన మహారాష్ట్రలోనూ ఎన్ని చీలికలు తెచ్చినా ఇండియా పార్టీలు సర్దుబాటు దిశలోనే వున్నాయి. హర్యానా, గోవాలలోనూ సర్దుబాట్లు జరగొచ్చు.

ఎదురు దెబ్బలతో కక్షసాధింపు

అయోధ్యలో రామమందిర ప్రాణప్రతిష్ఠకుతోడు దానికి తోడు తానే పెద్ద బీసీనంటూ బీసీవాదం తీసుకొచ్చారు. అంతకుముందు కాలంలో మండల్ వర్సెస్ కమండల్ అని బీజేపీని అపహాస్యం చేసేవారు. ఈ సారి అలా జరగకుండా తనే మండల్ కమండల్ కూడా తీసు కునేందుకు ప్రయత్నించింది. మార్కెట్ శక్తులను సంతోష పెట్టడం, ముస్లింలకు కూడా వేరే ప్రత్యామ్నాయం లేదన్న వాతావరణం కల్పించి తిప్పుకోవడం సంఘ పరివార్ ఎజెండాలో పెట్టుకుంది. అయితే వరుసగా జరిగిన పరిణామాలు ఆ ప్రయత్నాలను వమ్ముచేశాయి. పైగా ఎన్నికల బాండ్లను సుప్రీంకోర్టు కొట్టివేయడం నైతికంగా దెబ్బతీసింది. బరితెగించి ఆ తీర్పుకు బీజేపీ వ్యతిరేక వ్యాఖ్యలు చేసినా ఎవరూ ఆమోదించకపోవడంతో వెనక్కు తగ్గింది. పులిమీద పుట్రలా చండీఘర్‌లో మేయర్ ఎన్నిక రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఇవన్నీ భరించలేని మోడీ కృష్ణుడికి కుచేలుడు అటుకులు ఇచ్చినా లంచం అంటారని చమత్కార వికారం చేశారు. దృష్టి మళ్లించడం కోసం కాంగ్రెస్ ఖాతాలు స్తంభింపచేయడం, ఏకపక్షంగా ఆదాయ పన్ను కింద రూ.67 కోట్లు విత్‌డ్రా చేయడం అన్నీ కక్ష సాధింపులే. కానీ ఈ సమయంలోనే రైతాంగ ఆందోళనపై కాల్పులలో ఒకరు మరణించడం విమర్శలకు దారితీసింది. మీడియా రాహుల్‌గాంధీకి సంబంధించి ఏదో ఒక విషయాన్ని పెద్దది చేసి దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తుంటే స్వయంగా మోడీనే వాటిని అందిపుచ్చుకుంటున్నారు. అయోధ్య మందిరం దగ్గర ఐశ్వర్యరాయ్, అమితాబ్ బచ్చన్ వంటి పెద్ద వారికి తప్ప పేదలకు ప్రాధాన్యత లేదని రాహుల్ అంటే దాన్ని మహిళల కోణంలోకి మళ్లించారు. కర్నాటకలో ఆలయాలపై పన్ను వేశారనీ మరో దుమారం లేవదీశారు. కేరళ ప్రభుత్వంపైనా అనేక విధాలైన కతలు ప్రచారంలో పెట్టారు. ఈ ప్రచారాలకు తోడు ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి సివిల్ కోడ్, అస్సాంలో ముస్లిం వ్యతిరేక శాసనాలు మత వివాదాలను పెంచే ప్రయత్నాలుగా మొదలైనవే. రాబోయే రోజులలో ఈ పోకడలు పెరిగేవే..

ఏపీ, తెలంగాణల్లో జరగాల్సింది..

ఇన్ని విధాలుగా రాజ్యాంగ వ్యతిరేక అప్రజాస్వామిక మతతత్వ చర్యలకు పాల్పడుతున్న బీజేపీకి, దానికి మద్ద తిచ్చే పార్టీలకూ వ్యతిరేకంగా పోరాడాలని వామపక్షాలు చర్యలు ప్రారంభించాయి. తెలంగాణలోనూ ఒక లోక్‌సభ సీటులో పోటీ చేయాలనీ, మిగిలిన చోట్ల ఇండియా వేదిక భాగస్వాములకు మద్ద తివ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర ప్లీనం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేపీపై పోరాడాలని కూడా బి.వి.రాఘవులు సూచించారు. తమకు ఒక స్థానం కేటాయించాలని సీపీఐ నేత నారాయణ కూడా కోరారు. ఈ విధంగా తెలుగు రాష్ట్రాలలో బీజేపీ ఓడించే పోరాటం తీవ్రం చేయలని ప్రయత్నాలు జరుగుతుంటే మరోవైపున మోడీపాలనపై పోరాడవలసిందిపోయి బీజేపీకి వంతపాడటానికే సిద్ధమయ్యాయి. ఏపీలో మూడు ప్రాంతీయ పార్టీలు. ముఖ్యమంత్రి జగన్ పార్లమెంటులో వారి సభ్యులు ఎప్పుడూ బీజేపీ మద్దతునిస్తూ వచ్చారు. తెలుగుదేశం కూడా ఇందుకు భిన్నం కాదు. ఈ సారి ఎన్నికలలో జగన్‌ను ఓడించేందుకోసం బీజేపీతో కలిసి పోటీ చేయాలని టీడీపీ, జనసేన నిర్ణయానికి వచ్చాయి. జనసేన ఎన్‌డిఎ కూటమిలో భాగస్వామిగా వుంది కూడా. టీడీపీ అధినేత చంద్రబాబు అమిత్‌షాతో చర్చలు జరిపి వచ్చారనీ, తమ మధ్య పొత్తు వుంటుందని ఈ పార్టీ నాయకులు చెబుతూ వచ్చారు. ఏపీకి సంబంధించినంతవరకూ ప్రత్యేకహోదా, అమరావతి, పోలవరం, విశాఖ ఉక్కు, లోటు భర్తీ వంటి అనేక విషయాల్లో మోడీ సర్కారు అన్యాయం చేయడం వారికి సమస్యగా కనిపించదు. అయితే ఈ విషయంలో బీజేపీ మాత్రం రకరకాలుగా మాట్లాడుతూ రాజకీయ చెలగాటమాడుతున్నది. తామెంత పాకులాడినా బీజేపీ నుంచి స్పందన లేకపోవడంతో ఈ రోజు జనసేన టీడీపీ ప్రధాన ఎన్నికల జాబితా ప్రకటించాయి. 24 సీట్లలో జనసేన పోటీ అంటూ అయిదు సీట్లు ప్రకటించగా టీడీపీ 94 స్థానాలలో అభ్యర్థులను ప్రకటించింది. అయితే బీజేపీతో ఏదో చెలిమి కుదిరిపోయిందనే కథనాలపై ఉభయులూ ఇరురకాలుగా మాట్లాడటం విశేషం, బీజేపీ పెద్దల ఆశీస్సులతో తాము అవగాహనకు వచ్చామని పవన్ అంటే, ఆయన చెప్పినట్టు బీజేపీ పొత్తుకు వస్తే కొన్ని సీట్లు కేటాయిస్తామని చంద్రబాబు అన్నారు. ఉభయులూ కేంద్రం గురించి పల్లెత్తు మాటనకుండా జగన్ సర్కారు తప్పిదాలపైనే ధ్వజ మెత్తారు. తమను ఇంత నిర్లక్ష్యం చేసిన బీజేపీతో పొత్తు గురించి ఈ నేతలు ఎలా మాట్లాడుతున్నారో అర్థం కాదు. ఈ రోజు కూడా బీజేపీ నేతలు పురందరేశ్వరి, జీవీఎల్ నరసింహారావులు పొత్తుల విషయమై తమకు ఎలాంటి సమాచారం లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర దేశ ఎన్నికల చరిత్రలో పొత్తుల పేరిట ఇంత దయనీయ పరిస్థితిని ఏ పార్టీ ఎదుర్కొని వుండదేమో గానీ టీడీపీ జనసేన కోరి కోరి బీజేపీ చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. మొత్తంపైన మూడు ప్రాంతీయ పార్టీలూ మోడీ భజన చేస్తున్న సమయంలో ఏపీ ప్రజలు వారికి గుణపాఠం నేర్పవలసిన అగత్యమేర్పడింది. తెలంగాణలోనూ బీఆర్ఎస్, బీజేపీకి అనుకూలమనే ప్రచారం తిరస్కరణకు దారితీసింది. మరి ఈ సమయంలోనైనా వారు మతరాజకీయాలకు వ్యతిరేకంగా కచ్చితంగా ముందుకు రావడం లేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు తమ మధ్య తగాదాలలో మునిగితేలుతూ బీజేపీపై పోరాటం అవసరాన్ని విస్మరిస్తున్నాయి. దాన్ని అవకాశంగా తీసుకుని బీజేపీ ఎంఎల్‌సి కవితకు సీబీఐ నోటీసులు పంపడం, కాంగ్రెస్ నేతలపై దాడులు వంటి పనులు చేయిస్తున్నది. విభజన సమస్యల పరిష్కారం చేయకుండా తగాదాలు పెంచుతున్నది. దేశవ్యాపితంగా లౌకిక పార్టీలు ఇండియా వేదికపై కలసిపోరాడుతున్న తీరు తెలుగురాష్ట్రాల్లోనూ శక్తివంతంగా అమలు చేయవలసి వుంది. తాజా పరిణామాలు ఆ విధమైన ఆశాభావం కలిగిస్తున్నాయి. హెచ్చరికా చేస్తున్నాయి.



అయోధ్యలో రామమందిర ప్రాణప్రతిష్ఠకుతోడు దానికి తోడు తానే పెద్ద బీసీనంటూ బీసీవాదం తీసుకొచ్చారు. అంతకుముందు కాలంలో మండల్ వర్సెస్ కమండల్ అని బీజేపీని అపహాస్యం చేసేవారు. ఈ సారి అలా జరగకుండా తనే మండల్ కమండల్ కూడా తీసుకునేందుకు ప్రయత్నించింది. మార్కెట్ శక్తులను సంతోష పెట్టడం, ముస్లింలకు కూడా వేరే ప్రత్యామ్నాయం లేదన్న వాతావరణం కల్పించి తిప్పుకోవడం సంఘ పరివార్ ఎజెండాలో పెట్టుకుంది.అయితే వరుసగా జరిగిన పరిణామాలు ఆ ప్రయత్నాలను వమ్ముచేశాయి. పైగా ఎన్నికల బాండ్లను సుప్రీం కోర్టు కొట్టివేయడం నైతికంగా దెబ్బతీసింది. బరితెగించి ఆ తీర్పుకు బీజేపీ వ్యతిరేక వ్యాఖ్యలు చేసినా ఎవరూ ఆమోదించకపోవడంతో వెనక్కు తగ్గింది. పులిమీద పుట్రలా చండీఘర్‌లో మేయర్ ఎన్నిక రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఇవన్నీ భరించలేని మోడీ కృష్ణుడికి కుచేలుడు అటుకులు ఇచ్చినా లంచం అంటారని చమత్కార వికారం చేశారు.

ఇన్ని విధాలుగా రాజ్యాంగ వ్యతిరేక అప్రజాస్వామిక మతతత్వ చర్యలకు పాల్పడుతున్న బీజేపీకి, దానికి మద్దతిచ్చే పార్టీలకూ వ్యతిరేకంగా పోరాడాలని వామపక్షాలు చర్యలు ప్రారంభించాయి. తెలంగాణలోనూ ఒక లోక్‌సభ సీటులో పోటీ చేయాలనీ,మిగిలిన చోట్ల ఇండియా వేదిక భాగస్వాములకు మద్దతివ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర ప్లీనం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేపీపై పోరాడాలని కూడా బి.వి. రాఘవులు సూచించారు. తమకు ఒక స్థానం కేటాయించాలని సీపీఐ నేత నారాయణ కూడా కోరారు. ఈ విధంగా తెలుగు రాష్ట్రాలలో బీజేపీ ఓడించే పోరాటం తీవ్రం చేయలని ప్రయత్నాలు జరుగుతుంటే మరోవైపున మోడీపాలనపై పోరాడవలసింది పోయి బీజేపీకి వంతపాడటానికే సిద్ధమయ్యాయి. ఏపీలో మూడు ప్రాంతీయ పార్టీలు. ముఖ్యమంత్రి జగన్ పార్లమెంటులో వారి సభ్యులు ఎప్పుడూ బీజేపీ మద్దతునిస్తూ వచ్చారు. తెలుగుదేశం కూడా ఇందుకు భిన్నం కాదు.ఈసారి ఎన్నికలలో జగన్‌ను ఓడించేందుకోసం బీజేపీతో కలిసి పోటీ చేయాలని టీడీపీ, జనసేన నిర్ణయానికి వచ్చాయి.

వికృత క్రీడ

రాజకీయాల్లో శాశ్వత మిత్రులు గాని, శాశ్వత శత్రువులు గాని ఉండరు. ప్రజా సంక్షేమానికి, సమాజ హితానికి భంగం కలిగించనంత వరకు వాటిని ప్రజలు అంతగా పట్టించుకోరు. అధికారం కోసం, అవసరం కోసం సైద్ధాంతికంగా భిన్న ధృవాలున్న పార్టీలు స్నేహితులుగా... ఒకే ఆలోచనా విధానంతో ఉండే పార్టీలు శత్రువులుగా మారుతున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా మన్ననలందుకుంటున్న ఇండియాలో ఈ తరహా రాజకీయాలు గత దశాబ్ద కాలంగా ఎక్కువయ్యాయి. మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అనైతిక రాజకీయ క్రీడకు తెరలేపింది. ప్రాంతీయ ప్రభుత్వాలను కూల్చడం, ప్రత్యర్థులపై కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగించడం ద్వారా వారిని తమ దారికి రప్పించుకునే కొత్త తరహా రాజకీయాలకు శ్రీకారం చుట్టింది. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అధికారాన్ని చేజిక్కించుకునేందుకు అనైతిక చర్యలకు పాల్పడుతోంది, నితీష్‌కుమార్‌లాంటి గోడమీది పిల్లులను అడ్డం పెట్టుకొని రాజకీయ చదరంగంలో పావులు కదుపుతోంది. భవిష్యత్తులో తమ ఉనికికి ప్రమాదకంగా మారుతారనే భయంతో ఢిల్లీలో కేజ్రీవాల్, జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్‌లాంటి వారిపై అక్రమ కేసులను బనాయించి భయభ్రాంతులకు గురిచేస్తోంది. బీజేపీయేతర రాష్ట్రాలపై ఆర్థిక ఆంక్షలు విధించడం, తమను ధిక్కరించే ప్రాంతీయ పార్టీలను రాజకీయంగా నిర్వీర్యం చేయడం లాంటి చర్యల ద్వారా స్థానికంగా వారిపై ప్రజల్లో వ్యతిరేకత రేకెత్తేలా కుట్రలకు పాల్పడుతోంది. అదే సందర్భంలో జాతీయత, దేశభక్తి, మతం ముసుగులో ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొట్టి అధికార పీఠాన్ని కైవసం చేసుకునేందుకు కాషాయ కూటమి అస్త్రశస్త్రాలను సంధిస్తోంది. ఈ వైకుంఠపాళిలో కాషాయదండు గెలుపు తమదేననే మితిమీరిన ఆత్మవిశ్వాసంతో కన్నుమిన్ను కానరాకుండా ప్రవర్తిస్తోంది. అయితే కాలం చాలా బలీయమైనది. దానికి ఎవరు అతీతులు కారు. ఇందిరాగాంధీ నుంచి మొదలుకొని కేసీఆర్ వరకు 'నేనే రాజు నేనే మంత్రి' అంటూ విర్రవీగిన వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. దశాబ్ద కాలంగా మోడీ బ్యాచ్ రాజకీయ వికృత క్రీడ నిశితంగా గమనిస్తున్న దేశ ప్రజలు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయం.

- ఊరగొండ మల్లేశం

ఢిల్లీ పోరు

మోడీ సర్కారుకు ఇప్పుడు ఢిల్లీ సరిహద్దుల్లో రాజుకున్న రైతాంగం పోరాటం దిమ్మె తిరిగేలా చేస్తున్నది. కండ్లు బైర్లు కమ్మే పరిస్థితి ఏర్పడింది. నయానో, భయానో భయపెట్టి ఉద్యమమంపై నీళ్లు చల్లుదామనుకున్నా అది సాధ్యమయ్యేలా లేదు. రైతు వ్యతిరేక చట్టాల రద్దు, పంటలకు మద్దతు ధరలను డిమాండ్ చేస్తూ రెండోపాలీ చేపట్టిన ఆందోళనకు జనం, రైతుల నుంచి రోజురోజుకూ మద్దతు పెరుగుతున్న ముచ్చట మీకెరునాయే.గప్పుడే శుభ్‌కరణ్‌సింగ్ అనే రైతును బీజేపీ సర్కారు పొట్టన పెట్టుకున్నది. ఇప్పటికే దేశంలో మతోన్మాద విషాన్ని వెదజల్లుతున్న కాషాయ మూకకు రెండు నెలల్లోగా పార్లమెంటు ఎన్నికల ముందు ఢిల్లీలో పోరాటం ఆరంభం కావడం వెన్నులో చలిపుట్టిస్తున్నది. మీడియా సపోర్ట్ లెకపోయినా వేలాది ట్రాక్టర్లు దేశ రాజధానివైపుగా దూసుకుపోవడం, ఆందోళనకు జైకొట్టడం మోడీ మెడలు వంచే పరిస్థితికి తార్కాణం. తగ్గేదేలా అంటూ దేశరాజధానిని చుట్టుముట్టి 'మో షా'ల గుండెల్లో నిద్దురపోతున్న వేళ, రైతులకు లాల్ సలాములు.

- బి.బసవపున్నయ్య

అ'సమ్మతి' సెగ


జంధ్యాల రఘుబాబు
9849753298

"సార్, సార్, కొంపలు మునిగేలా ఉన్నాయ్! అక్కడ తన సీనియారిటీ వదిలేసి మన పార్టీలోకి వచ్చినా సరైన మర్యాదలు జరగలేదని వారి బాధ సార్ "ఎండకు దౌడ్ దౌడున చెమటలు కక్కుతూ వచ్చిన సహాయకుడు చెప్పాడు. బరిసెల వీరేందర్, గాడీ విజయ్ ఇక పార్టీలో ఉండరు సార్. వాళ్ళ ప్రాముఖ్యత తగ్గిందని బాధ పడుతున్నారు. తమలాగే పార్టీలో ఉన్న వాళ్ళ గ్రూపుని బుజ్జగించాలి. అసమ్మతి పెరగకుండా చూసుకోవాలి. చెప్పులు మోసినా ఫలితం దక్కలేదని ఒకాయన బాధపడుతున్నాడు. ఇలా ఒక్కచోటే కాదు అన్ని చోట్లా చోటా బడా నాయకులు చిన్నా చితకా పార్టీల్లో అప్పుడప్పుడూ చేరుతూనే ఉంటారు, బాధలు పడుతూనే ఉంటారు, వార్తల్లోకి ఎక్కుతూనే ఉంటారు.

"ఏ కొంపలూ మునగవు కాని ఒక పని చేయ్, వాళ్ళు పడితే పడ్డారుగాని నీవేమీ బాధ పడొద్దు. అసమ్మతి వర్గంగా ఉంటారని వార్త వేయించు"

"మనమే వేయిస్తే బాగుంటుందా!" అనుమానం.

"మనమే వేయించామని ఎవరికీ అర్థం కాదు. మనవి కాకున్నా వేసే పత్రికలు మనకున్నాయ్. నువ్వేం భయపడొద్దు"

"అంతేనంటారా సార్"

"అంత గాక మరేమిటి. రాజకీయాల్లోకి వచ్చినాక ఎన్నెన్నో విషయాలు నేర్చుకోవాలి సహాయకా" అంటూ గోడకున్న కళష్ణుడు, అర్జునుడి బొమ్మ ఉన్న క్యాలెండర్ చూపించాడు నాయకుడు. మళ్ళీ నాయకుడే నోరిప్పాడు. "ఈ అసమ్మతి అనే పదంలోనే సమ్మతి ఉంది. నేను నీతో ఉండలేను పోతున్నాను అంటే ఇంకో చోట బాగాలేనప్పుడు మళ్ళీ నీదగ్గరికే వస్తా అన్న అర్థమూ ఉంది. ఈసారి ఎవ్వరితోను పొత్తు లేదు అన్నప్పుడు ఎవరితో అలయన్స్ పెట్టుకుంటాడబ్బా అని ఆలోచించాలి. కాబట్టి మామూలు నిఘంటువుకి, రాజకీయ నిఘంటువుకీ తేడాలుంటాయి శిష్యా" అన్నాడు

"సార్, మన క్యాలెండరులో నెల మార్చలేదు, ఇంకా డిసెంబరే ఉంది" అంటూ మార్చబోయాడు మిస్టర్ సహాయక్.

"ఉండనీ సెగలేకుండా కాస్త చల్లగా ఉంటుంది!!"

అప్పుడు నిజంగానే శ్రీకృష్ణుడిలా కనిపించాడు బాసు సహాయక్ కి!!


కాబట్టి చెప్పొచ్చేదీ, బూటొచ్చేదీ ఏమిటంటే ఎండాకాలంలో కాని, ఎన్నికల సమయంలో కానీ ఈ సెగ, అసమ్మతి సెగ అన్నవి మనుషుల్ని కాస్త ఇబ్బంది పెడతాయి. అంతమాత్రం చేత బయటకు పోవడం మానేస్తామా లేదే? అంచేత బయటకు పోదాం రాండి. ఎండాకాలంలోనే ఈ సెగ ఎందుకుంటుంది అన్న దానిపై మనం కొంత శ్రద్ధ పెట్టాలి. పొద్దున లేస్తూనే వేడిగా లేకున్నా కాస్త చల్లగా ఉంటుంది. ఎండ మొదలవుతుంది, మొదలవడమే కాదు అది పెరుగుతూ ఉంటుంది. అలా పెరిగే ఎండ వాతావరణంలోని గాలిని మెల్లమెల్లగా, తరువాత స్పీడుగా వేడి చేస్తుంది. అప్పుడు ఆ వేడితో పాటు మనకు సెగ తగులుతుంది. అలా సెగ తగలకుండా ఏసీ వేసుకుంటామంటే అది బయట గాలిలో ఇంకా వేడిని పెంచుతుంది. మనం ఈ వేడితో చల్లదనాన్ని, చల్లదనంతో వేడిని తయారు చేయొచ్చు కరెంటుతో. అందుకే కొద్దిగా సైన్సుతో పరిచయం పెంచుకోవాలి. లేదంటే గుండె కుడివైపు కాదురా ఎడమవైపు ఉండేది, చిన్నప్పుడు మాథ్స్ చదువుకోలేదా అన్న డైలాగులను జాతిరత్నాలతో చెప్పిస్తారు. దీన్నిబట్టి సైన్సు ఎంత ముఖ్యమో సినిమాలు చూడడం కూడా అంతే ముఖ్యం.

ఓజోన్ పొరకు రంధ్రం పడినందున భూమిపై వాతావరణం వేడెక్కుతోందని అందరికీ తెలుసు. సేం టు సేం అలాగే రాజకీయంలో కూడా జరుగుతోంది. ఇక్కడా వర్షాకాలం, చలికాలం, ఎండకాలం ఉంటాయి. ఇప్పుడు అన్ని సీజన్లలో మామిడికాయలు దొరుకుతున్నట్టు అన్ని రాజకీయ పార్టీల నుండి జనాలు అటూ ఇటూ అవుతుంటారు. నిఖార్సుగా నిలబడేది కొద్దిమందే అని అందరికీ తెలుసు. తెలిసో తెలియకుండానో వైరిపక్షంలోని వారిని కేసుల్లో ఇరికించి వాళ్ళే తరువాత ప్రభుత్వం ఏర్పాటు చేసేదాకా పోతున్నాయి పరిస్థితులు. నాకు రాజకీయం బాగా తెలుసునని గొప్పలుపోయేవాళ్ళే ఇలాంటి తప్పులు చేయడం చూడొచ్చు. తొందరపడి ఒక కోయిల ముందే కూయొచ్చు కూడా.

సురుకు

వాతావరణాన్ని అంచనావేసి ఎప్పుడు వేడిగా, వాడిగా తయారవుతుందో ఎవరు అధికారంలోకి వస్తారో అని ఎగ్జిట్ పోల్స్ లాంటివి పెడుతూ ఉంటారు. అవి అన్ని పార్టీలకూ ఉన్నా, నిజాలు చెప్పేవీ ఉన్నాయి. అయితే ఇవి పోలింగు ముగిశాక వేడిని పెంచేవే, అంతే కాని అసలైన సెగ రగిలే రోజుల్లో ఉండవు.

ఇక ఎవరైనా కొత్త పార్టీ పెట్టినప్పుడు, లేదా పాత పార్టీకే కొత్త పేరు పెట్టినప్పుడు, ఒక పార్టీ ఇంకో పార్టీలోకి కలిసి పోయినప్పుడు ఇలా కొన్ని సందర్భాల్లో రాజకీయ వేడి పెరుగుతుంది. అది కొత్త సీసాలో పాత సారా అనీ ఇంకా అటువంటి డైలాగులే వస్తాయి. చిన్నగా పంచాయతీ, మునిసిపాలిటి, లేదా ఉపఎన్నికలప్పుడు కొద్దిగా వేడి మొదలవుతుంది. మొత్తం రాష్ట్ర శాసనసభకే ఎన్నికలు జరిగినప్పుడు మొత్తం వేడిగా తయారవుతుంది. ఇంకొన్నిసార్లు శాసనసభకు, పార్లమెంటుకు ఒకే సారి ఎన్నికలైతే అప్పుడు మే నెలలో ఎండలాగా ఉంటుంది పరిస్థితి. రాజకీయ వాతావరణంలో కూడా అన్ని రుతువులూ ఉంటాయని మరవరాదు. ఓజోన్ పొరకు రంధ్రం పడినందున భూమిపై వాతావరణం వేడెక్కుతోందని అందరికీ తెలుసు. సేం టు సేం అలాగే రాజకీయంలో కూడా జరుగుతోంది. ఇక్కడా వర్షాకాలం, చలికాలం, ఎండకాలం ఉంటాయి. ఇప్పుడు అన్ని సీజన్లలో మామిడికాయలు దొరుకుతున్నట్టు అన్ని రాజకీయ పార్టీలనుండి జనాలు అటూ ఇటూ అవుతుంటారు. నిఖార్సుగా నిలబడేది కొద్దిమందే అని అందరికీ తెలుసు. తెలిసో తెలియకుండానో వైరిపక్షంలోని వారిని కేసుల్లో ఇరికించి వాళ్ళే తరువాత ప్రభుత్వం ఏర్పాటు చేసేదాకా పోతున్నాయి పరిస్థితులు. నాకు రాజకీయం బాగా తెలుసునని గొప్పలుపోయే వాళ్ళే ఇలాంటి తప్పులు చేయడం చూడొచ్చు. తొందరపడి ఒక కోయిల ముందే కూయొచ్చు కూడా.



ఏ కారణం చేతనైనా ఆకాశం మబ్బు పట్టి ఎండ సరిగా రాకపోయినా, ఒకవేళ వచ్చినా రోజూ ఉన్నంత ఎండ, ఎండసెగ లేకపోయినా, ఈ పేపర్ తీసిపెట్టుకొని మళ్ళీ ఎండలు మామూలు స్థితికి వచ్చినప్పుడు చదూకోగలరని మనవి!!

317 జీవోపై మంత్రివర్గ ఉపసంఘం

(మొదటిపేజీ తరువాయి)

నిషేధం విధించడం గమనార్హం. అధికారంలోకి వస్తే 317 జీవో ద్వారా ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరిస్తామంటూ కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రకటించింది. ఆ పార్టీ అధికారంలోకి రావడంతో 317 జీవో బాధితులకు న్యాయం చేయాలంటూ ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వం దృష్టికి తెచ్చాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి పలుమార్లు వినతిపత్రాలను సమర్పించాయి. దీంతో ఆ జీవో వల్ల వచ్చిన సమస్యలు, ఉద్యోగుల విభజన వల్ల ఏర్పడిన ఇబ్బందులనుఅధ్యయనం చేసేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ప్రభుత్వం నియమించింది. దీనిపై పలు ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

టీఎస్‌యూటీఎఫ్ హర్షం

317 జీవో సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయడం పట్ల టీఎస్‌యూటీఎఫ్ హర్షం ప్రకటించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రపతి ఉత్తర్వులు-2018 అమల్లో భాగంగా ఉద్యోగుల శాశ్వత కేటాయింపుల కోసం గత ప్రభుత్వం ఏకపక్షంగా 317 జీవోను తేవడం వల్ల ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. క్యాడర్‌లో జూనియర్ అయినందుకే సొంత జిల్లాను వదిలి పరాయి జిల్లాకు కేటాయించబడ్డారని పేర్కొన్నారు. భార్యాభర్తలను వేర్వేరు జిల్లాలకు కేటాయించారని వివరించారు. గత సర్వీసును వదులుకుని అంతర్‌జిల్లా బదిలీ ద్వారా వచ్చిన భార్యాభర్తలను కూడా తిరిగి వేరు చేశారని తెలిపారు. నిబంధనల ప్రకారం ఒకే జిల్లాకు బదిలీ చేయాల్సి ఉండగా 19 జిల్లాల్లో అనుమతించి 13 జిల్లాలను బ్లాక్ చేశారని పేర్కొన్నారు. స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు, విడిపోయిన భార్యాభర్తలకు న్యాయం చేయాలంటూ రెండేండ్లుగా టీఎస్‌యూటీఎఫ్, యూఎస్‌పీసీ, ఆయా ఫోరమ్‌లు నిర్వహించిన ప్రాతినిధ్యాలను గత ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని విమర్శించారు. పోరాటాలను నిరంకుశంగా అణచివేసిందని తెలిపారు. అధికారంలోకి వస్తే 317 జీవో ద్వారా ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరిస్తామంటూ కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రకటించిందని గుర్తు చేశారు. అందుకనుగుణంగా మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయడం ఒక ముందడుగని పేర్కొన్నారు. సమస్యలను అధ్యయనం చేసి సత్వరమే సానుకూల పరిష్కారాలను ప్రభుత్వానికి సిఫారసు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయ సంఘాల హర్షణీయం

317 జీవో అధ్యయనం కోసం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించడం పట్ల పీఆర్టీయూటీఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, బీరెల్లి కమలాకర్‌రావు, పీఆర్టీయూ తెలంగాణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం చెన్నయ్య, ఎస్ బిక్షంగౌడ్, ఆర్థిక కార్యదర్శి పులి దేవేందర్ హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నుంచి సలహాలు, సూచనలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రపతి ఉత్తర్వులు-2018ని రద్దు చేయాలనీ, ఇందిరాగాంధీ హయాంలో రాష్ట్రపతి ఉత్తర్వులు-1975ని తిరిగి పునరుద్ధరించాలని లోకల్ క్యాడర్ గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం వీరాచారి తెలిపారు. 317 జీవోను అధ్యయనం చేయడానికి మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించడం పట్ల గురుకుల జేఏసీ అధ్యక్షులు మామిడి నారాయణ, ప్రధాన కార్యదర్శి మధుసూదన్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీది విజయ సంకల్ప యాత్ర కాదు.. అది వికృత యాత్ర...

- రాష్ట్రానికి,దేశానికి కాషాయ పార్టీ ఏం చేసింది...?:

బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్‌రెడ్డి సూటి ప్రశ్న

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ నేతలు విజయ సంకల్ప యాత్ర పేరిట ఊరూరా తిరుగుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత రావుల శ్రీధర్‌రెడ్డి విమర్శించారు. వారిది విజయ సంకల్ప యాత్ర కాదు.. అదో వికృత యాత్రంటూ ఆయన ఎద్దేవా చేశారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత పదేండ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఇటు రాష్ట్రానికి, అటు దేశానికి ఏం ఒరగబెట్టిందని సూటిగా ప్రశ్నించారు. బీఆర్ఎస్‌కు ప్రజాదరణ లేదంటూ పదే పదే మాట్లాడుతున్న కమలం పార్టీ నేతలకు అలాంటప్పుడు తమ పార్టీని విమర్శించాల్సిన అవసరమేమొచ్చిందని నిలదీశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలో ఏడు అసెంబ్లీ సీట్లుంటే.. వాటన్నింటినీ తమ పార్టీ కైవసం చేసుకుందని గుర్తు చేశారు. కేంద్ర మంత్రిగా ఆయన తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఐటీఐఆర్ రద్దయితే ఎందుకు నోరు మెదపలేదు.. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గురించి ఎందుకు గొంతెత్తలేదు.. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని ఎందుకు తీసుకు రాలేకపోయారని విమర్శించారు. అలాంటప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ఎందుకు ఓటేయాలని అన్నారు. రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ పాత నియోజకవర్గమైన ముషీరాబాద్‌లో మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మూడో స్థానంలో నిలిచిందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తాము మూసీ రివర్ ఫ్రంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశామని రావుల ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్లమెంటులో తెలంగాణ కోసం కొట్లాడేది, ఇక్కడి ప్రజల వాణిని, బాణిని వినిపించేది బీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీకి కాంగ్రెస్‌తో మాత్రమే పోటీ ఉంటుందని తెలిపారు. అంతే తప్ప బీజేపీతో కాదని స్పష్టం చేశారు.

'ప్రశ్న' మానవ ప్రగతికి మూలం

సైంటిఫిక్ టెంపర్ అజ్ఞానాన్ని పాతరేస్తుంది

- సూడో సైన్స్ సమాజాభివృద్ధికి ఆటంకం
- ప్రజల్లో మూఢత్వాన్ని పెంపొందించటం పాలకుల విధానం
- పాఠ్యాంశాల నుంచి డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించటం శోచనీయం
- ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు
- తెలంగాణ బాలోత్సవం వారి 'నేషనల్ సైన్స్ ఫెస్టివల్-2024'లో వక్తలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'ప్రశ్న' మానవ ప్రగతికి మూలమని పలువురు వక్తలు వివరించారు. శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బాలోత్సవం ఆధ్వర్యంలో 'నేషనల్ సైన్స్ ఫెస్టివల్-2024' కమిటీ ఉపాధ్యక్షులు ఇ.మమత అధ్యక్షతన జరిగింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజనీర్స్ ఛైర్మెన్ డాక్టర్ అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ పిల్లలో నిరంతరం ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాలన్నారు. ప్రశ్నించటమే కాదు..సమాధానాన్ని రాబట్టాలని సూచించారు. సత్యాన్ని శోధించటం అలవాటు చేసుకోవాలన్నారు. డాల్డాలాంటి హాని కరమైన ఆయిల్‌ను ప్రపంచం మొత్తం నిషేధించినా ఇక్కడ ఎక్కువ మంది వాడుతున్నారని తెలిపారు. వైద్య రంగంలో ఆరోగ్యానికి హాని చేసే మందులు ఎన్నో ఉన్నాయనీ, వాటిని నిషేధించినా..యథేచ్ఛగా అమ్మకం జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారమంతా బహుళ జాతి కంపెనీల లాభాలే లక్ష్యంగా సాగుతున్నదని వివరించారు. సమాజ అభివృద్ధికి సైన్సు దోహద పడుతున్నదని తెలిపారు. సైంటిఫిక్ టెంపర్ అజ్ఞానాన్ని పాతరేస్తదన్నారు. సూడో సైన్స్ సమాజ పురోగమనానికి ఆటంకంగా మారుతున్నదనీ, ప్రజలను అంధకారంలోకి నెట్టి వేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సైన్స్ ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. శాస్త్రీయ ఆలోచనా లక్ష్యంతో పిల్లల్లో సైన్స్ అవగాహన కల్పించి, మూఢనమ్మకాలను పారదోలాలని పిలుపునిచ్చారు.

సైంటిస్టు రాధిక మాట్లాడుతూ పిల్లల్లో సైన్స్ విజ్ఞానం అందించటం అవసరమన్నారు. ఆయా అంశాలపట్ల చేస్తున్న పరిశోధనలకు పేటెంట్ ఏర్పాటు చేస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. విద్యార్థులు రూపొందించిన పలు ఆవిష్కరణలు ఆలోచనలు రేకెత్తించేలా ఉన్నాయన్నారు.

కవి, రచయిత ఏనుగు నర్సింహారెడ్డి మాట్లాడుతూ మనిషిని మహోన్నతుడుగా మార్చేది సైన్స్ విప్లవమేనని చెప్పారు. ప్రజల జీవితాన్ని సుఖమయం చేసేది టెక్నాలజీ అన్నారు.సైన్స్ ప్రజల కోసం పనిచేస్తుందని తెలిపారు. ఏదైనా రుజువైతేనే నమ్మాలన్నారు. అజ్ఞానాన్ని వర్ధిస్తూ కథలు చెబుతారని వివరించారు. సైన్స్ ఉపాధ్యాయులు పిల్లల్లో శాస్త్రీయ జ్ఞానాన్ని నింపాలని సూచించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో సూడో సైన్స్ ముందుకు పోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. సరిగ్గా ఈ సమయంలో సైన్స్ పండుగలు ఎక్కువగా జరపాలని సూచించారు. పుక్కిటి పురాణాలతో ప్రజల ఆలోచనలను తిరోగమనం వైపుకు పాలకులు మళ్లిస్తున్నారని విమర్శించారు. సైన్సును ప్రజల సమస్యలకు జోడించి వారి జీవితాన్ని సుఖమయం చేసినప్పుడే సాంకేతికతకు అర్థమని చెప్పారు.

విజ్ఞాన దర్శిని అధ్యక్షులు టి రమేష్ మాట్లాడుతూ..స్వాతంత్ర్యం వచ్చిన మొదట్లో ఇండియన్ సైయింటిఫిక్ వర్కర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకుని సైన్స్ పురోగమనానికి తోడ్పడ్డారని తెలిపారు. దశాబ్ద కాలంగా సైన్స్ పరిశోధనల సంఖ్యలోనూ, నాణ్యత లోనూ,అంతర్జాతీయంగా వెనుకబడి ఉన్నామని చెప్పారు.కొన్ని అంశాల్లో గణనీయ ప్రగతి సాధించినా..అనేక అంశాల్లో వెనుకబడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులే పనిగట్టుకుని మూఢత్వాన్ని పెంపొందిస్తున్నారని విమర్శించారు. సూడో సైన్స్‌ను ప్రోత్సహిస్తూ, దానికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సైన్స్ పరిశోధనా రంగాన్ని క్రమంగా దెబ్బతీస్తున్నారని చెప్పారు. పాఠ్య ప్రణాళిక నుంచి రసాయనక శాస్త్రానికి పునాది అయిన పిరియాడిక్ టెబుల్ సృష్టి సిద్ధాంతాన్ని తోసి వేస్తూ, డార్విన్ ప్రతిపాధించిన జీవ పరిణామా సిద్ధాంతాన్ని తొలగించాలని ప్రయత్నించటం దారుణమన్నారు. సైన్స్ అంతిమ లక్ష్యం ప్రజలకు విజ్ఞానాన్ని అందించడమే నన్నారు. శాస్త్రవేత్త దర్మేందర్‌రావు మాట్లాడుతూ సైన్స్ అంటే ఒక కార్యాకారణ సంబంధమన్నారు. అది నిరూపణకు నిలబడుతుందన్నారు. ప్రకృతిలో ప్రతిది సైన్స్‌తో ముడిపడి ఉందన్నారు.

తెలంగాణ బాలోత్సవ ప్రధాన కార్యదర్శి ఎస్ సోమయ్య మాట్లాడుతూ అజ్ఞానం రాజ్యమేలుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణ బాలోత్సవం విజ్ఞానానికి పునాదులు వేస్తున్నదని చెప్పారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన..

పలు పాఠశాలలనుంచి వచ్చిన విద్యార్థులు వివిధ అంశాలపై వైజ్ఞానిక ప్రదర్శనను రూపొందించారు.వారు రూపొందించిన పలు ఆవిష్కరణలు ఆలోచనలు రేకెత్తించేలా ఉన్నాయి.ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. అనంతరం వైజ్ఞానిక ప్రదర్శనలలో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో జేవీవీ అధ్యక్షులు కోయ వెంకటేశ్వర్లు, తెలంగాణ బాలోత్సవం అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షురాలు కె సుజావతి, రూపరుక్మిణీ, జి బుచ్చిరెడ్డి, సీవీ హరికృష, శాంతారావు తదితరులు పాల్గొన్నారు.

అందరిపై 'కారుణ్యం' చూపండి

- టీఎస్ఆర్టీసీ ఎమ్‌డీకి ఎస్‌డబ్ల్యూఎఫ్ విజ్ఞప్తి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సర్వీసులో వుండి చనిపోయిన ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం (బ్రెడ్ విన్నర్ స్కీం) కల్పించే విషయంలో ఖాళీలతో నిమిత్తం లేకుండా పెండింగ్ దరఖాస్తుల్లోని వారందరినీ ఉద్యోగాల్లోకి తీసుకోవాలని టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్‌కు వినతిపత్రం సమర్పించారు. సంస్థలో అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం చనిపోయిన కార్మికుడు, ఉద్యోగి కుటుంబంలో అర్హత కలిగిన 'డిపెండెంట్'కు ఉద్యోగం కల్పించాలి. అయితే ప్రభుత్వంలో వున్న పద్ధతిలో 'సూపర్ న్యూమరీ పోస్ట్' సృష్టించి ఉద్యోగం కల్పించాల్సి ఉంటుంది. ఆర్టీసీలో మాత్రం ఉన్న ఖాళీల్లోనే 'కారుణ్య' నియామకాలు చేపట్టాల్సి ఉండేలా నిబంధనలు ఉన్నాయి. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసినందున ఈ నిబంధనల్లో మార్పులు తేవాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, వీఎస్ రావు కోరారు. గత దశాబ్ద కాలంగా ఆర్టీసీ విస్తరణ ఆగిపోవడంతో 'బ్రెడ్ విన్నర్ స్కీం'లో రెగ్యులర్ ప్రాతిపదికన కాకుండా, మూడేండ్ల కన్సాలిడేటెడ్ పే తో మాత్రమే తీసుకున్నారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 'మహాలక్ష్మి' పేరుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి అనుమతించాక సంస్థలో సిబ్బంది అవసరం పెరిగిందని చెప్పారు. ఈ నేపథ్యంలోనే బ్రెడ్ విన్నర్ స్కీం ద్వారా ఉద్యోగం కోసం వేచి చూస్తున్న వారిలో 800 మందిని కన్సాలిడేటెడ్ వేతనంపై తీసుకుంటున్నట్టు ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. అయితే నియామకం చేసే పోస్టులన్నీ రీజియన్ సీనియార్టీ పోస్టులు కాబట్టి, ఆయా రీజియన్లలో ఖాళీల మేరకు రిక్రూట్‌మెంట్లు జరుపుతామని చెప్తున్నారనీ, దీనివల్ల అర్హతలు ఉన్నా కొందరికే అవకాశాలు లభించే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. అందువల్ల ఖాళీలతో నిమిత్తం లేకుండా ఈ స్కీంలో దరఖాస్తులు చేసుకున్న వారందర్నీ ఉద్యోగాల్లోకి తీసుకోవాలని కోరారు.

సందీప్ శాండిల్యకు డీజీపీగా ప్రమోషన్

- మరికొందరు ఐపీఎస్‌లకూ పదోన్నతులు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్ర నార్కొటిక్ కంట్రోల్ బ్యూరో అదనపు డీజీ సందీప్ శాండిల్యకు డీజీపీగా పదోన్నతినిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఈయనతో పాటు మరికొందరు ఐపీఎస్ అధికారులకు కూడా పదోన్నతులు ఇచ్చినట్టు సమాచారం. 1994 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి అయిన శాండిల్య.. పోలీసు శాఖలో పలు కీలక పదవులను నిర్వహించారు. సైబరాబాద్ కమిషనర్‌గా, హైదరాబాద్ రేంజ్ డీఐజీగా రాష్ట్ర పోలీస్ అకాడమీ డైరెక్టర్‌గా, రాష్ట్ర రైల్వే పోలీసు విభాగం అదనపు డీజీగా, ఈ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు నగర పోలీసు కమిషనర్‌గా ఆయన కీలకమైన బాధ్యతలను నిర్వహించారు. రాష్ట్రంలో పెరిగిపోతున్న మాదక పదార్థాల రవాణా, వినియోగాలను అరికట్టటానికి గానూ కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. నార్కొటిక్ కంట్రోల్ బ్యూరో అదనపు డీజీగా సందీప్ శాండిల్యను నియమించింది. చిత్తశుద్ధి, నిజాయితీపరుడు, ముక్కుసూటిగా వ్యవహరించే ఐపీఎస్ అధికారిగా పేరుపొందిన సందీప్ శాండిల్య.. వివాదరహితుడిగా పేరుపొందారు.

ఇదిలా ఉంటే, రాష్ట్ర పోలీసు ఫోర్స్ ఐజీ స్టీఫెన్ రవీంద్రకు అదనపు డీజీగా పదోన్నతినిచ్చి లభించింది. అదనంగా ఈయనకు పోలీస్ వెల్ఫేర్, స్టోర్స్ ఇంచార్జ్‌గా కూడా నియమించారు. కాగా, డీఐజీలుగా ఉన్న రాష్ట్ర శాంతి భద్రతల విభాగం డీఐజీ సుమతి, నగర క్రైమ్స్ విభాగం జాయింట్ కమిషనర్ రంగనాథ్, డీఐజీ రమేశ్ నాయుడు, ఇంటెలిజెన్స్ డీఐజీ కార్తికేయ, సత్యనారాయణలకు ఐజీలుగా పదోన్నతిలిచ్చారు. ఎస్పీలు ప్రకాశ్‌రెడ్డి, జోయెల్ డేవిస్‌లకు డీఐజీలుగా పదోన్నతులు లభించాయి.

పొద్దు తిరుగుడు.. కొనేదెవరు..?

రాష్ట్రంలో పొద్దు తిరుగుడు పంట కొనుగోళ్లపై ప్రభుత్వం నుంచి ఇంతవరకు స్పష్టత లేదు. పంట సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని అనుమతి కోరినా.. ఇంతవరకు అటు నుంచి స్పందన లేదు. వెరసి పొద్దుతిరుగుడు పంట సాగు చేసిన రైతులు పంటను అడ్డికిపావుసేరులా విక్రయించాల్సి వస్తోంది. పంటకు సరైన ధర రాకపోయే సరికి తీవ్రంగా నష్టపోతున్నారు. సన్‌ఫ్లవర్ నూనెకు అంతర్జాతీయంగా మంచి డిమాండ్ ఉంది. విదేశాల నుంచి మనం వంట నూనెను దిగుమతి చేసుకుంటున్నాం. కానీ..! స్థానికంగా రైతులు పండించే పంటకు మాత్రం మద్దతు ధర ఇవ్వట్లేదు. మద్దతు ధర, మార్కెట్ సదుపాయం, కొనుగోలు కేంద్రాలు అందుబాటులో లేని కారణంగా ఎక్కువగా రైతులు పొద్దుతిరుగుడు పంట సాగుకు ఆసక్తి చూపట్లేదు. వాణిజ్య పంటల కొనుగోలు విషయంలో కేంద్రం ముందుకు రాకపోవడంతో రైతులు పంట మార్పిడికి ఇష్టపడట్లేదు. ప్రస్తుతం సాగైన పంట చేతికొస్తున్నందున వెంటనే కొనుగోలు కేంద్రాలు పెట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

పంట సేకరణకు అనుమతి కోరిన రాష్ట్రం

- ఇంత వరకు స్పందించని కేంద్రం
- మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలుకు రాష్ట్రం నిర్ణయం
- సిద్ధిపేట, మెదక్, సంగారెడ్డి, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో సాగు
- ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలు
- మద్దతు ధర రూ.6760.. వ్యాపారులు ఇచ్చేది రూ.4200
- తీవ్రంగా నష్టపోతున్న రైతులు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో కోటి ఎకరాలకు పైగా వరి సాగవుతోంది. ఒకే రకమైన పంట పదే పదే సాగు చేయడం వల్ల దిగుబడులు రాకపోవడమే కాకుండా భూసారం దెబ్బతిని చీడపీడల వల్ల పంట నష్టమేర్పడుతుందని వ్యవసాయ నిపుణులు చెబుతున్న మాట. పంట మార్పిడి అనివార్యమని సూచనలు చేస్తున్నారు. ముఖ్యంగా తక్కువ కాలంలో తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలు లాభసాటి అని చెబుతున్నారు. అందులో భాగంగానే నూనె గింజల పంటలైన పొద్దుతిరుగుడు వైపు రైతులు మళ్లుతున్నారు. రాష్ట్రంలో సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి, నిజామాబాద్, కామారెడ్డి ప్రాంతాల్లో పొద్దుతిరుగుడు పంట అధికంగా సాగవుతోంది. ఈ యాసంగి సీజన్‌లో 21350 ఎకరాల్లో పంట సాగైంది. అందులో సిద్దిపేట జిల్లాలో 8424 ఎకరాలు, మెదక్ జిల్లాలో 380 ఎకరాలు, సంగారెడ్డి జిల్లాలో 370 ఎకరాలు, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో 12176 ఎకారల్లో పొద్దు తిరుగుడు పంట సాగైందని రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

పొద్దుతిరుగుడు వైపు రైతుల దృష్టి

వరి సాగుకు నిరంతరం నీటి పారకం ఉండాలి. పత్తినేమో ఖరీఫ్‌లోనే వేస్తారు. దీంతో యాసంగి సీజన్‌లో స్వల్పకాలిక పంటల సాగు అనుకూలంగా ఉంటుంది. నీటి వనరులు తక్కువగా ఉన్న ఎర్రచెల్క, ఇసుక, ఒండ్రు మట్టి నేలల్లో పొద్దుతిరుగుడు పైరు పెరుగుతుంది. నవంబర్ 1 నుంచి డిసెంబర్ 30లోపు పొద్దుతిరుగుడు విత్తనాలు విత్తుకుంటే 90 నుంచి 95 రోజుల్లో పంట దిగుబడి చేతికొస్తుంది. 10-15 రోజులకోసారి నీటి తడి పెడితే సరిపోతున్నందున రైతులు పొద్దుతిరుగుడు సాగు వైపు మళ్లుతున్నారు. ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు మాత్రం మద్దతు ధర, మార్కెట్ సదుపాయం కల్పించడం లేదు. సర్కార్ నుంచి ఎలాంటి సాయమూ అందకపోయే సరికి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో రైతులు పొద్దు తిరుగుడు, ఉల్లిగడ్డ, ఆలుగడ్డ, మొక్కజొన్న, మిరప, కూరగాయలు, పూలు, పండ్ల తోటల్ని సాగు చేస్తున్నారు. అయితే, వాణిజ్య పంటల దిగుబడుల్ని విక్రయించేందుకు స్థానికంగా మార్కెట్ సదుపాయం, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు పెట్టి మద్దతు ధర ఇవ్వకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

పంట సేకరణకు అనుమతివ్వని కేంద్రం

రాష్ట్రంలో పొద్దుతిరుగుడు సాగు చేస్తున్న రైతుల నుంచి పంట సేకరణకు అనుమతివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. పొద్దుతిరుగుడు సాగు విస్తీర్ణం, చేతికి రానున్న పంట దిగుబడులు, మద్దతు ధర పెంపు గురించి ప్రతిపాదనలు పంపినా కేంద్రం నుంచి ఇంత వరకు అనుమతి రాలేదు. కానీ, పంట దిగుబడులు చేతికి వస్తుండటంతో కొనుగోలు చేయాలని రైతులు ఆందోళనలు చేశారు. దీంతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు స్పందించి కేంద్రం అనుమతి ఇచ్చినా ఇవ్వకపోయినా మార్క్‌ఫెడ్ ద్వారా పొద్దుతిరుగుడు పంటను కొనుగోలు చేయాలని నిర్ణయించినట్టు ప్రకటించారు. తొలుత సిద్ధిపేటలో కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని, ఆ తర్వాత మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్ ఇతర ప్రాంతాల్లోనూ అవసరాల మేరకు కొనుగోలు కేంద్రాల్ని పెట్టనున్నారు.

మద్దతు ధర దక్కక..

కేంద్ర ప్రభుత్వం పొద్దుతిరుగుడు పంట సేకరణ కోసం కొనుగోలు కేంద్రాల్ని ఏర్పాటు చేయకపోవడం వల్ల మద్దతు ధర దక్కక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పొద్దుతిరుగుడు పంట క్వింటాల్‌కు ఎంఎస్‌పీ ధర రూ.6760 ఉండగా.. వ్యాపారులు మాత్రం రూ.4200కే కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్ని పెట్టి పంటకు మద్దతు ధర ఇవ్వకపోవడం వల్ల ఒక్కో క్వింటాల్‌కు రూ.2500 వరకు రైతులు నష్టపోవాల్సి వస్తోంది. రాష్ట్రంలో సిద్దిపేట జిల్లాలో అత్యధికంగా పొద్దుతిరుగుడు సాగైంది. ముందస్తుగా పంట వేయడం వల్ల దిగుబడులు వస్తున్నాయి. పంటను వ్యాపారులకు తక్కువ ధరకు విక్రయించాల్సి వస్తోందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మద్దతు ధర పెంచాలి

శెట్టిపల్లి సత్తిరెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి

పొద్దుతిరుగుడు దిగుబడుల్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కేంద్రాల్ని పెట్టాలి. ఉమ్మడి మెదక్ జిల్లాలో పొద్దుతిరుగుడు సాగు పెరుగుతోంది. నూనె గింజల పంటకు మద్దతు ధర పెంచాలి. స్థానికంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రం పెట్టకపోవడం వల్ల ఇప్పటికే రైతులు వ్యాపారులకు తక్కువ ధరకే అమ్ముకున్నారు. సాగు విస్తీర్ణం ఎక్కడ ఉంటే అక్కడ కొనుగోలు కేంద్రాలు పెట్టాలి.





చెరువులో పడి ఇద్దరు చిన్నారులు మృతి

- ఒకరిని కాపాడబోయి మరొకరు..
- కామారెడ్డి జిల్లా గాంధారి మండలం ముదెల్లిలో ఘటన



నవతెలంగాణ-గాంధారి

ఆడుకునేందుకు వెళ్లిన ఇద్దరు చిన్నారులు ప్రమాదవశాత్తు చెరువు నీటిలో మునిగిపోయి మృతి చెందారు. ఒకరిని కాపాడబోయి మరొకరు.. ఇలా ఇద్దరూ చనిపోయారు. ఈ విషాధ ఘటన కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలోని ముదెల్లి గ్రామంలో శనివారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మిద్దెల రవీందర్(9), చెల్లి మనీషాతో పాటు సుతారి శశాంక్ (9) శనివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో బైరు ఆట ఆడారు. ఆడుకుంటూ గ్రామ సమీపంలోని పెద్దచెరువు వైపు వెళ్లారు. అక్కడ రవీందర్ కాలకృత్యాలకు వెళ్లాడు. ఈ క్రమంలో రవీందర్ ప్రమాదవశాత్తు చెరువులో పడి నీటిలో మునిగి పోవడంతో అతన్ని కాపాడబోయి శశాంక్ మునిగాడు. ఇది గమనించిన మనీషా వెళ్లి తల్లిదండ్రులకు, గ్రామస్తులకు తెలిపింది. వారు ఘటనా స్థలానికి వచ్చేసరికే ఇద్దరూ మృతి చెందారు. మృతదేహాలను చెరువులో నుంచి బయటకు తీశారు. మిద్దెల రవీందర్ తండ్రి రాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. అయితే, ఆ రెండు కుటుంబాల వారు బాన్సువాడకు వెళ్లి శనివారం ఆలస్యంగా ఇంటికి రావడంతో పిల్లలు పాఠశాలకు వెళ్లలేకపోయారు. దీంతో ఆడుకునేందుకు వెళ్లిన పిల్లలు ప్రాణం కోల్పోవడంతో ఇరు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

ఉపాధ్యాయుల ఆర్థిక సహకారం

- పదోతరగతి విద్యార్థులకు అల్పాహారం




నవతెలంగాణ-ఖానాపూర్

ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల ఆర్థిక సహకారంతో పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేస్తున్నారు. పదో తరగతి చదువుతున్న 126 మంది విద్యార్థులకు శనివారం నుంచి అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పాఠశాలలోనే ఉండి చదువుకుంటున్నారు. ఉదయం ఇంటి వద్ద నుంచి విద్యార్థులు ఏమీ తినకుండా రావడం గమనించిన ఉపాధ్యాయులు.. పదో తరగతి పరీక్షలు పూర్తయ్యే వరకు ఉదయం, సాయంత్రం పాఠశాలలోనే అల్పాహారం తయారు చేసి అందించాలని నిర్ణయించుకున్నారు. అందుకు కావాల్సిన నిధులను ప్రధానోపాధ్యాయులు ఇర్రి నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు బోనగిరి నరేందర్‌రావు, తొంటి శంకర్, కుర్ర శేఖర్, జాడి శ్రీనివాస్, వెన్నం అంజయ్య, కందూరి శ్రీనివాస్, పుప్పాల స్వప్న, మారుతి, గంగాధర్, రమేష్ భరించాలని నిర్ణయించుకొని అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉపాధ్యాయుల ప్రయత్నాన్ని స్థానికులు అభినందించారు.

పాస్‌పోర్టు కార్యాలయంలో అగ్ని ప్రమాదం

- సుమారు రూ.20 లక్షల వరకు ఆస్తినష్టం




నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పాస్‌పోర్ట్ కార్యాలయంలో శనివారం ఉదయం అగ్నిప్రమాదం జరిగింది. అయితే ఉదయం ఏడున్నర గంటల సమయంలో కార్యాలయం నుంచి పొగలు రావడంతో వాచ్‌మెన్ అప్రమత్తమై డోర్ ఓపెన్ చేసి చూడగా మంటలు కనిపించాయి. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చేసరికే కార్యాలయం పూర్తిగా దగ్ధమైంది. మంటలను అదుపులోకి తెచ్చారు. కార్యాలయంలో గల కంప్యూటర్లు, బ్యాటరీలు, ప్రింటర్స్, కుర్చీలు, పేపర్స్ తదితర వస్తువులు కాలిపోయాయి. పాస్‌పోర్ట్‌లకు సంబంధించిన ఏ ఒక్క డాటా మిస్ కాలేదని, అభ్యర్థి ఉండ గానే వారి పాస్‌పోర్ట్‌కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఆన్‌లైన్ చేసి, అతని ఫైల్ అందజేస్తామని పోస్టాఫీస్ సీనియర్ సూపరింటెండెంట్ జనార్దన్‌రెడ్డి తెలిపారు. కాగా, ఈ కార్యాలయం ఫిబ్రవరి 20, 2019న ప్రారంభమైంది. సుమారు. రూ.20లక్షల వరకు నష్టం జరిగినట్టు సమాచారం.

బీఆర్ఎస్‌కు జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ రాజీనామా

- నేడు కాంగ్రెస్‌లో చేరనున్నట్టు ప్రకటన



నవతెలంగాణ-ఓయూ

జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతరెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శోభన్‌రెడ్డి శనివారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను పార్టీ అధినేత కేసీఆర్‌కు పంపినట్టు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాలుగేండ్ల నుంచి పార్టీలో పనిచేశామని, ఉద్యమకారులకు బీఆర్ఎస్ పార్టీలో మనుగడ కరువైందని లేఖలో పేర్కొన్నట్టు తెలిపారు. ఆదివారం ఉదయం 11 గంటలకు గాంధీభవన్‌లో కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపదాస్ మున్షి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్నట్టు తెలిపారు.

రాష్ట్రంలో 15 రైల్వేస్టేషన్ల అప్‌గ్రేడ్

రూ.230.24 కోట్ల వ్యయం : ద.మ.రైల్వే జీఎమ్ అరుణ్‌కుమార్ జైన్ వెల్లడి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలోని 15 రైల్వేస్టేషన్లను అప్‌గ్రేడ్ చేయనున్నట్టు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ తెలిపారు. రూ.230.24 కోట్ల అంచనా వ్యయంతో వీటి పునర్నిర్మాణం జరుగుతుందనీ, త్వరలో ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్‌లో వీటికి శంకుస్థాపనలు చేస్తారని వివరించారు. శనివారంనాడిక్కడి రైల్ నిలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అప్‌గ్రేడ్ చేయనున్న రైల్వే స్టేషన్లు, వాటి అంచనా వ్యయాన్ని వెల్లడించారు. బాసర (అంచనా వ్యయం రూ.11.33 కోట్లు), బేగంపేట (రూ.22.57 కోట్లు), గద్వాల్ (రూ.9.49 కోట్లు), జడ్చర్ల (రూ.10.94 కోట్లు), మంచిర్యాల్ (రూ.26.49 కోట్లు), మెదక్ (రూ.15.31 కోట్లు), మేడ్చల్ (రూ.8.37 కోట్లు), మిర్యాలగూడ (రూ.9.5 కోట్లు), నల్గొండ (రూ.9.5 కోట్లు), పెద్దపల్లి (రూ.26.49 కోట్లు), షాద్‌నగర్ (రూ.9.59 కోట్లు), ఉందానగర్ (రూ.12.37 కోట్లు), వికారాబాద్ (రూ.24.35 కోట్లు), వరంగల్ (రూ.25.41 కోట్లు), యాకుత్‌పురా (రూ.8.53 కోట్లు) స్టేషన్లను ఆధునీకరించనున్నట్టు తెలిపారు. వీటితో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 49 రోడ్ అండర్ బ్రిడ్జీలు (ఆర్‌యూబీ), రోడ్ ఓవర్ బ్రిడ్జీలు (ఆర్‌ఓబీ)లు నిర్మిస్తామని చెప్పారు. దీనివల్ల రైలు, రోడ్డు రవాణా మార్గాలు అనుసంధానమవుతాయన్నారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తంగా రూ.1,800 కోట్ల విలువైన ప్రాజెక్టులను చేపట్టనున్నామని తెలిపారు. జోన్ పరిధిలో తెలంగాణ రాష్ట్రంలోని 15 రైల్వేస్టేషన్లతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో 34, మహారాష్ట్రలో 6, కర్నాటకలో రెండు స్టేషన్లను రూ.925 కోట్ల వ్యయంతో అమృత్ భారత్ స్టేషన్ స్కీం ద్వారా ఆధునీకరిస్తున్నామని వివరించారు. అలాగే జోన్ మొత్తంలో 156 ఆర్‌ఓబీలు, ఆర్‌యూబీలను రూ.927.31 కోట్లతో నిర్మాణం చేయనున్నామని తెలిపారు. త్వరలో దేశవ్యాప్తంగా భారతీయరైల్వేలోని 554 అమృత్ స్టేషన్లు, 1,500 ఆర్‌ఓబీ, ఆర్‌యూబీలకు ప్రధాని నరేంద్రమోడీ శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు.

29 వరకు సరిహద్దుల్లోనే రైతులు

కొనసాగుతున్న ఆంక్షలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రైతులు చేస్తున్న 'ఢిల్లీ చలో ' మార్చ్ కార్యక్రమాన్ని ఈ నెల 29 వరకు నిలిపివేయాలని నిర్ణయించారు. ఉమ్మడి కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా 29 వరకు పాదయాత్రను తాత్కాలికంగా నిలిపివేయడంతో పాటు, సరిహద్దులోనే రైతులు ఉంటారని ప్రకటిం చాయి. ఇటీవల జరిగిన ఆందోళనలో రైతులు చని పోవడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆందోళన తదుపరి చర్యలపై 29న నిర్ణయం తీసుకోనున్నారు. పంజాబ్-హర్యానా సరిహద్దుల్లోని శంభు, ఖనౌరీలోని నిరసన కేంద్రాల వద్ద గురువారం వరకు రైతులు బైఠాయించనున్నారు.హర్యానా పోలీసులపై చర్యలు తీసుకోకుండా దాడిలో మరణించిన శుభ్ కరణ్ సింగ్ మృతదేహాన్ని తీసుకోబోమని రైతు సంఘాలు, కుటుంబ సభ్యులు స్పష్టం చేశారు. దీంతో మూడు రోజులుగా శుభ్‌కరణ్ మృతదేహాన్ని మార్చురీలోనే ఉంచారు. పంజాబ్ ప్రభుత్వం ప్రకటించిన రూ. కోటి పరిహారం, ప్రభుత్వ ఉద్యోగాన్ని ఆ కుటుంబం తిరస్కరించింది. మరోపక్క ఆందోళనలో పాల్గొన్న మరో రైతు శుక్ర వారం మృతి చెందాడు. దీంతో ఆందోళనలో ప్రాణాలు కోల్పోయిన రైతుల సంఖ్య ఐదుకు చేరింది. శనివారం రైతులు కొవ్వొత్తుల సమ్మె నిర్వహించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై నేడు (ఆదివారం) వివిధ సదస్సులు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 26న ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ), మంత్రుల దిష్టిబొమ్మలను దహనం చేస్తారు. రానున్న రోజుల్లో రైతు సంఘాల సమావేశాలు కూడా జరగనున్నాయి.

కొనసాగుతున్న ఆంక్షలు

రైతుల ఆందోళన నేపథ్యంలో హర్యానా ప్రభుత్వం విధించిన ఆంక్షలు కొనసాగుతున్నాయి. అంబాలా, కురుక్షేత్ర, కైతాల్, జింద్, హిస్సార్, ఫతేహాబాద్, సిర్సా తదితర ఏడు జిల్లాల్లో ఇంటర్నెట్, బల్క్ మెసేజ్‌లు నిషేధం విధించారు. ఫిబ్రవరి 11న విధించిన నిషేధాన్ని ఇప్పటి వరకు ఏడు సార్లు పొడిగించారు.

నిజాంషుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరిస్తాం

మంత్రి శ్రీధర్‌బాబు

- ఫ్యాక్టరీని పరిశీలించిన కమిటీ



నవతెలంగాణ-బోధన్

బోధన్ నిజాంషుగర్ ఫ్యాక్టరీని తప్పనిసరిగా పునరుద్ధరిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఫ్యాక్టరీ పునరుద్ధరణ సిఫార్సుల కమిటీ సభ్యులతో కలిసి శనివారం బోధన్ పట్టణంలోని నిజాంషుగర్స్ ఫ్యాక్టరీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ ఆవరణలో రైతులతో ముఖాముఖిలో మంత్రి మాట్లాడారు. ప్రభుత్వం బోధన్ నిజాంషుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కట్టుబడి ఉందన్నారు. చెరుకు పరిశ్రమ ప్రారంభం, చెరుకు పంట ఒకేసారి ప్రారంభం కావాలన్నారు. లాభాల్లో ఉండే విధంగా తిరిగి పరిశ్రమను తెరిపించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ట్రాన్స్‌పోర్టు, కొత్తవంగడాలపై దృష్టిసారిస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ అడ్డగోలు నిర్ణయాల వల్ల ఫ్యాక్టరీ మూత పడిందని తెలిపారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా ఫ్యాక్టరీని తెరిపిస్తామన్నారు. ప్రభుత్వం కార్మికులు, రైతుల పక్షాన ఉందన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి విషయంలో వెనుకడుగు వేసే ప్రసక్తి లేదన్నారు. ఆయన వెంట వివిధ శాఖల ప్రధాన కార్యదర్శులతోపాటు ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఆర్డీఓ రాజా గౌడ్, మున్సిపల్ చైర్మెన్ తూము పద్మావతి తదితరులు ఉన్నారు. తొమ్మిది సంవత్సరాల తర్వాత ఫ్యాక్టరీ గేటు తెరుచుకోవడంతో కార్మికులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు.

కాలయాపన చేయొద్దు..

ఆసియా ఖండంలోనే ప్రఖ్యాతిగాంచిన బోధన్ నిజాంషుగర్ ఫ్యాక్టరీని కాలయాపన చేయకుండా తక్షణమే పునరుద్ధరించాలని వామపక్ష పార్టీల నాయకులు శంకర్‌గౌడ్, వరదయ్య డిమాండ్ చేశారు. నిజాంషుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటీ సభ్యులకు వారు వినతిపత్రాన్ని అందించారు. గత కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన యాడాదిలోనే ఫ్యాక్టరీని మూసివేసి కార్మికులను, రైతులను తీవ్రంగా నష్టపరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వమైనా కార్మికులను, రైతులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే పరిశ్రమను పునరుద్ధరించాలని డిమాండ్‌చ ఏశారు. కార్మికుల బకాయి వేతనాలు, ఇతర సమస్యలు పరిష్కరించాలన్నారు. నిజాంషుగర్ ఫ్యాక్టరీకి పూర్వ వైభవం తేవడానికి సబ్ కమిటీ వేయడం సీపీఐ(ఎం)గా, వామపక్షాలుగా ఆహ్వానిస్తున్నామన్నారు. స్థానికంగా ఉన్న యువతకు, కార్మికుల పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు ప్రభాకర్, మల్లేష్, సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి వై.గంగాధర్, సీపీఐ(ఎంఎల్) నాయకులు వరదయ్య, పోశెట్టి, గోపి శంకర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంఘం నాయకుల ముందస్తు అరెస్ట్..

బోధన్ నిజాంషుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటీ ప్రతినిధులు వచ్చిన సందర్భంగా పోలీసులు నిజాంషుగర్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు రవిశంకర్ గౌడ్ మాట్లాడుతూ.. కార్మికులు కమిటీకి వినతిపత్రం అందజేసేందుకు వస్తే ఏసీపీ శ్రీనివాస్ అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు.

కామారెడ్డి పోస్టాఫీసులో పాస్‌పోర్ట్ సేవలు నిలిపివేత

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కామారెడ్డి పోస్టాఫీసులోని పాస్‌పోర్ట్ సేవా కేంద్రంలో సేవల్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు హైదరాబాద్‌లోని పాస్‌పోర్ట్ ప్రాంతీయ కార్యాలయం తెలిపింది. ఈ మేరకు శనివారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. పై కేంద్రంలో సేవల నిర్వహణ సమస్యల వల్ల తాత్కాలికం గా ఈ నిర్ణయం తీసుకున్నామనీ, దరఖాస్తుదారులు మార్పును గమనిం చాలని కోరారు. ఫిబ్రవరి 26 నుంచి దరఖాస్తుదారుల ఫోన్లకు సంక్షిప్త సందేశాల రూపంలో (ఎస్ఎమ్ఎస్) వారి అపాయింట్‌మెంట్లను రీషెడ్యూల్ చేస్తూ సమాచారం పంపుతామని వివరించారు. అదనపు సమాచారం, అపాయింట్‌మెంట్స్ కోసం దరఖాస్తుదారులు నిజామాబాద్ లోని పాస్‌పోర్ట్ సేవా కేంద్రంలో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలు rpo.hyderabad@mea.gov.in వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

అనుభవం లేని డ్రైవర్లతో వీఐపీలు చనిపోతున్నారు

డ్రైవింగ్ పరీక్షలు నిర్వహిస్తాం

- ఇష్టాగోష్టిలో మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అనుభవం లేని డ్రైవర్లతో ఇటీవల వీఐపీలు చనిపోతున్నారని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్, ఐపీఎస్‌ల డ్రైవర్లకు డ్రైవింగ్ టెస్టులు నిర్వహిస్తామన్నారు. అన్నిరకాల పరీక్షలు పాసైతేనే వారికి డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేస్తామని స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో విలేకర్లతో మంత్రి ఇష్టాగోష్టిగా మాట్లాడారు. డ్రైవర్లకు డ్రైవింగ్ టెస్టులు నిర్వహించాలని కోరుతూ వీఐపీలకు లేఖలు రాస్తామన్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు ఎంపిక చేసిన డ్రైవర్లనే నియమించుకోవాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కోసం ఆరు వేల కోట్ల అప్పులు చేసిందన్నారు.

మహాలక్ష్మి ద్వారా మహిళలు పెద్ద ఎత్తున బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. మహిళలు రాష్ట్రంలో అన్ని దేవాలయా లకు వెళ్తున్నారనీ, దీంతో ప్రభుత్వానికి ఆదాయం పెరిగిందని చెప్పారు. ఆ పథకం మొదలైన తర్వాత రోజుకు 50 లక్షల మంది బస్సుల్లో ఉచిత ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ కూడా లాభాల బాట పడుతున్నదని చెప్పారు. ఇప్పటికే కొత్త బస్సులను కొనుగోలు చేశామన్నారు. మేడారం జాతరకు రవాణా శాఖ కట్టు దిట్టమైన చర్యలు చేపట్టారని వివరించారు. త్వరలోనే ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు ఇస్తామన్న హామీని అమలు చేస్తామన్నారు. కులగణన విషయంలో ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉందనీ, బీహార్ తరహాలో దాన్ని అమలు చేసే యోచనలో ఉన్నట్టు చెప్పారు. ఇండ్ల సమస్యపై త్వరలో అన్ని పార్టీలతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. లిక్కర్ కేసులో కవితకు నోటీసులు ఇవ్వడం ఎన్నికల స్టంట్ అని ఎద్దేవా చేశారు. ఆర్టీసీ కార్గో టార్గెట్ రెండువేల వేల కోట్లుగా ఉంటే... ఇప్పటికి రూ.150 కోట్ల ఆదాయం మాత్రమే వచ్చిందన్నారు.

జీవోనెంబర్ 46పై క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు హర్షణీయం

ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

జీవో నెంబర్ 46పై క్యాబినెట్ సబ్ కమిటీ వేయడం హర్షణీయమని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 317, జీవో నెంబర్ 46పై కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు. కేబినెట్ సబ్ కమిటీ చైర్మెన్‌గా మంత్రి దామోదర రాజనర్సింహ, సభ్యులుగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌ను నియమించిందని పేర్కొన్నారు.

ఈ జీవోలో ఉన్న లోటుపాట్లపై అధ్యయనం చేసిన ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలని కోరిందని తెలిపారు.

భారీగా పెరిగిన కరెంటు డిమాండ్

- రికార్డు స్థాయిలో 15,031 మెగావాట్లకు చేరిక

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో కరెంటు వినియోగం భారీగా పెరిగింది. గతంలో ఎన్నడూ లేనట్టు ఈ ఏడాది ఫిబ్రవరి నెలలోనే 15,031 మెగావాట్లకు గరిష్ట విద్యుత్ డిమాండ్ చేరింది. మార్చి, ఏప్రిల్, మే మాసాల్లో ఈ డిమాండ్ మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) అంచనా వేస్తున్నాయి. గత ఏడాది (2023) ఫిబ్రవరి నెలలో రాష్ట్రంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 14,649 మెగావాట్లు ఉంది. ఇప్పుడది 15,031 మెగావాట్లకు పెరిగింది. గత ఏడాదితో పోలిస్తే ఫిబ్రవరి నెలలో కరెంటు డిమాండ్ 4.6 శాతం పెరిగినట్టు తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీఎస్ఎస్పీడీసీఎల్) అధికారులు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనూ గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది జనవరి నెలలో 9.47 శాతం, ఫిబ్రవరిలో 12.27శాతం అధిక వినియోగం నమోదైంది. గత ఏడాదితో పోలిస్తే వ్యవసాయ విద్యుత్ వినియోగం ఈ ఏడాది 16.36 శాతం పెరిగినట్టు అధికారులు తెలిపారు.

ఐక్యోద్యమానికి సిద్ధంకండి

- ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ పిలుపు
- డ్రైవర్లకు శిక్షలు జులై 1 నుంచి అమల్లోకి...
- గెజిట్ విడుదల చేసిన కేంద్రం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రవాణారంగ కార్మికులు కేంద్రప్రభుత్వంపై మరోసారి ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్) పిలుపునిచ్చింది. ఈ మేరకు శనివారం ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నేపాల్‌దేవ్ భట్టాచార్జీ, ఆర్.లక్ష్మయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కేకే దివాకరన్, కోశాధికారి సీకే హరికిషన్, జాతీయ కార్యదర్శి పీఎస్ రావు పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వం కొత్తగా రూపొందించిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యాభినీయం చట్టాలను ఈ ఏడాది జూలై 1 నుంచి అమల్లోకి వస్తాయంటూ శనివారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసినట్టు వారు తెలిపారు. ఈ చర్యను ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కేంద్ర నిర్ణయం గతంలో రవాణారంగ కార్మికులకు ఇచ్చిన హామీ నుంచి వెనక్కి వెళ్లడమేననీ, దేశ ప్రజలను, డ్రైవర్లను బాధితులుగా చేయడం తప్ప మరొకటి కాదని తేల్చిచెప్పారు. ఈ నోటిఫికేషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ ఆఫీస్ బేరర్లు, వర్కింగ్ కమిటీ సమావేశాలు ఫిబ్రవరి 27, 28 తేదీల్లో తిరువనంతపురంలో జరగనున్నాయనీ, ఆ సమావేశంలో కార్యాచరణ కార్యక్రమంతో పాటు ఈ అంశంపై కూలంకషంగా చర్చిస్తామని తెలిపారు. అన్ని విభాగాల రోడ్డు రవాణా కార్మికులు, ప్రజలు ఈ నోటిఫికేషన్‌ను రద్దు కార్యాచరణకు కలిసిరావాలని కోరారు.

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా చిన్నారెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా మాజీ మంత్రి జి చిన్నారెడ్డిని ప్రభుత్వం నియమించింది. ఈమేరకు శనివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిగా ఆయన పేరును ప్రకటించింది. చివరి నిమిషంలో మేఘారెడ్డిని అధిష్టానం ఖారారు చేసింది. అయినప్పటికీ చిన్నారెడ్డి పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నారు. దీంతో ఆయనకు కీలకమైన పదవిని రాష్ట్ర ప్రభుత్వం కట్టబెట్టిందని పార్టీ వర్గాలు తెలిపాయి.

కరెంటోళ్లు గ్రేట్...

- మేడారంలో అవిశ్రాంతంగా విధుల నిర్వహణ : అభినందించిన సీఎమ్‌డీ కర్నాటి వరుణ్‌రెడ్డి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మేడారం జాతరలో లక్షలాది మంది యాత్రీకులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా, రాత్రి వేళల్లోనూ పగలును తలపించేలా విద్యుత్ కాంతులు వెదజల్లడంలో కరెంటోళ్లు చేసిన కృషి చాలా గొప్పదని తెలంగాణ రాష్ట్ర ఉత్తర ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీఎస్ఎన్పీడీసీఎల్) సీఎమ్‌డీ కర్నాటి వరుణ్‌రెడ్డి కొనియాడారు. జాతర ఏర్పాట్లను విద్యుత్‌శాఖ ఉద్యోగులు తమ భుజస్కందాలపై వేసుకొని, ఎక్కడా ఎలాంటి ప్రమాదాలు జరక్కుండా, అత్యంత పగడ్బందీగా నిర్వహణ ఏర్పాట్లు చేశారని తెలిపారు. నిరంతర విద్యుత్ సరఫరా కోసం 24 గంటలూ విధుల్లోనే ఉన్నారనీ, సంస్థ డైరెక్టర్లు, సీజీఎమ్‌లు, సూపరింటెండింగ్ ఇంజనీర్ల పర్యవేక్షణలో చక్కగా పనిచేశారన్నారు. ఈ సందర్భంగా సంస్థ ఉద్యోగులు, సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు.ఎప్పటికప్పుడు, ఎక్కడిక్కడ లోడ్ పర్యవేక్షణ చేస్తూ, రెండు సబ్ స్టేషన్ల ద్వారా విద్యుత్ సరఫరా అందించామన్నారు. యాత్రీకుల సంఖ్య మరింత పెరుగుతుందనే అంచనాతో విద్యుత్ లోడ్‌లో ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామన్నారు. మేడారం కొత్తూరు సబ్‌స్టేషన్‌లో రెండు 8 ఎంవీఏలు, సమ్మక్క సబ్‌స్టేషన్‌లో రెండు 5 ఎంవీఏ కెపాసిటీ పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామని తెలిపారు .315 కేవీఏ సామర్థ్యంతో నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లు, 160 కెవిఎ సామర్థ్యంతో 84 ట్రాన్స్‌ఫార్మర్లు, 100 కెవిఎ సామర్థ్యంతో 96 ట్రాన్స్‌ఫార్మర్లు, 25 కెవిఎ సామర్థ్యంతో 24 ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేశామని వివరించారు. అలాగే 66 కిలోమీటర్ల మేరకు 11 కేవీ ఎల్టీ లైన్లు విస్తరించామని తెలిపారు. ప్రమాదాలు జరక్కుండా జాగ్రత్తలు తీసుకున్నామని, భక్తులూ పూర్తి సహాయ సహకారాలందించారని చెప్పారు.

కాలేజీల గుర్తింపునకు దరఖాస్తుల ఆహ్వానం

- ఆన్‌లైన్‌లో సమర్పణ గడువు మార్చి 31
- ఆలస్య రుసుంతో మే 5 వరకు అవకాశం
- ఇంటర్ బోర్డు నోటిఫికేషన్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రయివేటు జూనియర్ కాలేజీల నుంచి 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి అనుబంధ గుర్తింపు పునరుద్ధరణ, అదనపు తరగతి గదుల అనుమతి కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా శనివారం నోటిఫికేషన్ జారీ చేశారు. గుర్తింపు కోసం దరఖాస్తుల సమర్పణ గడువు వచ్చేనెల 31 వరకు ఉందని తెలిపారు. ఆలస్య రుసుం రూ.వెయ్యితో ఏప్రిల్ ఏడు వరకు, రూ.ఐదు వేలతో 14 వరకు, రూ.10 వేలతో 21 వరకు, రూ.15 వేలతో అదేనెల 28 వరకు, రూ.20 వేలతో మే ఐదో తేదీ వరకు దరఖాస్తులను సమర్పించేందుకు అవకాశముందని వివరించారు. తనిఖీ ఫీజు మున్సిపల్ కార్పొరేషన్లలో రూ.65 వేలు, మున్సిపాల్టీల్లో రూ.50 వేలు, గ్రామ పంచాయతీల్లో రూ.20 వేలు, ఐదు కాలేజీల కంటే ఎక్కువున్న యాజమాన్యాలు మున్సిపల్ కార్పొరేషన్లలో రూ.75 వేలు, మున్సిపాల్టీల్లో రూ.62,500, గ్రామపంచాయతీల్లో రూ.25 వేలు చెల్లించాలని కోరారు. అనుబంధ గుర్తింపు ఫీజు మున్సిపల్ కార్పొరేషన్లలో రూ.16 వేలు, మున్సిపాల్టీల్లో రూ.14 వేలు, గ్రామపంచాయతీల్లో రూ.ఐదు వేలు కట్టాలని వివరించారు. ఐదు కాలేజీల కంటే ఎక్కువుంటే గుర్తింపు ఫీజు మున్సిపల్ కార్పొరేషన్లలో రూ.20 వేలు, మున్సిపాల్టీల్లో రూ.15 వేలు, గ్రామపంచాయతీల్లో రూ.10 వేలు చెల్లించాలని తెలిపారు. ఒకేషనల్ కాలేజీలు తనిఖీ ఫీజు మున్సిపల్ కార్పొరేషన్లలో రూ.60 వేలు, మున్సిపాల్టీల్లో రూ.36 వేలు, గ్రామపంచాయతీల్లో రూ.16 వేలు కట్టాలని కోరారు. అనుబంధ గుర్తింపు ఫీజు మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాల్టీలు, నగర పంచాయతీలు, గ్రామ పంచాయతీల్లో రూ.ఐదు వేలు చెల్లించాలని పేర్కొన్నారు. వాటికి అదనంగా స్టేట్ జీఎస్టీ తొమ్మిది శాతం, సెంట్రల్ జీఎస్టీ తొమ్మిది శాతం కలిపి మొత్తం 18 శాతం జీఎస్టీని చెల్లించాలని తెలిపారు. బిల్డింగ్ ఓనర్‌షిప్/కాలేజీ భవనానికి సంబంధించిన రిజిస్టర్డ్ లీజ్ డీడ్ (ఆర్ఎల్‌డీ), ఆమోదించిన భవన ప్రణాళిక (కాలేజీ షిఫ్ట్ అయితే), ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్/ ఫైర్ ఓన్‌వోసీ, ఎఫ్‌డీఆర్ (కార్పస్‌ఫండ్), స్ట్రక్చరల్ సౌండ్‌నెస్ సర్టిఫికెట్, శానిటరీ సర్టిఫికెట్, బోధనా సిబ్బంది ధ్రువపత్రాలు, ఆటస్థలం పత్రం వంటిని తప్పనిసరిగా దరఖాస్తుతోపాటు జతపర్చాలని సూచించారు. కాలేజీ యాజమాన్యాలు tsbie.cgg.gov.in లేదా acadtsbie.cgg.gov.in వెబ్‌సైట్లను సంప్రదించాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
ఆదివారం | ఫిబ్రవరి 25 2024 | www.navatelangana.com

మార్చి 2న విద్యార్థుల సమ్మిట్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బంజారాహిల్స్



భవిష్యత్ పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఏ విధంగా నిలదొక్కుకోవాలి అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించే నిమిత్తం మార్చి 2న టీ హబ్‌లో స్టూడెంట్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని స్టూడెంట్ ట్రైబ్ సంస్థ నిర్వాహకులు చరణ్, వరుణ్‌లు శనివారం సోమాజిగూడలో ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్ పూర్తి అయిన అనంతరం వాటిలో ఉన్న ఉన్నత విద్యా అవకాశాలు, ఉద్యోగ అవకాశాలపై నిరంతరం అవగాహన కల్పించే నిమిత్తం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్టూడెంట్ అన్ కాన్ఫరెన్స్ పేరుతో నిర్వహిస్తున్న సమ్మిట్‌కు సుమారు 2000 మంది విద్యార్థులు హాజరు అవుతారని తెలిపారు. దేశంలోని ప్రముఖ ప్రొఫెసర్లు హాజరై ప్రసంగిస్తారని చెప్పారు.

రేడియంట్ హైస్కూల్లో ఘనంగా నేషనల్ సైన్స్ డే

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప విద్యాశాఖ అధికారి సామ్యూల్ రాజు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్



ఎల్లారెడ్డిగూడాలోని రేడియంట్ హైస్కూల్లో నేషనల్ సైన్స్ ఎగ్జిబిషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప విద్యాశాఖ అధికారి సామ్యూల్ రాజు పాల్గొని ,విద్యార్థులను స్కూల్ చైర్మెన్ అహ్మద్ షరీఫ్‌ను అభినంది ంచారు. శని వారం, ఆదివారం రెండు రోజులు నిర్వహిస్తున్న సైన్స్ ఫెయిర్‌లో భాగంగా విద్యార్థులు. రకరకాల ఆకృతలతో తయారు చేసిన నిర్మాణాలను చూయి స్తూ వాటి వలన కలిగే ఉపయోగాలను విద్యార్థులు వివరించారు. ఈ సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఆదివారం కూడా జరిగే సైన్స్ ఫెయిర్ ను అనేకమంది పాల్గొని విద్యార్థులు చేసిన కళాఖండాలను పరిశీలించి అభినందించాలని స్కూల్ యాజమాన్యం కోరుతున్నారు.

లాడియా డైమండ్ స్టోర్ ప్రారంభం





● ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఘట్టమనేని మంజుల

గనవతెలంగాణ-బంజారాహిల్స్

తనకు ల్యాబ్ గ్రోన్ డైమండ్ జ్యువెలరీ అంటే తనకు ఎంతో ఇష్టమని స్వచ్ఛమైన డైమండ్లకు ఏ మాత్రం తీసిపోకుండా తక్కువ డబ్బులతో ఎక్కువ జ్యువెలరీని తీసుకోవచ్చని సినీ హీరో మహేష్‌బాబు సోదరి, నటి మంజుల ఘట్టమనేని అన్నారు. జూబ్లీహిల్స్ రోడ్‌నెం.36లో లాడియా పేరుతో నూతనంగా ఏర్పాటు చేసినా లార్జెస్ట్ ల్యాబ్ గ్రోన్ డైమండ్ స్టోర్‌ను ఆమె శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ తనకు డైమండ్ జ్యువెలరీ అంటే ఎంతో ఇష్టమైనప్పటికీ వాటిని చాలా జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉండేదని కానీ ల్యాబ్‌గ్రోన్ డైమండ్ వల్ల ఎక్కువ రకాలను తీసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. ఒక డైమండ్ తయారు కావాలంటే సహజవనరులను ఎంతో పాడు చేయాల్సి ఉంటుందని, అలా కాకుండా ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ వల్ల పర్యావరణానికి కూడా మేలు జరుగుతుందన్నారు. ఇలాంటి డైమండ్స్ అంటే తనకు ఎంతో ఇష్టమని ఆమె అన్నారు. హైదరాబాద్‌లో ఇంత పెద్ద స్థాయిలో స్టోర్ ఏర్పాటు కావడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఫ్యాషన్ డిజైనర్ శిల్పారెడ్డి మాట్లాడుతూ... డైమండ్ రంగంలో ఒక కొత్త రెవల్యూషన్ తీసుకొచ్చింది ల్యాబ్ గ్రోన్ జ్యువెలరీ అని అన్నారు. ప్రకృతికి హానీ చేయకుండా ల్యాబ్‌లో మనకు నచ్చినవిధంగా దీన్ని తయారు చేయడం గొప్ప విషయం అన్నారు. దీని వల్ల పర్యావరణానికి కూడా ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాజా, అఖిల్, ప్రియా తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సంక్షోభంలో నిజాం కళాశాల

● డిసెంబర్ నుంచి కాంట్రాక్టు ఉద్యోగులకు చెల్లించని వేతనాలు
● 3 సంవత్సరాల నుంచి విడుదల కానీ ఫీజు రీయింబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయనికి వెన్నుముఖగా నగర నడిబొడ్డున ఉన్న 100 ఏండ్ల చారిత్రాత్మక నిజాం కళాశాల నేడు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. దీనితో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. స్థానిక ప్రిన్సిపాల్‌కు నెలనెల వేతనాల చెల్లింపు కోసం కొన్ని పాట్లు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

డిసెంబర్ నుంచి వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్న వైనం

నిజాం కళాశాల పనిచేస్తున్న పార్ట్ టైమ్ టీచర్స్ కు డిసెంబర్ నుండి, కాంట్రాక్టు ప్రొఫెసర్స్ కాంట్రాక్టు భోదనేతర ఉద్యోగులకు ఈ సంవత్సరం జనవరి నుండి వేతనాలు చెల్లించలేదు.ఇక వేతనాలు సకాలంలో విడుదల కాక పోవడంతో వేతనాలతో నగరంలో కాలం వెల్లదిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల జీవితాలు ఇటు కుటుంభం గడవక, పిల్లలకు స్కూల్ ఫిజులు చెల్లించక, నివాసాల అద్దెలు చెల్లించలేక సతమతమవుతున్న పరిస్థితి. వీరు నిత్యం ప్రిన్సిపాల్ వద్ద తమ మోర పెట్టుకోవడం కళాశాల లో ఎలాంటి నిధులు లేవని దీనితో గత్యంతరం లేక కాంట్రాక్టు ఉద్యోగుల,



కాంట్రాక్టు, మరియు పార్ట్ టైమ్ ప్రొపెసర్స్ ఆందోళన వ్యక్తం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.వీరికి నెలకు సుమారు 55 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది.

3 సంవత్సరాలు విడుదల కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్స్

గత మూడు సంవత్సరాల నుండి ఇక్కడ విద్యాను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్స్ విడుదల కాకపోవడంతో కళాశాల మెస్, వేతనాలు చెల్లింపు జరగకా నానా ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ఇప్పటి కళాశాలలో అన్ని రకాలు ఎఫ్‌డిలు ఆవిరైపోగా, ఉన్న అంతర్గత నిధులు నానాటికి కుచించుకుపోయి నేడు వేతనాలు చెల్లించ లేని పరిస్థితి దాపురించిన్నారు. సుమారు ఈ మూడు సంవత్సరాల నుండి ప్రభుత్వం వీరికి రూ.ఐదు కోట్లు నిధులు విడుదల చేయాల్సి ఉంది. ఇక కళశాల మెస్‌లకు నిత్యం కిరాణ సరుకులు, పాలు, చికెన్, కూరగాయలు సరఫరా చేస్తున్నా వారికి కూడా సదరు 4 నెలల నుండి బిల్స్ చెల్లింపు లేవని వారు కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి ఇలా బిల్స్ రాకుంటే వారు కూడా గత్యంతరం లేక సరఫరా నిలిపివేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది. వీరు కూడా బిల్స్ చెల్లించాలని నిత్యం ప్రిన్సిపాల్ కార్యాలయం చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారు. ఇవి ఇలా ఉంటే విద్యుత్, వాటర్ బిల్స్ చెల్లించటానికి నిధులు లేక అవి చెల్లించ కుంటే ఎక్కడ సరఫరా నిలిపి వేస్తే ఇక ఇబ్బందులు తప్పవని విద్యుత్, వాటర్ బిల్స్ చెల్లింపు కూడా కష్టం మీద చెల్లిస్తున్నారు.

నిధులు లేక కష్టతరంగా మారింది

ప్రిన్సిపాల్ ప్రొ.భీమానాయక్



గత 3సం, రాల నుండి విద్యార్థుల రావాల్సిన ఫీజు రీయింబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ విడుదల నిలిచిపోయింది. ఇటు మా కాలేజ్‌లో కాంట్రాక్టు ఉద్యోగులు ఎక్కువగా పని చేస్తున్నారు. కాలేజ్ అంతర్గత నిధులు కుచించుకుపోయి వేతనాలు చెల్లింపు కష్ట తరంగా మారింది. ఓయూ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పం దించి కళాశాల పురోగతి తోడ్పాటు ఇవ్వాలని కోరారు. నిధులు లేక కాంట్రాక్టు, పార్ట్ టైమ్ వారి నిధులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉచిత వైద్య శిబిరాలతో ప్రజలకు ఎంతో మేలు



● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

ఉచిత వైద్య శిబిరాలతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం రాంగోపాల్‌పేట డివిజన్ కళాసిగూడలో మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు అధికంగా నివసించే బస్తీలలో ఇలాంటి శిభిరాలను మరిన్ని నిర్వహించాలని సూచించారు. వైద్య శిబిరంలోని ప్రతి కేంద్రం వద్దకు వెళ్ళి ప్రతి ఒక్కరిని పలకరించారు. అనంతరం కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు అత్తిలి అరుణ గౌడ్, అత్తిలి మల్లికార్జున్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఆంజనేయులు, కిషోర్, విజయ్, మక్తాల ఫౌండేషన్ అధక్షులు జలంధర్ గౌడ్, శేఖర్ గౌడ్, వేణు, శివ, వెంకటేష్, ప్రకాష్, ఆనంద్ పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా రాజునేత

నవతెలంగాణ-ఓయు



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఓబీసీ విభాగం నూతనంగా ప్రకటించిన రాష్ట్ర కమి టీలో ఓయూ విద్యార్థి ఉద్యమ నాయకుడు, తెలం గాణ ఉద్యమకారుడు ఎనుగంటి రాజు నేతకి చో టు దక్కింది. ఓబిసి విభాగం రాష్ట్ర అధికార ప్రతి నిధిగా రాజు నేతను నియమించినందుకు పలు వురు సంతోషం వ్యక్తం చేశారు. రాజు నేత మాట్లాడుతూ నామీద నమ్మకంతో రాష్ట్ర స్థాయిలో పదవి ఇచ్చినందుకు ఆనందంగా ఉందని, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడిగా రాబోయే రోజుల్లో తప్పకుండా భారతీయ జనతా పార్టీ తరపున తెలంగాణ రాష్ట్రంలోని 56 శాతానికి పైగా ఉన్న బీసీల సమస్యల మీద గొంతెత్తుతానని తెలిపారు. బీసీలకు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, రాజకీయంగా అవకాశాలు వచ్చినప్పుడే ఆ సామాజిక వర్గానికి న్యాయం జరుగుతుందని తెలిపారు.

ఓయూలో సంత్ రవిదాస్ జయంతి

నవతెలంగాణ-ఓయూ



ఓయూలోని ఆర్ట్స్ కళాశాల వద్ద శనివారం పలువురు పరిశోధక విద్యార్థులు సంత్ రవిదాస్ 647వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థి నాయకులు మాట్లాడుతూ చర్మకార కుటుంబంలో పుట్టిన సంత్ రవిదాస్ అన్ని వర్గాల ప్రజలను చేరదీసి అణగారిన ప్రజలకు మానవీయ విలువలను బోధించిన భక్తి ఉద్యమకారుడన్నారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు తాళ్ళ అజయ్,జోగు నరేందర్, పల్లేర్ల సుధాకర్, వలిగొండ నర్సింహ,సుమంత్, వంశీధర్, నాగరాజు, కృష్ణ, నగేష్,చంద్రశేఖర్, ఉదయ్,మనోజ్, ప్రసాద్,రాజు, అర్జున్, పాల్గొన్నారు.

ఆస్టర్ ప్రైమ్ ఆర్థోపెడిక్ విభాగ ఉచిత కన్సల్టేషన్ క్యాంపు

నవతెలంగాణ-బంజారాహిల్స్



ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో అమీర్‌పేట వారి ఆర్థోపేడిక్ విభాగం వారు గత రెండేళ్ల కాలంలో ఆస్పత్రిలో మొకాలి మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకొన్న వారితో ఉచిత కన్సల్టేషన్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి వైద్యులు ఆర్థోపేడిక్ సర్జన్ డాక్టర్ రంగనాథరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతరం రోగులు తమ తమ అనుభవాలను కార్యక్రమానికి హాజరైన వారందరితో పంచుకొనీ రోగులు లేవనెత్తిన సమస్యలకు వైద్యులు సూచనలు అందించారు. ఎందరో రోగులు శస్త్ర చికిత్స అంటే భయంతో వ్యాధికి చికిత్స చేయించుకోకుండా ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారని, తమ ఆరోగ్య సమస్యను పరిష్క రించుకొని నాణ్యమైన జీవనాన్ని సాగించ వచ్చని తెలిపారు. అలానే రోగులు పంచుకొనే అనుభవాలతో తాము కూడా భవిష్యత్తులో తమ వద్దకు వచ్చే రోగులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి కూడా వీలవుతుందని చెప్పారు. అనంతరం వైద్యులు కార్యక్రమానికి హాజరైన రోగులకు పలు పరీక్షలు నిర్వహించి ఆరోగ్య పరిరక్షణకు పలు సూచనలు చేశారు. శస్త్ర చికిత్స ఇబ్బందులను దూరం చేసుకొని నాణ్యమైన జీవనాన్ని సాగించడానికి అవసరమైన మెళకువలు వివరించారు.

గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా శ్యాంసుందర్

నవతెలంగాణ-బంజారాహిల్స్



బంజారాహిల్స్ రోడ్ నెం.2 ఇందిరానగర్ బస్తీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చిన్నపట్ల శ్యాంసుందర్ గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ సి.రోహిణ్‌రెడ్డి శ్యాం సుందర్‌కు బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రోహిణ్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీకోసం కష్టపడే కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ గుర్తిస్తూనే ఉంటుందని, కార్యకర్తలకు ఎప్పటికీ అండగా ఉంటామన్నారు. శ్యాం సుందర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గ్రేటర్ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు, రాహుల్ గాంధీకి, రోహిణ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ బస్సు యాత్రను విజయవంతం చేయాలి


● మాజీ మత్రి మర్రి శశిధర్‌రెడ్డి

నవతెలంగాణ-బేగంపేట్



నరేంద్ర మోడీ ఈ పది సంవత్సరాల పాటు దేశానికి అందించిన అభివృద్ధి, పలు విజయాలను వివరిస్తూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విజయ సంకల్ప యాత్రలి పేరుతో జరుగుతున్న బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి అన్నారు. దీనిలో భాగంగా సనత్ నగర్ నియోజకవర్గంలోకి ప్రవేశించి 26 తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు సనత్ నగర్ నియోజకవర్గం పద్మారావు నగర్ వివేకనంద స్వామి విగ్రహం నుంచి బస్సు యాత్ర ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ముషీరాబాద్ చౌరస్తా, టవర్స్, సిటిలైట్ హెూటల్ చౌరస్తా, షోలాపూర్ స్వీట్ హౌస్, సుభాష్‌రోడ్డు, ప్యారడైజ్ బజాజ్ ఎలక్ట్రానిక్ చౌరస్తా, సింధి కాలనీ, పాటిగడ్డ, ప్రకాష్ నగర్ చౌరస్తా , బేగంపేట్ ఫ్లైఓవర్ బ్రిడ్జ్ , అమీర్ పేట్ దుర్గామాత దేవాలయం చౌరస్తా చివరగా సత్యం థియేటర్‌కు చేరుకో నున్నట్లు తెలిపారు. అనంతరం అక్కడ జరుగనున్న బహిరంగ సమావేశం దరిమిలా, డివిజన్‌లో ఏర్పాట్ల గురించి బన్సీలాల్ పేట్ డివిజన్ బీజేపీ నాయకుల విస్తృత స్థాయి సమావేశం పద్మారావునగర్ అభినవ్ నగర్ కాలనీలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన మాజీ మంత్రి వర్యులు, ఎస్ డి ఎం ఏ మాజీ ఉపాధ్యక్షులు బిజెపిజాతీయ కౌన్సిల్ మర్రి శశిధర్ రెడ్డి పాల్గొని, మాట్లాడుతూ జరగబోయే బస్సు యాత్ర ను డివిజన్‌లో విజయవంతం చేయాలన్నారు. దానితో పాటు శాసనసభ ఎన్నికలలో జరిగిన పొరపాట్లు మళ్లీ పునరావృతం కాకుండా ప్రతిఒక్కరూ కష్టించి పనిచేయాలని తెలియజేసారు. అలాగే పార్టీ అధిష్టానం కూడా గత శాసన సభ ఎన్నికల్లో పార్టీకి పనిచేయపి నాయకులకు బాధ్యతలను అప్పజేప్పవద్దని సూచించారు.

హెల్లెల్ మ్యూజిక్ స్కూల్‌కు ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం



నవతెలంగాణ-కంటోన్మెంట్

సప్త స్వరాలు దేవుని చేరేందుకు మార్గాల వంటివని హల్లెల్ సంగీత పాఠశాల వ్యవస్థాపకుడు అగస్టియన్.డి అన్నారు. శనివారం ఎస్పీజీ చర్చి ఆవరణలో హల్లెల్ సంగీత పాఠశాల ఆధ్వర్యంలో 250 మంది విద్యార్థులతో కీబోర్డ్ వాయించడం ద్వారా గంటపాటు కీర్తనలను ఆలపించి ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించుకున్నారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతగా వచ్చిన వసుధ అశోక్ రికార్డ్‌ను నిర్ధారించి నిర్వాహకులకు ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు అగస్టియన్ మాట్లాడుతూ భావితరాలలో సేవా భావాన్ని పెంపొందించాలన్న తపనకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్కరి ఆలోచనలు శాంతి మార్గాన్ని వెతికేలా కృషి చేస్తామని తెలిపారు.

మీ ఆరోగ్యకరమైన వంట సహచరుడు 'రైస్ బ్రాన్ ఆయిల్'



రైస్‌బ్రాన్ ఆయిల్‌పై అంతర్జాతీయ సదస్సు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

ప్రస్తుత జీవనశైలి పని ఒత్తిళ్లు మన ఆరోగ్యాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తున్నాయని, ఇంకా, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్లు వంటి నిర్దిష్ట పోషకాలతో కూడిన రైస్ బ్రాన్ ఆయిల్ కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయని ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్, సేల్స్ అండ్ మార్కెటింగ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీపి.చంద్రశేఖరరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది రైస్ బ్రాన్ ఆయిల్‌లో ప్లాంట్ స్టెరాల్స్ పుష్కలంగా ఉన్నాయని, ఇవి రక్తంలో (చెడు) కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిసాయన్నారు. ఇది గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుందన్నారు. గుండె ఆరో గ్యాన్ని మెరుగుపరుస్తుంది. రైస్ బ్రాన్ ఆయిల్‌లోని అధిక స్థాయి మోనోశాచురేటెడ్ మరియు పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు రక్తంలోని లిపిడ్ స్థాయిలను మెరుగుపరచడం ద్వారా, శరీరంలో మంటను తగ్గించడం ద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతా య న్నారు. గృహిణి నదియా వెల్లడించే దానిప్రకారం, ఇంటిని నిర్వహించే, కు టుంబ అవసరాలను తీర్చే వారికి, ఆరోగ్య ప్రయోజనా లతో పాటుగా సౌలభ్యాన్ని కూడా సజావుగా మిళితం చేసే వంటనూనెల కోసం తపనచాలా ముఖ్యమైనదన్నారు. "మాభోజనంలో రైస్‌బ్రాన్‌ఆయిల్‌ని చేర్చుకోవడం వల్లనేను వంటచేసే విధానం సులభంగా ఉందన్నారు. సుప్రసిద్ధ పోషకాహార నిపుణులు , డాక్టర్ మతీన్ అన్సార్, (పిహెచ్‌డి న్యూట్రిషనిస్ట్) మాట్లాడుతూ "వంట నూనెలు మన శరీరానికి అవసరమైన కొవ్వు ఆమ్లాలు, కొవ్వులో కరిగే విటమిను, ఇతర ముఖ్యమైన పోషకాలను అందిస్తాయి.ఈ పోషకాలు ఆరోగ్యకరమైన కణాల పని తీరును నిర్వ హించడం, మెదడు ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడం పోషకాల శోషణకు సహాయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. రైస్ బ్రాన్ ఆయిల్‌పై అంతర్జాతీయ కాన్ఫరెన్స్-2023లోడాక్టర్‌రోహిణి శర్మ, ఫుడ్‌సైన్స్ అండ్ న్యూట్రిషన్, కన్సల్టెంట్ ఫుడ్ టెక్నాలజిస్ట్, కన్సల్టెంట్ న్యూట్రిషనిస్ట్ లైఫ్ కోచ్ మాట్లాడుతూ, "రైస్ బ్రాన్ ఆయిల్ చాలా ఆరోగ్యకరమైన నూనె, రైస్ బ్రాన్‌ఆయిల్ ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఎక్కువ మంది తెలుసుకోవాలన్నారు. విలువైన జ్ఞానం, వనరులను అందించడం ద్వారా, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి, ప్రజలు నియంత్రణతో సమతుల్య ఆహారం తీసుకోవాలని, ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్ వంటి సరైన వంట నూనెను ఉపయోగించాని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి, తగినంత విశ్రాంతి నిద్ర, మరింత శక్తివంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

తెలుగుజాతి ప్రజలందరూ ఒక్కటవ్వాలి



నవతెలంగాణ-బంజారాహిల్స్

తెలుగు జాతి హక్కుల కోసం ఆత్మగౌరవం కోసం ఉమ్మడిగా నాయకులందరూ పోరాడాలని, ప్రత్యేక హెూదా, విభజన హామీలు, విశాఖ ఉక్కు, అలాగే పెట్రోలియంలో 50శాతం వాటా సింగరేణి గనుల కోసం తెలుగు జాతి అంతా ఒక్కటై పోరాడాలని పలువురు వక్తలు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో విలేకర్ల సమావేశంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు చలసాని శ్రీనివాస్, మాజీ సీబీఐ జేడీవీవీ లక్ష్మీనారాయణ, ప్రొ"గాలి వినోద్ కుమార్‌లు మాట్లాడారు. ఆంధ్ర ఇంటలెక్చువల్ ఫోరమ్ ఫౌండర్ చలసాని శ్రీనివాస్ మా ట్లాడుతూ కృష్ణ గోదావరి బేసిన్‌లో ముడిచమురు ఉత్పత్తి మొదలైందని, 50శాతం వాటా స్టాండింగ్ కమిటీ నివేదిక ప్రకారం రాష్ట్రాలకు రావాలని అదేవిధంగా విశాఖ ఉక్కు కోసం తెలుగు జాతి మొత్తం ఆత్మార్పణం చేసి సాధించుకున్నామన్నారు. వాటికోసం సింగరేణి భూగర్భ గనులకు రాష్ట్ర ప్రభుత్వా లకి అధికారం ఉండాలని విషయంపై ఉమ్మడిగా పోరాడాలని కోరారు. తెలంగాణలో తాము కోవిడ్ సమయంలో అలాగే ఇతర సమయాలు హెల్త్ క్యాంపులు నిర్వహించామని, తెలుగు జాతి మొత్తం ఈ ప్రపం చంలో గొప్పగా ఉండాలని తన ఉద్దేశమన్నారు. రైల్వే బడ్జె ట్‌లు దగ్గర నుంచి ప్రతిదానిలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణకి గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో తీరని అన్యాయం జరిగిందన్నారు. జై భారత్ పార్టీ నేషనల్ పార్టీ అధ్యక్షులు, మాజీ సిబిఐ జెడి వీవీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా తెలంగాణకి కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఖమ్మం బయ్యారం ఫ్యాక్టరీ ఇవన్నీ అమలు చేయ లేదని రెండు రాష్ట్రాల కోసం తాము పోరాడుతామన్నారు. ఓయూ లా కాలేజీ మాజీ డీన్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, సమైక్యాంధ్ర పార్టీ అధ్యక్షుడు కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అందరు కలిసి పోరాడిన సమయం ఇదేనని అన్నారు. ఆంధ్ర ఇంట్రక్చుర్స్ ఫొరంకు చెందిన అలహరి వెంకటేశ్వర రావు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కాదు మొత్తం తెలుగుజాతి తమ సంస్కృతిని ఆత్మ గౌరవాన్ని నిలబెట్టుకోవడానికి ఢిల్లీలో ఉన్న అహంకారులపై పోరాటం చేయాలన్నారు.

ప్రారంభమైన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



నవ తెలంగాణ-కంటోన్మెంట్

బోయినపల్లి న్యూసిటీ కాలనీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం 22వ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయినట్లు, ఈ నేపథ్యంలో ఆలయా ప్రాంగణం తోపాటు ఆలయ పురవీధులను స్వాగత తోరణాలతోపాటు రంగురంగు విద్యుత్ దీపలతో అందంగా ఆలకరించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవతామూర్తులు యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ఠ, పూర్ణాహుతి, ధ్వజారోహణ, సూర్యప్రభ భేరిపూజ, నిత్య పూర్ణాహుతి, బలిహరణ,శ్రీవారి శేష వాహన సేవ అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. శనివారం ప్రత్యక హెూమాలు, అభిషేకాలు మహా హారతుల అనంతరం ఆలయ ప్రధాన అర్చకుడు పవన్ స్వామి,అర్చకులు దీపక్ స్వామి శ్రీధర్ స్వాము లు అలంకరించిన ముత్యాల వస్త్రాల అలం కరణతో స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్‌దంపతులు, ఆలయ సెక్రటరీ లక్ష్మణ్ కుటుంబ సభ్యులు స్వామి వారికి పట్టు వస్త్రాలు,తలంబ్రాలు సమర్పించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రథయాత్రలో భక్తులు పెద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమములో బోర్ మాజీ సభ్యురాలు జంపన్న విద్యావతి , ఆలయ కమిటీ సభ్యులు, రాంమోహన్ , సాంబశివరావు , నర్సింగ రావు, పెంటరెడ్డి యాదయ్య, పాల్గున్నారు

హబ్సిగూడ చౌరస్తా వరకు కొనసాగిన విజయ సంకల్పయాత్ర

నవతెలంగాణ-ఓయు:



హబ్సిగూడ డివిజన్ మెయిన్ రోడ్డు దూర దర్శన్‌వద్ద అమ్మవారి దేవాలయం నుంచి విజయ సంకల్ప యాత్ర(బస్సు యాత్ర) ప్రారంభమై హబ్సి గూడ చౌరస్తా వరకు శనివారం వరకు యాత్ర కొన సాగింది. ఈ విజయ సంకల్ప యాత్రలో ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి పరుషోత్తమ రూపాల, ఆర్మూర్ శాసన సభ్యులు, మల్కాజగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి శ్రీపైడి రాకేష్ రెడ్డి బీజేపీ జాతీయ నాయకులు, రాష్ట్ర, జిలా, డివిజన్‌ల నాయకులు కార్యకర్తలు ఈ విజయ సంకల్ప యాత్రలో పాల్గొన్నట్లు తెలిపారు.

29న విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి

● ఎంమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ

నవ తెలంగాణ-ఓయూ



ఎంమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల హైదరాబాద్ జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని ఈ నెల 29న విజ యవంతం చేయాలని ఎంమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ కోరారు. శనివారం అను బంధ సంఘాల హైదరాబాద్ జిల్లా ముఖ్యనాయకుల స మావేశాన్ని బౌద్ధనగర్ డివిజన్ న్యూఅశోక్‌నగర్ పార్సిగుట్ట కమ్యూనిటీ హాల్‌లో నిర్వహి ంచారు.ఈ కార్యక్రమానికి ఎంమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ 29 న జరిగే సమావేశానికి ముఖ్య అతిథులుగా మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని, రానున్న పార్లమెంట్ ఎన్నిక లలో ఎంమ్మార్పీఎస్ కార్యాచరణకు సం బంధించి జరుగబోయే ఈ కీలకమైన సమావేశానికి హైదరాబాద్ జిల్లాలోని ప్రతి డివిజన్ పరిధిలో ఉన్న ప్రతి బస్తీ నుండి మాదిగలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. సమావేశానికి సభ అధ్యక్షత వహించిన ఎంఎస్‌పీ హైదరాబాద్ జిల్లా ఇన్ చార్జి ఇనుముల నరసయ్య మాదిగ వహిం చగా, ఈ సమావేశంలో ఎంఎస్‌పి జాతీయ నాయకులు రాగటి సత్యం మాదిగ, జెంఎస్‌పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయ కులు సొట్ట నరేంద్ర బాబు మాదిగ,ఎంజేఎఫ్ జాతీయ ఇన్‌చార్జి నాయకులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే మర్రికి వినతి



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం డివిజన్ సామల లక్ష్మీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు తమ కాలనీలో సీసీ రోడ్డు, డ్రయినేజీ, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి తమ సమస్యలను పరిష్కరించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గురువారం ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి కాలనీలోని సమస్యలపై నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, ప్రసాద్, రాకేష్ కుమార్, మల్లేష్ యాదవ్, నామదాసు, తిరుపతిరావు, ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటిని కలిసిన శ్రీకాంత్ యాదవ్



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ యువ నాయకులు బత్తుల శ్రీకాంత్ యాదవ్ తన పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మేయర్ రామ్మోహన్, కార్పొరేట ర్ శ్రీదేవి యాదవ్‌లను శనివారం కలిశారు. ఈ సందర్భంగా వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్ చార్జి బాల్‌రెడ్డి, నాయకులు వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో నాగారం మున్సిపాలిటీ



● మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తుండటంతో నాగారం మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. శనివారం నాగారం మున్సిపల్ పరిధిలో రూ.106.50 లక్షలతో (ఒక కోటి ఆరు లక్షల యాభైవేలు) అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రాంపల్లిలో రూ.21.50 లక్షలతో అంగన్వాడీ భవనం, రూ.31.50 అదనపు తరగతి గదులు, రాజ్ సుఖ్‌నగర్‌లో అంగన్వాడీ భవన నిర్మాణానికి రూ. 21.50 లక్షలు, టీచర్స్ కాలనీ, వేంకటేశ్వర కాలనీల్లో రూ. 32.00 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ..నాగారం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు పెద్ద పీట వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి.రాజేందర్ కుమార్, వైస్ చైర్ పర్సన్ బండారి మల్లేశ్ యాదవ్, కౌన్సిలర్లు చింతల సరితా రమేష్, ఎలిజాల నాగేష్ గౌడ్, గోక కళావతి యాదగిరి, ర్యాల ప్రియాంక అనీల్, మోకు రేణుకా జగన్మోహన్ రెడ్డి, బదనాపురం శ్రీనివాస్, డీఈఈ సుదర్శనం రఘు, నాయకులు గండి అంజయ్య గౌడ్, రాములు, పెంటయ్య గౌడ్ పాల్గొన్నారు.

సంజయ్ కుమార్‌కు ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-ఘట్కేసర్

రెండు కిడ్నీల సమస్యతో వారానికి మూడు సార్లు డయాలసిస్ చేయించుకుంటన్న నిరుపేద జర్నలిస్టుకు సంజయ్ కుమార్‌కు దాతలు ఆర్థికంగా అండగా ఉండాలని పోచారం మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మీసాల రాజేష్ కుమార్ కోరారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీకి చెందిన చిన్నపాక సంజయ్ కుమార్ గత కొన్ని రోజులుగా రెండు కిడ్నీలు పాడవడంతో ఘట్కేసర్ ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్ చేయించుకుంటన్నారు. విషయం తెలుసుకున్న మీసాల రాజేష్ స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శనివారం రూ.25వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ మేరకు రాజేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతి నెలా మందుల ఖర్చులకు రూ.20 వేలు పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం స్ఫూర్తి ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కుంటోళ్ల యాదయ్య మాట్లాడుతూ జర్నలిస్టు సంజయ్ కుమార్‌కు రూ.25వేలు ఆర్థిక సాయం చేయడం హర్షనీయం అన్నారు. మరికొంత మంది దాతలు బాధితుడికి అండగా నిలవాలని కోరారు. అనంతరం సన్ రైస్ ట్రస్ట్ సభ్యులు బాధితుడిని పరామర్శించి తమ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షుడు మేకల పద్మారావు, ప్రధాన కార్యదర్శి కంది సత్యనారాయణ, సభ్యులు పరుశరాము పాల్గొన్నారు.

నాలాలో పూడికతీత పనులు పూర్తి చేస్తాం



నవతెలంగాణ-ఉప్పల్

నాలాలో పూడికతీత పనులు పూర్తి చేస్తామని కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. చిల్కానగర్ డివిజన్ హైకోర్టు కాలనీ నుంచి కావేరి నగర్ కల్వర్టు వరకు రూ.12లక్షలతో చేపట్టిన నాలాలో పూడికతీత పనులను జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వచ్చే వర్షాకాలంలోపు పూడికతీత పనులు పూర్తి చేయాలని, హైకోర్టు కాలనీ నుంచి కావేరి నగర్ కల్వర్టు వరకు నాలాలో ఎటువంటి వ్యర్థ పదార్థాలు లేకుండా చూడాలన్నారు. వర్షపు నీరు సాఫీగా వెళ్లే విధంగా గార్బేజ్, డిస్మెంటల్, డిబరిస్ లాంటి వ్యర్థాలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ రాజుకుమార్ వర్క్ ఇన్‌స్పెక్టర్ కేదార్, బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, ముద్దం శ్రీనివాస్ యాదవ్, శ్యామ్, బాలు, తదితులు ఉన్నారు.

అన్ని దానాల కన్నా..అన్నదానం మిన్నా



నవతెలంగాణ-జవహర్‌నగర్

అన్ని దానాల కన్నా అన్న దానం గొప్ప అని శ్రీ వాసవి అన్నపూర్ణ సేవా సమితి సభ్యు లు అన్నారు. శనివారం అంబేద్కర్‌నగర్ హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో శ్రీ వాసవీ అన్నపూర్ణ పౌర్ణమి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ ప్రతీ నెల పౌర్ణమి రోజున అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో నాగరాజు, శ్రీనివాస్, మహేష్, అశోక్ కుమార్, మల్లేష్, రంగయ్య, మురళీ, శ్రీధర్, రాజేందర్, కొండల్, సంతోష్, ఆంజనేయులు, రమేష్, నర్సింహులు, రమేష్, నరసింహులు, రవి, పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్ శ్రీరాములు గౌడ్ మృతి



● నివాళులర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ 13 వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీరాములుగౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం శ్రీరాములుగౌడ్ పార్థివ దేహానికి నివాళులర్పించి మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, నాయకులు భాస్కర్, తదితరులు ఉన్నారు.

వేతనం ఇవ్వరు.. అద్దె చెల్లించరు..

● అంగన్‌వాడీల ఆర్తనాదాలు
● మూడు నెలలుగా వేతనాల్లేవు
● సకాలంలో అందని సరుకులు
● రేపు కలెక్టరేట్ ఎదుట ధర్నా



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లావ్యాప్తంగా దాదాపు 1,400 మంది వరకు అంగన్‌వాడీలు, ఆయాలు విధులు నిర్వర్తిస్తున్నారు. అంగన్‌వాడీలకు నెలకు రూ.13,650, ఆయాలకు రూ.7,800 చొప్పున ప్రభుత్వం వేతనం చెల్లిస్తోంది. ఈ అరకొర వేతనం కూడా నెలనెలా సక్రమంగా రాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతేడాది సెప్టెంబర్‌లో సమ్మెకాలపు వేతనంతో పాటు నవంబర్, డిసెంబర్, జనవరి నెలల వేతనాలు రావాల్సి ఉంది. ప్రభుత్వ ఉద్యోగులకు 1వ తేదీన్నే వారి ఖాతాల్లో జీతాలు జమ చేస్తున్న ప్రభుత్వం, అంగన్‌వాడీలు, ఆయాలకు ఎందుకు ఇవ్వడం లేదనే నిరసన వ్యక్తం అవుతోంది.

అద్దె భవనాల్లో అంగన్‌వాడీలు

జిల్లాలో చాలా వరకు అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. ఒకటి లేదా రెండు రూంలను నెలవారీ అద్దె ప్రతిపాదికన తీసుకుని అంగన్‌వాడీ కేంద్రాలను నెలకొల్పారు. ప్రభుత్వం నెలనెలా చెల్లించాల్సిన అద్దె బిల్లులు కూడా సకాలంలో రాకపోవడంతో సొంత డబ్బులతో ఈ అంగన్‌వాడీలను నెట్టుకురావాల్సి వస్తోంది. దీనికి తోడు పెన్నులు, జిరాక్స్, స్కేల్స్, గమ్, చార్ట్స్ లాంటి స్టేషనరీ బిల్లుల ఖర్చును కూడా అంగన్‌వాడీలే భరించాల్సి వస్తోంది. సరుకులు కూడా సక్రమంగా రాకపోవడంతో కేంద్రాల నిర్వహణ కోసం అప్పులు చేయాల్సి వస్తోందని అంగన్‌వాడీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరుకులు మొత్తం ఒకేసారి రాకపోవడంతో, ఏది ఎప్పుడు వస్తుందో అని ఎదురు చూడాల్సి వస్తోందని అంగన్‌వాడీలు చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో సెలవు రోజులు, రాత్రి సమయాల్లో సరుకులు వస్తుండటంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఇక రికార్డు బుక్స్ కూడా అంగన్‌వాడీలే సొంతంగా కొనుగోలు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మూడు నెలలుగా వేతనాల్లేవ్

చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తున్న అంగన్‌వాడీలు, ఆయాలు ఆకలితో అలమటిస్తున్నారు. ఏకంగా మూడు నెలలుగా వేతనాల్లేకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయారు. నవంబర్, డిసెంబర్, జనవరి నెలల వేతనాలు ఇప్పటికీ రాలేదంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కుటుంబ పోషణ భారంగా మారిందనీ, తమకు వేతనాలు చెల్లించడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని అంగన్‌వాడీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమను విస్మరించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అప్పుడూ.. ఇప్పుడూ.. అదే దుస్థితి..

చిన్నారులకు ఆటపాటలు నేర్పిస్తూ పౌష్టికాహారం అందిస్తున్న అంగన్‌వాడీల పట్ల పాలక ప్రభుత్వాల వైఖరి మారడం లేదు. సర్కార్ మారినా వీరి పట్ల ఇంకా నిర్లక్ష్యపు వైఖరే కొనసాగుతోంది. గత ప్రభుత్వ హయాంలోనూ కనీస వేతనం అమలు, అద్దె బిల్లులకు నోచుకోని అంగన్‌వాడీలకు కొత్త ప్రభుత్వంలోనూ అదే పరిస్థితి ఎదురవుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వ తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీలు కోరుతున్నారు.

రేపు కలెక్టరేట్ ఎదుట ధర్నా

పెండింగ్ వేతనాలు, టీఏ, డీఏ చెల్లించాలనీ, అంగన్‌వాడీ కేంద్రాలకు నెలనెలా అద్దె చెల్లించాలనీ, అధికారుల వేధింపులు ఆపాలనీ, వేసవి సెలవులు ఇవ్వాలనీ, ప్రాజెక్టు మీటింగ్ సమయంలో మైక్, చైర్లు, కార్పెట్స్ లాంటి కనీస వసతులు కల్పించాలనీ, గతంలో సమ్మె చేసిన కాలం 24 రోజులకు చెందిన వేతనం ఇవ్వాలనీ, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రేపు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నారు. అనంతరం ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేయనున్నారు.

> అంగన్‌వాడీలు అవస్థలు పడుతున్నారు. దాదాపు మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫలితంగా కుటుంబ పోషణ కూడా భారంగా మారింది. గత్యంతరం లేక అప్పులు తీసుకొచ్చి అంగన్‌వాడీ కేంద్రాలను నడపాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు అధికారుల వేధింపులు కూడా ఎక్కువ కావడంతో ధర్నాకు రెడీ అయ్యారు.

ఇబ్బందులు పడుతున్నాం

బి.శోభారాణి, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి



మూడు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉండటంతో ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కుటుంబ పోషణ కూడా భారంగా ఉంటుంది. పిల్లలు పడుకోవడానికి సాపలు కూడా ఇవ్వడం లేదు. బుక్స్ కూడా మేమే కొనుక్కోవాల్సి వస్తుంది. ఒక్కో బుక్కుకు రూ.300 వరకు ఉంటుంది. ఆరోగ్యలక్ష్మి బుక్ అయిపోయింది. కొత్త బుక్ ఇవ్వకుండా రాయమంటున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలఅద్దె బిల్లులు కూడా సక్రమంగా రావడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి పెండింగ్ వేతనాలతోపాటు అద్దె కూడా నెలనెలా సక్రమంగా జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలి.

పని ప్రదేశాల్లో కనీస వసతులు కల్పించాలి

జి.సునీత, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు



అంగన్‌వాడీలు, ఆయాలకు పని ప్రదేశాల్లో కనీస వసతులు కల్పించాలి. పల్స్ పోలియో సమయంలో ఉదయం నుంచి సాయం త్రం వరకు అక్కడే ఉండాల్సి వస్తుంది. కానీ తినడానికి తిండి, తాగడా నికి నీళ్లు కూడా అందుబాటులో ఉండవు. అప్పుల బాధతో అవస్థలు పడుతున్నాం. అంగన్‌వాడీల పెండింగ్ వేతనాలను వెంటనే జమ చేసి భవిష్యత్‌లో ఇలా పునరావృతం కాకుండా చూడాలి. ప్రభుత్వం వెంటనే స్పందించాలి.

అబ్దుల్ కలాం స్ఫూర్తితో శాస్త్రవేత్తలుగా ఎదగాలి

● ఆర్కిడ్స్ కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ మధు, ప్రిన్సిపాల్ కర్నాటి కవిత
● విద్యార్థులతో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన



నవతెలంగాణ-జవహర్‌నగర్

మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాంను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆర్కిడ్స్ స్కూల్ కరస్పాండెంట్ మధు, ప్రిన్సిపాల్ కర్నాటి కవితలు అన్నారు. శనివారం బాలాజీ నగర్‌లోని ఆర్కిడ్స్ పాఠశాలలో విద్యార్థులతో సైన్స్ ఫెయిర్ (విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన) కార్యక్రమం నిర్వహించారు. వివిధ రంగాలలో విద్యార్థులు చూపిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ కర్నాటి కవిత మాట్లాడుతూ.. విద్యార్థులలోని సృజనాత్మకను వెలికితీయడానికి సైన్స్ ఫెయిర్, నోబ్యాగ్ డే లాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నామన్నారు. విద్యార్థులు సృష్టించిన విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్ట్ ఫలితాలను నమూనాల రూపంలో ప్రదర్శించే పోటీ అన్నారు. ఇది విద్యార్థులలో ప్రేరణ కల్పిస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రగతిని తెలుసుకునేలా ఉంటుందన్నారు. కరస్పాండెంట్ మధు మాట్లాడుతూ.. విద్య కేవలం ఉద్యోగం కోసమే కాకుండా సమాజంలోని అనేక రంగాల్లో ఉన్నతస్థితికి చేరుకునేందుకు ఉపయోగపడతుందన్నారు. సైన్స్ అభివృద్ధితో ఎన్నో భయంకర వ్యాధుల నుంచి విముక్తి లభించిందని తెలిపారు. విద్యార్థి దశ నుంచే సైన్సుపై ఆసక్తి కలిగించడానికి, వారిలోని ప్రతిభను వెలికితీయడానికి ప్రతి రెండేండ్లకోసారి సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఫీజు బకాయిల పేరుతో హాల్ టికెట్ ఇవ్వని
కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

● ఎస్ఎఫ్ఐ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్



నవతెలంగాణ-కాప్రా

కార్పొరేట్, ప్రయివేట్ జూనియర్ కళాశాలలోని పేద విద్యార్థులకు కాలేజీ ఫీజు బకాయిల పేరుతో హాల్ టికెట్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్,మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్, ప్రయివేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులు ఫీజులు కడితేనే హాల్ టికెట్ ఇస్తామని విద్యార్థులను ఇబ్బందులకు చేస్తున్నారని ఆరోపించారు. ఫీజు విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులను అడిగి ఎప్పుడు చెల్లిస్తారో హామీ తీసుకుని హాల్ టికెట్ ఇవ్వాలని కోరారు. ప్రయివేట్ కళాశాలలు విద్యార్థులను ఇన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నా ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అధికారులు వెంటనే స్పందించి హాల్ టికెట్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్న కళాశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హాల్ టికెట్‌ను విద్యార్థులే నేరుగా డౌన్‌లోడ్ చేసుకునేలా వెబ్‌సైట్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తుంటే అధికారులు దున్నపోతు మీద వర్షం పడ్డట్టుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. హాల్ టికెట్స్ ఇవ్వకుంటే పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాప్రా మండల అధ్యక్షుడు శ్యామ్ రావు, నాయకులు మనీష్, శివ, నిఖిల్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులను సత్కరించిన కారంగుల రాజేశ్వర్‌రావు



నవతెలంగాణ-శామీర్‌పేట

ఇటీవల బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్‌ను, శామీర్‌పేట తహశీల్దార్ యాదిరెడ్డిని తూంకుంట మున్సిపల్ చైర్మెన్ కారంగుల రాజేశ్వర్‌రావు కౌన్సిలర్లతో కలిసి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోమటిపల్లి సురేష్, హరిబాబు, నర్సింగ్‌రావు గౌడ్, ఈఆర్ఎస్ నాయకులు పన్నాల వీరారెడ్డి, పూజా భరత్ సింగ్, దేవరయాంజల్ రామచంద్రస్వామి ఆలయ కమిటీ చైర్మెన్ పన్నాల సుధాకర్ రెడ్డి, పిన్నింటి మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

కట్టమైసమ్మ దర్శించుకున్న ప్రభాకర్ గౌడ్ దంపతులు



నవతెలంగాణ- శామీర్‌పేట

మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలం, బొమ్మరాసిపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ తల్లి ఆలయంలో శనివారం అమ్మవారి విగ్రహా ప్రతిష్ట మహోత్సవం కన్నులపండువగా జరిగింది. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శ్రీ నక్క ప్రభాకర్ గౌడ్ సతీసమేతంగా విగ్రహా ప్రతిష్ఠ మహోత్సవం లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కాగా చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-కాప్రా

ఏఎస్‌రావు నగర్ డివిజన్‌లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డితో కలిసి సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 51 లక్షలతో హంజీబాబా కమ్యూనిటీ హాల్, శ్రీనివాస్ నగర్ గ్రౌండ్ దగ్గర రూ.40లక్షలు, అంజనా క్లాసిక్ ఓక్‌వ్యాలీ స్కూల్ దగ్గర రూ.64లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ ప్రెసిడెంట్ మహిపాల్‌రెడ్డి, తదితరులున్నారు.

పద్మావతి కాలనీలో మహిళలకు 'స్పోర్ట్స్ డే'



నవతెలంగాణ-కాప్రా

ఉమెన్స్ డే పురస్కరించుకుని అభయ అసోసియేషన్ ఫర్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ ఆధ్వర్యంలో ప్రతీ ఏడాది నిర్వహించే స్పోర్ట్స్ డేను ఈ ఏడాది పద్మావతి కాలనీలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ, రన్నింగ్ రేస్, లెమన్ స్పూన్, టగ్ ఆఫ్ వార్ లాంటి వివిధ రకాలైన ఆటలను నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి కీసర, ఈసీఎల్, నాగారం తదితర ప్రాంతాల నుంచి 60 మంది మహిళలు పాల్గొన్నారు. అనంతరం స్పోర్ట్స్ కోచింగ్ ఫౌండేషన్ నుంచి ఫణీశ్వర్‌రావు హాజరై బహుమతు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సుచిత్ర రెడ్డి, జాయింట్ సెక్రెటరీ అలివేణి, ట్రెజరర్ అపర్ణ, గౌరీ, హేమ, భాను షకీలా, ఇందిర పాల్గొన్నారు.

డీ.ఆర్.ఎఫ్ బుక్‌ను విడుదల చేసిన మేయర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బుక్‌ను మేయర్ గద్వాల్ విజయ్ లక్ష్మి విడుదల చేశారు. శనివారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కర్యాక్రమంలో మేయర్ మాట్లాడుతూ డిజాస్టర్ చేపట్టిన కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ' డిజాస్టర్ రెస్పాండ్ ఫోర్స్ బుక్' ఎంతో దోహద పడుతుందన్నారు. విపత్తుల సమయంలో డీఆర్ఎఫ్ టీమ్‌లు చేపడుతున్న నివారణ చర్యలు, వారి విధులతోపాటు జీహెచ్ఎంసీ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సేవలు బుక్‌లో చక్కగా పొందపర్చారని తెలిపారు. 2018లో డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్సును ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. అదే స్ఫూర్తితో తెలంగాణలోని పలు నగరాల్లో డిఆర్ఎఫ్ బృందాలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో ప్రస్తుతం 27 డీఆర్ఎఫ్ బందాలు ఉండగా మరో 3 బందాలను ఏర్పాటు ప్రతిపాదనలు పంపినట్టు ఈ.వీ.డీ.ఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఫైర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ సీఐ సత్యనారాయణను సన్మానించిన నాయకులు





నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ సీఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన అద్దాని సత్యనారాయణను రజక సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పంజాగారి ఆంజనేయులు, రజక సంఘాల ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు జయరాంలు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. కలిసిన వారిలో కోట్ల శ్రీనివాస్, వరిగంటి పోచయ్య, తిమ్మాయపల్లి మాజీ సర్పంచ్ పిడిశెట్టి పెంటయ్య, మామిళ్ల శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు కొండం ఆంజనేయులు ముదిరాజ్ ఆధ్వర్యంలో సీఐ అద్దాని సత్యనారాయణకు శాలువా కప్పి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాగం అర్జున్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి జకటా ప్రేమ్ దాస్, సీఎం రాజు పాల్గొన్నారు.

లైంగిక వేధింపులు భరించలేక వ్యక్తి హత్య



నవతెలంగాణ-ఉప్పల్

లైంగిక వేధింపులు భరించలేక వ్యక్తిని హత్య చేసిన సంఘటన ఉప్పల్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శనివారం ఉప్పల్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన సమావేశంలో మల్కాజిగిరి డీసీపీ పద్మజ, అడిసినల్ డీసీపీ వెంకటరమణలు వివరాలు వెల్లడించారు. ఉప్పల్ ఆదర్శనగర్‌కు చెందిన పుస్తకాల సాయి కుమార్ (45) తనకు వరుసకు మరదలు అయ్యే పుస్తకాల శారద (40)ను కొంత కాలంగా లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడు. ఆమెతో పాటు వరుసకు కూతురైన శివానీనీ సైతం తన వద్దకు పంపాలని వేడిస్తున్నాడు. దీంతో ఎలాగైనా అతడిని హత్య చేయాలని భావించిన శారద తన సమీప బంధువు అయినా పుస్తకాల దీపక్ కుమార్ (42), సంప్రదించింది. అతడితో పాటు యాల బాలకృష్ణ (35) సాయంతో నోగోల్‌లో ఒక హెూటల్‌లో పథకం రచించిన శారద రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం సమీపంలోకి రావాలని పిలిచింది. మాట మంతి కలిపి పుస్తకాల శివాని అతడి కండ్లలో కారంపొడి చల్లడం తో పక్కనే ఉన్న పుస్తకాల దీపక్ కుమార్, బాలకృష్ణలు కత్తితో దాడి చేశారు. అక్కడే ఉన్న ఓ టీ స్టాల్ యజమాని రక్తపు దుస్తులతో ఉన్నా అతడిని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అప్పటికే అతుడు మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
ఆదివారం | ఫిబ్రవరి 25, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్‌లో పలువురి చేరికలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేటకి చెందిన టీఆర్ఎస్ నాయకులు, మూసాపేట మాజీ సర్పంచ్ తూము శ్రీనివాస్ రావు, కర్క పెంటయ్య, మాజీ కౌన్సిలర్ తూము ఎల్లా రావు, ట్రేడ్ యూని యన్ నాయకుడు కర్క నాగరాజు, తదితరులు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి దీపా దాస్ మున్షి గుప్తా, కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ సమక్షంలో, ఏ బ్లాక్ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి ఆధ్వర్యంలో, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకుని కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకల్ కార్యదర్శి సూరజ్ తివారి, సాదు ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బుచ్చిబాబు, రాజిరెడ్డి, పాండు ముదిరాజ్, అశోక్ ముదిరాజ్, ఎం.సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

ముస్లిం స్మశాన వాటిక పనులు పరిశీలన



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధి చంద్రగిరి నగర్ ముస్లిం స్మశాన వాటిక పనులను శనివారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి నవాబ్, సుంకరి చందు, ఈ.నగేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షం



- కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలను హనుమంత్ రెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కాంగ్రెస్ పాలనలోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలను హనుమంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్‌లో వివిధ పార్టీల నుంచి షేక్, అఫ్జల్, రియాజ్ ఖాన్, మాస్టర్ సాబ్, ముక్తార్ అహ్మద్, మొహ్మద్ జాకీర్ వారి మిత్రబృందంతో సుమారు 200 మంది దేవేందర్ నగర్ మైనారిటీ టీం ఆధ్వర్యంలో ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో ఇప్పటికే 2 గ్యారంటీలు అమలు అవుతున్నాయని మార్చి నెల నుంచి మరో 2 గ్యారంటీలు అమలు అవబోతున్నాని ఇది ప్రజాపాలన అని తెలిపారు. ఈ 6 గ్యారంటీలు ప్రతిఒక్కరికి అందేలా కార్యకర్తలందరూ అంకితభావంతో పని చేయాలని కోరారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి బహుమతి అందజేద్దామని కార్యకర్తల్లో జోష్ నింపారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీను ప్రధాన మంత్రిని తీసుకో వడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త చిత్తశుద్ధితో శక్తివంచన లేకుండా పని చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లలపై ఏఎన్ఎంల పని ఒత్తిడి



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ మండల పరిధిలోని ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో పని చేస్తున్న ఏఎన్ఎంలు చేయాల్సి న పనులను ఆశావర్కర్లతో వ్యాక్సిన్ క్యారియర్లను తీసుకెళ్లాలని ఏఎన్ఎంలు వత్తిడి చేస్తున్నారని ఆశా వర్కర్లు తమ ఆవేదన వ్యక్తం చేశారు. వారంలో రెండు సార్లు బుధ, శనివారాలలో మండల పరిధిలోని ఆశాలు పనిభారంతో పాటు, వెట్టిచాకిరీ చేయి స్తున్నారని, ఆశాలపై ఏఎన్ఎంల వత్తిడి చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.ఏఎన్ఎంలు చేయాల్సిన పనులను ఆశావర్కర్లే చేయాలని, దూర భారాన్ని బట్టి ఏఎన్ఎంలకు డబ్బులు ఇస్తారు. కానీ ఆశాలే వారి సొంత డబ్బులతో వ్యాక్సిన్ క్యారీయర్‌లు పట్టుకుని వెళ్తున్నామన్నారు. ఆశావర్కర్లు, ఏఎన్ఎంలను ప్రశ్నిస్తే జీతాలు, ఇన్సెటివ్‌లను తగ్గిస్తామని బెదిరింపులు చేస్తున్నారని ఆశావర్కర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్యాధికారి, పీహెచ్ఎస్‌లకు చెప్పినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం లేదని ఆశావర్కర్లు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. అసలే చాలీచాలని వేతనాలతో నెలకు రూ. 9900 లకే పని చేస్తుంటే అదనంగా వ్యాక్సిన్ క్యారియర్లను తీసుకెళ్లాలని వత్తిడి చేస్తున్నారని పలువురు ఆశావర్కర్లు తమ ఆవేదనలను వెళ్లబోసు కుంటు న్నారు. ఈ విషంలో వెంటనే ఉన్నతాధి కారులు వ్యాక్సిన్ క్యారియర్లను ఆశా వర్కర్లు తీసుకెళ్ళొద్దని, ఏఎన్ఎంలే పట్టుకుని వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

టీవీఆర్ మోడల్ హైస్కూల్‌లో 'పేరెంట్స్ టీచర్స్ మీటింగ్'



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

టీవీఆర్ మోడల్ హై స్కూల్ అపురూప కాలనీ నందు 'పేరెంట్ టీచర్స్ మీటింగ్' నిర్వహించారు. టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టీ.వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో పేరెంట్స్ మీటింగ్, ప్రాజెక్టు నమూనాల ప్రదర్శన జరిగింది. 1వ, 2వ తరగతుల విద్యార్థినీ విద్యార్థులు ప్రాజెక్ట్ నమూనాలను ప్రదర్శలో పెట్టారు. శనివారం రోజు ప్రత్యేక ఆకర్షణగా ఈ ప్రాజెక్టు నిలిచాయి. చిన్నారులు తయారుచేసిన సాంఘిక శాస్త్రంలోని పాఠ్యాంశాలలో చిత్రాలను చూసి ఎలా తయారు చేయాలో సబ్జెక్ట్ టీచర్స్ తల్లిదండ్రుల సహకారంతో తయారుచేసి చూపించారు. పూర్వం వాడిన పని ముట్లను, బోరింగ్ హ్యాండ్ పంప్ ద్వారా నీటి వాడకం, నీటి బావులు, ఇండియా, గేట్ తాజ్ మహల్, చార్మినార్, కుతుబ్మినార్, శ్రీరామ మందిరం, వంటి నమూనాలతొ పల్లె వాతావరణాన్ని కళ్ళకు కట్టినట్లు చూపించి, చూపర్లను ఆకట్టుకున్నాయి. తమ పిల్లలు చేసిన నమూనాలను చూసి తల్లిదండ్రులు సంతోషిం చారు. నిష్ణాతులుగా తీర్చిదిద్దిన యాజమాన్యాన్ని టీచర్స్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. చిన్నారుల ప్రతిభను వెలికి తీసిన అధ్యాపక బృందాన్ని టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మెన్ టీ.కోటి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్స్ సురా రవిచంద్ర రెడ్డి, శ్రీమతి దీప్తి రెడ్డిలు అభినందించారు.

పేద విద్యార్థులకు హెల్పింగ్ హార్ట్ సొసైటీ చేయూత



- అధ్యక్షులు టి.విజయ్ కుమార్
- పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల కిట్లు అందజేత

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు హెల్పింగ్ హార్ట్ సొసైటీ చేతనందిస్తుందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తుటే విజయ్ కుమార్ అన్నారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో శనివారం చింతల్ డివిజన్ నెహ్రూ నగర్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న అనాధ, సింగిల్ పేరెంట్ విద్యార్థులకు 20 మందికి పరీక్షల కిట్‌లు అందజేశారు. ఈ కిట్‌లో పరీక్షకు అవసరమయ్యే (పాడ్, షార్ప్నర్, స్కేల్, ఎరేజర్,పెన్సిల్, పెన్, జియోమెటరీ బాక్స్, వాటర్ బాటిల్)ఉన్నాయి.ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు తుటే విజయ్ కుమార్ మాట్లాడుతూ గత కొన్నేండ్లుగా పేద ప్రజలకు, నిరాధారణకు గురైన వారికి, పేద విద్యార్థులకు హెల్పింగ్ హార్ట్ సొసైటీ తరపున ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేశామని తెలిపారు. ప్రతి సంవత్సరం పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో పరీక్ష కిట్లు అందజేస్తున్నామన్నారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవకు లు, దాత వీరేందర్ సింగ్ రాథోర్ (శక్తి జ్యువెలర్స్)సొసైటీ సభ్యులు సయ్యద్ సాజిత్, పాఠశాల ఇన్‌చార్జి జగదీష్, ఉపాధ్యాయులు రాజమణి, నాగమణి, యద్భాయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాల ఎంఓయూ



నవతెలంగాణ-హైదరాబాద్

దూలపల్లిలోని సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాల ఆస్ట్రేలియాలోని విక్టోరియా యూనివర్సిటీతో ఎంఓయూ కుదుర్చుకుందని తద్వారా కళాశాల సాంకేతిక విద్యలో చరిత్రను తిరగరాస్తోందనీ కళాశాల యాజమాన్యం శనివారం తెలిపింది. విశ్వవ్యాప్తంగా తమ కళాశాల విద్యార్థులకు సాంకేతికపరమైన అవకాశాలను కల్పించడమే కళాశాల నినాదమనీ ఈ గొప్ప ఒప్పందంలో తమ కళాశాల ప్రొఫెసర్ గ్రూప్ డైరెక్టర్, డా.పి.సంతోష్ కుమార్ పాత్ర కీలకమని తెలిపారు. ఆస్ట్రేలియాలోని విక్టోరియా యూనివర్శిటీలో ఏర్పాటు చేసిన నైపుణ్యాలను ఆవిష్కరించడానికి విద్యార్థులు ఫ్యాకల్టీ సభ్యులకు మార్గం సునయాసమవుతుందని పేర్కొన్నారు. తమ కళాశాల ఆస్ట్రేలియన్ యూనివర్సిటీ మధ్య సహకారంతో విద్యా ర్థులు సిబ్బందిని మార్పిడి చేసుకోవడం ఉమ్మడి సహ కారం ద్వారా అనేక అవకాశాలు దక్కుతాయి అన్నారు. ఈ గ్లోబల్ సమ్మిట్ సందర్భంలో టీమ్ సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కాలేజ్ ఖచ్చితంగా ఔత్సాహిక సాంకేతిక నిపుణులందరికీ సాంకేతిక విద్యలో నాలెడ్జ్ హబ్‌గా మారనుదని తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ వెంచర్ ఆస్ట్రేలియాలోని విక్టోరియా యూనివర్శిటీ, సీఈవో మిస్టర్.రూపేష్, గ్లోబల్ హెడ్, డా.ఆంద్రూ బృందంతో కలిసి అంతర్జాతీయ ప్రశంసలను పొందుతుంది. కళాశాల చైర్మెన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. చంద్రశేఖర్ యాదవ్, డైరెక్టర్ జి.జై కిసాన్ యాదవ్ కళాశాల ప్రొఫెసర్ డైరెక్టర్ పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి



- సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్

నవతెలంగాణ-దుండిగల్

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం హర్యానా ప్రభుత్వాలు యువ రైతు శుభకరన్ సింగ్‌ను, పంజాబ్ బార్డర్‌లో క్రూరంగా హత్య చేయడానికి నిరసనగా ఫిబ్రవరి 23న బ్లాక్ డే అని సీఐటీయూ జిల్లా నాయకులు చంద్రశేఖర్ తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ సీఐటీయూ ఆటో స్టాండ్ వద్ద, సీఐటీయూ బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ భటిండా జిల్లా, బల్లో గ్రామం, చరణ్‌జిత్ సింగ్ కుమారుడు, 23 సంవత్సరాల వయస్సు గల యువ రైతు శుభకరన్ సింగ్ మృతి పట్ల ఎస్‌కెఎం జాయింట్ ప్లాట్ ఫాం ఆఫ్ సెంట్రల్ ట్రేడ్ యూనియన్స్ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నాయన్నారు. మోదీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా పంజాబ్‌లోని ఖన్నోరీ సరిహద్దులో (ఫిబ్రవరి 21) ఆయనను పోలీసులు దుర్మార్గంగా కాల్చి చంపారని అన్నారు. ఈ ఘటనకు కారణమైన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, హర్యానా సీఎం ఇద్దరు బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలన్నారు. రైతులను హత్య చేసి గాయపరిచినందుకు ఈ ఘటనకు కారణమైన పోలీస్ సిబ్బంది వారందరిపై సెక్షన్ 302 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి వెంటనే వారందరిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పోరాటంలో అమరుడైన యువ రైతు శుభ కరణ్ సింగ్ కుటుంబానికి, కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి అని డిమాండ్ చేశారు. రైతులు తమ సమస్యలు పరిష్కరించమని 2021లో 12 నెలల తరబడి 700 మందికి పైన రైతులు అర్మాలైతే, మూడు నల్ల వ్యవసాయ చట్టాలను బీజేపీ ప్రభుత్వంపై పోరాటం చేసి, ఆ చట్టాలను వెనక్కి తిప్పి కొట్టారన్నారు. ఆ సందర్భంలో నరేంద్ర మోడీ రైతులకు క్షమాపణ చెప్పాలని కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేస్తున్నామని, సంక్షేమ పథకాలు రూపంలో వాగ్దానాలు చేసి అములు చేయకుండా కాలయాపన చేసిందని పేర్కొ న్నారు. రైతులే తగిన రీతిలో మోడీ ప్రభుత్వంకు బుద్ధి చెబుతార ని, ఇప్పటికైనా రైతులపై దాడినీ వెంటనే మానుకొని, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్. బాలాపీ రు, రైతు సంఘం నాయకులు బ్రహ్మానందం, కృష్ణరావు, సీఐటీయూ ఆటో యూనియన్ నాయకులు మహేష్ రెడ్డి, బాబు నాయక్ వెంకటేష్, ప్రకాష్, సంజీవ్, ఇర్ఫాన్, శ్రీను పాల్గొన్నారు.

చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో మేధస్సు పెరగాలి



- కార్పొరేటర్ రావుల శేషగిరి
- ఏఎంఎస్ పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో మేధస్సు పెరగాలని అప్పుడే భవిష్యత్తులో మేధావులు అవుతారని గాజులరామారం డివిజన్ కార్పొరేటర్,స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ పరిధి ప్రకాశం పంతులు నగర్‌లో గల ఏఎంఎస్ పాఠశాలలో కరస్పాండెంట్ సయ్యద్ ఇమ్రాన్ ఏర్పాటుచేసిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని శనివారం నాడు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారులు పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలని ఫాస్ట్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్, రషీద్ నాయకులు, నవాబ్, సుంకరి చందు, గోపాలకృష్ణ, లాల్ మొహమ్మద్, సయ్యద్, సాజీద్ పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ గురై, కార్మికుడు మృతి



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై, తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సెంట్రింగ్ కార్మికుడు మృతి చెందాడు. ఈ సంఘటన కూకట్ పల్లిలో చోటు చేసుకుంది. వివరాలోకి వెళ్లితే... కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన సెంట్రింగ్ కార్మికుడు జి.నారాయణ ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి తీవ్ర గాయాలకు గురయ్యాడు. వెంటనే చికిత్స నిమిత్తం కేపీహెచ్‌బీ కాలనీలోని సంఖ్యా హాస్పిటల్‌లో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలిసిన కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్, కేపీహెచ్‌బీ కాలనీలోని స్థానిక నాయకులను అక్కడికి పంపించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు నాయకులు శేరి సతీష్ రెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్, బాధిత కుటుంబాలను పరామర్శించి, బిల్డర్‌తో సంప్రదింపులు జరిపి రూ.15 లక్షలు బాధిత కుటుంబాలకు ఇప్పించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఆపదలో ఉన్న తమను ఆదుకున్నందుకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్‌కి రుణపడి ఉంటామని బాధిత కుటుంబాలు తెలిపారు.

ప్రజల సమస్యలను పరిష్కరిస్తాం



- కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష్ అభినవ్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరిస్తామని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష్ అభినవ్ అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్, గాజుల రామారం, అల్వాల్ సర్కిళ్ల కార్పొరేటర్లు, ఉప కమిషనర్లు, సిబ్బంది, లైన్ డిపార్టుమెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై, మహాశివరాత్రి, రంజాన్ వంటి రాబోయే పండుగల ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సకాలంలో పూర్తి చేస్తామన్నారు.



మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో, శనివారం ఉదయం అమ్మవార్లను గద్దెల వద్ద దర్శించుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తులాభారం ద్వారా 80 కేజీల బంగారాన్ని (బెల్లం) అమ్మవారికి సమర్పించు కున్నారు. ఎమ్మెల్యేతో పాటు కార్పొరే టర్లు జూపల్లి సత్యనారాయణ, దొడ్ల వెంకటేష్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ మామిడాల రవీందర్ రెడ్డి, మహేందర్ రెడ్డిలు పాల్గొన్నారు. నవతెలంగాణ-కూకట్‌పల్లి

అందుబాటు ధరలో అంతర్జాతీయ స్థాయి విద్య



నవతెలంగాణ-సిటీబ్యూరో

అమెరికాకు చెందిన విశ్వవిద్యాలయం వేలాండ్ బాప్టిస్ట్ యూనివర్సిటీ తన సేవలను అంతర్జాతీయ స్థాయికి విస్తరించాలన్న లక్ష్యసాధనలో భాగంగా హైదరాబాద్ విద్యార్థులకు ప్రవేశాలను కల్పించబోతోంది. విభిన్న సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ కోర్సు లను అందిస్తోంది. ఇందుకోసం శనివారం నగరంలోని ఆదిత్య పార్క్‌లో సన్నాహక సమావేశం నిర్వహించింది. వేలాండ్ బాప్టిస్ట్ యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ బాబీ హాల్, ఎన్‌రోల్‌మెంట్ మేనేజ్‌మెంట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ డేనియల్ బ్రౌన్, డైరెక్టర్ ఆఫ్ గ్లోబల్ ప్రాజెక్ట్స్,అలస్కా రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అండ్ డీన్ డాన్ యాషే, అకడమిక్ ఎఫైర్స్ వైస్ ప్రెసిడెంట్ సిండీ మార్లో మెక్‌లెనగాన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తమ విశ్వవిద్యాలయానికి విద్యా రంగంలో ఉన్న పేరు ప్రఖ్యాతలు, యూనివర్సిటీ పరిధిలో అందిస్తున్న వివిధ గ్రాడ్యుయేట్, అండర్‌గ్రాడ్యుయేట్ కోర్సుల గురించి వివరించారు. అధునాతన బిజినెస్ ఎడ్యుకేషన్‌ను అందుబాటు ధరలో అందించాలనే లక్ష్యంతో మాస్టర్ ఆఫ్ సైన్స్ ఇన్ బిజినెస్ అనలిటిక్స్, మాస్టర్ ఆఫ్ సైన్స్ ఇన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రోగ్రామ్‌లకు ఏడాదికి రూ. 14,250 డాలర్లు (సుమారు రూ.11లక్షల81వేలు) ఫీజుగా నిర్ణయించామని తెలిపారు. ఈ విశ్వవిద్యాలయంలో ఐటీ, బిజినెస్ ఎడ్యుకేషన్‌లో ప్రవేశాల ప్రక్రియ సులభతరం చేయడానికి తాము సహకరించనున్నట్టు యూనివర్శిటీ హబ్ వ్యవస్థాప కుడు డాక్టర్ అనిల్ పల్లా చెప్పారు. అమీర్‌పేటలోని ఆదిత్య పార్క్ హెూటల్‌లో ఈ నెల 28వ తేదీన ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్టు ప్రకటించారు. వివరాలకు 63871 49133 నంబర్‌లో సంప్రదించవచ్చు. విద్యార్థులు తల్లిదండ్రులు హాజరై వివిధ కోర్సులు, వాటికి సంబంధించిన ఫీజులు, ఇతర అంశాలపై విశ్వవిద్యాలయ ప్రతినిధులతో నేరుగా మాట్లాడవచ్చు.

హెచ్‌పీఎస్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట్ బ్రాంచీలో 2024-25వ సంవత్సరానికి ఒకటో తరగతి (ఇంగ్లీష్ మీడియం)లో ప్రవేశానికి షెడ్యూల్ కులాల బాల బాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సీ కోటాలో జిల్లాకు రెండు సీట్లు మాత్రమే కేటాయించినట్టు ఆయన తెలిపారు. నాంపల్లిలోని ఎస్సీ డెవలప్‌మెంట్ అధికారి కార్యాలయం, చంద్ర విహార్ భవనంలోని ఎనిమిదో అంతస్తులో దరఖాస్తులు ఫారాములు లభిస్తాయని, పూర్తిచేసిన దరఖాస్తులను మార్చి 12వ తేదీ సాయంత్రం 5గంటల లోపు సమర్పించాలని సూచించారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు 2017 జూన్ 1 నుంచి 2018 మే 31లోపు జన్మించి ఉండాలని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రెండు లక్షలకు మించరాదని చెప్పారు. దరఖాస్తుతో పాటు కుల, ఆదాయ, నివాస, పుట్టిన తేదీ ధ్రువీకరణ, ఆధార్ జిరాక్స్ పత్రాలను జత చేయాలని చెప్పారు. డ్రా తేదీని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు కార్యాలయంలో సంప్రదించాలని, అర్హులైన విద్యార్థులు తమ సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఎల్బీనగర్ కోర్టులో సంత్ సేవాలాల్ జయంతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ కోర్టులో సంతు సేవాలాల్ జయంతి 285వ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు, మహిళలు ఈ జయంతి కార్యక్రమం జరుపుకోవడం గొప్ప విషయంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శశిధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి.కొండ రవీందర్, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల మాధవరెడ్డి. ఉపాధ్యక్షులు చల్లా వినోద్ కుమార్, బంజారా అడ్వకేట్స్ అసోసియేషన్ వారు, న్యాయవాదులు శ్రీనివాస్ నాయక్, చిన్న విజయ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఆర్ఐటీఎం కళాశాలలో నేషనల్ లెవెల్ టెక్నికల్ టూకే 24 ఈవెంట్



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని ఎంఎల్‌ఆర్ఐటీఎం ఫార్మసీ కళాశాలలో శనివారం నేషనల్ లెవెల్ టెక్నికల్ వలారస్ టుకే 24 ఫెస్ట్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇండియన్ రోబోటిక్ అసోసియేషన్ అధ్యక్షులు పి.కిషన్, కళాశాల చైర్మెన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే వెంకటేశ్వర్ రెడ్డి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మర్రి లక్ష్మణ్ రెడ్డి గ్రూప్ ఆఫ్ కాలేజెస్ అనుశ్రీయరెడ్డి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మురళి ప్రసాద్ డాక్టర్ అర్జబ్ మాలిక్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలకు చెందిన విద్యార్థులు సాంకేతిక వరమైన ఆవిష్కరణలను ప్రదర్శించారు. వీటిలో ముఖ్యంగా రోబోటిక్స్ క్లోడింగ్, అండ్ డిబగ్గింగ్, బిల్డింగ్, ఆర్కిటెక్చర్ బిజినెస్ ఈ సమ్మిట్, పేపర్ ప్రజెంటేషన్, వెల్డింగ్, బ్యాటరీ వెహికల్స్, షుగర్ టెస్టింగ్, ఐ చెకప్ ప్రధానంగా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సాంకేతిక అభివృద్ధి వంటి యొక్క ప్రాముఖ్యతలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా కళాశాల చైర్మెన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ కే వెంకటేశ్వర్ రెడ్డిలు మాట్లాడుతూ.. ఈ యొక్క టెక్నికల్ ఫెస్ట్‌లో వివిధ రాష్ట్రాల నుంచి ఇంజనీరింగ్ విద్యార్థుల వినూత్న ఆలోచనలు వారి సామర్థ్యాలను ప్రతిభను ప్రదర్శించ డానికి భవిష్యత్తులో విద్యార్థులకు అవకాశాలను కల్పించడానికి అనేక టాప్ క్లాస్ ఈవెంట్‌లను నిర్వహించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని పాపరాయుడు నగర్ కాలనీలో గల శ్రీ సంజీవ ఆంజనేయ స్వామి ఆలయం ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రసాద్, పోతుల రాజేందర్, కాశినాథ్ యాదవ్, నర్సింగ రావు, భాస్కర్ రెడ్డి, భాస్కర్ రావు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి భారీగా నిధులు

● ఈసీఐఎల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ మందుల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గం అభివృద్ధినే లక్ష్యంగా నిధులు కేటాయింపుతో పాటు పనులను చేపడుతున్నట్లుగా తెలిపారు. నియోజకవర్గంలోని జంక్షన్ల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈసీఎల్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ప్రభుత్వం వచ్చి రెండు నెలలు నిండక ముందే నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు దశల వారీగా వస్తున్నాయని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. జంక్షన్ల అభివృద్ధి కోసం మళ్లీ నిధులుఈసీఐఎల్ జంక్షన్ కు రూ.1.05కోట్లు, రాధిక జంక్షన్ కు రూ.90లక్షలు, ఎన్. ఎఫ్. సి చౌరస్తాకు రూ.66లక్షలు, మల్లాపూర్ చౌరస్తాకు రూ.1.13కోట్లు, నాచారం జంక్షన్ రూ.55 లక్షలు చొప్పున నిధులు మంజూరు అయినట్టుగా చెప్పారు.

బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్‌లో విజ్ఞానిక ప్రదర్శన

నవతెలంగాణ-కాప్రా



ఈసీఐఎల్ లోని బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్‌లో విజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్ర మాన్ని పాఠశాల డైరెక్టర్ పద్మశ్రీ ప్రారంభించారు. పాఠశాలలో విద్యార్థులు వివిధ రకాలైన ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థులు నిర్వహించిన వైజ్ఞానిక ప్రయోగాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యతో పాటుగా క్రీడలు విజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులులో దాగి వున్న ప్రతిభా ప్రదర్శించడం వల్ల తమ అనుకున్న లక్ష్యంగా ప్రయాణించడం జరుగుతుందని ప్రతి విద్యార్థిని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లి రానున్న రోజుల్లో ఉన్నతమైన శిఖరాలు చేరే విధంగా విద్యార్థులను ఉపాధ్యాయులు తయారు చేస్తారని ఆమె తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టు కార్యక్రమం చూసి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ , విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రో కబడ్డీ లీగ్ పదో సీజన్ చాలా ప్రత్యేకమైనది

● లీగ్ కమిషనర్ అనుపమ్ గోస్వామి

నవతెలంగాణ-ముషీరాబాద్



ప్రో కబడ్డీ లీగ్ పదో సీజన్ చాలా ప్రత్యేకమైనదని లీగ్ కమిషనర్ అనుపమ్ గోస్వామి అన్నారు. శనివారం హైదరాబాద్ లోనీ కవాడిగూడ హొటల్ మ్యారేట్‌లో జరిగిన విలేకరుల సమావేశానికి హాజరైన అనుపమ్ ఈ సీజన్ గురించి మాట్లాడారు. పీకేఎల్ పదో సీజన్ చాలా ప్రత్యేకమైనది. ఎందుకంటే నాలుగేళ్ల తర్వాత మేం మళ్లీ 12 ఫ్రాంచైజీల సొంత నగరాల్లో తిరిగి మ్యాచ్‌లు నిర్వహించాం. మా లీగ్ మ్యాచ్‌ల ప్రసారం, ఓటీటీలో ప్రసారాలకు కూడా భారీగా ఆదరణ పెరిగిందని తెలిపారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది అభిమానులకు చేరువయ్యాం. అదే విధంగా పీకేఎల్ పది సీజన్లు పూర్తి చేసుకోవడం గొప్ప విజయమన్నారు. అయినప్పటికీ అభివృద్ధి చెందుతున్న టెక్నాల జీ, ఇతర విధానాలను చేర్చడం ద్వారా లీగ్‌ను మరింత పెద్దదిగా మార్చాలని ఇప్పటికే నిర్ణయించుకున్నామని, ఈ పీకేఎల్ పదో సీజన్ పోటీలో నాణ్యతతో పాటు ప్రేక్షకులు, వీక్షకులకు సరి కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తుందని మేము నమ్మకంగా ఉన్నామని చెప్పుకొచ్చారు. సోమవారం నుంచి ఈ సీజన్ ప్రారంభమవుతుంది ప్రో కబడ్డీ పదో సీజన్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటుందని తెలిపారు.

బీజేపీ నేతృత్వంలోనే హర్యానా ప్రభుత్వం కాల్పులు జరిపింది

● రైతులపై కాల్పులు జరిపి శుభకరన్ సింగ్‌ను చంపడం సిగ్గుచేటు
● రాంనగర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన ప్రజా సంఘల నాయకులు



నవతెలంగాణ-ముషీరాబాద్

శాంతియుతంగా హర్యానా బోర్డర్‌లో నిరసన తెలియజేస్తున్న రైతులపై కాల్పులు జరిపి శుభకరన్ సింగ్ ను చంపడం సిగ్గు చేటు బీజేపీ నేతృత్వంలోని హర్యానా రాష్ట్ర ప్రభుత్వం కాల్పులు జరిపిందని ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉభయ భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్‌టీయు జిల్లా కమిటీల ఆధ్వర్యంలో రైతులపై మోడీ ప్రభుత్వం కాల్పులు జరపడానికి నిరసనగా రాంనగర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు ఝాన్సీ, ఐఎఫ్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి అనురాధ హాజరై మాట్లాడుతూ. రైతాంగం నిరవధికంగా తమ డిమాండ్లపై పోరాడుతు న్నార న్నారు. అందులో భాగంగా హర్యానా, పంజాబ్ సరిహద్దుల్లో నిరసన తెలుపుతున్న రైతులపై పాశవికంగా, బీజేపీ నేతృత్వంలోని హర్యానా రాష్ట్ర ప్రభుత్వం కాల్పులు జరిపిందన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వం ఆదేశంతో జరిగిన కాల్పులే. ఈ కాల్పుల్లో బఠిండా జిల్లా, బాలన్ గ్రామస్తుడు 24 ఏండ్ల యువరైతు శుభకరన్ సింగ్ ను పోలీసులు పొట్టన పెట్టుకున్నారు. అనేకమంది రైతులపై కాల్పులు జరిపారని ఇది హేయమైన చర్యగా అభివర్ణించారు. రైతులు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) కు చట్టబద్ధత కల్పించాలని, రైతాంగ ఉద్యమ సందర్భంగా మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగంలో ప్రముఖ శాస్త్రవేత్త స్వామినాథన్‌కు భారతరత్న ప్రకటించామని గొప్పగా చెప్పు కుంటున్న మోడీ ప్రభుత్వం, ఆయన ఇచ్చిన సిఫారసులను మాత్రం అమలు చేయడానికి నిరాకరిస్తుంది. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని, రైతాంగ సమస్యలు పరిష్కరించాలని పోరాడుతున్న రైతులపై తీవ్రమైన నిర్బంధాన్ని మోడీ ప్రభుత్వం ప్రయోగిస్తుంది. మోడీ ప్రభుత్వ పాశవిక ధమనకాండకు, దాని ఫాసిస్టు చర్యలకు వ్యతిరేకంగా పోరాడాలని, దేశ రైతాంగానికి మద్దతుగా నిలవాలని అన్ని సెక్షన్ ల పిలుపునిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షుడు ఆరేల్లి కృష్ణ జడ సీతా రామయ్య, సత్యనారాయణ, మంగ్య, శివ బాబు, పి డి ఎస్ యు నాయకులు మహేష్, నాగరాజు ,శ్రీను, ఆఫీస్, తదితరులు పాల్గొన్నారు.

'బార్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేయడం సరైంది కాదు'

● హైకోర్టు అడ్వకేట్ జి.శారదా గౌడ్‌కు మద్దతు ప్రకటించిన వడ్లమూరి కృష్ణ స్వరూప్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ జి.శారదా గౌడ్‌కు ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్స్ ఫోరం చైర్మెన్, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వడ్లమూరి కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ తెలంగాణలో రెడ్డిల రాజ్యం నడుస్తుందని, హైకోర్టు అన్ని నామినేటెడ్ పదవులు రెడ్డి సామాజిక వర్గానికే కట్టబెడుతున్నారని హైకోర్టు అడ్వకేట్ జి.శారదా గౌడ్ చేసిన ఆరోపణల నేపథ్యంలో తెలంగాణ బార్ అసోసి యేషన్, బార్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేయడం సరైంది కాదన్నారు. అడ్వకేట్ జి.శారదా గౌడ్‌పై చర్యలు తీసుకోవాలని బార్ కౌన్సిల్ చైర్మెన్, బార్ అసోసి యేషన్ కార్యదర్శి ఫిర్యాదు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రస్తుతం హైకోర్టు తరలించాలని రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకు న్న నిర్ణయానికి వ్యతిరేకంగా శారదా గౌడ్ బలమైన గళం వినిపించారని, దీంతో కక్షపూరితంగానే శారద గౌడ్ పై అక్రమంగా నోటీసు ఇచ్చారని కృష్ణ స్వరూప్ ఆరోపించారు.శారదా గౌడ్ పోరాటానికి ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్స్ ఫోరం అండగా ఉంటుందన్నారు.ఆమెకు ఇచ్చిన నోటీసును వెంటనే ఉప సంహరించుకోవాలని ఆయన తెలంగాణ బార్ అసోసియేషన్ కు విజ్ఞప్తి చేశారు.

జి.నారాయణమ్మ ఇంజనీరింగ్ కళాశాలలో అంతరిక్ష అన్వేషణ కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్‌పేటలోని సి.నారాయణమ్మ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సెలెట్ అనే విద్యార్థిని నిర్దేశిత అంతరిక్ష అన్వేషణ కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ కె రమేష్ రెడ్డి రీసర్చ్ అండ్ డెవలప్మెంట్ ముఖ్య హెచ్‌ఓడి డాక్టర్ సీత, సభ్యులు నిర్వాహకులు కన్వీనర్ స్వప్న, రఘునాథ్, రాజేష్ ,తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జి నారాయణమ్మ కాలేజీలో అంతరిక్ష అన్వేషణలకు సంబంధించిన అనేక విషయాలను గుర్తించేందుకు, అవకాశాలను అందిస్తుంది. ఈ కేంద్రంలో విద్యార్థినులు సౌర అన్వేషణ, ఎక్స్ రే అన్వేషణ, క్వాంటం కమ్యూనికేషన్, అకాడమిక్ ప్రాజెక్టుల మీద అన్వేషణ కొనసాగిస్తారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ రెడ్డి విద్యార్థినులను కొనియాడారు. నారాయణమ్మ కళాశాలలో విద్యార్థినులు చేసే పరిశోధనలు ఒక గెలాక్సీని(నక్షత్ర మండలం) ఏర్పరుస్తుంది. కళాశాల పూర్వ విద్యార్థినులు ఐఎస్ఆర్ఓలో చంద్రయాన్ 3 కోసం పనిచేశారు. విద్యార్థినుల గొప్ప సంకల్పం కళాశాల, ఐఎస్ఆర్ఓ నిపుణుల మార్గదర్శకత్వం, రాబోయే యువతులకు స్ఫూర్తినిస్తుంది అని వెల్లడించారు. ఆర్ అండ్ డి ముఖ్యస్థాని డాక్టర్ సీత అనంతరం విద్యార్థినుల సాంకేతిక ఆలోచనలకు కళాశాల ఇచ్చే ప్రోత్సాహం, వారిని ఎన్నో అద్భుత మైన ప్రతిపాదనలను సమయానుకూలంగా రూపొందించేలా చేస్తుందని భావించారు. నిర్వాహకులు డాక్టర్ స్వప్న రఘునాథ్ విద్యార్థినులకు ఉపగ్రహాల తయారీకి కావలసిన శిక్షణ ఐఐఆర్ఎస్ వర్క్ షాపుల ద్వారా, పరిశోధన ప్రాజెక్టుల ద్వారా అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన విభాగాధిపతులు మరియు ఇంజనీరింగ్ విభాగాల కు చెందిన విద్యార్థినులందరికీ ఇది కలిసి పని చేయగలిగిన ఒక గొప్ప అవకాశం అని, దీనిని ప్రారంభిస్తున్న విద్యార్థినుల కృషి రాబోయే వారికి స్ఫూర్తిదాయకమని వెల్లడించారు. అనంతరం విద్యార్థినుల పరిశోధన విధానాలను ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అనంతరం కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

'రాజ్యాధికారం లేని కులాలు ఏకం చేయడానికి చేయూత'

● నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్

నవతెలంగాణ-హిమాయత్ నగర్



రాజ్యాధికారం లేని కులాలు ఏకం అవ్వడానికి తమ పార్టీ చేయూతనందిస్తుందని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. దేశంలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో 543 పార్లమెంట్ స్థానాల్లో నవరంగ్ కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో 42 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేస్తుందని, మొత్తం 28 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాలలో తమ పార్టీ పోటీ చేస్తుందన్నారు. నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 50 ఏళ్ల దాటిన ప్రతి భారతీయ పౌరునికి రూ.7,500 వృద్ధాప్య, వికలాంగులు, వితంతువులకు పెన్షన్, విద్యా, ఉద్యోగ రంగాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు, ముఖ్యంగా ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తామని, రాజకీయ రంగంలో అన్ని సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎమ్మెల్యే, ఎంపీలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, డ్వాక్రా మహిళలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు ఉచితంగా రుణమాఫీ చేస్తామన్నారు. రైతులకు రైతు భరోసా తీసివేసి వడ్డీ లేని రుణాలు ఇస్తామని, ప్రతి ఇంటికి ఉచిత కరెంట్, పరిశ్రమల స్థాపనకు విదేశీ పెట్టు బడులు తెప్పించి వడ్డీ లేని రుణాలు ఇస్తా మన్నారు.గ్యాస్ సిలిండర్ ఒకటి రూ.350 చొప్పున ఏడాదికి 12 గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తామని, విదేశీ విద్యకు అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని, ప్రతి పేద కుటుంబానికి పూర్తి వైద్యం ఉచితంగా అంది స్తామని హామీలు ఇచ్చారు. దేశంలో ఏ రాష్ట్రంలో అయినా ఎమ్మెల్యే, ఎంపీలకు ఎ. ఫారం, బీ. ఫారం ఉచితంగా ఇస్తామని ఆయన పేర్కొన్నారు.

సాధారణ సెలవు తీసుకునే అవకాశాన్ని కల్పించాలి

● హైదరాబాద్ టీచర్స్ ప్రొటెక్షన్ ఫోరం

నవతెలంగాణ-సిటీబ్యూరో



ప్రత్యేక పరిస్థితులలో సాధారణ సెలవు(క్యాజువల్ లీవ్) తీసుకునే అవకాశాన్ని కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని హైదరాబాద్ టీచర్స్ ప్రొటెక్షన్ ఫోరం(హెచ్‌టీపీఎఫ్) కోరింది. ఈ మేరకు శనివారం హైదరాబాద్ జిల్లాలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలు (టీఎస్‌యూటీఎఫ్, ఎస్టీయూ, పీఆర్టీయూ, టీఆర్టీఎఫ్, తపస్, టీఎస్‌జీహెచ్ఎంఏ, టీపీటీఎఫ్, డీటీఎఫ్, ఎంటీయూ, పీఆర్‌టీయూటీ, పేటా, టీఎస్‌టీయూ, జీటీఏ, టీటీఏ, ఆర్‌యూపీపీ) సమావేమయ్యాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సం ఘాల నాయకులు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు ముగిసే వరకు ఉపాధ్యాయులు మెడికల్ లీవ్ తప్ప సాధారణ సెలవును తీసుకోవద్దని జిల్లా కలెక్టర్ మౌఖిక ఆదేశాలను ఖండిస్తున్నామని, ఉపాధ్యాయులు ఆదివారాలు పదవ తరగతి విద్యార్థులకు క్లాసులు బోధిస్తున్నప్పటికీ సాధారణ సెలవు తీసుకోవద్దనే నిబంధనను అన్ని సంఘాలు వ్యతిరేకిస్తున్నాయని వారు తెలిపారు.


శానిటేషన్ మెరుగు పరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

● కమిషనర్ రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో



శానిటేషన్‌ను మెరుగు పరచడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. బుధవారం జీహెచ్ఎంసీ కమాండ్ కంట్రోల్ రూం హాల్‌లో జోనల్, డిప్యూటీ కమిషనర్లు, స్వచ్ఛ భారత్, రాంకీ ప్రతినిధులతోపాటు శానిటేషన్ అడిషనల్ కమిషనర్‌తో కలిసి కమిషనర్ రోనాల్డ్ రోస్ సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... క్షేత్ర స్థాయిలో ప్రాథమిక దశలో ఇంటింటికీ చెత్త సేకరణ సక్రమంగా జరుగడంలేదన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఇక నుండి ఎలాంటి ఆరోపణలు రాకుండా డీసీలు చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛ ఆటో కేటాయించిన వారు రోజు లక్ష్యం మేరకు సేకరణ పూర్తి చేస్తున్నారో లేదో గమనించాలన్నారు. స్వీపింగ్ మిషన్లపై కూడా నిఘా పెట్టలని నిర్దేశించిన సమయం వరకు స్వీపింగ్ చేయించాలన్నారు. బస్తీ స్థాయిలో నిర్ధారణ సేకరించేందుకు ట్రై సైకిల్‌ఏర్పాటు చేయాలన్నారు. స్వీపింగ్ మిషన్ ద్వారా సేకరించిన వ్యర్థాలు శానిటేషన్ వర్కర్ ద్వారా సేకరించాలన్నారు. పారిశుధ్యం పక్రియను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలన్నారు. జోనల్ స్థాయిలో చెరువుల తనిఖీ చేయడానికి డీసీ, జోనల్ కమిషనర్ల తగు ప్రణాళికను తయారు చేసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో శానిటేషన్ అడిషనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, జోనల్ కమిషనర్లు, రాంకీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక ఐఏఎస్‌ని శనివారం జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(డీటీసీ)మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు డీటీసీ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

సమాజ గుణాత్మక మార్పులో సివిల్ సర్వెంట్స్ పాత్ర కీలకం

● రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ ఎన్ నాగేశ్వరరావు (ఐఏఎస్)



నవతెలంగాణ-ఓయూ

ఓయూ సివిల్ సర్వీస్ అకాడమీ, తెలంగాణ రాష్ట్ర బీసీ స్టడీ సర్కిల్ సంయుక్తంగా నిర్వహిస్తున్న సివిల్స్ ప్రిలిమ్స్ 2024 ఉచిత శిక్షణ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ డాక్టర్ ఎన్ నాగేశ్వరరావు హాజరై ప్రసంగించారు. ఎన్ నాగేశ్వరరావు (ఐఏఎస్) ఉమ్మడి రాష్ట్రంలో పలు జిల్లాలకు కలెక్టర్‌గా పని చేయటంతో పాటు రాష్ట్ర కేంద్రస్థాయిలో అనేక ముఖ్యమైన క్రియాశీలకమైన బాధ్యతలు నిర్వహించారు. మూడు దశాబ్దాల ప్రజా జీవితంలో సివిల్ సర్వెంట్‌గా ఉన్నారు. ఈ సందర్భంగా ఓయూ సివిల్ సర్వీస్ అకాడమీకి వచ్చి విద్యార్థులతో వివిధ విషయాలపై సంభాషించటంతో పాటు, పలు జాతీయ, అంతర్జాతీయ సంబంధాలకు సంబంధించిన విషయాలపై ఎగ్జామ్ ఓరియంటేషన్‌పై చర్చించారు. పట్టుదల, చిత్తశుద్ధితో పనిచేస్తే సివిల్ సర్వీసు సాధించవచ్చునని, సమాజంలో జరిగే మార్పులు క్రియాశీలకంగా ఉండాలంటే సివిల్ సర్వెంట్ గా ఉండటం ఒక ఉత్తమమైన మార్గంగా అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఓయూ సివిల్ సర్వీస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కొండ నాగేశ్వర్, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ దొంతి రెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ స్టడీ సర్కిల్ ఓయూ ఇన్‌చార్జీ భాస్కర్ గుప్తా తో పాటు ఓయూ, బీసీ స్టడీ సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

యూజీసీ నిబంధనలు అనుసరించి చేశాం

● ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-ఓయూ

నిపుణుల కమిటీ నివేదిక పొరపాటు వల్ల ప్రొ.బాలకృష్ణకు పదోన్నతి వచ్చిందని ఓయూ రిజి స్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ తెలిపారు. యూనివర్సిటీలోని ఆచార్యుల పదోన్న తుల్లో జరిగిన అవకతవ కలపై శనివారం పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు పదోన్నతుల విషయంలో నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగానే నిర్ణయం తీసుకోవాలనేది యూజీసీ నిబంధనన్నారు. దానినే అమలు చేసినట్లు ఆయన తెలిపారు. పదోన్నతి పొందిన అతనే తనకు పదోన్నతి పొందడానికి కావలసిన పరిశోధనపత్రాలు లేవని, తన పదోన్నతిని వెనక్కి తీసుకుంటున్నట్లు ఒప్పుకోవటం జరిగిందన్నారు. దీంతో నిపుణుల కమిటీ నివేదికలోనే తప్పు జరిగిందని తెలుసుకున్నట్లు వివరించారు. అర్హత లేకున్నా పదోన్నతి కోసం ప్రయత్నించిన ప్రొ.బాలకృష్ణకు త్వరలో పాలక మండలి నిర్ణయం మేరకు నోటీసులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. పాలక మండలి ఆమోదంతోనే ఈ పదోన్నతులు ఇచ్చామని, ఆయా విభాగాల బీఓఎస్‌లు నామినేట్ చేసిన సబ్జెక్ట్ నిపుణులు ఈ ఇంటర్వ్యూలో ఉన్నారని చెప్పారు. సమావేశంలోకి వచ్చిన ఏఐఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి నెల్లి సత్య రిజిస్ట్రార్‌తో వాగ్వివాదంకు దిగారు. ఆచార్యుల పదోన్నతుల్లో జరిగిన అవకతవకలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఓయూ రిజిస్ట్రార్ చెప్పినవన్నీ హేతువిరుద్ధని ఆరోపించారు. సమావేశంలో ఓఎస్‌డీ ప్రొ.రెడ్యా నాయక్, యూజీసీ డీన్ ప్రొ.మల్లేశం, స్టూడెంట్ అఫైర్స్ డీన్ ప్రొ. రాజేంద్రనాయక్ , పి ఆర్ ఓ ప్రొ.ప్యాట్రిక్, డైరెక్టర్ రఘుపతి పాల్గొన్నారు.

కాలనీ సమస్యలను పరిష్కరిస్తా

నవతెలంగాణ-కాప్రా

మీర్పేట్ హెచ్‌బి కాలనీ పరిధిలోని తిరుమలనగర్ కాలనీలో మంచినీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలపై వాటర్‌వర్క్స్ అధికారులతో స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ కలిసి పరిశీలించారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ ఈ కాలనీలో మంచినీటి సరఫరా విషయమై డ్రైనేజీ పైపు లైన్ వ్యవస్థపై సమీక్ష చేస్తూ, కొన్ని ప్రదేశాల్లో పగిలిపోయిన మాన్‌హోల్ లకు మూతలు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన చోట నూతన పైప్ లైన్లు వేయుట వంటి విషయాలపై పర్యటించినట్టు తెలిపారు. ఈ సమస్యను తొందరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిజీఎం సతీష్, మేనేజర్ వేణుగోపాల్ , కాలనీ సంక్షేమ సంఘ నాయకులు మల్లేశ్ గౌడ్, అమరేంద్ర బాబు, చంద్రశేఖర్, మురళీకృష్ణ, అశోక్ రెడ్డి, ఎండీ రఫీక్, వేంకటేశ్వర రావు, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.



పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

స్వచ్ఛ సర్వేక్షన్ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పిలుపు



నవతెలంగాణ-అంబర్‌పేట:

అంబర్‌పేట డివిజన్ మున్సిపల్ మైదానంలో జరిగిన స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమానికి అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీహెచ్ఎంసీ డిసి మారుతి దివాకర్, అంబర్‌పేట నియోజకవర్గ కార్పొరేటర్లు అంబర్‌పేట ఇ. విజయ్ కుమార్ గౌడ్, బాగ్ అంబర్‌పేట పద్మా వెంకటరెడ్డి, గోల్నాక దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, కాచిగూడ కన్నె ఉమా రమేష్ యాదవ్, నల్లకుంట వై.అమృతలు హాజరయ్యారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గంలో ప్రతి డివిజన్ కూడా పరిశుభ్రంగా ఉండాలని పరిసర ప్రాంతాలని ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తుండాలని, సంబంధిత సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిస్తూ అన్ని డివిజన్లను ఆదర్శవంతమైన డివిజన్లుగా తీర్చిదిద్దే బాధ్యత మీపై ఉందని సంబంధిత జీహెచ్ఎంసీ సిబ్బందికి తెలియజేశారు. అలాగే చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని, అటువంటి పారిశుద్ధ కార్మికులకి ఎస్ఎఫ్ఏ సిబ్బందికి బహుమతులు అందజేస్తామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఏఎంహెచ్‌వో జ్యోతిబాయ్, రాంకీ సంస్థ సూపరింటెండెంట్ దేవేందర్, సిబ్బంది, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



చడీ బజార్ డాక్టర్ అంబేద్కర్ ఫంక్షన్ హాల్లో మాదిగ బంధు మిత్ర సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28న పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనాలని నాంపల్లి తహసీల్దార్ ప్రేమ్‌కుమార్‌కు మెమొరాండం అందజేస్తున్న సంఘం ప్రతినిధులు సాయి కుమార్, నాగరాజు, రాజేష్, శ్రీహరి, కవిత, వెంకటేష్, సుమన్ కుమార్ తదితరులు.. నవతెలంగాణ-ధూల్ పేట్

చరిత్రలో ప్రత్యేక స్థానం పొందిన వ్యక్తి సంత్ రవిదాస్

● హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు

నవతెలంగాణ-అంబర్‌పేట:

ప్రముఖ కవిగా, సంఘ సంస్కర్తగా సంత్ రవిదాస్ ప్రత్యేకమైన స్థానాన్ని పొందారని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు అన్నారు. అనంతరం సంత్ రవిదాస్ జయంతి సందర్భంగా బీజేపీ నగర కార్యాలయంలో ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమ్‌రావు మాట్లా డుతూ వారణాసి లో జన్మించిన రవిదాస్ తన జీవితంలో ఆధ్యాత్మిక గురువుగా, కవిగా, సంఘ సంస్కర్తగా నిలిచారని పేర్కోన్నారు.

వసూళ్ల దందాకి పాల్పడే వారిపై ఫిర్యాదు చేయండి

● పంజాగుట్ట ఏసీపీ మోహన్ కుమార్

నవ తెలంగాణ-బంజారా హిల్స్

పంజాగుట్ట ఏసీపీ డివిజన్ పరిధిలోని పంజాగుట్ట, మధురానగర్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఉన్న వీధి వ్యాపారులు, చిరు వ్యాపారులతో పంజాగుట్ట ఏసీపీ మోహన్ కుమార్ శాలివాహన నగర్‌లో శనివారం సమావేశంలో ఏసీపీ మోహన్ కుమార్ మాట్లాడుతూ...వ్యాపారులేవ్వారు రౌడి షీటర్లు రోజు వారి మామూళ్లు నెలవారి మామూళ్లు లేదా హఫ్తాలు, వసూళ్లు మొదలైన వాటి పేరుతో ఎవరైనా వేధింపులకు పాల్పడితే, డబ్బు డిమాండ్ చేసే వారిపై ఫిర్యాదు చేయడానికి వెనుకాడవద్దని వారికి సూచించారు .

ప్రముఖ కంపెనీల వస్తువులు నకిలీ

● ఆయిల్, టీ పౌండర్, లైజాల్, హార్పిక్, ఎవరెస్ట్ మసాలాలు తయారీ
● ముగ్గురు నిందితుల అరెస్టు
● రూ.2కోట్ల విలువగల వస్తువుల స్వాధీనం

నవతెలంగాణ-సిటీబ్యూరో



ప్రముఖ కంపెనీలకు చెందిన టీపౌడర్లు, వాషింగ్ పౌడ్లతోపాటు తదితర వస్తువులను నకిలీ చేస్తూ దుకాణా దారులకు సరఫరా చేస్తున్న ముగ్గురు నిందితులను సెంట్రల్‌జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.2కోట్ల విలువగల కోకనెట్ ఆయిల్, టీ పౌండర్, లైజాల్, హార్పిక్, ఎవరెస్ట్ తదితర కంపెనీలకు చెందిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. శనివారం బషీర్‌బాగ్‌లోని పాత పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీపీ ఆర్.గిరిధర్, రష్మి పెరుమాల్ వివరాలు తెలిపారు. రాజస్థాన్‌కు చెందిన మహేంద్ర సింగ్ నాగారంలో కిరాణ దుకాణం నడిపిస్తున్నాడు. సులువుగా డబ్బులు సంపాదించాని నిర్ణయించుకున్నాడు. ఇందులో భాగంగా కాచిగూడాలో నివాసముంటున్న రాజస్థాన్‌కు చెందిన శ్యామ్ భాటి, కమల్ భాటీతోపాటు బీహార్‌కు చెందిన మిథ్లేష్ కుమార్, త్రయంకుమార్‌లో చేతులు కలిపాడు. వీరందరు కలిసి ఒక ముఠాగా ఏర్పాడ్డారు. కోకనెట్ ఆయిల్, రెడ్‌లేబుల్ టీ పౌండర్, వాషింగ్ పౌడర్లు, సర్ఫ్‌ఎక్సెల్, లైజాల్, హార్పిక్ పౌడర్లు, లిక్విడ్‌లు, ఎవరెస్ట్ మాసాలేకాకుండా ప్రముఖ కంపెనీలకు చెందిన వస్తువులను నకిలీగా తయారు చేస్తున్నారు. వాటిని కిరాణం, సూపర్ మార్కెట్‌తో పాటు మార్కెట్స్‌లో సరఫరా చేస్తున్నారు. నిజమైన కంపెనీకి చెందినవిగా మార్కెట్‌లో విక్రయిస్తూ డబ్బులు దండుకుంటున్నారు. సమాచారం అందుకున్న సెంట్రల్‌జోన్ ఇన్‌స్పెక్టర్ బీ.రాజు నాయక్, ఎస్.రామాలక్ష్మిణ్ రాజు కీసర మండలంలోని నాగారం, మైలార్ దేవులపల్లిలోని ఖాతేదాన్ ఇండస్ట్రియల్ ఏరియాలో ప్రత్యేక నిఘా వేసి నిందితులను అరెస్టు చేశారు. ఈ దాడులల్లో ఎస్ఐలు ఎస్. సాయి కిరణ్, పీ.రవి కుమార్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు. పరారీలోవున్న వారికోసం గాలిస్తున్నామని డీసీపీ తెలిపారు.



చర్లపల్లి డివిజన్‌కి చెందిన సీనియర్ ఉద్యమ నాయకులు చిందం నర్సింహ , చర్లపల్లి ఫాస్టర్ ఫెలోషిప్ కి చెందిన బిషప్ గొల్లురి చక్రపాణి ఇటీవల ప్రమాదాలకు గురైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శనివారంస్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ విషయం తెలుసుకున్న వారిని పరామర్శించి, మనోధైర్యం కల్పించారు.

నవతెలంగాణ-కాప్రా



అతిపిన్న వయసులో ఎమ్మెల్యేగా ప్రజామన్ననలు పొందిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే సోదరి లాస్యనందిత రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడం ఎంతో బాధకారమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది స్వర్గస్తులైన సాయన్న జ్ఞాపకాలు చెదిరిపోక ముందే సోదరి లాస్య నందిత హఠాత్మరణం చెందడం ఎంతగానో కలచివేసి ందని, వారి మృతిపట్ల బీఆర్ఎస్ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

నవతెలంగాణ-కాప్రా

బీజేపీలో చేరికలు : కరుణ గోపాల్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేక మంది మహిళలు, యువకులు బిజెపిలో చేరు తున్నారని బీజేపీ నేషనల్ ఇన్‌ఛార్జి ఉమెన్స్ పాలిటిక్స్ అండ్ రీసెర్చ్ కరుణ గోపాల్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఓల్డ్ నేరేడ్‌మెట్ అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరుణ గోపాల్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి నేరేడ్మెట్ ప్రాంతానికి చెందిన దాదాపు 150 మంది మహిళలు, యువకులు బిజెపి పార్టీలో చేరారు. ఈ సంద ర్భంగా కరుణ గోపాల్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశం కోసం, ధర్మం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రపంచ దేశాలకు ధీటుగా భారత్ ను తీర్చిదిద్దాలన్న ధృడ సంకల్పంతో ముందడుగు వేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్ర మంలో లయన్ కుప్పు స్వామి, లయన్ విజయ్ కుమార్, లయన్ రాజా రామ్మోహన్ రావు తది తరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ గుర్తింపులో 'కాంటినెంటల్' మరో ముందుగు

- 'క్యాన్సర్ ప్రివెన్షన్ అండ్ ఎర్లీ క్యాన్సర్ డిటెక్షన్' డిపార్టుమెంట్ ప్రారంభం

నవతెలంగాణ-సిటీబ్యూరో

క్యాన్సర్ గుర్తింపులో కాంటినెంటల్ హాస్పిటల్స్ మరో ముందడుగు వేసింది. "క్యాన్సర్ ప్రివెన్షన్ మరియు ఎర్లీ క్యాన్సర్ డిటెక్షన్" విభాగాన్ని ప్రారంభించింది. తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి విభాగాన్ని నెలకొల్పడం ఇదే తొలిసారి. సింపుల్ బ్లడ్ టెస్ట్‌తో క్యాన్సర్‌ను గుర్తించవచ్చు. దశాబ్దకాలంగా కాంటినెంటల్ హాస్పిటల్స్, క్యాన్సర్ కు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంలో శనివారం మరో మైలురాయిని చేరుకుంది. లండన్ ఇంపీరియల్ కాలేజ్ స్కూల్ ఆఫ్ మెడిసిన్, ప్రపంచ ప్రఖ్యాత క్యాన్సర్ స్పెషలిస్ట్, మాజీడబ్ల్యూహెచ్ఓ క్యాన్సర్ ప్రోగ్రాం మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ కరోల్ సికోరా ఐటీసీ కోహినూర్ హెూటల్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో హాస్పిటల్ వ్యవస్థాపక చైర్మెన్ డాక్టర్ గురుఎస్ రెడ్డి, క్యాన్సర్ కేర్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ జగన్నాథ్, డాక్టర్ రవీంద్రనాథన్, డాక్టర్ ఏవీ.సురేష్ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ గురుఎస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య వ్యవస్థలకు సవాల్‌గా మారిన క్యాన్సర్‌ను తరిమికొట్టడమే ఏకైక ఎజెండాగా కాంటినెంటల్ క్యాన్సర్ కేర్‌టీమ్ శ్రమిస్తోందన్నారు. ముంబయిలోని టాటా మెమోరియల్ హాస్పిటల్,లీలావతి హాస్పిటల్ ఇంకా ఎస్ఎల్ రహేజా హాస్పిటల్స్‌లో క్యాన్సర్ విభాగంలో 40ఏండ్ల పాటు సేవలందించిన డాక్టర్ జగన్నాథ్



డైరెక్షన్‌లో, కాంటినెంటల్ క్యాన్సర్ కేర్ చాలా అద్భుతంగా పని చేస్తుందన్నారు.

మూడు రకాల జన్యు పరీక్షలు

కాంటినెంటల్ హాస్పిటల్స్ సంచలనాత్మకమైన మూడు రకాల జన్యు పరీక్షలను ప్రారంభించడం గర్వించదగిన విషయం. ఈ పరీక్షలు క్యాన్సర్‌తో బాధపడేవారి జీవితాల్లో వెలుగును తీసుకురానున్నాయి. మా క్యాన్సర్ ప్రిడిస్పోజిషన్ టెస్ట్.. జన్యు అమరిక, వాటిలోని తేడాలను అర్థం చేసుకుని, భవిష్య త్‌లో మనం ఏ రకమైన క్యాన్సర్ వ్యాధిబారిన పడుతామో ముందుగానే గుర్తిస్తు ంది. ఈ రకమైన పరీక్షల వల్ల క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించి, దానికనుగు ణమైన ట్రీట్‌మెంట్ ఇచ్చి, జన్యుపరమైన క్యాన్సర్‌లకు చెక్ పెట్టడం సులభతరమవుతుంది.

సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల వార్షికోత్సవం



నవతెలంగాణ-దుండిగల్

మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల వార్షికోత్సవం. అక్విల 2024 పేరుతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి డా.కె.వెంకటేశ్వరరావు, జెఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ హైదరాబాద్ మాట్లాడుతూ హ్యాక్తోన్ లాంటి కార్యక్రమాలు చేపట్టినట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. ఇలాంటివి విద్యార్థులకు చాలా ఉపయోగపడతాయని, మీరు కాలేజీ లెవెల్‌లోనే మీసివిని బాగా వృద్ధి చేసుకోవాలని, కోడింగ్, ప్రోగ్రామింగ్ కమ్యూనికేషన్ స్కిల్స్‌లో పట్టు సాధించాలని, ప్రాక్టీస్ చాలా ముఖ్యంగా ఉండాలని, మీరు ఒక గోల్ నిర్ణయించుకొని సాధన చేయాలని పేర్కొన్నారు. గౌరవ అతిథి పి.లక్ష్మీరెడ్డి, ప్రిన్సిపల్ సాఫ్టువేర్ ఇంజనీరింగ్, మేనేజర్, మైక్రోసాఫ్ట్ మాట్లాడుతూ పుస్తకాలు చదవడం ఎంతో ఉపయోగమని తెలుపుతూ.. తన జీవితంలో చదివిన ఒక మంచి పుస్తకాన్ని మ్యాజిక్ ఆఫ్ థింకింగ్ అనే పుస్తకం తన ఎదుగుదలకు ఎలా ఉపయోగపడింది అని వివరించారు. మీ సాధన ద్వారా మీరు ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సూచించారు. మనం మన యొక్క విషయాలను పంచుకున్నప్పుడు జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా.కె శ్రీలత మాట్లాడుతూ అకడమిక్ ఇయర్లో సాధించిన విజయాలను విపులంగా వివరించారు. గత 5 సంవత్సరాలుగా 94 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత అవుతు న్నారని, 3500 సర్టిఫికేషన్స్ మైక్రోసాఫ్ట్ ద్వారా చేశారని వివరించారు. గ్రంథాలయాల్లో ఉన్న వనరులను ఉపయోగించుకొని ఎలా జ్ఞానాన్ని ఆర్జించవచ్చని విషయాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ టివిరెడ్డి మాట్లాడుతూ కాలే జీలో విద్యార్థులకు కావలసిన వసతులు కల్పించడంలో ఎక్కడా రాజీ పడలేదని, ఐఐటి, ఐఐఎంలో లాగా గ్రంథాలయ సదుపాయాన్ని రాత్రి సమ యం కూడా అందుబాటులో ఉంచడానికి సిద్ధంగా ఉన్నామని విద్యార్థులు దానిని పూర్తిస్థాయిలో ఉపయోగించుకో వాలని, సిఆర్‌టి ద్వారా విద్యార్థులకు కావలసిన జ్ఞానాన్ని అందిస్తున్నారని టిపిఓ డా. యన్. శ్రీకాంత్ అభినందించారు. మీ పిల్లల భవిష్యత్తు కోసం మంచి కాలేజీని ఎంపిక చేసుకున్నందుకు తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఎంఎల్ సాయికుమార్‌ను రోజమ్మ స్మారక జీవిత సాఫల్య పురస్కారంతో సత్కరిస్తూ ఆయన చేస్తున్న సేవలను ప్రిన్సిపాల్ డా.కె శ్రీలత కొనియాడారు. అనంతరం ఎం ఎల్ సాయికుమార్ మాట్లాడుతూ లర్నింగ్ ఇస్ లైఫ్ లాంగ్ ప్రాసెస్ అని విద్యార్థులు ఉపాధ్యాయులు మీ యొక్క గమ్యాన్ని నిర్ణయించుకుని విద్యను కొనసాగించాలని సూచించారు. కళాశాల చైర్మెన్ టి.బాలా రెడ్డి, సెక్రటరీ టి.వి రెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె శ్రీలత అకడమి క్ డైరెక్టర్ సరోజా రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్ రెడ్డి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ బి భాస్కర్ రెడ్డి, అకడమిక్ డీన్ లక్ష్మీదేవి, టిపిఓ డా. శ్రీకాంత్, పిఆర్వో రవి సుధాకర్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలు ప్రశాంతతకు నిలయాలు

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

"శివనామస్మరణ"తో మార్మోగిన నల్లగుట్ట

ద్వాదశ జ్యోతిర్లింగ 23వ శివపూజా మహోత్సవ కార్యక్రమానికి హాజరు



నవతెలంగాణ జగద్గిరిగుట్ట/ కుత్బుల్లాపూర్

ఆలయాలు ప్రశాంతతకు నిలయాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. శనివారం గాజులరామారం డివిజన్ పరిధి నల్లగుట్ట శ్రీ భ్రమ రాంభ మల్లికార్జున దేవస్థానం (చిన్న శ్రీశైలం) ఆవరణలో కుత్బుల్లాపూర్ బీఆర్ ఎస్ యూత్ విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్(శివ గురుస్వామి) ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వాదశ జ్యోతిర్లింగ 23వ శివపూజా మహోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివుడి ఆజ్ఞ లేనిది చీమైనా కుట్టదని,ఆ దేవదేవుడి కరుణా కటాక్షాలతో గత 23 సంవత్సరాలుగా నిర్వి రా మంగా శివమహా పడిపూజ కార్యక్రమం ఇంతటి వైభవోపేతంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజలందరూ ఆయురారో గ్యాలతో ఉండాలని కోరారు. అభివృద్ధిలో భాగంగారోడ్డు నిర్మాణం చేపట్టి నందుకు ఎమ్మెల్యేను భ్రమరాంభ మల్లికార్జున స్వామి దేవస్థానం (చిన్న శ్రీశైలం) వ్యవ స్థాపక ధర్మకర్త దూదిమెట్ల సోమేష్ యాదవ్, కమిటీ సభ్యులు సత్కరించారు. దేవాలయ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశె శ్రీనివాస్ యాదవ్, మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు విజయ రాంరెడ్డి, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, దుండిగల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు సంజీవ రెడ్డి, తెలంగాణ సాయి పాల్గొన్నారు.

ఎన్ఆర్‌సిఎంలో ముగిసిన ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

నవతెలంగాణ-దుండిగల్

మేడ్చల్ మైసమ్మగూడలోని నర్సింహా రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఎమర్జింగ్ టెక్నాలజీస్ పై వారం రోజులపాటు నిర్వహించిన ఆన్లైన్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం శనివారంతో ముగిసింది. వన్ వీక్ ఆన్లైన్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఆన్ ఎమర్జింగ్ టూల్స్ అండ్ టెక్నిక్స్ ఇన్ క్లౌడ్ కంప్యూటింగ్ అండ్ డేటా సైన్స్" కార్యక్రమంలో మొదటి రోజు డా.ఎస్.నాగేశ్వర రావు "స్టాటిస్టిక్స్ అండ్ డేటా విజువలైజేషన్ టెక్నిక్స్ యూజింగ్ ఆర్ ప్రోగ్రామింగ్" అనే అంశం మీద డా.కె.శ్రీ దివ్య డేటా అనలిటిక్స్ బిగ్ డేటా అనలిటిక్స్" అనే అంశంపై, రెండవ రోజు డా. జి.ఎన్. వివేకానంద "సెక్యూరింగ్ ది డిజిటల్ ఫ్రాంటియర్ ఏ డీప్ డైవ్ ఇంటూ ఎటాక్ వెక్టర్స్ అండ్ డిఫెన్సివ్ టెక్నిక్స్" అంశం మీద, మూడవ రోజు డా. ఏ.వీ.కృష్ణ ప్రసాద్ డేటా అనలిటిక్స్ యూజింగ్ ఆర్" అంశం మీద, నాలుగవ రోజు డా. కె.శాంతి"డేటా అనలిటిక్స్ అండ్ మెషిన్ లెర్నింగ్" అంశం మీద, ఐదవ రోజు సిఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ మెంబెర్ తిరునగరి శరత్ బాబు "డేటా సైన్స్ ఓవర్ వ్యూ" అంశం మీద, ముగింపు రోజున డా. జె.సోమశేఖర్ ఎక్స్‌ప్లోరింగ్ ఓపెన్ సోర్స్ టూల్స్ ఫర్ ఇమేజ్ స్టెగనోగ్రఫీ అంశం మీద ప్రసంగించారు. ఈ ప్రసంగాల ద్వారా ప్రోగ్రాంలో పాల్గొన్న ఫ్యాకల్టీలకు అవగాహన కల్పించడం జరిగింది. చివరి రోజైన కార్యక్రమ ముగింపు రోజున కళాశాల సెక్రటరీ జక్కుల త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఎఫ్.డి.పి. ద్వారా 500 మంది అధ్యాపకులు ఎమర్జింగ్ టెక్నాలజీస్ మీద నిపుణుల ప్రసంగాల ద్వారా మంచి పరిజ్ఞానం పొందారని తెలిసి ఎంతో సంతోషించాను అన్నారు. ఇంత అద్భుతమైన కార్యక్రమానికి వేదిక నర్సింహా రెడ్డి ఇంజినీరింగ్




కళాశాల కావడం ఎంతో గర్వంగా ఉందని తెలియజేశారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ మీద ఆన్లైన్‌లో నిర్వహించిన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం విజయవంతంగా పూర్తి చేసినందుకు సి.ఎస్.ఈ. డీన్ రామసుబ్బారెడ్డిని, సి.ఎస్.ఈ. అండ్ ఎమర్జింగ్ డిపార్ట్మెంట్ ఎచ్.ఓ.డి. .సుజిత్ పార్థసారథిలను, అభినందించారు. ప్రిన్సిపాల్ డా.ఆర్.లోకనాథం మాట్లాడుతూ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఆన్లైన్ ఎఫ్ డి.పి. ద్వారా అధ్యాపకులు, ఇండస్ట్రీ వ్యక్తులు కూడా వారి పరిజ్ఞానాన్ని ఇంకా మెరుగుపరుచుకోవడానికి ఇలాంటి ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ దోహదపడతాయని తెలిపారు. కన్వీనర్స్ డీన్ ఐ.సి.టి. దండు శ్రీనివాస్, డా.పల్లెల.దిలీప్ కుమార్ రెడ్డి, డా.నిడమానూరు శ్రీనివాస్ రావు, డా. ఎస్.కవిత, డా. వి.ఎల్.పద్మలత లను అభినందించారు. ఈ కార్యక్రమంలో 600 మంది రిజిస్టర్ అయితే కాగా హాజరు ప్రతిపాదికన 350 మందికి ఆన్లైన్‌లో సర్టిఫికెట్స్ అందజేచారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ జక్కు.నర్సింహా రెడ్డి, సెక్రటరీ జె.త్రిశూల్ రెడ్డి, ట్రెజరర్ జె.త్రిలోక్ రెడ్డి, ప్రిన్సిపాల్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

దిల్ కుష్ నగర్ వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-బాలానగర్



కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో అనేక సంవత్సరాల నుంచి వరద ముంపు సమస్యకు స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ నిర్మాణం ద్వారా శాశ్వత పరిష్కారం లభించనున్నట్టు బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. శని వారం ఆయన ఇంజనీరింగ్ అధికారులతో కలిసి బాలానగర్ పరిధిలోని దిల్ ఖుష్ నగర్‌లో నూతనంగా చేపట్టిన నాలా అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని బస్తీలలో చేపట్టిన అభివృద్ధి పనులతో వాటి రూపు రేఖలు మారిపోయాయ న్నా రు. తమ బస్తీలలో నిర్మాణా పనులు ఎంతో అభివృద్ధి చెం దుతాయన్నారు. డ్రైన్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా తుగు చర్యలు తీసుకోవాలని అధి .కారు లను కార్పొరేటర్ ఆదేశించారు. కాలనీ మాజీ అధ్యక్షుడు మహ మ్మద్ మోసిన్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జమీల్, జీహెచ్ ఎంసీ డీఈ కేపీ బాలకిషన్, ఏఈ మహమ్మద్ రషీద్ తోపాటు టీఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి హమ్మద్ ఖాజా, స్థానిక నాయకులు మహమ్మద్ సలావుద్దీన్ పాల్గొన్నారు.

విజయ సంకల్పయాత్ర భారీ బహిరంగసభ

నవతెలంగాణ-కూకట్‌పల్లి

చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని శేరి లింగంపల్లి నియోజకవర్గంలో నిర్వహించిన, విజయ సంకల్ప యాత్రను శనివారం ప్రారంభించారు. ఈ యాత్రలో బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రాణీ రుద్రమ, రవికుమార్ యాదవ్‌లతో పాటుగా పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు, చెన్నమనేని స్రవంతి, ఈ విజయ సంకల్ప యాత్ర నియోజకవర్గంలోని నానక్ రామ్‌గూడ నుండి భారీ బైక్ ర్యాలీతో ప్రారంభమై ,మియాపూర్‌లోని ఆల్విన్ కాలని వద్ద నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ, రాష్ట్ర బి జే పీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

జేఎన్‌టీయూహెచ్ ఆల్ ఇండియా నెట్‌బాల్‌మెన్, ఉమెన్స్ టీమ్ ఎంపిక

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జెఎన్‌టియూ హైదరాబాద్‌లో నెట్ బాల్ మెన్ , ఉమెన్స్ టీమ్ సెలక్షన్స్ శనివా రం సిఎంఆర్ఇసి కాలేజీలో సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ ఎస్ ఎస్ దిలీప్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సుమారు 60 మం ది క్రీడాకారులు వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సెలక్షన్స్ లో చీఫ్ సెలెక్టర్‌గా మిక్స్‌డ్ నెట్ బాల్ తెలంగాణ సెక్రటరీ డాక్టర్ సోమేశ్వర్ రావు, జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ ఫీజికల్ డైరెక్టర్ నల్లగొండ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సెలక్షన్స్ ఎంపికైన క్రీడా జట్లు, శ్రీ సిద్ధార్థ అకాడమిక్ హైయర్ ఎడ్యుకేషన్ కర్ణాటక లో మార్చి లో 12-13-14-15 వ తేదీలలో జరిగే ఫైనల్ లో పాల్గొంటారని తెలిపారు.



ఆల్ ఇండియా ఛాంపియన్ షిప్‌లో ఈ నెట్ బాల్ జట్లు పాల్గొననున్నారు. ఎంపికైన క్రీడాకారులను జె ఎన్ టి యూ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ కట్టా నరసింహ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి , రిజిస్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు, క్రీడాకారులకు మంచి శిక్షణ ఇచ్చిన యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ నల్లగొండ అశోక్ కు అభినందనలు తెలియజేసారు.

IN THE COURT OF THE RANGA REDDY PRINICIPAL DISTRICT SENIOR CIVIL JUDGE, AT: L.B.NAGAR
E.P.No.248 of 2021
IN
O.S.No.594 of 2010

Between:
P.Eshwaralah gupta ...Decree Holder
AND
Dindu Raju goud & others ...Judgement Debtors

To
1.Dindu Raju Goud, S/o. Bhoomaiah, Goud, Aged 55 years, Occ: Real Estate Business, R/o.Meerpet Village, near Lenin Nagar Bus Stop,Saroornagar Mandal,R.R.Dist
2.Mohd.Riyazuddin, S/o.not known to the plaintiff Aged about 50 years Occ: Business, R/o.H.No.16-2-39/4/12, Akberbagh, Hyderabad.
3.Mohd.Shafi, S/o.Jahangir Miya, aged about 45 years, Occ: Business, R/o.Nadergul Village, Saroornagar Mandal, Ranga Reddy Dist ...Respondents/JDRs

Please hereby take notice that the decree holder has filed the above E.P. against you on the file of the Principal Senior Civil Judge, R.R.District at L.B.Nagar and the same is pending. The said case is posted **to 06-03-2024** for your appearance. So, please make it convenient to appear before above said Principal Senior Civil Judge, R.R.District at L.B.Nagar **on 06-02-2024 at 10.30 A.M.**, failing which you will be set exparte. Hence, this notice as per the orders of the Hon'ble Court.

G. SATHYAVEER REDDY
G. PRABHAKAR REDDY
Advocates.

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT: HYDERABAD
O.S.NO. 2759OF 2023

BETWEEN:
ICICI BANK LIMITED ...Plaintiff
AND
Sri Sohom Mahapatra ...Defendants

To
Sri Sohom Mahapatra, S/o.Sri Nilratan Mahapatra, R/o. Villa No.47, Plot No.7/2/47, Prime Meadow,Kousalya Colony, Gulmohar Town Ship. Bachupally, Hyderabad, R.R.Dist.,-500090

Please take notice that the Plaintiff herein has filed the above suit for recovery of money against you before the court of the Hon'ble XXII Junior Civil Judge, City Civil Court at Hyderabad and the same is posted for your appearance **on 14-03-2024.** Therefore you are hereby directed to appear before the said court **on 14-03-2024** either in person or through an advocate **at 10:30 A.M** or else the matter will be decided exparte.

(BY ORDER OF THE COURT)
R. RAJENDRA PRASAD
ADVOCATE
H.No.3-6-69/B/13, 2nd FloorSri Giri Nilayam, Plot No.92 Avanthi nagar, Basheerbagh,Hyderabad-500029. Ph: 040-40021552 Cell: 9848511569.

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE–CUM–VIII ADDL.MM, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: ATHIVELLI
O.S.NO.374 OF 2022

BETWEEN:
P.NarsaReddy, S/o.Late Venkat Reddy Aged about 88 years, Occ: Senior Citizen, R/o.4-53, Bowrampet Village, Dundigal-Gandimysamma Mandal,Medchal-Malkajgiri District, TS - 500043 ...Plaintiff
AND
R.Mohan Rao,S/o.Late R.V.Subba Rao,Aged:66 years, Occ:Business, R/o.Plot No.50, Brundavan Estates Nizampet Road, Kukatpally, Hyderabad, TS -500090 ...Defendant

That the Plaintiff herein filed the above suit for Declaration of title and Perpetual Injunction against the defendant. That the above suit i.e., O.S.No.374 of 2022 is posted **on 06-03-2024 at 10-30 A.M.** for the appearance of Defendant, and for objections if any before The Hon'ble I Addl. Junior Civil Judge – Cum – VIII Addl.MM, Medchal-Malkajgiri District at Athivelli. That in case there is no appearance or objections **on 06-03-2024** before the above said court, the matter will be decided on merits.

(BY ORDER OF THE COURT)
M/s.M.Bal Reddy
Advocate
Add:H.No:2-28, Domadugu Village, Gummadidala Mandal, Sanga Reddy District, TS-502313 Ph.8790500833

IN THE COURT OF THE I ADDL DISTRICT JUDGE: MEDCHAL MALKAJGIRI DISTRICT. AT: MALKAJGIRI
G.W.O.P No. 80 OF 2023

Between:
Smt. HarithaBontha rep by her GPA holder B. PrabhakarRao .... Petitioner
Vs
Smt. P. Swarupa Rani & Others .... Respondents
To
All Concerned .... Respondent No 2

Notice is hereby given to the general public /All Concerned that Petition was made to the Court by the above named petitioner for the grant of permission to her to sell, transfer, alienate/deal the 1/4thun-divided share of each of her minor daughters in the petition schedule property under Sec.8 (2) of Hindu Minority and wards Acts 1956 Read with Section 29 of the Guardians and wards Act, 1980.

If any body is having objections and claims appear on the 28th day of February, 2024 at 10.30 AM in person or through instructed person .

Take notice that in default of your appearance on the day above mentioned the petition will be heard and decided in your absence.

//By order of the Court//
S. MALLA RAO
Advocate
Unit G-3B, T-19 Towers Rani Gunj, Secunderabad Ph:9848011772

IN THE COURT OF THE HON'BLE II ADDILITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S. No. 221 OF 2022

BETWEEN
Avula Hanumanthu & 2 others ...PLAINTIFFS
AND
Tahsildar, Khairtabad mandal and others ...DEFENDANTS

To
R-3.
Smt. T. Amulya W/o. T. Mahender, and D/o. Avula Krishna, aged about 45 Years, Occ: Housewife, R/o. 13-6-439/3, Satyanarana Nagar Colony, Gudimalkapur, Mehdipatnam, Hyderabad:28
R-4
Smt. K. Durga Bhavani W/o K. Tirupathaiah and D/o A Krishna, aged about 38 years, Occ. Housewife, R/o H.No.5-53, Tukkaguda, Mahenswaram Mandal, Thukkuguda, Ranga Reddy District, TS 501 359
R-5
Smt. V. Bhanu Priya w/o V. Madhu, and D/o Avula Krishna, aged about 34 years, Occ. Housewife, R/o H. No.3-48,Baolanagar,Kalavakurthy Mandal, Kalwakurthy, Mahaboobnagar District.

Whereas the above named Plaintiffs filed the above suit for declaration to declare the Plaintiffs are the legal heirs of Smt. Avula Lakshmi. The said suit is posted for your appearance on 5/3/2024 at 10:30 Hrs in the above court. You are hereby ordered to appear in the said court in Person or duly appointed by advocate on the date and time stated above. If you failed to appear on the said date and time, the Hon'ble Court will hear the matter and decide the matter in your absence.

// BY ORDER OF THE COURT //
R. A. ACHUTHANAND
B.com(Hons) M.B.A..LL.B.
ADVOCATE
1-1-651/7/1, Gandhi Nagar, Hyderabad-500080, Tel: 27613027,

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT. AT: HAYATHNAGAR.
O.S.NO.172 OF 2022.

Between:
Gaddam Umakantha Rao & another ...Plaintiffs
And
G.Veeraiah Chowdary &others ...Defendants

To,
G.Veeraiah Choudary, S/o.G.Surya Narayana, Aged about 62 years, Occ: Business, R/o.H.No.6-28, FCI Colony, Vanasthalipuram, Hyderabad, T.S. ...Defendant No.1

Please take notice that the Plaintiffs have filed the above suit against you and others, to declare the registered Sale Deed bearing **Doct. No.6857/1994, Dated:13-06-1994**, registered in S.R.O.Hyderabad East as null and void and not binding on the Plaintiffs. The above suit is posted **to 15-03-2024**. You are hereby summoned to appear before the Hon'ble Court **on 15-03-2024, at about 10.30 A.M.** either in person or through an Advocate, failing which the matter will be decided as per law. Hence this notice.

SCHEDULE PROPERTY

All that the part and parcel of the open Plot No.695, admeasuring 201.6/9 Sq.yds., or 168.5 Sq.mtrs., in Sy.No.229, situated at Pasumamla Village, Abdullapurmet (previously Hayathnagar) Revenue Mandal, Ranga Reddy District and bounded by:

NORTH : Plot No.696,
SOUTH : Plot No.694,
EAST : 33' Wide Road
WEST : Plot No.692.

(BY ORDER OF THE COURT)
M/s.HEMANTH PRAVEEN KUMAR
Advocate &Associates
Plot No.71, Raghavendra Nagar, Hayathnagar, Hyderabad Counsel for the Plaintiffs.

IN THE COURT OF THE HON'BLE I ADDL.JUNIOR CIVIL JUDGE-CUM-V ADDL. METROPOLITAN MAGISTRATE, RANGAREDDY DISTRICT COURT AT: L.B. NAGAR
O.S.No.849 OF 2023

BETWEEN:
1.Smt.Sharada Akenapragada Venkata, W/o.Late Akenapragada Venkata Jitendra,
2.Srikar Akenapragada Venkata, S/o.Late Akenapragada Venkata Jitendra,
3.Anish Akenapragada Venkata, S/o.Late Akenapragada Venkata Jitendra, All residents of H.No.8-4-15/1, Reddy Colony, East Hema Nagar, Boduppal, Medchal-Malkajgiri District-500092, T.S. ...Plaintiffs
AND
1.The Tahsildar, Uppal Mandal
2. All concerned ...Defendants

To,
All concerned ...Defendant No.2

PLEASE TAKE NOTICE that the Plaintiffs herein have filed the above said case against you and another seeking declaration, to declare the Plaintiffs as legal heirs for the deceased Sri Akenapragada Venkata Jitendra for the below scheduled property and the said case stands posted for your appearance**on15-03-2024 at 10.30 A.M.** either in person or through an Advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per law.

SCHEDULE OF PROPERTY

All that property Semi-finished House on Plot No.30 Western part, Plot No.30 Eastern part and Plot No.31 Western part, in Survey No.6/part, admeasuring 107 Sq.yards, or 89.45 Sq.meters and Plot No.31 part, in Sy.No.6/part admeasuring 50 Sq.yards, total admeasuring 157 Sq.yards or 131.25.Sq.meters, situated at Miyapur Village, Boduppal GP, Ghatkesar Mandal, the then Ranga Reddy District, presently under Medchal-Malkajgiri District; bounded on **North by:** Survey No.6/Part, **South by:** 25' wide Road, **East by:** Plot No.31 Part, **West by:** Plot No.30 Western Part.

//By order of the Hon'ble Court//
Sd/-
A.VEERESH KUMAR,
SRIDHAR KARANAM
ADVOCATES
Office: Flat No.101, Shree Raghav Apartments, H.No.9-1-91/92, S.D.Road, Secunderabad - 03. Ph No. 98493 84159, 92465 71195



మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ జీ.రఘు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత పుష్పగుచ్చం అందజేసి, ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ నగేష్ బాబు, శానిటేషన్ అధికారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - బడంగ్‌పేట్

కళాకారుడికి పద్మశ్రీ అవార్డు అభినందనీయం



డాక్టర్ పెండెం కృష్ణ కుమార్

నవతెలంగాణ - చైతన్యపురి

మారుమూల గ్రామీణ ప్రాంత, పేద కళాకారుడికి పద్మశ్రీ అవార్డు రావడం అభినందనీయమని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్(4 టైమ్స్), రచయిత, ప్రముఖ కళా కారులు, డాక్టర్. పెండెం కృష్ణ కుమార్ అన్నారు. జనగామ జిల్లా, దేవరుప్పుల మండలం, అప్పిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యకు పద్మశ్రీ అవార్డు వచ్చింది. ఈ మేరకు శనివారం పెండెం కృష్ణ కుమార్ సమ్మయ్య ఇంటికి వెళ్లి, అతన్ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజల ప్రభుత్వం మాటలకే పరిమితమా..?





- గత ప్రభుత్వం కేటాయించిన రూ.50కోట్ల ఎస్‌డీఎఫ్ నిధులు విడుదల చేయాలి
- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - మీర్‌పేట్

ప్రజల ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి గారు..గత ప్రభుత్వం ప్రకటించిన రూ.50కోట్ల ఎస్‌డీఎఫ్ నిధులను వెంటనే విడుదల చేయాలని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పాలక మండలి సాధారణ సమావేశం మేయర్ దుర్గాదీప్ లాల్ చౌహన్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సబితా ఇంద్రారెడ్డి మాట్లా డుతూ..ప్రజల కోసమే పని చేసే ప్రభుత్వమైతే గత ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కేటాయించిన స్పెషల్ డెవలప్మెంట్ నిధులు రూ.50కోట్లను వెంటనే విడుదల చేయాలన్నారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం గత ప్రభుత్వ హయాంలో రూ.122 కోట్ల నిధులు తీసుకురావడం జరిగిందని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకోవద్దని అన్నారు. ఇప్పటికే దాదాపు రూ.5కోట్లతో చందన చెరువు సుందరీకరణ చేశామని చెప్పారు. మరో రెండు చెరువులు(మంత్రాల చెరువు, పెద్ద చెరువు) సుందరీకరణ, క్రీడా ప్రాంగణం అభివృద్ధి కోసం రూ.80లక్షల కేటాయింపులు కార్పొరేటర్లు తీర్మానం చేశారని అన్నారు. క్రీడా ప్రాంగణంలో వివిధ క్రీడల కోర్టుల నిర్మాణానికి రూ.120లక్షల కేటాయింపు జరిగినట్లు చెప్పారు. పట్టణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పాలకవర్గంలో కార్పొరేటర్లు మొత్తం 46మంది ఉండగా..సమావేశానికి 20మంది కార్పొరేటర్లు, ముగ్గురు కో ఆప్షన్ సభ్యులు హాజరవ్వడం కొసమెరుపు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్, ఫ్లోర్ లీడర్లు కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పెండ్లికి అండగా ఉప్పల



నవతెలంగాణ -నాగోల్

ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికాలాంగుల వివాహానికి మంగళసూత్రం, మెట్టెలు, చీర గాజులను విరాళంగా అందజేసి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్తా అండగా నిలిచారు. సంగారెడ్డికి చెందిన తండ్రి లేని, నిరుపేద వికలాంగురాలు ప్రవళిక వివాహం కోసం ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉప్పల శ్రీనివాస్ గుప్త, వారి సతీమణి ఉప్పల ఫౌండేషన్ కో చైర్ పర్సన్ ఉప్పల స్వప్నలు మంగళ సూత్రం, మెట్టెలు, చీర, గాజులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో పెండ్లి కూతురు వారి కుటుంబ సభ్యులు, తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్ కుమార్, అమ్మ ఫౌండేషన్ అధినేత నాగమళ్ల అనిల్ కుమార్ అరుణ, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మెరుగు శివ కృష్ణ, తుల్జమ్మ, చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా
మాల మహానాడు విభాగం అధ్యక్షుడిగా శంకర్



నవతెలంగాణ - హస్తినాపురం

రంగారెడ్డి జిల్లా మాల మహానాడు విభాగం అధ్య క్షుడిగా హస్తినాపురానికి చెందిన చెపూరి శంకర్‌ను జాతీ య అధ్యక్షులు జి. చెన్నయ్య నియమించారు. ఈ మేరకు శనివారం మాలమహానాడు జాతీయ కార్యాలయంలో నియామకపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు తాలూక రాజేష్, గ్రేటర్ హైదరాబాద్ మాలమహానాడు అధ్యక్షులు బైండ్ల శ్రీనివాస్ , గ్రేటర్ హైదరాబాద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆదర్శ్ మౌర్య, ఖైరతాబాద్ నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షులు బూరుగు రమేష్, ఖైరతాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎల్లస్వామి, భారతీయ భీమ్ సేన రాష్ట్ర సీనియర్ నాయకులు చేపూరి. రాజు, మాల మహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రుణాలు ఇప్పిస్తామని రూ.50లక్షలు అపహరణ



- ఇద్దరు అరెస్ట్.. పరారీలో మరో ఇద్దరు..
- రూ.46లక్షలు, సెల్ ఫోన్ స్వాధీనం



నవతెలంగాణ-హయత్ నగర్

రుణాలు ఇప్పిస్తామని ఓ వ్యక్తిని మోసం చేసి 50లక్షల రూపాయలు అపహరణ చేసిన ఘటన మీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. ఎల్బీనగర్ జోన్ డీసీపీ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర, రత్నగిరి జిల్లా, రాజాపూర్ తాలుకాకు చెందిన బన్సీలాల్ శర్మకు కొంత నగదు అవసరం ఉండగా..జమీర్ నిజాం ఖలీఫ్ అనే వ్యక్తి ద్వారా ఎల్బీనగర్‌లోని మన్సూరాబాద్ ప్రెస్ కాలనీకి చెందిన దుర్గప్ప అలియాస్ దుర్గా ప్రసాద్ అలియాస్ సురేందర్ రెడ్డిని సంప్రదించాడు. 5కోట్ల రూపాయలకు ముందస్తుగా 50లక్షల రూపాయలు డిపాజిట్ చేయాలని చెప్పారు. దీంతో ఈ నెల 19న బన్సీలాల్ శర్మ మహారాష్ట్ర నుండి రూ.50లక్షలను తీసుకొని వచ్చి జిల్లెలగూడలో ఉన్న స్వాగత్ గ్రాండ్ వద్ద వేచి చూడగా.. దుర్గప్ప, అదే ప్రాంతానికి చెందిన వెంకట్ నాని అలియాస్ వెంకటేష్ వచ్చి బాధితుడిని భయభ్రాంతులకు గురి చేసి బెదిరించారు. తర్వాత బన్సీలాల్ శర్మ వద్ద ఉన్న 50లక్షల రూపాయలను తీసుకొని పరారయ్యారు. తర్వాత నిందితులు వారి ఫోన్లను స్విచ్ ఆఫ్ చేశారు. బాధితుడి వెంటనే మీర్‌పేట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు..దుర్గప్ప, ఎరుకల విజయ్ అలియాస్ అర్జున్‌లను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 46లక్షల నగదు, ఒక సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, రిమాండ్‌కు తరలించారు. మారేశ్ అలియాస్ మహేష్, వెంకటేష్ అలియాస్ వెంకట్ నానిలు పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఏసీపీ కాశీ రెడ్డి, మీర్ పేట ఇనిస్పెక్టర్ కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కలతో జాగ్రత్త..









నవతెలంగాణ - ఎల్బీనగర్

నగరంలో వీధి కుక్కలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. జీహెచ్‌ఎంసీ వెటర్నరీ విభాగం అధికారులు ఎన్ని చర్యలు చేపట్టినా కాలనీలల్లో వీధి కుక్కలు మాత్రం పెరుగుతూనే ఉన్నాయి. వీటి నివారణ కోసం ప్రతి సంవత్సరం జీహెచ్‌ఎంసీ కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్టు సమాచారం. తరచూ ప్రజలు కుక్కకాటుకు గురవుతున్నారు. అంతేకాదు కుక్కలు స్వైరవిహారం చేస్తూ చిన్నారులను వెంటాడుతూ మరి కరుస్తున్నాయి. కుక్కల బెడద నివారణ కోసం వెటర్నరీ విభాగం అనేక చర్యలు తీసుకున్న పూర్తి స్థాయిలో ఫలితాలు రావడం లేదనే అనేక ఆరోపణలు ఉన్నాయి. నాలుగు ఏండ్ల కిందట 4 లక్షల 31 వేల కుక్కలు ఉంటే ఇప్పుడు.. వాటి సంఖ్య 7.5 లక్షలకు చేరినట్లు తెలిసింది. ఓ లెక్కల ప్రకారం నగరంలో 10 లక్షల పైగా కుక్కలు ఉన్నట్లు ఒక అంచనాకు వచ్చారు.

జీహెచ్‌ఎంసీ ఎల్బీనగర్ జోన్‌లో కుక్కల నివారణ కోసం వెటర్నరీ విభాగం నడుం బిగించింది. ప్రైవేటు వెటర్నరీ వైద్యులను ఏర్పాటు చేసి వ్యాక్సిలేషన్, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు కూడా చేస్తున్నారు. అంతేకాదు కాలనీలో ఉన్న కుక్కలను తీసుకెళ్లి బండ్లగూడలోని కుక్కల సంరక్షణ కేంద్రానికి తరలిస్తున్నారు. అక్కడ వాటికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసి అనంతరం వారం రోజులు కుక్కలకు కావాల్సిన ఆహారాన్ని అందిస్తున్నారు. కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేస్తున్నప్పటికీ వాటి సంఖ్య మాత్రం తగ్గడం లేదు. రోజు రోజుకూ పెరుతూనే ఉన్నాయి.

వేసవి దృష్టా కుక్కల కోసం నీటి తొట్లు..

వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని కుక్కలు ప్రజలకు కరవకుండా ఉండడం కోసం..వాటికి కాలనీలలో ఆహారం, తాగునీటి తొట్లను ఏర్పాటు చేస్తున్నారు. కుక్కలు ఎండా కాలం మాంసాహారం భుజించడంతో విపరీతమైన దాహం వేస్తుంది. ఈ క్రమంలో వాటికి నీరు దొరకకపోవడంతో ప్రజలకు వెంటపడి మరి కరుస్తున్నాయి. హెూటల్లు రెస్టారెంట్లు మిగిలిన ఆహారాన్ని చెత్త కుప్పలలో వేయడం వలన కుక్కలు వాటిని భుజించి, సైరవి హారం చేస్తున్నాయి. తరచూ సోమవారం కుక్క కాటుకు ఎక్కువ మంది గురవుతున్నా రు. ఎల్బీనగర్ జోన్‌లో కాప్రా, ఉప్పల్, హయత్ నగర్, ఎల్బీనగర్, సరూర్ నగర్, ఐదు సర్కిళ్లలో కుక్కల కోసం తాగునీటి తోట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఎల్బీనగర్ జోనల్ ఏడీ రంజిత్ తెలిపారు.

కుక్కల వైపు తీక్షణంగా చూడొద్దు..

వేసవికాలంలో కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలి. కుక్కలను కర్రతో కొట్టడం చేయకూడదు. వాటి వద్దకు పోకూడదు. కుక్కల వైపు తీక్షణంగా చూడొద్దు. వేసవిలో కుక్కలకు దాహం వేసి నీళ్ల దొరకనప్పుడు వాటికి కోసం వస్తుంది. ఈ క్రమంలోనే మనుష్యులను కుక్కలు వెంటపడి మరి కరుస్తున్నాయి. ఎల్బీనగర్ జోనల్ పరిధిలో జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో కాలనీలో కుక్కల కోసం నీటి తొట్లను ఏర్పాటు చేసి తాగునీరు అందిస్తున్నాం.

వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ రంజిత్



ఇప్పటివరకు 39,437 కుక్కలకు ఆపరేషన్లు..

ఎల్బీనగర్ జోనల్ పరిధిలో ఇప్పటివరకు 39,437 కుక్కలకు ఆపరేషన్లు చేసినట్లు వెటర్నరీ అధికారులు తెలిపారు. ఆపరేషన్ చేయాల్సిన కుక్కలు ఇంకా ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. కాప్రా సర్కిల్‌లో 4,405 కుక్కలు, ఉప్పల్ సర్కిల్ పరిధిలో 2320, హయత్ నగర్ సర్కిల్‌లో 11,352, ఎల్బీనగర్ సర్కిల్‌లో 3,488 కుక్కలు ఉన్నట్లు సమాచారం. సరూర్ నగర్‌లో ఆపరేషన్ చేయని 2,820 కుక్కలు ఉన్నాయి. మొత్తంగా 24,385 కుక్కలకు ఇంకా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయాల్సి ఉందన్నారు. ఈ ఆపరేషన్లు పూర్తయితే కుక్కల ఉత్పత్తి ఘననీయంగా పడిపోతుందని డాక్టర్ రంజిత్ తెలిపారు.







కళ్యాణ మహోత్సవంలో దేప దంపతులు



నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణపురం డివిజన్‌లోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ధర్మాధికారి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో శనివారం శివపార్వతి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దేప రేఖ, దేప భాస్కర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో హరి హర శర్మ, శివ, శ్రీధర్, ఆనంద్, సంతోష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి'



నవతెలంగాణ - మీర్ పేట్

చిన్నప్పటి నుండే విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని నారాయణ విద్యాసంస్థల డీజీఎం గోపాల్ రెడ్డి అన్నారు. మీర్‌పేట్ నారాయణ ఐఐటీ ఒలంపియాడ్ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం రవీందర్, ఆర్ అండ్ డి శివరంజని, మహేశ్వరి, మీనా, ప్రిన్సిపల్ బాబ్జి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - సంతోష్‌నగర్

ఈ నెల 28న నిర్వహించే ఛలో వరంగల్ ఏఐవైఫ్ రాష్ట్ర సదస్సు గోడ పత్రికను సింగరేణి కాలనీలో శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో షేక్.మహమూద్ ఏఐవైఫ్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్, చిట్టి, హసీన, రేష్మ, ఆఫ్రీన్, విజయ్, చోటు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై దృష్టిపెట్టి ప్రజల్లోకి వెళ్లేవాళ్లం

- నేడు అవినీతి డబ్బులతో గెలవాలని చూస్తున్నారు
- కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి పర్షోత్తం రూపాలా

నవతెలంగాణ- నాగోల్

40 ఏండ్లుగా రాజకీయంలో ఉన్నానని, గతంలో ప్రజా సమస్యలపై దృష్టిపెట్టి ప్రజల్లోకి వెళ్లి, ఓట్లు పొంది గెలిచేవారమని కానీ.. నేడు అవినీతి డబ్బులతో ప్రజలను మభ్యపెట్టి గెలవాలని చూస్తున్నారని కేంద్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి పర్షోత్తం రూపాలా అన్నారు. తెలంగాణ బీజేపీ నిర్వహిస్తున్న విజయ సంకల్ప యాత్రలో భాగంగా నాగోలు డివిజన్‌లోని కాత్యాయని గార్డెన్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో బీజేపీ జాతీయ నాయకులు మురళీధర్ రావుతో కలిసి ఆయన మాట్లాడారు. కార్యకర్తల్లో మనోబలం నింపడానికే తెలంగాణ వ్యాప్తంగా విజయ సంకల్ప యాత్రలను జరుపుతున్నామని చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ పార్టీ అభ్యర్థుల ఎంపికలో ఆలస్యం చేయడం వలనే తెలంగాణలో నష్టపోవడం జరిగిందని, ఈసారి అలా జరగకుండా చూస్తున్నామని అన్నారు. దేశంలో 120 వెనుకబడిన జిల్లాలు, గ్రామాలను ఎన్నుకొని అక్కడ ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని తెలిపారు. మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మత్స్య సంపద అభివృద్ధిలో 38వేల కోట్ల పెట్టుబడులు పెట్టారని.. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఈ ప్రభుత్వం అభివృద్ధి చేసిందని కొనియాడారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ నాథ్ యాదవ్ ,రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి చింతల సురేందర్ నాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



వేసవి ప్రారంభమయింది. రాత్రి వేళల్లో ఎంత చల్లగా ఉన్నా, మధ్యాహ్న సమయానికి భానుడు భగభగమంటున్నాడు. ఈ వేడి నుండి తట్టుకునేందుకు చల్లని పానీయాలు తాగుతుంటాం. అయితే అవి మజ్జిగ, లెమన్ వాటర్, ఫ్రూట్ జ్యూస్ లాంటివి కాకుండా కూల్‌డ్రింక్స్ వైపు ఎక్కువ శాతం మొగ్గు చూపుతుంటారు. ఈ కూల్ డింక్స్ తాగని వారు అరుదుగా ఉంటారు. తియ్యతియ్యగా.. చల్లచల్లగా.. ఉండే ఈ శీతల పానీయాలు ఆరోగ్యానికి మంచిది కాదు. వీటి వల్ల కలిగే అనర్థాలేంటో తెలుసా..?

తగ్గిస్తేనే మంచిది..



- కూల్ డ్రింక్స్‌లో స్వీట్ సోడా ఎక్కువగా ఉంటుంది. సాధారణంగా రుచి కోసమే ఎక్కువ మంది శీతల పానీయాలు తాగుతుంటారు. వీటి వల్ల ఎలాంటి ఉపయోగం ఉండకపోగా ఆరోగ్యానికి హాని చేస్తాయి.
- ఈ కూల్ డ్రింక్స్‌లో అత్యధిక స్థాయిలో చక్కెర ఉంటుంది. ఇది శరీరంపై తీవ్ర ప్రభావం చూపుతుంది.
- ఓ అధ్యయనం ప్రకారం కూల్ డ్రింక్స్ తాగిన వారిలో ఒబెసిటీ (ఊబకాయం) సమస్యలు పెరుగుతాయి.
- కూల్ డ్రింక్స్ ఎప్పుడో ఒకసారి తాగితే పెద్దగా ఇబ్బంది ఉండదు. కానీ తరచూ తాగితే గుండె సంబంధ వ్యాధులు కూడా వస్తాయి.
- శీతల పానీయాలతో ఎసిడిటీతో పాటు జీర్ణ సంబంధ సమస్యలు కూడా వచ్చే ప్రమాదముంది. గ్యాస్ట్రిక్ సమస్యలతో ఇబ్బంది పడతారు.
- కూల్ డ్రింక్స్ ఎక్కువ తాగే వారిపై సర్వే చేయగా.. వారిలో ఎక్కువ మంది అనారోగ్య సమస్యలకు గురయినట్లు అధ్యయనంలో తేలింది. అందుకే కూల్ డ్రింక్స్‌కు దూరంగా ఉండడం మంచింది.

సవాలుగా స్వీకరించండి





నేరస్థులను అదుపులో ఉంచడం అంటే మామూలు విషయం కాదు. అదొక పురుషాధిక్య ప్రపంచం. అలాంటి చోట మహిళా ఐపీఎస్ అధికారి తన సత్తా చాటడం అంటే అంత సులభం కాదు. అయితే బీహార్‌కు చెందిన మొదటి మహిళా ఐపీఎస్ అధికారి అది సాధ్యమే అని రుజువు చేశారు. ఆమే మంజరీ జరుహర్. భారతదేశంలోని మొదటి ఐదుగురు మహిళా పోలీసు అధికారులలో ఈమె కూడా ఒకరు. ఆమె అందించిన మెరిటోరియస్ సర్వీస్‌కు గాను భారత ప్రభుత్వం నుండి పోలీసు పతకం, రాష్ట్రపతి పోలీసు పతకాన్ని కూడా అందుకున్నారు. అంతే కాదు ఆమె రచించిన 'మేడమ్ సర్' అనే పుస్తకం ద్వారామహిళలు నాయకత్వ స్థాయికి ఎదిగేందుకు అవసరమైన స్ఫూర్తినిచ్చారు.

'నాయకులు అంటే క్రమశిక్షణ, సమగ్రత, విలువలు, నైతికతతో నడిచే వారు. సరైన నిర్ణయాలు తీసుకోవడం, జట్టు సభ్యులకు దిశానిర్దేశం చేయడం, వారికి సరైన మార్గాన్ని చూపడం' అంటున్నారు మంజరీ. భారతదేశంలోని ఇతర అమ్మాయిల మాదిరిగానే మంజరి కూడా చిన్నతనం నుండి ఆదర్శ గృహిణిగా పెరిగారు. నలుగురు తోబుట్టువులలో ఈమె పెద్దది. మంజరి ఓ స్కూల్‌కి వెళ్లి ఎంబ్రాయిడరీ నేర్చుకుంది. పాఠశాలలో కూతురు మంచి ప్రతిభ కనబరుస్తుందని తెలుసుకున్న తల్లి ఆమెకు కుట్టడం, వంట చేయడంతో పాటు ఆదర్శ గృహిణిగా ఎలా ఉండాలనే లక్షణాలను చక్కగా నేర్పించారు.

ఎవరిపై ఆధారపడకుండా...

'ఉద్యోగం పొందడానికి అవసరమైన నైపుణ్యాలు ఏవీ నాకు ఇంట్లో నేర్పలేదు. గృహిణిగా చేయవలసినవి మాత్రం నేర్చుకుంటే మంచి భర్త దొరుకుతాడని అమ్మ నాకు ఎప్పుడూ చెబుతుండేది' అని మంజరి గుర్తు చేసుకున్నారు. 19 ఏండ్ల వయసులో ఆమెకు వివాహం జరిగింది. 'కొన్ని కారణాల వల్ల ఆ వివాహ బంధం కొనసాగలేదు. అయితే అదే జీవితం పట్ల నా విధానాన్ని మార్చింది. నా తల్లిదండ్రులపై ఆధారపడకుండా నా జీవితానికి నేనే బాధ్యత వహించాలని నిర్ణయించుకున్నాను. నాకు తెలిసిన చాలా మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఉన్నారు. ఇవి గౌరవప్రదమైన ఉద్యోగాలు అని తెలిసి ఐపీఎస్‌కి ప్రిపేర్ అవ్వాలని నిర్ణయించుకున్నాను' అని మంజరి చెప్పారు.

మొదటి మహిళా అధికారిగా...

ఆమె ఢిల్లీ వెళ్లి సివిల్ సర్వీసెస్ ఎంట్రన్స్ ఎగ్జామ్‌కు ప్రిపేర్ కావడానికి ఓ స్టడీ సర్కిల్‌లో చేరారు. అలా ప్రయత్నించి 1976లో బీహార్ నుండి మొదటి మహిళా ఐపీఎస్ అధికారిగా, భారతదేశంలోని మొదటి ఐదుగురు మహిళా పోలీసు అధికారులలో ఒకరిగా అర్హత సాధించారు. ఆమె తన కెరీర్‌లో ముందుకు సాగడానికి కారణమైన దాని గురించి మాట్లాడుతూ 'నా కెరీర్ మొత్తంలో స్త్రీల దుస్థితి, ముఖ్యంగా మహిళలు పితృస్వామ్య సమాజానికి బాధితులైనప్పుడు ఎదుర్కొన్న క్రూరమైన పద్ధతులు నాపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. ఆ అమ్మాయిల కండ్లు నిత్యం నన్ను వెంటాడుతున్నట్లుగా ఉండేవి. ఆ చూపులు తమకు న్యాయం చేయమంటూ నన్ను ప్రేరేపించేది.

గుర్తును మిగిల్చిన ఓ కేసు

బీహార్‌లోని దానాపూర్‌లో ఏఎస్‌పీగా మంజరి మొదటి నియామకం. అక్కడ ఆమె పూర్తిగా కాలిపోయిన ఒక యువతి మృతదేహాన్ని చూసింది. దానిపై విచారణ చేస్తే అత్తమామలు ఆమెను చంపేసి మృతదేహాన్ని పడేయడం కోసం నదికి తీసుకువెళుతున్నట్టు తేలింది. తన తల్లిదండ్రులకు కొంతకాలంగా ఆ మహిళ పంపిన అనేక లేఖలను మంజరీ విచారణా సమయంలో గుర్తించింది. యువతిని భర్త, అత్తమామలు ఎలా చిత్రహింసలకు గురిచేశారో ఆ లేఖల్లో స్పష్టంగా ఉంది. తెలియజేశాయి. 'ఈ అమ్మాయి చాలా పేద కుటుంబం నుండి వచ్చింది. అదనపు కట్నం కోసం అత్త కుటుంబం ఆమెను చిత్ర హింసలకు గురి చేసి హత్య చేశారు. ఈ విషయం ఆమె తండ్రి నాకు చెప్పారు' అని మంజరి తెలిపారు. హత్య కేసులో మృతురాలి అత్తమామలు కస్టడీలో ఉండగా, మహిళ తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్‌కు వచ్చి కేసును ఉపసంహరించుకోవాలని మంజరిని వేడుకున్నారు. దానికి బాధితురాలి తల్లిదండ్రులు చెప్పిన కారణం మంజరిని షాక్‌కి గురి చేసింది. 'ఇన్ని దశాబ్దాల తర్వాత కూడా ఆ వృద్ధుడు తన చేతులు ముడుచుకుని, కన్నీళ్లు కార్చుకుంటూ, పేద తండ్రి తన మరో కూతురిని ఆ హంతకుడు వివాహం చేసుకోవడానికి అంగీకరించాడని చెప్పారు. అందుకే అల్లుడిని విడుదల చేయమని నన్ను వేడుకున్నాడు. ఈ ఘటన నాకు ఇప్పటికీ గుర్తుంది. వాస్తవానికి శిక్ష నుండి తప్పించుకోవడానికి నిందితుల మోసపూరిత పథకం ఇది. అయితే న్యాయం పట్టాలు తప్పడాన్ని నేను అనుమతించలేను' అంటూ మంజరి తాను రచించిన పుస్తకంలోని ఒక సంఘటన గురించి వివరించారు.

ఇప్పుడు కూడా అదే పరిస్థితి ఉందా?


గ్రామీణ భారతదేశంలో పరిస్థితులు చాలా మారాయని ఆమె కచ్చితంగా చెప్పలేకపోతున్నారు. కానీ చట్టం మరింత కఠినంగా మారిందని, సెక్షన్ 498ఏ మహిళలకు కొంత ఉపశమనం కలిగించిందని ఆమె అభిప్రాయపడ్డారు. అయితే మహిళలు చిత్రహింసలకు గురైన తర్వాత మాత్రమే ఈ సెక్షన్ స్త్రీకి ఉపశమనం ఇస్తుంది అంటున్నారు. 'మన సమాజంలో స్త్రీల బాధలు ఇంకా కొనసాగుతున్నాయి' అని ఆమె నొక్కి చెబుతున్నారు.

సొంత అనుభవాల సమాహారమే

వృత్తి రీత్యా తన సొంత అనుభవంలో ఎదురైన మహిళా జీవితాలనే 'మేడమ్ సర్' పేరుతో పుస్తకంగా తీసుకొచ్చిన మంజరి పితృస్వామ్య కట్టుబాట్లు, సంప్రదాయాల వల్ల బాధితులుగా భావిస్తున్న మహిళలందరికీ 'మీ జీవితంలో ఏదైనా తప్పు జరిగితే దాన్ని సవాలుగా స్వీకరించి అధిగమించండి. ఆ సంఘటనతో బాధపడుతూ, అవమానానికి గురయ్యామని విసుగు చెందకండి. జీవితంలో ఇంకేమి చేయలేమని నిరుత్సాహ పడకండి. మీలోని ప్రతికూల ఆలోచనలను వెనక్కు నెట్టేసి జీవితంలో ముందుకు సాగండి' అంటూ సూచిస్తున్నారు.

'మేడమ్ సర్' గురించి

ఇందులోని 'నమస్కారం' అనే దాని వెనక ఉన్న కథ గురించి మాట్లాడుతూ 'నేడు మహిళా అధికారులను చూస్తే దృష్టిలో కొంత మార్పు వచ్చింది. 1970లలో యూనిఫాంలో ఉన్న స్త్రీని చూడటం చాలా మందికి జీర్ణించుకోవడానికి ఒక చేదు మాత్రగా ఉండేది. అప్పట్లో ఖాకీ షర్ట్-ప్యాంట్, బెల్ట్, క్యాప్ ధరించి ఉన్న స్త్రీని చూసినప్పుడు పురుషులకు ఎలా స్పందించాలో తెలిసేది కాదు. అధికారిగా ఓ మహిళ ఉండడంతో ఒక విచిత్రమైన గందరగోళానికి గురయ్యేవారు. ఆ రోజుల్లో అధికారులను వారి జూనియర్లు ఎల్లప్పుడూ 'సాహెబ్', 'హుజూర్' అని చాలా గౌరవంగా సంబోధించేవారు. కానీ మహిళా అధికారిని ఏమని పిలవాలి? ఇక్కడే సమస్య ముందుకు వచ్చింది. దీనికి పరిష్కారంగానే నేను 'మేడమ్ సర్,' అనే పదాన్ని సృష్టించాను. అదే పేరుతో పుస్తకాన్ని రచించాను' అని మంజరి పంచుకున్నారు.



ముస్లిం వివాహాలు విడాకుల చట్టం రద్దు

(మొదటిపేజీ తరువాయి)

అవసరం లేదని, అది ఐచ్ఛికమని ఈ చట్టం చెబుతోందని, అందుకే దానిని రద్దు చేశామని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు.

కాగా చట్టం రద్దుతో అసోంలోని 94 మంది ముస్లిం వివాహ రిజిస్ట్రార్ల నుండి ప్రభుత్వానికి చెందిన జిల్లా కమిషనర్లు, జిల్లా రిజిస్ట్రార్లు వివాహ, విడాకుల నమోదు రికార్డులను స్వాధీనం చేసుకుంటారు. ముస్లిం వివాహ రిజిస్ట్రార్లకు ఏకమొత్తంలో రెండు లక్షల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లిస్తారు. 1935వ సంవత్సరపు చట్టం రద్దు నేపథ్యంలో ప్రత్యేక వివాహాల చట్టం కింద ముస్లిం వివాహాలను నమోదు చేస్తామని మంత్రి బారువా చెప్పారు. యూసీసీ బిల్లును ఉత్తరాఖండ్ శాసనసభ ఇటీవలే ఆమోదించింది. అసోంలో కూడా యూసీసీ బిల్లును తీసుకొస్తామని బీజేపీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. ముఖ్యమంత్రి బిశ్వ శర్మ దీనిని ఓ ఎన్నికల ప్రచారాంశంగా మార్చేశారు. రాష్ట్రంలో బహుభార్యత్వాన్ని నిషేధిస్తామని కూడా ఆయన ప్రచారం చేశారు. ఇది ముస్లిం పర్సనల్ లాపై దాడి చేయడమేనని పరిశీలకులు వ్యాఖ్యానించారు. యూసీసీ బిల్లు నుండి ఆదివాసీలను మినహాయిస్తామని కూడా బిశ్వ శర్మ చెప్పారు. ఉత్తరాఖండ్ యూసీసీ బిల్లు కూడా ఆ రాష్ట్రంలోని గిరిజనులను దాని పరిధి నుండి తొలగించింది. గుజరాత్‌లోని బీజేపీ సర్కారు సైతం యూసీసీ బిల్లును రూపొందించింది. త్వరలోనే దానిని రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టబోతోంది. భారతీయ ముస్లింల ప్రాథమిక హక్కులను యూసీసీ ఉల్లంఘిస్తోందని మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ సహా పలువురు నేతలు ఆరోపించారు.

జులై 1 నుంచి అమల్లోకి

(మొదటిపేజీ తరువాయి)

తరువాత, డిసెంబరులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్రవేశారు. ఆ తరువాత చట్టాలుగా మారాయి. జాతీయ భద్రతకు ప్రమాదకరమైన టెర్రరిజం, కొట్టిచంపడం వంటి నేరాలకు కఠిన శిక్షలను ఈ చట్టాలు నిర్దేశిస్తున్నాయి. ఏడేండ్లు, అంతకు పైబడి శిక్ష పడిన నేరాల్లో ఫోరెన్సిక్ తప్పనిసరని ఈ చట్టాలు చెబుతున్నాయి. భారతీయ న్యాయ సంహితలో 20 కొత్త నేరాలు చేర్చగా, ఐపీసీలో ఉన్న 19 నిబంధనలను తొలగించారు. 33 నేరాల్లో జైలు శిక్షను పెంచారు. 83 నిబంధనల్లో జరిమానా పెంచగా.. 23 నేరాల్లో తప్పనిసరి కనీస శిక్షను ప్రవేశపెట్టారు. ఆరు నేరాల్లో సమాజసేవను శిక్షగా మార్చారు.

ఉపసంహరించుకోవాలి : ఏఐఆర్టీడబ్ల్యూఎఫ్

కేంద్ర ప్రభుత్వం కొత్తగా రూపొందించిన మూడు చట్టాల అమలు నిర్ణయాన్ని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్టీడబ్ల్యూఎఫ్) తీవ్రంగా ఖండించింది. ఇది తన హామీ నుంచి వెనక్కి వెళ్లి దేశ ప్రజలను మోసం చేయడమేననీ, డ్రైవర్లను బాధితులుగా చేయడం తప్ప మరొకటి కాదని పేర్కొంది. నోటిఫికేషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మయ్య ప్రకటన విడుదల చేశారు. సంఘం ఆఫీస్ బేరర్లు, వర్కింగ్ కమిటీ సమావేశాలు ఫిబ్రవరి 27, 28 తేదీల్లో తిరువనంతపురంలో జరగనున్నాయని, కార్యాచరణతో సహా ఈ అంశంపై చర్చిస్తామని తెలిపారు. రోడ్డు రవాణా కార్మికులు, భాగస్వామ్యదారులందరూ నోటిఫికేషన్‌ను రద్దు చేయడానికి కార్యాచరణ కార్యక్రమానికి సిద్ధంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

చెరువులో ట్రాక్టర్ పడి 22 మంది మృతి

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. కాగా ఈ ప్రమాదం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. మరణించినవారి కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున యుపి ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. క్షతగాత్రులకు రూ.50 వేలు చొప్పున సాయాన్ని ప్రకటించింది. ఈ ఘోర ప్రమాదం పట్ల సీపీఐ(ఎం) తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ మేరకు సామాజిక మాధ్యమాల్లో ఆ పార్టీ ఒక ప్రకటన పోస్టు చేసింది. తీర్థయాత్రకు వెళ్తున్న యాత్రికులు ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరమని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు సిపిఎం పేర్కొంది. క్షతగాత్రులందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది.

అభివృద్ధే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

ప్రయివేట్ పరిశ్రమకు భారీ నీటి పారుదల శాఖమంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. తమ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేస్తోందన్నారు. ఇప్పటికే కొన్ని హామీలు అమలు చేశామన్నారు. ఈనెల 27న 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ.500 గ్యాస్ సిలిండర్ పథకాలు అమలు చేస్తామన్నారు. అంతేగాకుండా మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాలకతీతంగా ప్రజలందరికీ సంక్షేమపథకాలు అందేలా చూస్తామన్నారు. మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలను మోసం చేశారన్నారు. ఏ ఒక్క అభివృద్ధి పనీ సరిగ్గా జరగలేదన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. రాగ్యానాయక్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని రూ.37.7 కోట్లతో నిర్మిస్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కృష్ణాజలాలపై నిర్లక్ష్యం వహించిందన్నారు.



దొండపాడు గ్రామంలో నిర్మిస్తున్న ఇన్నోవేరా లైఫ్‌సైన్స్ పరిశ్రమలో స్థానికులకు ఉద్యోగాలు అవకాశాలు కల్పించాలని నిర్వాహకులను కోరారు.

మార్గమధ్యలో మంత్రులు కిష్టాపురం రైతు గోవిందరెడ్డి పొలంలో మిర్చి ఏరుతున్న కూలీల వద్దకు వెళ్లి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేసిన, చేస్తున్న పథకాలను వారికి వివరించారు. పీఆర్ పరిశ్రమ నుంచి కిష్టాపురం గ్రామపంచాయతీ వరకు రూ.20 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ రాహుల్‌హెగ్డే, ఆర్డీఓ జగదీశ్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు, ఏహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ అప్పిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

కంచుకోట 'ఇండియా'

(మొదటిపేజీ తరువాయి)

వస్తుందని క్షత్రియ హిందువులు అనుమానిస్తున్నారు. 1988లో వీరభద్ర సింగ్ పాలన ముగిసిన తర్వాత రాష్ట్రంలో ఠాకూర్ల ప్రాబల్యం తగ్గిపోయింది. 2000-2002 మధ్య రాజ్‌నాథ్ సింగ్ ముఖ్యమంత్రిగా పనిచేసినప్పటికీ ఆయన ఠాకూర్లకు ఒరగబెట్టిందేమీ లేదు. రాష్ట్ర జనాభాలో ఠాకూర్లు 8శాతం వరకూ ఉన్నారు. 2017లో యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రి అయినప్పుడు వారంతా ఎంతో సంతోషపడ్డారు. అయితే ఇప్పుడు యోగిని తప్పిస్తారన్న వార్తలు వస్తుండడంతో ఠాకూర్లు బీజేపీకి దూరమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. యోగి ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదని బ్రాహ్మణులు కూడా గుర్రుగా ఉన్నారు. ఇప్పుడు వీరిలో ఓ గణనీయమైన భాగం తిరిగి కాంగ్రెస్ వైపుకు వెళ్లే అవకాశం ఉంది. కుర్మీ కులానికి చెందిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఇప్పుడు ఎన్డీఏలో ఉండడంతో యూపీలోని వారి ఓట్లన్నీ తనకే వస్తాయని బీజేపీ గంపెడాశలు పెట్టుకుంది. అయితే ఉత్తరప్రదేశ్‌లో ఉంటున్న కుర్మీలపై నితీష్ ప్రభావం చూపే అవకాశం ఏ మాత్రం లేదు. పైగా కుర్మీలకు, బీజేపీలోని అత్యంత వెనుకబడిన కులాల వారికి మధ్య ఒప్పందాలు ఇంకా కార్యరూపం దాల్చలేదు.

ఈ రాష్ట్రాలో మెరుగుపడితే...

ఈశాన్య రాష్ట్రాల్లోని 25 స్థానాలతో పాటు జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లో బీజేపీకి గతంలో కంటే సంఖ్యాబలం పెరిగే అవకాశాలేవీ లేవు. ఇప్పటికే ఆ రాష్ట్రాల్లో బీజేపీకి సంతృప్తికర స్థాయిలో సీట్లు ఉన్నాయి. ఒడిసాలో బిజూ జనతాదళ్ ప్రభుత్వం అధికారంలో ఉండగా అక్కడ బీజేపీ బలం పెరిగే సూచనలేవీ కన్పించడం లేదు.

ఇండియా కూటమి రాబోయే రోజుల్లో జమ్మూకాశ్మీర్, ఇతర కేంద్ర పాలిత ప్రాంతాలు, హిమాచల్ ప్రదేశ్, ఈశాన్య రాష్ట్రాల్లో బలాన్ని పెంచుకోగలిగితే ఎన్డీఏను 240 స్థానాలకు పరిమితం చేయడం పెద్ద కష్టమేమీ కాదు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలు 200కు పైగా స్థానాల్లో ముఖాముఖి తలపడబోతున్నాయి. ఈ స్థానాల్లో కాంగ్రెస్ తన పనితీరును మరింత మెరుగుపరచుకోవాల్సి ఉంటుంది. అప్పుడే బీజేపీని మెజారిటీకి దూరం చేయగలుగుతుంది. అయోధ్యలో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి, బాలరాముడి ప్రాణప్రతిష్ట చేసినప్పటికీ దానివల్ల హిందీ రాష్ట్రాల్లో బీజేపీ బలం పెరిగే అవకాశాలేవీ లేవు. పైగా ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో ప్రధాని మోడీ అంతా తానై వ్యవహరించడాన్ని కొందరు హిందువులు జీర్ణించుకోలేకపోతున్నారు. అధిక ధరలు, నిరుద్యోగం, మత-జాతి విద్వేషాలు, అవినీతి, వ్యవసాయ సంక్షోభం...వంటి సమస్యలు ఎన్డీఏను మరింత బలహీనపరుస్తున్నాయి.

రైతుల హక్కులను ఉల్లంఘిస్తున్నాయి

న్యూఢిల్లీ : శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతుల హక్కులను కేంద్రం, కొన్ని రాష్ట్రాలు ఉల్లంఘిస్తున్నాయని పేర్కొంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. అనేక రైతు సంఘాలు తమ పంటలకు కనీస మద్దతు ధర (ఎమ్మెస్పీ) కోసం చట్టపరమైన హామీని, స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలని కోరుతూ నిరసనలకు పిలుపునిచ్చిన తర్వాత, కేంద్రం, కొన్ని బీజేపీ పాలిత రాష్ట్రాలు బెదిరించే ధోరణిలో ఆదేశాలు జారీ చేసి దేశ రాజధాని సరిహద్దులను పటిష్టం చేశాయని పిటిషన్ పేర్కొన్నది. "శాంతియుత నిరసనలతో అన్యాయానికి గురవుతున్న రైతుల ప్రయోజనాల కోసం పిటిషనర్ మాండమస్ రిట్‌ను కోరుతున్నారు" అని సిక్కు ఛాంబర్ ఆఫ్ కామర్స్ మేనేజింగ్ డైరెక్టర్ అగ్నోస్టోస్ థియోస్ దాఖలు చేసిన పిటిషన్‌లో తెలిపారు. కొంతమంది నిరసనకారులను బలవంతంగా అరెస్టు చేశారనీ, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు అదుపులోకి తీసుకున్నాయని పిటిషన్‌లో ఆరోపించారు. సోషల్ మీడియా ఖాతాలను నిరోధించడం, ట్రాఫిక్‌ను మార్చటం, రోడ్లను నిరోధించటం వంటి నిషేధ చర్యలను కేంద్రం అనవసరంగా అమలు చేసిందని వివరించారు. హర్యానా, పంజాబ్, యూపీ, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు రైతులపై టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లు, పెల్లెట్లు ప్రయోగించడం వంటి దూకుడు, హింసాత్మక చర్యలను అమలు చేశాయనీ, వారికి తీవ్ర గాయాలయ్యాయని పిటిషనర్ ఆరోపించారు. బాధిత రైతులు, వారి కుటుంబాలకు తగిన నష్టపరిహారంతో పాటు, పోలీసుల మానవ హక్కుల ఉల్లంఘనపై నివేదిక ఇవ్వాలని పిటిషన్‌లో కోరారు.

పటిష్టంగా అమలు చేయండి

- అధికారుల బదిలీల పాలసీపైరాష్ట్రాలు, యూటీలకు కేంద్ర ఎన్నికల సంఘం లేఖ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అధికారుల బదిలీ విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీఐ)ఆదేశించింది. ఈ మేరకు ఈసీఐ జాయింట్ డైరెక్టర్ అనుజ్ చందక్ శనివారం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఒకే పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని పక్క జిల్లాల్లో అధికారులను బదిలీ, పోస్టింగ్ చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. కేవలం రెండు పార్లమెంట్ నియోజక వర్గాలు ఉన్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మినహా...

అన్ని రాష్ట్రాలు బదిలీ చేయబడిన అధికారులు అదే నియోజక వర్గంలో పోస్టింగ్ పొందకుండ చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. బదిలీ విధానాన్ని స్ఫూర్తితో అమలు చేయాలని మభ్య పెట్టే దిశలో ఉండకూడదని పునరుద్ఘాటించింది. ఇప్పటికే చేపట్టిన బదిలీల్లోనూ ఇదే విధానాన్ని అమలు చేయాలని స్పష్టం చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం... వారి సొంత జిల్లాలో పోస్టింగ్ పొందిన లేదా ఒక స్థలంలో మూడేండ్లు పూర్తి చేసిన అధికారులందరినీ వెంటనే బదిలీ చేయాలని వెల్లడించింది.

పొత్తు కుదిరింది

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) మధ్య పొత్తు కుదిరింది. ఢిల్లీ సహా గుజరాత్, హర్యానా, చండీగఢ్, గోవాలో సీట్ల సర్దుబాటు ఓ కొలిక్కి వచ్చింది. సీట్ల సర్దుబాటుపై పలు దఫాల చర్చల అనంతరం ఇరు పార్టీలూ ఒప్పందానికి వచ్చాయి. ఈ మేరకు ఐదు రాష్ట్రాల్లో కలిసి పోటీ చేస్తున్నట్టు శనివారం అధికారికంగా ప్రకటించాయి. శనివారం నాడిక్కడ కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో కాంగ్రెస్, ఆప్ నేతలు సంయుక్తంగా మీడియా సమావేశంలో వెల్లడించారు. మొత్తం ఐదు రాష్ట్రాల్లో కాంగ్రెస్-ఆప్ కలిసి పోటీ చేస్తున్నట్టు ప్రకటించాయి. దేశ రాజధాని ఢిల్లీలో మొత్తం ఏడు లోక్‌సభ స్థానాలకు గానూ అధికార ఆప్ నాలుగు స్థానాల్లో పోటీ చేయనుంది. మూడు స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేస్తుంది. పశ్చిమ ఢిల్లీ, దక్షిణ ఢిల్లీ, తూర్పు ఢిల్లీ, న్యూఢిల్లీలో ఆప్ పోటీ చేయనుంది. ఇక కాంగ్రెస్ నార్త్ ఈస్ట్ ఢిల్లీ, నార్త్ వెస్ట్ ఢిల్లీ, చాందినీ చౌక్ స్థానాల్లో బరిలో ఉంటుందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముకుల్ వాస్నిక్ వెల్లడించారు.గుజరాత్‌లో 26 లోక్‌సభ స్థానాలకు గానూ కాంగ్రెస్ 24 స్థానాల్లో పోటీ చేయనుంది. ఆప్‌కు రెండు స్థానాలు కేటాయించారు. భరూచ్, భావ్‌నగర్‌లో ఆప్ అభ్యర్థులు పోటీ చేయనున్నారు. అదేవిధంగా హర్యానాలో మొత్తం 10 లోక్‌సభ స్థానాలకు గానూ కాంగ్రెస్‌కు 9 స్థానాల్లో పోటీకి దిగనుంది. ఆప్ ఒక్కస్థానం కురుక్షేత్రలో బరిలో నిలవనుంది. గోవా, చండీగఢ్ లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్ మాత్రమే పోటీలో నిలిచేలా ఒప్పందం కుదిరినట్టు ముకుల్ వాస్నిక్ తెలిపారు. గోవాలో ఉన్న రెండు లోక్‌సభ నియోజకవర్గాలు, చండీగఢ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పోటీ చేయనుంది.

పంజాబ్‌లో పొత్తు లేనట్లే

మరోవైపు పంజాబ్‌లో ఇరు పార్టీల మధ్య ఎలాంటి పొత్తు ఉండబోదని ఆప్ చీఫ్, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ ఇప్పటికే స్పష్టం చేశారు. పంజాబ్‌లో మొత్తం 13 స్థానాల్లో ఆప్, కాంగ్రెస్ విడివిడిగానే బరిలోకి దిగుతాయని చెప్పారు.

గ్యారెంటీల అమల్లో కాంగ్రెస్ మోసం

- బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమల్లో మోసాలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో 13 హామీలున్నాయనీ, అందులో ఇప్పటి వరకు రెండింటినే అమలు చేసారనీ, ఈ నెల మరో రెండు అమలు చేస్తామని ప్రకటించారని తెలిపారు. అయితే మొత్తం గ్యారంటీలు అమలు చేయకుండా ఆరుగ్యారంటీల్లో నాలుగు అమలు చేశామనీ ఇంకా రెండే మిగిలి ఉన్నాయని అబద్ధపు ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ సర్కార్ హామీల అమలును మసిపూసి మారేడు కాయ చేస్తుందని విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ హయాంలో పరీక్షలు నిర్వహించిన ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చి తామే ఉద్యోగాలను భర్తీ చేశామని చెప్పటాన్ని ఆయన తప్పు పట్టారు. ఈ మోసాలను ఎక్కడికక్కడ ప్రజలు ఎండగట్టాలని పిలుపు నిచ్చారు.

ప్రశ్నించే గొంతుకలపై కాంగ్రెస్ దాడులు

- బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, క్రాంతికిరణ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాది ప్రజా ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి నేతృత్వంలోని సర్కార్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలపై దాడులకు పాల్పడుతోందని మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, క్రాంతి కిరణ్ విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం అంటూ చెబుతున్న నేతలు నిజంగా ఆ చీకటి రోజులకు మరిపిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సీనియర్ జర్నలిస్టు శంకర్‌పై కాంగ్రెస్ శ్రేణులు పథకం ప్రకారం దాడి చేశారని ఆరోపించారు. ఇలాంటి పాశవిక దాడులను తెలంగాణ సమాజం సహించబోదదని గుర్తు చేశారు. సిద్దిపేట జర్నలిస్టు శ్రీనివాస్ రెడ్డి ని కాంగ్రెస్ కార్యకర్త చంపుతానని బెదిరిస్తున్నా పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా దాడులు ఆపక పోతే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయ గౌడ్, పల్లె రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతర విజయవంతం.. అందరికీ ధన్యవాదాలు



- నాలుగు రోజుల్లో కోటి45 లక్షల మందికి దర్శనం
- 'తెలంగాణ' ఆకాంక్షను దేశవ్యాప్తంగా చాటింది మీడియా : పంచాయతీరాజ్, స్త్రీ శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు

మేడారం జాతరను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క. నాలుగు రోజుల్లో కోటి 45 లక్షల మంది వనదేవతలను దర్శించుకున్నారని చెప్పారు. శనివారం మేడారంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. జాతర నిర్వహణకు అత్యధిక నిధులు కేటాయించిన సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. వరదల కారణంగా పూర్తిగా నష్టపోయిన మేడారం పరిసర ప్రాంతాలలో అన్ని మరమ్మతులు చేయించామని తెలిపారు. 20 శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి జాతరను విజయవంతం చేశారని అభినందించారు. క్యాబినెట్‌లోని అన్ని శాఖల మంత్రులు జాతర నిర్వహణకు సహకరించారని, ఆర్టీసీ సంస్థ ద్వారా మేడారం జాతరకు 10వేల ట్రిప్పుల బస్సులు నడిచాయని తెలిపారు. 13మంది వీవీఐపీలు, 150మంది వీఐపీలు అమ్మవార్లను దర్శించుకున్నట్టు చెప్పారు. ఇద్దరు సందర్శకులు ప్రమాదవశాత్తు మృతిచెందారని, గతంతో పోలిస్తే ఈ జాతర చాలా మెరుగ్గా జరిగినట్టు తెలిపారు. అమ్మవార్ల వన ప్రవేశానికి వెళ్లే సమయం వచ్చినప్పటికీ ఇంకా సందర్శకుల రద్దీ కొనసాగుతుందని, జాతరలో ఏమైనా లోపాలు ఉంటే అధికారులతో సమీక్ష నిర్వహించి తిరుగు వారం తర్వాత శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తామన్నారు. 5090 మంది తప్పిపోయారని, వారిలో 5060 మందిని మిస్సింగ్ క్యాంపుల ద్వారా గుర్తించి కుటుంబ సభ్యుల వద్దకు చేర్చినట్టు వివరించారు. ఇంకా 35మంది తమ దగ్గర ఉన్నారన్నారు. జాతర పూర్తైన పది రోజుల వరకు కూడా పారిశుధ్య పనులు కొనసాగుతాయన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజల ఆకాంక్షను దేశ వ్యాప్తంగా చాటింది మీడియా మాత్రమేనని గుర్తు చేశారు. జాతరకు సహకరించిన పూజారులు, ఆదివాసీలు, అధికారులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శబరీష్, ఐటీడీఏ పీవో అంకిత్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవార్లను దర్శించుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్



నవతెలంగాణ-ములుగు

మేడారం జాతర సందర్భంగా శనివారం శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ వనదేవతలను దర్శించుకున్నారు. ముందుగా తులాభారం వద్ద స్పీకర్ తన 72కిలోల ఎత్తు బంగారాన్ని సమర్పించారు. అనంతరం గద్దెల వద్దకు చేరుకొని చీర, గాజులు, పసుపు, కుంకుమ సమర్పించి తల్లులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంగా పని చేసి జాతరను అత్యంత వైభవంగా నిర్వహించారని స్పీకర్ అభినందించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. స్పీకర్ వెంట పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, తదితరులు ఉన్నారు.


మేడారం జాతర ముగిసింది..ఇసుక జాతర మొదలు కానుంది..



నవతెలంగాణ-మల్హర్‌రావు

మేడారం జాతర ముగిసింది.. ఇక ఇసుక జాతర మొదలుకానుంది. భూపాలపల్లి జిల్లాలోని మల్హర్‌రావు మండలంలోని మానేరు, గోదావరి నుంచి ఇసుక తరలింపు తిరిగి ప్రారంభం కానుంది. మేడారం జాతర నేపథ్యంలో ఇసుక లారీలను జాతర ముగిసే వరకు ఆపేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. దాంతో జాతర దృష్ట్యా పది రోజులపాటు మంథని నియోజకవర్గ పరిధిలో ఇసుక లోడింగ్ బంద్ అంటూ టీఎస్ఎండీసీ ప్రకటన చేసింది. జాతర ముగియడంతో మళ్లీ గోదావరి నది నుంచి ఇసుక లారీలు, ట్రాక్టర్లు రోడ్డెక్కనున్నాయి.

ఇసుక రవాణా బంద్ కావడంతో మంథని నియోజకవర్గ రోడ్లపై పది రోజులపాటు ప్రశాంతంగా ఉంది. నేటి నుంచి మళ్లీ మంథని రోడ్లన్నీ గజిబిజిగా, ఇసుక లారీల రణగొన ధ్వనులు, ఓవర్ లోడ్‌ల విన్యాసాలు కనిపిస్తాయి.



వనంలోకి తల్లులు

● కన్నెపల్లికి సారలమ్మ, చిలకలగుట్టకు సమక్క ● ముగిసిన మేడారం జాతర

నవతెలంగాణ-ములుగు

మేడారంలో జనం నుంచి వనదేవతలు వనంలోకి చేరారు. సారలమ్మ రాక తర్వాత మహాజాతర ప్రారంభమైన సంగతి తెలిసిందే.

ఆ మరుసటి రోజు సమ్మక్కను గద్దెపైకి తీసుకురాగా.. శుక్రవారం వన దేవతలకు మొక్కులు సమర్పించారు. శనివారం ఇద్దరు తల్లులు వన ప్రవేశం చేసారు.

కన్నెపల్లికి సారలమ్మ, చిలకలగుట్టకు సమక్క చేరుకోవడంతో జాతర ముగిసింది.

జాతర నేపథ్యంలో.. దేశం నలుమూలల నుంచి వచ్చిన జనం మొక్కులు చెల్లించారు. శనివారం సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు, గోవిందరాజును గద్దెలపై నుంచి ఆదివాసీ పూజారులు వారి వారి ఆలయాలకు తీసుకెళ్లారు. సమ్మక్క ప్రతిరూపమైన కుంకుమభరిణెతో సాయంత్రం ప్రారంభమై సూర్యాస్తమయం తర్వాత పూజారులు రాత్రి 7.27 నిమిషాలకు వన ప్రవేశం చేయడంతో జాతర ముగిసింది.



'మేడారం' బందోబస్తుపై డీజీపీ సంతృప్తి

అధికారులు, సిబ్బందికి అభినందనలు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి : ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క-సారక్క ఉత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహిం చినందుకు పోలీసు అధికారులు, సిబ్బందికి రాష్ట్ర డీజీపీ డాక్టర్ రవి గుప్తా అభినందనలు తెలియజేశారు. 21 నుంచి 24 తేదీ వరకు సాగిన ఈ గిరిజన జాతరకు రాష్ట్రం నుంచే గాక దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చారనీ, ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతలను ఏర్పాటు చేయటంలో పోలీసులు అనుసరించిన వ్యూహం మంచి ఫలితాలనిచ్చిందని ఆయన అన్నారు. ఐజీలు మొదలుకొని డీఐజీలు, ఎస్పీలు, అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, కానిస్టేబుళ్లు, హోంగార్డుల వరకు ఈ జాతరను విజయవంతం చేయటానికి సమిష్టిగా చేసిన కృషి ఫలించిందని ఆయన కొనియాడారు. భక్తులను తీసుకొచ్చిన లక్షలాది వాహనాల కోసం పార్కింగ్‌ను కూడా ఒక ప్రణాళిక ప్రకారం ఏర్పాటు చేశారని డీజీపీ తెలిపారు. ఈ జాతర విజయవంతానికి ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయమై పోలీసులు అధికారులు, సిబ్బంది పని చేశారని చెప్పారు. ముఖ్యంగా, లక్షలాది మంది గిరిజనులు కూడా ఈ జాతర ఉత్సాహపూరితంగా, భక్తిమయంగా సాగటానికి పోలీసులకు చక్కటి సహకారాన్ని అందించారని ఆయన మెచ్చుకున్నారు.

కిశోర్‌ని దష్టిలో పెట్టుకునే స్క్రిప్ట్ రాశా..



హైదరాబాద్ : 'మళ్ళీ మొదలైంది' సినిమాతో దర్శకుడిగా పరిచయమైన టీజీ కీర్తి కుమార్ ప్రస్తుతం వెన్నెల కిశోర్‌తో 'చారి 111' అనే సినిమా చేస్తున్నారు. వెన్నెల కిశోర్ టైటిల్ రోల్ పోషిస్తోన్న ఈ సినిమాలో సంయుక్తా విశ్వనాథన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. బర్కత్ స్టూడియోస్ పతాకంపై అదితి సోనీ నిర్మించిన ఈ సినిమా మార్చి 1న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు టీజీ కీర్తి కుమార్ చిత్ర విశేషాలు తెలియజేశారు. 'నేను సహాయ దర్శకుడిగా ఎవరి దగ్గర పని చేయలేదు. ఎడిటర్‌గా నా కెరీర్ స్టార్ట్ చేశా. విజువల్ కమ్యూనికేషన్ కోర్స్ చేశా. టీవీ కమర్షియల్స్, కార్పొరేట్ ఫిలిమ్స్ ఎడిట్ చేశా. కాలేజీ చదివేటప్పుడు పాకెట్ మనీ కోసం టీవీ సీరియల్స్ ఎడిటింగ్ కూడా చేశా. తర్వాత బెంగళూరు వెళ్లి యాడ్ ఫిల్మ్ ఎడిటింగ్ చేశా. సుమారు పదేళ్లు యాడ్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఉన్నాను. ఆ తర్వాత హైదరాబాద్ వచ్చాను. దర్శకుడిగా నా తొలి సినిమా 'మళ్ళీ మొదలైంది'. ఆ చిత్రంలో 'వెన్నెల' కిశోర్ కమెడియన్ రోల్ చేశారు. ఆ సినిమా చేసేటప్పుడు 'చారి 111' ఐడియా చెప్పాను. ఆయనతో చాలా రోజుల నుంచి ఇటువంటి సినిమా చేయాలని అనుకుంటున్నాను. ఆయన స్క్రిప్ట్ సెండ్ చేయమని అడిగారు. నేరేషన్ ఇవ్వమనలేదు. స్క్రిప్ట్ చదివిన తర్వాత ఓకే చెప్పారు. కిశోర్, మురళీ శర్మ గారిని మనసులో పెట్టుకుని ఈ సినిమా స్క్రిప్ట్ రాశా. భవిష్యత్తులో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తాను.



నాని 'సరిపోదా శనివారం' టీజర్ రిలీజ్..

హైదరాబాద్: తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రత్యేక గుర్తింపు పొందిన కథా నాయకుడు నాని. ఇటీవల విడుదలైన 'హాయ్ నాన్న' ఆయనకు మంచి విజయాన్ని అందించింది. ప్రస్తుతం వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో 'సరిపోదా శనివారం' చిత్రంలో నానీ నటిస్తున్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో విభిన్నమైన కథతో తెరకెక్కుతున్న రెండో సినిమా ఇది. ఈ సినిమాలో మాస్‌లుక్‌లో నాని మెరిపించనున్నారు. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయిక. ఎస్.జె.సూర్య కీలకపాత్రలో నటిస్తున్నారు. శనివారం నాని పుట్టినరోజు. ఈ సందర్భంగా చిత్ర బృందం ఆయన పాత్రను పరిచయం చేస్తూ టీజర్ విడుదల చేసింది. 'కోపాన్ని కూడా ఓ పద్ధతిలో చూపించేది నేనే. నా పేరు సూర్య. కోపం చూపించడానికి ఆ ఒక్క రోజు చాలు' అంటూ నాని మాట్లాడిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఆగస్టు 29న సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



27న రామ్‌చరణ్ కొత్త మూవీ ఫస్ట్ లుక్ విడుదల

హైదరాబాద్ : హీరో రామ్‌చరణ్ కొత్త సినిమా మార్చిలో ప్రారంభంకానుంది. ఇప్పటికే రామ్‌చరణ్-శంకర్ కాంబినేషన్‌లో 'గేమ్‌ఛేంజర్' సినిమా షూటింగ్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ సమయంలో తాజాగా ఆర్‌సీ16 మూవీ గురించిన కీలక సమాచారాన్ని చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ప్రకటించారు. బుచ్చిబాబు దర్శకత్వంలో రామ్‌చరణ్ సినిమాకు వచ్చే నెలలో పూజా కార్యక్రమాలు ఉంటాయని తెలిపింది. సినిమాటోగ్రాఫర్‌గా రత్నవేలును ఎంపిక చేశామని పేర్కొంది. ఈనెల 27న రామ్‌చరణ్ పుట్టినరోజు కావటంతో శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ విషయాన్ని శనివారం ప్రకటించింది. ఈ సినిమాలో కన్నడ హీరో శివరాజ్‌కుమార్, హీరోయిన్ జాన్వీకపూర్ కూడా నటిస్తున్నట్టుగా సమాచారం. ఉత్తరాంధ్ర బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా తీయబోతున్నారు.

జురెల్, కుల్దీప్‌పైనే ఆశలు

● జైస్వాల్ అర్ధసెంచరీ ● ఇండియా 219/7 ● ఇంగ్లండ్‌తో నాల్గోటెస్ట్



రాంచీ : ఓపెనర్ యశస్వి జైస్వాల్(73) అర్థ సెంచరీకి తోడు వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్(30నాటౌట్), కుల్దీప్ యాదవ్(17నాటౌట్) అద్భుత పోరాటంతో టీమిండియా రెండోరోజు ఆట నిలిచే సమయానికి 7వికెట్లు నష్టపోయి 219పరుగులు చేసింది. ఇంకా తొలి ఇన్నింగ్స్‌లో రోహిత్ సేన 134 పరుగులు వెనకబడి ఉంది. ఇంగ్లండ్ యువ స్పిన్నర్లు షోయబ్ బషీర్ నాలుగు, టామ్ హర్లే రెండు వికెట్లు పడగొట్టి టీమిండియా పతనాన్ని శాసించారు. ఓవర్‌నైట్ స్కోర్ 7వికెట్ల నష్టానికి 302పరుగులతో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్ మరో 51పరుగులు జతచేసి చివరి మూడు వికెట్లను కోల్పోయింది. చివరి మూడు వికెట్లను ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా చేజిక్కించుకున్నాడు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జోరూట్(122 నాటౌట్) అజేయంగా క్రీజ్‌లో నిలిచాడు. జడేజాకు నాలుగు, ఆకాశ్ దీప్‌కు మూడు, సిరాజ్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఇంగ్లండ్‌ను ఆలౌట్ చేసిన భారత్‌కు ఆ ఆనందం ఎంతో సేపు నిలవలేదు. ఇన్నింగ్స్ మొదలైన కాసేపటికే కెప్టెన్ రోహిత్ శర్మ(2)ను ఆండర్సన్ వెనక్కి పంపాడు. ఆ తర్వాత యశస్వి(73), శుభ్‌మన్ గిల్(38) ఆచితూచి ఆడి ఇన్నింగ్స్ నిర్మించారు. వీరిద్దరూ 2వ వికెట్‌కు 82పరుగులు జతచేశారు. ఆ తర్వాత బషీర్ సూపర్ డెలివరీతో గిల్‌ను ఔట్ చేశాడు. రజత్ పాటిదార్(17), రవీంద్ర జడేజా(12)లనూ బషీర్ పెవీలియన్‌కు చేర్చడంతో 130పరుగులకే 4వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ క్రమంలో సెంచరీ దిశగా దూసుకెళ్తున్న జైస్వాల్‌ను బౌల్డ్ చేసిన బషీర్ భారత్‌ను కోలుకోలేని దెబ్బ కొట్టాడు. సర్ఫరాజ్ ఖాన్(14), రవిచంద్రన్ అశ్విన్(1)లు స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగారు. దాంతో టీమిండియా 177 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ క్రమంలో వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్, కుల్దీప్‌లు పట్టుదలగా ఆడారు. ఇంగ్లండ్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ ఎనిమిదో వికెట్‌కు 42 పరుగులు జోడించారు. ఇంగ్లండ్ బౌలర్లు బషీర్‌కు నాలుగు, హర్ట్లీకి రెండు, ఆండర్సన్‌కు ఒక వికెట్ దక్కాయి.



స్కోర్‌బోర్డు...

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ : 353ఆలౌట్

ఇండియా తొలి ఇన్నింగ్స్: జైస్వాల్ (బి)బషీర్ 73, రోహిత్ (సి)ఫోక్స్ (బి)ఆండర్సన్ 2, శుభ్‌మన్ (ఎల్‌బి)బషీర్ 38, పటీధర్ (ఎల్‌బి)బషీర్ 17, జడేజా (సి)పోప్ (బి)బషీర్ 12, సర్ఫరాజ్ (సి)రూట్ (బి)హార్ట్లీ 14, జురెల్ (బ్యాటింగ్) 30, అశ్విన్ (ఎల్‌బి)హార్ట్లీ 1, కుల్దీప్ (బ్యాటింగ్) 17, అదనం 15. (73ఓవర్లలో 7వికెట్ల నష్టానికి) 219పరుగులు.

వికెట్ల పతనం: 1/4, 2/86, 3/112, 4/130, 5/161, 6/171, 7/177

బౌలింగ్ : ఆండర్సన్ 12-4-36-1, రాబిన్సన్ 9-0-39-0, బషీర్ 32-4-84-4, హార్ట్లీ 19-5-47-2, రూట్ 1-0-1-0.

సుమిత్‌కు వైల్డ్‌కార్డ్ ఎంట్రీ

దుబాయ్ ఛాంపియన్‌షిప్స్



దుబాయ్: భారత నంబర్‌వన్ టెన్నిస్ ఆటగాడు సుమిత్ నాగల్‌కు దుబాయ్ ఛాంపియన్‌షిప్‌లో వైల్డ్‌కార్డ్ ఎంట్రీ లభించింది. సోమవారం నుంచి జరగనున్న ఏటిపి-500 దుబాయ్ ఛాంపియన్‌షిప్‌లో సుమిత్ తొలి రౌండ్‌లో 49వ ర్యాంకర్ ఇటలీకి చెందిన లోరెంజో సొనేగోతో తలపడనున్నాడు. ఈ క్రమంలో సుమిత్ ప్రి క్వార్టర్స్‌లో టాప్‌సీడ్ మెద్వదేవ్‌తో తలపడాల్సి ఉంటుంది. 26ఏళ్ల సుమిత్ కెరీర్ బెస్ట్ 100వ ర్యాంక్‌లో నిలిచినా.. ప్రస్తుతం 101వ ర్యాంక్‌కు పడిపోయాడు. ఈ ఏడాది జరిగిన ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ మెయిన్‌కు అర్హత సాధించిన సుమిత్.. తొలిరౌండ్‌లో 31వ సీడ్ కజకిస్తాన్‌కు చెందిన అలెగ్జాండర్ బుబ్లిక్‌ను చిత్తుచేసి రెండోరౌండ్‌కు చేరిన సంగతి తెలిసిందే.

డబ్ల్యుపిఎల్ కెమెరామన్ కన్నుమూత



బెంగళూరు: భారత క్రికెట్‌లో విషాదం నెలకొంది. సీనియర్ స్పోర్ట్స్ కెమెరామన్ కమలనదిముథు తిరువల్లవున్ కన్నుమూశాడు. భారత క్రికెట్ అభిమానులకు సుపరిచితుడైన 57ఏళ్ల 'తిరు' మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్)రెండో సీజన్ తొలి మ్యాచ్‌ను కవర్ చేశారు. శనివారం ఉదయం ప్రాణాలు విడిచినట్లు నిర్వాహకులు తెలిపారు. అతడి మరణవార్త తెలియగానే మాజీ క్రికెటర్లు, కామెంటేటర్లు దిగ్భ్రాంతికి లోనయ్యారు. హర్ష భోగ్లే మాట్లాడుతూ.. 'ఇదొక షాకింగ్ న్యూస్. ఎల్లప్పుడూ నవ్వుతూ కనిపించే తిరు గొప్ప కెమెరామెన్. భారత కెమెరామెన్‌లకు ఏమంత గుర్తింపు లేని సమయంలోనే అతడు సొంత ఖర్చుతో మిడ్‌వికెట్ కెమెరా కొన్నాడు. అతడిని మిస్ అవ్వడం ఎంతో బాధాకరం' అని అన్నాడు. శుక్రవారం బెంగళూరు వేదికగా జరిగిన ముంబయి ఇండియన్స్-ఢిల్లీ క్యాపిటల్స్ తొలి మ్యాచ్‌ను తిరు కవర్ చేశాడు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ఏపిలో మొదటిసారి రాష్ట్రపతి పాలన విధించిన సమయంలో గవర్నర్ ఎవరు?

1. 360వ నిబంధన ద్వారా ఆర్థిక, విత్తపరమైన ఆటంకాలను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు అని పేర్కొన్నది.
1. బాబు రాజేంద్రప్రసాద్ 2. అంబేద్కర్
3. కె.టి. షా 4. బి.ఎన్. రావు

2. ఇటీవల రెండవ రక్షణ దళాల అధిపతిగా ఎవరు నియామకం అయ్యారు?
1. జనరల్ అనిల్ చౌహాన్ 2. కంబీర్ సింగ్
3. మనోజ్ ముకుంద్ నరావనే 4. ఎవరూ కాదు

3. మిత్రదేశాలకు రాయబారులను నియమించేది ఎవరు?
1. విదేశీ వ్యవహారాల మంత్రి 2. రక్షణశాఖ మంత్రి
3. రాష్ట్రపతి 4. ప్రధానమంత్రి

4. క్రిందివాటిలో సరైన వాక్యం/ వాక్యాలు గుర్తించండి.
ఎ. 1975లో ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని రాజ్‌నారాయణ్ పిటిషన్ వేశారు
బి. ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని తీర్పునిచ్చిన అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జగన్మోహన్‌లాల్ సిన్హా
1. ఎ మాత్రమే 2. బి మాత్రమే
3. ఎ, బి 4. ఏదీకాదు

5. 28వ భారత సైనిక దళాధిపతి ఎవరు?
1. బిపిన్ రావత్ 2. అనిల్ చౌహాన్
3. విఆర్ చౌదరి 4. మనోజ్ పాండే

6. క్రింది ఏ అధికరణ ప్రకారం రాష్ట్రపతి సుప్రీంకోర్టు ప్రధాన, ఇతర న్యాయమూర్తులను నియమిస్తారు.
1. 222 2. 124(2) 3. 217(1) 4. 155

7. బ్యాంకింగ్ సర్వీసు బిల్లు విషయమై పార్లమెంట్ సంయుక్త సమావేశాలను ఏర్పాటు చేసిన రాష్ట్రపతి ఎవరు?
1. కెఆర్ నారాయణ్ 2. ఆర్. వెంకట్రామన్
3. రాజేంద్రప్రసాద్ 4. నీలం సంజీవరెడ్డి

8. పార్లమెంట్ ఉభయసభల సంయుక్త సమావేశమునకు అధ్యక్షత వహించడానికి స్పీకర్ అందుబాటులో లేకపోతే అధ్యక్షత వహించేది ఎవరు?
1. రాష్ట్రపతి 2. డిప్యూటీ స్పీకర్
3. ప్రధానమంత్రి 4. పై ఎవరైనా

9. అటల్ బిహారి వాజ్‌పేయ్ క్రింది ఏ ఉభయసభల సంయుక్త సమావేశంలో పాల్గొన్నారు?
1. బ్యాంకింగ్ సర్వీసు బిల్లు 1978
2. ఉగ్రవాద నిరోధక చట్టం 2002
3. వరకట్న నిషేధ చట్టం 1961
4. పై అన్నీ

10. 27వ వాయు దళపతి ఎవరు?
1. అనిల్ చౌహాన్ 2. మనోజ్ ముకుంద్ నరవనే
3. వివేక్ రాయ్ చౌదరి 4. కరంబీర్ సింగ్

11. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పంజాబ్‌లో రాష్ట్రపతి పాలనను మూడు సంవత్సరాల నుండి మూడున్నర సంవత్సరాలకు పొడిగించారు.
1. 69 రాజ్యాంగ సవరణ చట్టం
2. 68 రాజ్యాంగ సవరణ చట్టం
3. 64 రాజ్యాంగ సవరణ చట్టం
4. 67 రాజ్యాంగ సవరణ చట్టం

12. మద్యపాన నిషేధ చట్టం అమలులో అల్లర్లకు గాను ఆంధ్ర రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు. అయితే ఈ సమయంలో గవర్నర్ ఎవరు?
1. భీంసేన్ సచార్ 2. ఎస్ఎం శ్రీ నగేష్
3. సిఎం త్రివేది 4. పిఎ థానుపిళ్లై

13. భారత రాజ్యాంగంలో క్రింది ఏ అధికరణ ప్రకారం రాష్ట్రపతి హైకోర్టు ప్రధాన, ఇతర న్యాయమూర్తులను నియమిస్తారు?
1. 217(1) 2.123 3.124(2) 4.155

14. భారత రాష్ట్రపతి ఈక్రింది ఏ వీటో అధికారం కలిగి ఉండరు.
1. సస్పెన్సివ్ వీటో 2. అబ్సల్యూట్ వీటో
3. పాకెట్ వీటో 4. క్వాలిఫైడ్ వీటో

15. "పార్లమెంట్ ఉభయసభల సంయుక్త సమావేశం" ఏ దేశ రాజ్యాంగం నుండి గ్రహించాము?
1. అమెరికా 2. బ్రిటన్
3. ఆస్ట్రేలియా 4. దక్షిణాఫ్రికా

16. బడ్జెట్ సమావేశాలను ఎవరు ప్రారంభిస్తారు?
1. ప్రధానమంత్రి 2. రాష్ట్రపతి
3. ఆర్థికశాఖమంత్రి 4. స్పీకర్

17. క్రింది ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పంజాబ్‌లో రాష్ట్రపతి పాలనను మూడున్నర సంవత్సరాల నుండి 4 సంవత్సరాలకు పొడిగించారు.
1. 69 రాజ్యాంగ సవరణ చట్టం
2. 67 రాజ్యాంగ సవరణ చట్టం
3. 64 రాజ్యాంగ సవరణ చట్టం
4. 68 రాజ్యాంగ సవరణ చట్టం

18. రాష్ట్రపతి పాలనను అధికసార్లు విధించిన రాష్ట్రాలు ఏవి?
ఎ. హర్యానా బి. జార్ఖండ్
సి. కేరళ డి. ఉత్తరప్రదేశ్
1. ఎ, బి 2. బి, సి
3. సి, డి 4. ఎ, డి

19. నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్‌ను నియమించునది?
1. ప్రధానమంత్రి 2. రాష్ట్రపతి
3. హోంశాఖ
4. విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ

20. షెడ్యూల్ మరియు ఆదివాసి ప్రాంతాలను ప్రకటించేది?
1. లోక్‌సభ 2. పార్లమెంట్
3. రాష్ట్రపతి 4. SC, ST కమీషన్ ఛైర్మన్

21. క్రింది వాటిలో సరైనది గుర్తించండి.
1. రెండోసారి గవర్నర్ పంపిన బిల్లులని రాష్ట్రపతి తప్పక ఆమోదించాలి
2. పార్లమెంట్ ఆమోదించి పంపిన బిల్లును రాష్ట్రపతి రెండవసారి తప్పకసారి ఆమోదించాలి
3. 1, 2 4. ఏదీకాదు

22. పార్లమెంట్ అనగా?
1. రాజ్యసభ 2. లోక్‌సభ
3. రాష్ట్రపతి 4. పైవన్నీ

23. భారత రాజ్యాంగానికి లోబడి యుద్ధం లేదా శాంతిని ప్రకటించే అధికారం ఎవరికి కలదు.
1. రక్షణశాఖ మంత్రి 2. రాష్ట్రపతి
3. ప్రధానమంత్రి 4. పార్లమెంట్

24. భారత రాష్ట్రపతికి ఈ క్రింది ఏ సమావేశ ప్రారంభంలో ఉభయసభలలో ప్రసంగించే అధికారం కలదు.
1. సాధారణ ఎన్నికల తర్వాత మొదటి సమావేశం
2. బడ్జెట్ సమావేశాలు
3. 1,2 4. ఏదీకాదు

25. అమరజవానులకు తోడ్పాటును అందించే లక్ష్యంతో రూపొందించిన భారత్ కే వీర్ అధికారిక గీతాన్ని ఏ సంవత్సరంలో ప్రారంభించారు.
1. 2022 2. 2020
3.2018 4. 2019

26. మిత్రదేశముల నుండి వచ్చిన రాయబారుల నుండి నియామక పత్రములను సేకరించి క్రమబద్ధం చేయువారు?
1. విదేశీ వ్యవహారాల మంత్రి 2. పార్లమెంట్
3. ప్రధానమంత్రి 4. రాష్ట్రపతి

27. 1971లో పాకిస్థాన్‌తో యుద్ధం చేసినపుడు దేశవ్యాప్తంగా జాతీయ అత్యవసర పరిస్థితిని విధించిన రాష్ట్రపతి ఎవరు?
1. జాకీర్ హుస్సేన్ 2. సర్వేపల్లి రాధాకృష్ణ
3. వివి గిరి 4. ఫక్రుద్దీన్ అలీ



28. భారత రాజ్యాంగంలోని 267(1) ప్రకారం భారత అఘంతుకపు విధి ఎవరి ఆధీనంలో ఉంటుంది.
1. హోంశాఖ 2. ప్రధానమంత్రి
3. రాష్ట్రపతి 4. పై ఎవరూ కాదు

29. ఈకింది ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పంజాబ్‌లో రాష్ట్రపతి పాలనను నాలుగు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాలకు పొడిగించారు?
1. 69 రాజ్యాంగ సవరణ చట్టం
2. 67 రాజ్యాంగ సవరణ చట్టం
3. 64 రాజ్యాంగ సవరణ చట్టం
4. 68 రాజ్యాంగ సవరణ చట్టం

30. ఏపిలో మొదటిసారి రాష్ట్రపతి పాలన విధించిన సమయంలో గవర్నర్ ఎవరు?
1. సిఎం త్రివేది 2. కెకె దేశాయ్
3. ఎస్ఎం శ్రీ నగేష్ 4. భీంసేన్ సచార్

31. రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటనను ఉభయసభలు ప్రత్యేక మెజార్టీతో ఎంత కాలం లోపు ఆమోదించాలి.
1.2 నెలలు 2. 1 నెల
3. 6 నెలలు 4. 6 వారాలు

32. ఒక రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను విధించిన తర్వాత రాష్ట్ర అసెంబ్లీని రద్దు చేయకుండా సస్పెన్షన్‌లో ఉండాలని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పునిచ్చింది.
1. షంశేర్ Vs పంజాబ్ 2. మినర్వామిల్స్ కేసు
3. డిసి వాద్వా Vs బీహార్
4. యస్.ఆర్.బొమ్మాయికేసు



డాక్టర్ అలీ సార్
భారత రాజ్యాంగ నిపుణులు
9494228002

33. అత్యవసర అధికారాల వలన రాష్ట్రపతి రాజ్యాంగ పరమైన నియంతగా వ్యవహరించవచ్చు అని విమర్శించినది.
1.కె.టి.షా 2. యస్.ఎల్.సక్సేనా
3. ఎ.జి.హీల్ 4. టి.టి.కృష్ణమాచారి

34. భారత రాజ్యాంగాన్ని పతనపు అంచుల నుండి కాపాడే మృత సంజీవని లాంటిది అని అత్యవసర పరిస్థితిని అభివర్ణించినవారు.
1.అంబేద్కర్ 2. గోపాలసామి అయ్యంగార్
3. మహవీర్ త్యాగి 4. హెచ్.వి. కామత్

35. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2వ సారి రాష్ట్రపతిపాలన విధించినపుడు రాష్ట్రపతి ఎవరు.
1. ప్రతిభాపాటిల్ 2. అబ్దుల్‌కలాం
3. రామ్‌నాథ్ కోవింద్ 4. ప్రణబ్ ముఖర్జీ

36. క్రింది వాటిలో సరికానివి గుర్తించండి.
ఎ. రాష్ట్రపతి పాలన కాలంలో రాష్ట్రపతి ఏజెంట్‌గా రాష్ట్ర గవర్నర్ నిజమైన కార్యనిర్వహణ అధికారాలను చెలాయిస్తారు.
బి. హైకోర్టు అధికారాలను రద్దు చేస్తారు.
1.బి మాత్రమే 2. ఎ,బి
3. ఎ మాత్రమే 4. ఏదికాదు.

37. రాష్ట్రపతి పాలన ఆరు నెలల తర్వార కొనసాగాలంటే పార్లమెంటు ఒక తీర్మానం ప్రకారం ఆరు నెలల చొప్పున గరిష్టంగా ఎంత కాలం పొడిగించవచ్చును.
1. 1సం. 2. 2 సం.లు
3.3 సం.లు 4. ఎంత కాలం అయినా

38. జాతీయ అత్యవసర పరిస్థితి రద్దయిన తర్వాత పార్లమెంటరీ చట్టాలు ఎంత కాలం కొనసాగుతాయి?
1.1 నెల 2. 1 సం. 3. 3 నెలలు
4. జాతీయ అత్యవసర పరిస్థితి రద్దయిన 6 నెలల వరకు

39. కింది ఏనిబంధన ప్రకారం జాతీయ అత్యవసర పరిస్థితి కాలంలో రాష్ట్ర జాబితాలోని అంశాలపై పార్లమెంటు చట్టాలను రూపొందిస్తే ఆ చట్టాలు ఇంతకు పూర్వం రాష్ట్ర చట్టంలతో వ్యతిరేకమయితే ఆ వ్యతిరేకము మేరకు పార్లమెంటు చట్టాలే అమలులోకి వస్తాయి.
1.253 2. 239 3. 251 4. 330

40. లోక్‌సభ సమావేశంలో లేనపుడు 1/10 వంతు లోక్‌సభ సభ్యులు జాతీయ అత్యవసర పరిస్థితి రద్దు తీర్మానాన్ని రాష్ట్రపతికి తెలియజేసిన రాష్ట్రపతి ఎంత కాలం లోపు ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయాలి.
1.30 రోజులు 2. 14 రోజులు
3. 10 రోజులు 4. 15 రోజులు

41. అంతర్జాతీయ వ్యవహారములలో పాల్గొనుటకు ప్రతినిధి బృందమును ఎవరు నియామకం చేస్తారు?
1.ప్రధానమంత్రి 2. రక్షణశాఖమంత్రి
3. విదేశీ వ్యవహారాల మంత్రి 4. రాష్ట్రపతి

42. తొలి రక్షణ దళాల అధిపతిగా ఎవరు నియామకం అయ్యారు.
1 బిపిన్ రావత్ 2. కరంబీర్ సింగ్
3. వి.ఆర్. చౌదరి 4. ఎవరూ కాదు.

43. ఎ. ఆర్టికల్ 155 — 1. ఎస్.టి కమీషన్
బి. ఆర్టికల్ 338 — 2. యుపిఎస్‌సి ఛైర్మన్
సి. ఆర్టికల్ 316 — 3. రాష్ట్ర గవర్నర్లు
డి. ఆర్టికల్ 324 — 4. చీఫ్ ఎలక్షన్ కమీషనర్ & ఇద్దరు అదనపు కమీషనర్లు
1. ఎ2, బి3, సి4, డి1 2. ఎ1, బి2, సి3, డి4
3. ఎ3, బి1, సి4, డి2 4. ఎ3, బి1, సి2, డి4

44. రాష్ట్రపతి క్షమాభిక్ష అధికారం పాక్షికంగా న్యాయసమీక్షకు గురి అవుతుందని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పునిచ్చింది?
1. యస్.ఆర్.బొమ్మాయి కేసు 2. శంశేర్ Vs బీహార్
3. ఈడ్పు శ్రీధర్ Vs వెంకట్ రెడ్డి 4. ఏది కాదు.

45. ఒక ప్రత్యేక కారణం దృష్ట్యా శిక్ష అమలును వాయిదా వేయడం, తగ్గించడం, మరో రకంగా మార్చడాన్ని ఈ విధంగా పిలుస్తారు?
1. రిప్రైవ్ 2. పారడన్
3. రెస్పైట్ 4. రెమిషన్

46. ఇప్పటి వరకు భారత రాష్ట్రపతులలో అత్యధిక సార్లు సుప్రీంకోర్టు న్యాయసలహా తీసుకున్న రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ ఎన్నిసార్లు తీసుకున్నారు?
1. 1 2.2 3.3 4.4

47. క్రింది ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా అంతరంగిక అల్లకల్లోలాలు అనే పదాన్ని తొలగించి "సాయుధ తిరుగుబాటు' అనే పదాన్ని చేర్చారు?
1. 64వ రాజ్యాంగ సవరణ చట్టం
2. 69వ రాజ్యాంగ సవరణ చట్టం
3. 44వ రాజ్యాంగ సవరణ చట్టం
4. 42వ రాజ్యాంగ సవరణ చట్టం

48. జాతీయ అత్యవసర పరిస్థితి అధికారాలు మన రాజ్యాంగానికి నివాసపు చేటు తెచ్చేవిగా ఉన్నాయి అని విమర్శించిన వారు?
1. కె.టి.షా 2. యస్.ఎల్.సక్సేనా
3. ఎ.జి.హీల్ 4. టి.టి.కృష్ణమాచారి

49. రాష్ట్రపతి పాలన ఎక్కువ రోజులు ఏ రాష్ట్రంలో విధించారు?
1.కేరళ 2. మహారాష్ట్ర
3. ఉత్తరప్రదేశ్ 4. పంజాబ్

50. రాష్ట్రపతిగా ఉపరాష్ట్రపతిగా తాత్కాలిక రాష్ట్రపతిగా మూడు బాధ్యతలను నిర్వహించిన ఏకైక వ్యక్తి.
1. ఫక్రుద్దీన్ అలీ 2. వి.వి.గిరి
3. జ్ఞాని జైల్‌సింగ్ 4. అబ్దుల్‌కలాం

సమాధానాలు

1.2	2.1	3.3	4.3	5.4
6.2	7.4	8.2	9.4	10.3
11.3	12.3	13.1	14.4	15.3
16.2	17.2	18.3	19.2	20.3
21.2	22.4	23.2	24.3	25.3
26.4	27.3	28.3	29.4	30.2
31.2	32.4	33.4	34.2	35.4
36.1	37.3	38.4	39.3	40.2
41.4	42.1	43.4	44.3	45.3
46.3	47.3	48.1	49.4	50.2

ఎన్నికల పత్రాలు.. మోదీయ మోసాలు!?



సంగిరెడ్డి హనుమంత రెడ్డి
949020 4545

ఎన్నికల పత్రాల పథకం ఇండియా రాజకీయ పార్టీలకు నిధులు చేకూర్చే విధానం. ఈ ఉభయతారక రహస్య చందాలకు పన్ను మినహాయింపు ఇచ్చారు. భారతపౌరుడు, భారతీయ రిజర్వ్ బ్యాంక్ నిర్దేశించిన నిబంధనలను నెరవేర్చిన నమోదుచేయబడిన ఏదైనా భారతీయ సంస్థ ఈ పత్రాలను కొనచ్చు. భారతీయ స్టేట్ బ్యాంక్ నిర్దిష్ట శాఖల నుండి రూ.వెయ్యి నుంచి పదివేలు, లక్ష, పది లక్షలు, కోటి విలువల చెక్కు, డిజిటల్ చెల్లింపులతో మాత్రమే దాత దీన్నికొనాలి. ఈ పథకం అమలుకు ముందు రాజకీయ పార్టీలు తమకు అందే రూ.20 వేల పైబడ్డ చందాల వివరాలను ఆదాయ పన్నుశాఖకు తప్పనిసరిగా ప్రకటించాలి. ఎన్నికల పత్రాల పథకం 2017-18 బడ్జెట్‌లో ప్రవేశపెట్టబడింది. ఇది నగదు చందాలను రూ.2 వేలకు పరిమితం చేసింది. ఈ పథకం రాజకీయ నిధుల రంగంలో పారదర్శకత, జవాబు దారితనాన్ని పెంచుతుందని, భావితరాలకు అక్రమ నిధుల సృష్టిని నిరోధిస్తుందని ప్రభుత్వం వాదించింది. ఎన్నికల పత్రాల పథకంలో అక్రమ ఆర్థిక కార్యక్రమాలకు, అపారదర్శకతకు, దోపిడీకి అవకాశం ఉందని వాదిస్తూ 30 జనవరి 2017నరిజర్వ్ బ్యాంక్తీవ్ర భయాందోళనలను వ్యక్తం చేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆందోళనలను ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ పత్రాల ప్రవేశానికి కార్పొరేషన్‌ల ద్వారా అందించబడే చందాలపై ఉన్న పరిమితిని రద్దుచేసింది. వ్యక్తులు, కార్పొరేషన్‌లు తమ రాజకీయ విరాళాల సమాచారాన్ని అందించాల్సిన తప్పనిసరి బాధ్యతను తొలగించింది. తమ వార్షిక ఆర్థిక నివేదికలలో రాజకీయ విరాళాల భాగాన్ని నివేదించే బదులు, కంపెనీలు పత్రాల కొనుగోలుకు ఏకీకఅత నిధిని బహిర్గతం చేయాలి. ఇందుకు 1961ఆదాయ పన్ను చట్టం, 1951 ప్రజా ప్రాతినిధ్య చట్టం నిబంధనలను సవరించారు. ఈ సవరణల పరిణామాలు బాధాకరం. ఒక వ్యక్తి, కార్పొరేషన్, ఆసక్తి సమూహం మొత్తాన్ని బయటపెట్టకుండా ఏదైనా రాజకీయ పార్టీకి అపరిమిత మొత్తంలో నిధులను విరాళంగా ఇవ్వవచ్చు.

కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ శాఖల మంత్రి, స్వతహాగా న్యాయవాది, దివంగత అరుణ్ జైట్లీ ఎన్నికల పత్రాల పథకాన్ని ఆర్థిక బిల్లుగా పార్లమెంటులో ప్రవేశపెట్టారు. భారత రాజ్యాంగ ఆర్థిక బిల్లు నిర్వచనం ప్రకారం ఇది ఆర్థిక బిల్లు కాదు. బడ్జెట్ లోని ఏ అంశమయినా ఆర్థిక బిల్లేనని ప్రభుత్వం తప్పుగా వాదించింది. ఈ పత్రాలకు అనామకత ప్రధాన అపశ్రుతి. చందాదారుని వివరాలు తెలుపకుండానే ఎన్నికల పత్రాలను కొని రాజకీయ పార్టీలకు ఇవ్వవచ్చు. కాని దాత వివరాలు లబ్ధిదారు పార్టీకి తెలుస్తాయి. నల్ల సంపాదన దానంతో కార్పొరేట్ సంస్థలు నీకిది నాకది సూత్ర లాభాలు పొందుతాయి. ఎన్నికల ప్రక్రియలో అక్రమ నిధుల (నల్లధనం) పెరుగుదల, రాజకీయ పార్టీలకు ఆర్థిక సహకారం ఎన్నికల పారదర్శకతపై తీవ్ర పరిణామాలను కలిగిస్తాయి. భారతీయ ప్రజాస్వామ్య, రాజ్యాంగ విధానాల తారు మారుకు దారితీస్తాయి.

ఉనికిలోలేని(షెల్) కంపెనీల ఖాతాలు అనుకూల రాజకీయ పార్టీలకు విరాళాలను అందించడానికి ఒక సాధనంగా ఉపయోగపడే అవకాశం ఉంది. చట్టబద్ధ మార్గాల ద్వారా పొందిన లేదా పన్ను విధించబడిన నిధులను ఉపయోగించి లబ్ధిదారులు పత్రాలను కొంటారు. వాటిని పన్ను ప్రయోజనాల కోసం అక్రమంగా పొందిన లేదా ప్రకటించని నిధులతో మూడవ పక్షానికి అమ్ముతారు. మూడవ పక్షం వాటిని రాజకీయ పార్టీలకు బదిలీ చేస్తుంది. అప్రకటిత వ్యక్తులు, సంస్థలు నవంబర్ 2023 నాటికి రూ.16, 518 లక్షల కోట్ల ఎన్నికల పత్రాలను స్టేట్ బ్యాంక్ నుండి కొన్నారు. కొన్న పత్రాలలో 95 శాతం బీజేపీకి అందాయని నివేదికలు తెలిపాయి. జాతీయోద్యమంలో పాల్గొని దేశానికి ముగ్గురు ప్రధానులను అందించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నిధుల కోసం దేబిరించింది. ఎన్నికల పత్రాల నిధులు, ఓటర్ల ఆధార్ కార్డులు, జన్ ధన్ బ్యాంక్ ఖాతాల వివరాలు అధికార పక్షం బీజేపీ దగ్గరే ఉన్నాయి. అది అనేక అత్యవసర



'నీకిది నాకది' సూత్రంతో రాజ్యసభ సభ్యులైన సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ ఏప్రిల్, 2019లో ఎన్నికల పత్రాలపై స్టే విధించడానికి నిరాకరించారు. సాధారణ ఎన్నికలు రెండు నెలల్లో జరగనున్న నేపథ్యంలో రహస్య చందాల ఎన్నికల పత్రాల పథకం రద్దు మోదీ బీజేపీకి గట్టి ఎదురుదెబ్బ కాగలదు. ముందు చూపున్న బీజేపీ రాజకీయులు ఇప్పటికే కోట్లాది రూపాయలు వసూలుచేసి ఉంటారు. కోర్టు ఎన్నికల పత్రాల అమ్మకాలను ఆపకపోతే ఇంతకు పది రెట్లు వసూలు చేసేవారు. కొత్త అమ్మకాలు ఆగుతాయి.

పథకాల ద్వారా ఎన్నికల ముందు ఓటర్ల బ్యాంక్ ఖాతాలకు అధికారికంగా కొంత, అనధికారికంగా కొంత డబ్బును బదిలీచేసి ఎన్నికల లబ్ధి పొందవచ్చు.

రిజర్వ్ బ్యాంక్ చట్ట సవరణల చట్టబద్ధతను వ్యతిరేకిస్తూ, ఈ పత్రాల వినియోగ అవకాశం కల్పించిన 2016, 2017 ఆర్థిక చట్టాల ద్వారా ప్రజాప్రతినిధి చట్టం, ఆదాయ పన్ను చట్టం, కంపెనీల చట్టం, విదేశీ విరాళాల నియంత్రణ చట్టం సవరణలను సవాలు చేస్తూ ప్రభుత్వేతర ప్రజాస్వామ్య సంస్కరణల సంస్థ (అసోసియేషన్ ఫార్ డెమొక్రాటిక్ రిఫార్మ్స్), మార్క్సిస్టు, కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థనలను సుప్రీంకోర్టు పరిశీలించింది. నల్లధనం విపరీత ముప్పును ఎదుర్కోవడానికి, దేశ పరివర్తనకు సహాయం చేయడానికి ఒక సాధనంగా బాధ్యతను పెంచడం, ఎన్నికల సంస్కరణలను ప్రోత్సహించడం ఈ ఎన్నికల పత్రాల ప్రాథమిక లక్ష్యమని సుప్రీంకోర్టులో నొక్కిచెప్పి ప్రభుత్వం తన నిర్ణయాన్ని సమర్థించుకుంది. ఈ పత్రాల అమలుకు చేసినచందా పరిమితిని ఎత్తివేయడం, విదేశీ విరాళాలను ప్రోత్స హించడం వంటి చట్ట సవరణలు అనివార్య దుష్ఫలితాలను ఇస్తాయని, రాజకీయ పార్టీలకు ఆర్థిక సహాయ పారదర్శకతను దెబ్బతీస్తాయని, రాజకీయ విధానాలు మారిపోతాయని భారత ఎన్నికల సంఘం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. తాము ఎన్నుకోబోయే అభ్యర్థి ఎవరి దగ్గర డబ్బు తీసుకున్నాడో తెలియకపోతే రాజ్యాంగ అధికరణ 19(1)(ఎ) ఇచ్చిన అభిప్రాయ వ్యక్తీకరణ స్వేచ్ఛ అసంపూర్ణం అవుతుంది. ఇది రాజ్యాంగ విరుద్ధమని, రాజకీయ పార్టీలకు ఎవరు చందాలిస్తారో తెలుసుకునే పౌర, సమాచార హక్కులకు భంగమని 15 ఫిబ్రవరి 2024న సుప్రీంకోర్టు ఎన్నికల పత్రాల పథకాన్ని కొట్టేసింది. ఏడేండ్లుగా అమల్లో ఉన్న ఎన్నికల నిధుల వ్యవస్థను ప్రధాన న్యాయమూర్తి ధనుంజయ చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తక్షణమే నిలిపివేసింది. ఈ పత్రాల జారీని నిలిపివేయాలని, ఆ పత్రాలను కొన్నవారి, రాజకీయ పార్టీలు పొందిన మొత్తాల వివరాలను ప్రకటించమని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను ఆదేశించింది. ఆదాయ పన్ను, ప్రజా ప్రాతినిధ్య చట్టాల సవరణలను కూడా రద్దుచేసింది. "ఆర్థిక అసమానతలతో డబ్బు, రాజకీయాల మధ్య అనుబంధంలో ఆర్థిక సహకారాలు నీకిది నాకది ఏర్పాట్లకు దారితీస్తాయి. వ్యక్తులను, సంస్థలను ఒకేలా చూడ్డం పక్షపాత నిర్ణయం. సామాన్యుల, కంపెనీల చందా మొత్తాలలో, చందా ఉద్దేశాలలో తేడాలుంటాయి. ప్రతిఫలాపేక్షతో ఇచ్చే కంపెనీల చందాలు ఎన్నికల ఫలితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి." అని కోర్టు తీర్పులో వ్యాఖ్యానించింది. "రాజకీయ సహకారాలు చందాదారునికి బల్ల వద్ద స్థానాన్ని కల్పిస్తాయి. ఈ పొందు విధాన నిర్ణయాల మీద ప్రభావం చూపుతుంది." అని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ అన్నారు.

'నీకిది నాకది' సూత్రంతో రాజ్యసభ సభ్యులైన సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ ఏప్రిల్, 2019లో ఎన్నికల పత్రాలపై స్టే విధించడానికి నిరాకరించారు. సాధారణ ఎన్నికలు రెండు నెలల్లో జరగనున్న నేపథ్యంలో రహస్య చందాల ఎన్నికల పత్రాల పథకం రద్దు మోదీ బీజేపీకి గట్టి ఎదురుదెబ్బ కాగలదు. ముందు చూపున్న బీజేపీ రాజకీయులు ఇప్పటికే కోట్లాది రూపాయలు వసూలుచేసి ఉంటారు. కోర్టు ఎన్నికల పత్రాల అమ్మకాలను ఆపకపోతే ఇంతకు పది రెట్లు వసూలు చేసేవారు. కొత్త అమ్మకాలు ఆగుతాయి.

దళితులు ఓట్లకే పరిమితమా?

వేదిక

రాష్ట్రంలో దళితులు ఏండ్లుగా అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు, అయినా ప్రభుత్వాలు దళితుల సమస్యలను గుర్తించి, పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి, సామాజిక ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నారు, ప్రభుత్వాలు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నాయి, పాలకులు సమస్యలు పట్టించుకోకపోవడం వివక్ష కదా? దళితులకు ఓట్లు వున్నాయి. అవి అన్ని రాజకీయ పార్టీలకు కావాలి. పార్టీలు అనేక పథకాలు, వలగా వేసి దళితుల్ని ఆకర్షించడానికి తరుచు పోటీ పడుతున్నాయి. కనీసం దళితుల మౌళిక సమస్యల్ని పరిష్కరించాలని ఏ రాజకీయ పార్టీ అనుకోవడంలేదు. ఇది వాస్తవం? ఎన్నికల్లో ఏ పార్టీ గెలవాలో డిసైడ్ చేసే శక్తుల్లో దళిత సమాజం కూడా ఒకటి. కానీ అలాంటి వారిమీదే తరతరాలుగా వివక్ష ఉంటూనే ఉంది. ఇన్ని ప్రభుత్వాలు మారినా, ఎంతమంది నాయకులు వచ్చిన, దళితుల మీద జరిగే అరాచకాలకు సమస్యలకు పరిష్కారం లభించలేదు. కొత్త ప్రభుత్వాలు దళితులకు ఎన్ని హామీలిస్తున్నా సమస్యలు అమలు నోచుకోలేక నిత్యం పోరు బాట పడుతున్న దళిత సంఘాలు, దశాబ్దాలుగా దళితుల అన్యాయం జరుగుతూనే ఉంది.

దళితులు ప్రస్తుతం స్వతంత్రంగా పోరాటం చేయటంకంటే, సమిష్టి పోరాటం చేయటం ద్వారానే నిజమైన విముక్తి లభిస్తుందనే దక్పథంతో మేధావి వర్గంలో ఆలోచన మొదలైంది, ఎస్సీలలో జనాభాలో తాజా సర్వేలో 17.50 శాతమని తేలింది. మొత్తం ఎస్సీల జానాభా 63,60,158 (17.50శాతం). ఉన్నప్పటికి చిన్న చిన్న సమూహాలుగా ఉండడం వల్ల, ఐక్యత లేకపోవడం వల్ల సమాజంలో అత్యంత అవమానాలకు వివక్షకు గురివుతున్నారు. దళితులకున్న ఓటు హక్కును గుర్తించిన రాజకీయ పార్టీలు, దళితులలో దళారీలను ప్రోత్స హించాయి. కానీ దళితులకు ఒరిగేదేం లేదు ఎన్నికలనాడు ఓటు వేయించుకుంటే మళ్ళీ ఎన్నికలు వచ్చేవరకూ ఆ సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే, అంటరానితనాన్ని రూపు మాపాలని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఉద్యమించగా ఇప్పుడున్న పరిస్థితుల్లో దళితులను కేవలం ఓటుబ్యాంక్‌గా చూస్తూ, కులాల కుంపట్లు రగిల్చి పబ్బం గడుపుకునే స్వార్థ రాజకీయాలు స్వైర విహారం చేస్తున్నారు. ఆందోళనకర పరిస్థితుల్లో దళితులకు భూమిపై హక్కు లేదు. కటిక దారిద్ర్యంలో మగ్గుతున్నారు. సగటు మానవాభివృద్ధి సూచీలన్నింటా వారిది అట్టడుగు స్థానమే. దేశంలో అందరికంటే వారు దైన్య స్థితిలో ఉన్నారంటే పాలకులు వైఫల్యానికి కారణాలు, 76 సంవత్సరాల సరళీకరణ విధానాలు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను ప్రశ్నార్థకం చేశాయి. అంతకంతకూ ప్రభుత్వ రంగం కుదించుకుపోతుండటంతో ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలు కాక ఉపాధి అవకాశాలు దిగజారుతున్నాయి. శాశ్వత ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్స్ నియామకాలు చేపట్టడంతో దళితులకు రాజ్యాంగం నిర్దేశించిన కోటాలో ఉనికికే ప్రమాదం ఏర్పడింది.

ఆర్థిక విషయాలకే ప్రాధాన్యతనిచ్చి రాజకీయ పార్టీలు ఆకర్షణలకు దిగాయి. ఇందుకు భాగంగానే భూములివ్వడం, ఇండ్లస్థలాలు కేటాయించడం, కులాలవారీగా కుంపట్లు పెట్టి రిజర్వేషన్ల పేరిట ప్రలోభాలుతో రాజకీయ పార్టీలు జాగ్రత్తగా ఆడుతున్న నాటకమే. దళితుల్ని చీల్చి, ఆయా రాజకీయ పార్టీలకు తాకట్టు పెట్టిస్తున్న దళిత నాయకులే దళితులకు ద్రోహం చేస్తున్నారు. ఇది అన్ని పార్టీలకు చెందిన ఓట్ల, సీట్ల వ్యవహారం. దళిత నాయకత్వం చేస్తున్న ఈ దళారీ వ్యవహారాలే ఇన్నాళ్లుగా దళితుల్ని వెనకబాటుతనంలో అట్టిపెట్టాయి. వాస్తవానికి తాత్కాలిక లోభాలకు కక్కుర్తి పడుతున్న నాయకులు వల్ల దళిత జాతి సమాజంలో ఇంకా వివక్షతను పెంచిపోషిస్తున్నరు, దీనిలో ఇరుక్కున్న దళితులో మేధావి వర్గంలో కొంతమంది నిస్వార్థంగా జాతి ప్రయోజనం కోసం కృషి చేస్తున్నారు, మరి కొంతమంది తమ స్వార్థ ప్రయోజనల కోసం దళిత నాయకత్వంలో ఆయా రాజకీయ పార్టీలకు అమ్ముడుబోయి స్వప్రయోజనాల అనుభవించడం చూస్తూనే వున్నాం.



తీగల అశోక్ కుమార్
96666 34001



దళితుల సమస్యలు దీర్ఘకాలికాలు, తాత్కాలికాలు అని రెండుగా చూడాలి. తాత్కాలికమైన వాటిని రాజకీయ పార్టీలు, తీర్చడానికి ప్రయత్నిస్తూ, ఆకర్షిస్తున్నాయి. నిత్యం ఇదే తడుముతూ, ఉద్యోగాలు రిజర్వేషన్లు విద్య వైద్యం కనీసం మౌలిక వస తులు సరైన ప్రణాళిక కార్యచరణం లేకపోవడం వల్ల ఆశించిన స్థాయిలో దళితుల అభివృద్ధి నోచుకోలేదు. ఈ దేశంలో కేవలం దళితుల పైన వివక్ష ఎందుకు? గత కొన్నేండ్లుగా కోట్లాది ప్రజాధనం ఖర్చయిన, అణచివేతకు అంటరానితనానికి అవమానానికి అన్యాయానికి వివక్షకు నిత్యం గురవుతున్నారు, దళిత సాధికారత విషయంలో ప్రభుత్వాల నిర్లక్ష్యమే ఇప్పటికీ వారిని అభివృద్ధికి, అవకాశాలకు దూరం చేస్తోంది. రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా దళితులకు సరైన ప్రాధాన్యత దక్కనట్లయితే వారి బతుకులు మారేదెలా?

ఐక్యత లోపించట వల్ల దళిత సమస్యలు మీద చిత్తశుద్ధి కరువైంది, దళితుల ఆత్మగౌరవం తాకట్టుపెట్టి పబ్బం గడుపుతున్నారు, అధికారం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అధికారంలో లేనివారు, ఎన్నికలకై ఎదురుచూస్తున్నారు. వాస్తవాలు గ్రహించి దళితులు జాతి ప్రయోజనాల కోసం మేలుకోవాలి.

దళితులది ఆర్థిక సమస్య మాత్రమే కాదు. కేవలం ఆర్థిక బాధ తీరితే, నేటికి అంటరానితనం పోయి సమానత్వం రాదనేది తేలిపోయింది. డబ్బున్న దళితులు సైతం అంటరాని తనం సమస్యకు గ్రామాల్లో గురౌతూనే వున్నారు, దళితులు ఉన్నత హోదాలో ఉన్న అధికారులకు కూడా దళిత ఆఫీసర్ అన్ని బహిరంగంగా పేపర్‌లో వార్తలు ఆఫీసులో పిలుస్తున్నారు, మరి ఇది ముమ్మాటికి వివక్ష? అవమానం దళితులు ఆత్మగౌరవమెక్కడ? సామాజిక ఆర్థికంతో కొలిచే తప్పుడు సిద్ధాంతం వలనే. దళితుల సమస్యలు దీర్ఘకాలికాలు, తాత్కాలికాలు అని రెండుగా చూడాలి. తాత్కాలికమైన వాటిని రాజకీయ పార్టీలు, తీర్చడానికి ప్రయత్నిస్తూ, ఆకర్షిస్తున్నాయి. నిత్యం ఇదే తడుముతూ ఉద్యోగాలు రిజర్వేషన్లు విద్య వైద్యం కనీసం మౌలిక వస తులు సరైన ప్రణాళిక కార్యచరణం లేకపోవడం వల్ల ఆశించిన స్థాయిలో దళితుల అభివృద్ధి నోచుకోలేదు. ఈ దేశంలో కేవలం దళితులపైన వివక్ష ఎందుకు? గత కొన్నేండ్లుగా కోట్లాది ప్రజాధనం ఖర్చయిన, అణచివేతకు అంటరానితనానికి అవమానానికి అన్యాయానికి వివక్షకు నిత్యం గురవుతున్నారు, దళిత సాధికారత విషయంలో ప్రభుత్వాల నిర్లక్ష్యమే ఇప్పటికీ వారిని అభివృద్ధికి, అవకాశాలకు దూరం చేస్తోంది. రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా దళితులకు సరైన ప్రాధాన్యత దక్కనట్లయితే వారి బతుకులు మారేదెలా?

ప్రస్తుతం దళితుల జీవితంలో ఏలాంటి మార్పు జరగలేదు. అందుకే ఇప్పుడున్న పాలకులు దళిత కులాల ఆర్థిక సాంస్కృతిక అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ ప్రణాళిక కార్యచరణ మొదలు పెట్టాలి. కులాల మధ్య ఉన్న సామాజిక ఆర్థిక అంతరాలను తొలగించాలి, దళిత కులాల బడ్జెట్ కేటాయింపులో జనాభా ప్రాతిపదిక కేటాయింపులు జరగాలి. వారి అభివృద్ధి ఖర్చు చేయాలి. గత పాలకులు దళితుల పట్ల దారుణమా నిర్లక్ష్యాన్ని గురి చేసింది. న్యాయంగా రావలసిన వాటను దళితులు పొందలేకపోయారు. నిస్సహయులుగా మిగిలి పోయారు, నిత్యం ఐదేళ్లకొకసారి పాలకులు మారుతున్న దళితుల స్థితిగతులు ఆందోళన కలిగిస్తున్నాయి మేధావులు విద్యావంతులు ప్రశ్నించాల్సిన అవసరం ఎంతగానో ఉంది? దళితుల్లో అత్యంత వెనుకబడి దళిత ఉపకులాలు ఒకప్పుడు పల్లెల్లో కులవృత్తులు చేసుకుంటూ, సంచార జీవనం చేస్తూ, కళారూపాలను ప్రదర్శిస్తూ పొట్టుపోసుకుని జీవించే దళిత ఉపకులాలను నేడు వారిని పట్టించుకునే నాధుడు లేక విలవిలలాడుతున్నాయి. ఈ రాష్ట్రంలో 59 దళిత కులాలు ఉండగా ఉప కులాలకు అభివృద్ధి, అధికారం అందని ద్రాక్షలే అయింది. కులాలకు కనీస గుర్తింపు లేదు. ఈ దళిత ఉపకులాలు నేటికి కూడా దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారు. ఈ సమాజంలో దళితులలో ఇన్ని కులాలు ఉన్నాయన్న విషయం కూడా తెలియని పరిస్థితి సమాజంలో ఉంది. స్వాతంత్ర్యానంతరం మన రాజకీయ వ్యవస్థగా ప్రజాస్వామ్యాన్ని ఎంచుకున్నాం. ప్రజాస్వామ్యం బలహీనులకు బలమైన వారికి సమానమైన అవకాశాన్ని ఇస్తుంది, కానీ బలహీనులైన దళితుల ఎలాంటి రాజకీయ సామాజిక అవకాశాలు రావడం లేదు, తరతరాలుగా సమాజంలో వేళ్లూనుకున్న కుల వివక్షను అంతం చేయకుండా దేశాన్ని అభివృద్ధి బాట పట్టిస్తామని ఏ ప్రభుత్వమైనా ప్రచారం లంకించుకుంటే అంతకన్నా మోసం ఉండబోదు. స్వాతంత్ర్యం సిద్ధించి ఇన్నేళ్లయినా అన్నింటా దళితులు అట్టడుగున ఉన్నారంటే పాలకుల వైఫల్యమే కారణం.